అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 2-2-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 32 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల : 6.50

భ్రమలు కల్పించడానికే...

- ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టి, ఓటర్లను భ్రమల్లో పెట్టేదిగా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విమర్శించింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్‌ను రూపొందించారని తెలిపింది. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి ప్రయోజనం కల్పించే బడ్జెట్ కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత బడ్జెట్ ...15లో

నిరాశపరిచిన నిర్మలమ్మ బడ్జెట్




అప్పులు - పన్నులే ఆదాయ వనరులు


ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ నిరాశ కలిగించింది. రూ.47.65 లక్షల కోట్ల అంచనాలతో బడ్జెట్‌ను రూపొందించగా అందులో అత్యధికంగా రక్షణ శాఖకు రూ.6.2 లక్షల కోట్లు కేటాయించారు. ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి ఊరట లభించలేదు. గ్రామీణ ఉపాధి హామీ వంటి ముఖ్యమైన పథకాలకు కేటాయింపుల్ని నామమాత్రంగానే పెంచారు. మధ్యంతర బడ్జెట్‌లో ఎన్నికల తాయిలాలు కూడా ప్రకటించకపోవడంతో చప్పగా ఉంది. మరోవైపు దేశంపై అప్పుల భారం రోజురోజుకూ పెరిగిపోతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.168,72,554.17 కోట్ల మేర రుణాలు చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేశారు. ఈ రుణ భారం వచ్చే ఆర్థిక సంవత్సరం చివరికి రూ.183,67,132.46 కోట్లకు చేరుతుందని నిర్మలా సీతారామన్ అంచనా. వీటిలో 2025 మార్చి 31 నాటికి అంతర్గత రుణాలే రూ.177,92,204 కోట్లు ఉంటాయని చెబుతున్నారు. ప్రత్యక్ష, పరోక్ష పన్ను రేట్లలోనూ, ఎగుమతి, దిగుమతి సుంకాల్లోనూ బడ్జెట్‌లో ఎలాంటి మార్పులూ చేయలేదు.

- వేతన జీవులకు లభించని ఊరట
- కీలక రంగాలకు అరకొర నిధులు
- ఉద్యోగ కల్పన ఊసే లేదు
- ఎన్నికల తాయిలాలూ లేవు
- నామమాత్రపు హామీలతో సరి



న్యూఢిల్లీ : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీజేపీకే పట్టం కడతారన్న నమ్మకంతో ఆర్థిక మంత్రి ఈ మధ్యంతర బడ్జెట్‌లో ప్రధానంగా నాలుగు వర్గాలపై దృష్టి సారించారు. తన దృష్టిలో ఈ నాలుగే అతి పెద్ద కులాలని ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటనను దృష్టిలో పెట్టుకొని పేదలు, మహిళలు, యువత, రైతుల కోసం కొన్ని పథకాలు, కార్యక్రమాలు ప్రకటించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందని పలు సర్వేలు చెబుతున్నప్పటికీ దానిపై ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ఒక్క మాట కూడా చెప్పలేదు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ఉపాధి ...15లో





తెలంగాణకు గుండుసున్నా..

- విభజన హామీల ఊసేలేని కేంద్ర బడ్జెట్
- రైల్వే కోచ్ ఫ్యాక్టరీ.. బయ్యారం ఉక్కుకు దిక్కేలేదు
- ఎన్నికల వేళా రాష్ట్రానికి రిక్తహస్తమే వివరాలు 7లో

పెరిగిన దేశం అప్పు

- ఆరేండ్లలో దాదాపు రూ.82 లక్షల కోట్లు పెరిగిన రుణం

వివరాలు 3లో

కేంద్ర పన్నుల్లో వాటా కింద తెలంగాణకు రూ.25,639 కోట్లు

- ఏపీకి రూ.49,364 కోట్లు

మోడీ మార్క్ 'అభివృద్ధి నమూనా' !

- పేదలను పీల్చి పిప్పిచేస్తూ ధనవంతులను మరింత సంపన్నులను చేస్తున్నారు : సీపీఐ(ఎం) విమర్శ



న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి దేశ ఆర్థిక వ్యవస్థ గురించి ఎంతలా గొప్పలు చెప్పినా 2024-25 సంవత్సరానికి కేంద్రం గురువారం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ దేశ కార్మికవర్గం ఎదుర్కొంటున్న దుర్భరమైన ఆర్థిక పరిస్థితులను బహిర్గతం చేసింది. ధనవంతులను మరింత సంపన్నులుగా, పేదలను మరింత నిరుపేదలుగా తయారుచేసేందుకు దుర్మార్గపూరితమైన మోడీ ప్రభుత్వ మార్క్ 'అభివృద్ధి' నమూనా ...7లో

భారత భవిష్యత్‌ను రూపొందించే బడ్జెట్ : ప్రధాని మోడీ



"మధ్యంతర బడ్జెట్ అభివృద్ధి చెందిన భారతదేశ (డెవలప్డ్ ఇండియా) పునాదిని బలోపేతం చేసే హామీని అందిస్తుంది. యువత, పేద, మహిళలు, రైతులు అనే డెవలప్డ్ ఇండియా నాలుగు స్తంభాలకు సాధికారతనిస్తుంది. ఇది భారత భవిష్యత్‌ను రూపొందించే బడ్జెట్. ఈ బడ్జెట్‌లో మొత్తం వ్యయం చారిత్రకంగా రూ.11,11,111 కోట్లకు పెరిగింది. బడ్జెట్ 21వ శతాబ్దపు ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనతో పాటు భారత్‌లోని యువతకు లక్షలాది కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది"

శ్వేత పత్రాన్ని స్వాగతిస్తున్నాం : చిదంబరం



2014కు ముందు ఆర్థిక వ్యవస్థ దుర్వినియోగంపై ప్రభుత్వం శ్వేత పత్రంతో ముందుకు వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంలో అన్నారు. అయితే, శ్వేత పత్రాన్ని స్వాగతిస్తున్నామనీ, అది వచ్చినపుడు దానిపై స్పందిస్తామని చిదంబరం తెలిపారు.

ఇది బీజేపీ ఫేర్‌వెల్ బడ్జెట్ : అఖిలేశ్ యాదవ్



ఇది బీజేపీ ప్రభుత్వ ఫేర్‌వెల్ బడ్జెట్ అని సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పీ) అధినేత, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ అన్నారు. దశాబ్ద కాలం పాలనలో ప్రజా వ్యతిరేక బడ్జెట్‌లతో కేంద్రం 'షేమ్‌ఫుల్' రికార్డును సృష్టించిందని విమర్శించారు. ఈ రికార్డు బ్రేక్ కాదనీ, ఎందుకంటే సానుకూల ప్రభుత్వం ఏర్పాటయ్యే సమయం ఆసన్నమైందని తెలిపారు.

కేఆర్ఎంబీ చేతికి సాగర్, శ్రీశైలం !

తెలంగాణ, ఏపీ అంగీకారం

- 50 శాతం వాటాకు కట్టుబడి ఉన్నాం : తెలంగాణ ఈఎన్సీ మురళీధర్
- అప్పగింతకు ఓకే: ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కి అప్పగిస్తూ తెలంగాణ, ఏపీ అంగీకరించాయి. కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాల మేరకు బుధవారం హైదరాబాద్‌లోని జలసౌధలో సమావేశం జరిగింది. ఇందులో కేఆర్ఎంబీ అధికారులు తెలంగాణ, ఏపీ సాగునీటి శాఖ ఈఎన్సీలు పాల్గొన్నారు. దాదాపు రెండు గంటలపాటు భేటీ సాగింది. ఈ భేటీలో కష్ణాబోర్డు ప్రాజెక్టుల ఆపరేషన్‌కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒప్పుకున్నాయి. నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీదే నిర్ణయమని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు తమ తమ ప్రభుత్వాల అభిప్రాయాలు తెలియజేసినట్టు తెలిసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేందుకు బోర్డు ప్రత్యేక దృష్టిపెట్టనుంది. సాగర్‌ను తెలంగాణ సిబ్బంది, శ్రీశైలంను ఏపీ సిబ్బంది ద్వారా బోర్డు పర్యవేక్షణ చేయనుంది. ఈమేరకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

బోర్డుకు లేఖలు రాశాం : తెలంగాణ ఈఎన్సీ మురళీధర్

ఈ సందర్భంగా తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ...15లో

త్వరలో మరో రెండు గ్యారంటీలు

అమలుకు ఓటాన్ అకౌంట్లోనే నిధుల కేటాయింపు

- అర్హులందరికీ లబ్ధి చేకూరేలా పథకాల అమలు
- అర్హులెవ్వరికీ నష్టం జరగకుండా చర్యలు : ప్రజా పాలన దరఖాస్తుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేశామనీ, త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం హైదరాబాద్ సచివాలయంలో క్యాబినేట్ సబ్ కమిటీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. వీటి అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ...15లో

నేడు ఇంద్రవెల్లికి సీఎం రేవంత్‌రెడ్డి



- సీఎం హోదాలో తొలిసారి జిల్లా పర్యటన
- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ సమాయత్తం

వివరాలు 15లో

కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనే నేను..



- ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్... గజ్వేల్ ఎమ్మెల్యేగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆయనతో ...7లో

వాళ్లే తిట్టుకుంటారు.. వాళ్లే దిగిపోతారు..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో భేటీలో కేసీఆర్ ...6లో

కదంతొక్కిన విద్యార్థి లోకం



- ఎన్ఈపీని తిరస్కరించాలి, విద్యరంగాన్ని కాపాడాలి
- ర్యాలీని ప్రారంభించిన మంత్రి ఉదయనిధి స్టాలిన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)ని వ్యతిరేకిస్తూ తమిళనాడులోని చెన్నైలో విద్యార్థి లోకం కదంతొక్కారు. దేశంలోని దక్షిణ ప్రాంతంలోని రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం 'ఎన్ఈపీని ...7లో

నేటి నుంచే ప్రత్యేక పాలన

గెజిటెడ్ అధికారులకు బాధ్యతల అప్పగింత

- ముగిసిన సర్పంచుల పదవీకాలం
- ప్రత్యేకాధికారులకు, గ్రామ కార్యదర్శులకు జాయింట్ చెక్‌పవర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం గురువారంతో ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రంలోని 12,679 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక పాలన అమల్లోకి రానున్నది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ప్రత్యేకాధికారులను నియమిస్తున్నట్టు ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేక అధికారులుగా గెజిటెడ్ ఆఫీసర్లను నియమిస్తూ గ్రామాల వారీగా జాబితాను కలెక్టర్లు విడుదల చేశారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారి జాబితాలో తహశీల్దార్లు, డిప్యూటీ, నాయబ్ తహశీల్దార్లు, ఎమ్‌పీడీఓ, ఎమ్‌పీఓ, ఏఈ(పీఆర్), డిప్యూటీ ఈఈ(పీఆర్), తహశీల్దార్లు, ఎమ్‌ఏఓ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు(వెటర్నరీ డాక్టర్లు), ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఐబీ ఏఈఈ, డీఈఈలు, మిషన్ భగీరథ అధికారులు, ఎమ్ఈఓలు ఉన్నారు. అన్ని గ్రామాలకు గెజిటెడ్ అధికారులను నియమించే వెసులుబాటు లేకపోవడంతో రెండు, మూడు గ్రామాలకు ఒక అధికారిని నియమించారు. మేజర్ గ్రామ పంచాయతీలకు ఎక్కువగా ఎమ్‌పీడీఓలు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్ శాఖ మండల అధికారి ఉన్నారు. ప్రత్యేకాధికారులకు, గ్రామ కార్యదర్శులకు జాయింట్ చెక్ పవర్ ఉంటుంది. సర్పంచుల పదవీ కాలం ఫిబ్రవరి ఒకటో తేదీతో ముగిసిన విషయం తెలిసిందే. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018లో సెక్షన్ 136(3)(3) ప్రకారం శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారులు పాలనాధికారాలను కలిగి ఉంటారు. సర్పంచుల నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన డిజిటల్ కీలు, చెక్కుబుక్కులను, ఇతర రికార్డులను గ్రామ కార్యదర్శులు గురువారం సాయంత్రమే స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా రికార్డులు, డిజిటల్ కీలు ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచులను రాష్ట్ర ప్రభుత్వం ...7లో

ప్రమాణస్వీకారంలో ఆలస్యమెందుకు?


చంపాయ్ సోరెన్ (ఫైల్)

జార్ఖండ్ గవర్నర్‌పై కాంగ్రెస్ మండిపాటు

- బీహార్‌లో గంటల్లోనే చేయించారు కదా అని నిలదీత

న్యూఢిల్లీ : జార్ఖండ్ నూతన ముఖ్యమంత్రిగా ఛాంపై సొరేన్‌తో ప్రమాణస్వీకారం చేయించడంలో జరుగుతున్న జాప్యంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పొరుగున ఉన్న బీహార్‌లో నితీష్ కుమార్‌తో ప్రమాణస్వీకారం చేయించడంలో ప్రదర్శించిన వేగం జార్ఖండ్‌లో ఎందుకు కన్పించడం లేదని ప్రశ్నించింది. కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మనుసింఘ్వీ గురువారం విలేకరులతో మాట్లాడుతూ 'హేమంత్ సొరేన్ ఎన్డీఏలో చేరి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేది. బీజేపీ వాషింగ్ మిషన్లో ఆయన శుభ్రపడే వారు. ప్రపంచంలోనే అత్యంత పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాన్ని మన దేశంలో బీజేపీ స్థాపించింది. అక్కడ ఒకే ఒక అంశంపై పీహెచ్‌డీలు, పోస్ట్ డాక్టరేట్లు ఇస్తారు. అదేమంటే ఎన్నికైన ప్రభుత్వాలను ఎలా కూల్చేయాలి, ఎన్నికైన ప్రభుత్వాలను ఎలా మైనారిటీలో పడేయాలి, ఫిరాయింపుల్ని ఎలా ప్రోత్సహించాలి, ఈ చర్యలకు ఎలా ప్రేరణ కలిగించాలి అనేదే ఆ అంశం' అని ఎద్దేవా చేశారు.

హేమంత్ సొరేన్ రాజీనామా అనంతరం జార్ఖండ్‌పై అనేక గంటలుగా నిశ్శబ్దత ...15లో



అరెస్టును సవాలు చేస్తూ..

- సుప్రీం తలుపు తట్టిన సోరేన్
- నేడు విచారణ

న్యూఢిల్లీ : భూ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు తనను అరెస్ట్ చేయడాన్ని సవాలు చేస్తూ జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై అత్యవసరంగా విచారణ జరపాలని సోరేన్ తరఫు వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును అభ్యర్థించారు. సోరేన్ పిటిషన్‌పై ...15లో

ఫామ్ నెం. ఐఎన్‌సి-19
ప్రకటన

(కంపెనీల(వ్యవస్థాపన) రూల్స్, 2014లోని 22వ నిబంధన ప్రకారం)
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 8 ప్రకారం వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన

డివిఎ ప్రొడక్ట్స్& సర్వీసెస్ విషయంలో, (సిఐఎన్:యు93030టిజి2013ఎన్‌పిఎల్085942) దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నెం.95/1, ఫేజ్-2, ఐడిఎ, చెర్లపల్లి, హైదరాబాద్-500051, తెలంగాణ, ఇండియా, కంపెనీల చట్టం,1956లోని సెక్షన్ 25ప్రకారం దీని యొక్క వ్యవస్థాపన జరిగింది (ప్రస్తుతం కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 8)

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 8 ప్రకారం మరియు దీనితో పాటుగా చదవదగిన కంపెనీస్ (వ్యవస్థాపన)రూల్స్,2014లోని రూల్ 21 ప్రకారం ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, ప్రస్తుత కంపెనీని ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చే ఉద్దేశంతో మరియు దీని యొక్క మార్పునకు సంబంధించి సంగ్రహించేందుకు 02,జనవరి,2024 తేదీన, గురువారం నిర్వహించబడిన అసాధారణ సర్వ సభ్య సమావేశంలో ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టబడింది. ఈమేరకు రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేయబడింది.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క మార్పు/స్టేటస్ పట్ల ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్టయితే/ ఎవరైనా ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉన్నట్టయితే వారి యొక్క అభ్యంతరాలను లేదా అసక్తిని ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 30 రోజుల్లోపు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సంబంధిత రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, మూడో అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ, ఇండియా చిరునామాలో వ్యక్తపర్చాలి. దీనితో పాటు అప్లికంట్ కంపెనీకి కూడా కాపీని పైన పేర్కొన్న కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామాకు పంపించాలి.

దరఖాస్తుదారుడి కొరకు మరియు తరఫున
డివిఎ ప్రొడక్ట్స్& సర్వీసెస్ కొరకు
సం/-
అను కాశ్యాప్ దర్
తేది:01,ఫిబ్రవరి,2024 డైరెక్టర్ (డిఐఎన్: 00672267)

ఫామ్ నెం. యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద **సాన్‌హెరాక్ హాస్పిటాలిటీ ఎల్ఎల్‌పి** (ఎఎవి-1909), ఎల్ఎల్‌పి వారు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఐ), ప్లాట్ నెం.6,7,8, సెక్టర్ 5, ఐఎంటి మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా)/ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఎట్ హైదరాబాద్, తెలంగాణ వారికి **సాన్‌హెరాక్ హాస్పిటాలిటీ ప్రయివేట్ లిమిటెడ్** గా రిజిస్టర్ చేయాలని దరఖాస్తు చేశారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:
వాణిజ్య నిర్వాహణలో భాగంగా స్వీయ నిర్మాణం, స్వీకరించడం, హోటల్, రిసార్టులు, కార్పొరేట్లకు గెస్ట్‌హౌస్‌లు అద్దెకు ఇవ్వడం, రెస్టారెంట్లు, కేఫ్‌లు, టావెర్ బార్లు, రిఫ్రెష్‌మెంట్ రూమ్‌లు, బోర్డు మరియు లాడ్జింగ్, హౌస్ కీపర్లు, క్లబ్బులు, టైమ్ షేరింగ్ హాలిడే రిసార్టులు, రెస్టారెంట్, కేఫ్, కేటరింగ్, బోర్డింగ్ టైమ్, ఫాస్ట్ ఫుడ్స్, ఇండస్ట్రియల్ ఫీడింగ్ క్యాంటీన్లు, లాండరీలు, రీడింగ్, రైటింగ్ మరియు న్యూస్‌పేపర్ రూమ్స్, షాపింగ్ సెంటర్లు, గ్రౌండ్స్, అమ్యూస్‌మెంట్ స్థలాలు, రిక్రియేషన్, కన్వెన్షన్, ప్రదర్శన శాలలు, సిమోసియమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్, బేకరి, కన్ఫెక్షనరీలు, వినోదద షోలు, హెయిర్‌డ్రెస్సర్స్ మరియు సుగంధ ద్రవ్యాలు తదితరమైనవి నిర్వహించడం.

8) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. చిరునామా: గెలాక్సీ టవర్స్, 21వ అంతస్తు, వింగ్-ఎ, సర్వే నెం.83/1, నాలెడ్జ్ సిటీ, రాయదుర్గ్ మాధాపూర్, హైదరాబాద్, షేక్‌పేట్, తెలంగాణ, ఇండియా, 500081.

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవై ఒక (21) రోజుల్లోపు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7, 8, సెక్టర్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా, హర్యానా-122050 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

దరఖాస్తుదారుల పేర్లు :
1) బాల వీర సత్య సుబ్రహ్మణ్యం గాదె, ఆరో రియాల్టి ప్రయివేట్ లిమిటెడ్ యొక్క అధీకృత సంతకందారు
2) రోహిత్ రెడ్డి పెనక, ఆరో ల్యాండ్ వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క అధీకృత సంతకందారు

తేది:31,జనవరి,2024
ప్రదేశం: హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము,
ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా.

ఆన్‌లైన్ ఈ-వేలము ప్రకటన

లేఖ నెం. వ్య.మా.క./ఇ/74/2023-24 తేది: 30.01.2024

వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఇబ్రహీంపట్నం పరిధిలో గల సమస్త ప్రజలకు తెలియపరుచుట ఏమనగా మార్కెట్ యార్డ్ నందు నిర్మించబడిన సి-బ్లాక్ కమర్షియల్ షాపుల సందలి షాప్ నెం.21 ఒక్క దుకాణము నెలసరి కనీస అద్దె రూ.20,000/- (అక్షరాల ఇరవై వేలు) గ నిర్ణయించబడినది మరియు షాపు కేటాయించుటకు ఈ-వేలము (Online E-auction System) తేది. 08-02-2024 రోజున జరుపబడును. సి-బ్లాక్ కమర్షియల్ షాప్ సందలి షాప్ నెం.21 జనరల్ కేటగిరి వారికి కేటాయించబడినది. దరఖాస్తు ఫారములు వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఇబ్రహీంపట్నం కార్యాలయము నందు రూ. 1000/- రుసుము చెల్లించి తేది. 03-02-2024, 05-02-2024 మరియు 6-2-2024 లోగ పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తుతో పాటుగా డిడి (డిమాండ్ డ్రాఫ్ట్) రూ. 50,000/- Secretary, Agril. Market Committee, Ibrahimpatnam పేరున డిడి తీసి తేది. 07-02-2024 సాయంత్రం 4.00 గం॥లలోగా కార్యాలయములో సమర్పించవలెను. ఇట్టి విషయములో పూర్తి వివరములకు దరఖాస్తు ఫారము కొరకు కార్యాలయ పని వేలలో సంప్రదించి పొందవచ్చును. ఆన్‌లైన్ ఈ-వేలము తేది. 08/02/2024 గురువారం రోజున ఉ॥ 11.00 గం॥లకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయమునందు నిర్వహించబడును. ఆన్‌లైన్ ఈ-వేలమునకు సంబంధించి పై అంశములను తిరస్కరించుటకు మరియు సమయాన్ని ఇట్టి మార్పులు గాని, రద్దు చేయుటకు పూర్తి అధికారము కార్యదర్శి మరియు శ్రీయుత జిల్లా మార్కెటింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా గారికి కలదు.

సం/- కార్యదర్శి
DIPR R.O.No.9975-PP/CL/ADVT/1/2023-24, Dt. 01-02-2024 వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఇబ్రహీంపట్నం.

వివిఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్: అజామాబాద్, హైదరాబాద్-500020, తెలంగాణ
ఫోన్: 91-40-27688000, ఫ్యాక్స్: 91-40-27615336
Email: investors@vstind.com, website: www.vsthyd.com
CIN:L29150TG1930PLC000576

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వంచే జారీచేసిన తాజా సర్క్యులర్ నెం. 9/2023, సెప్టెంబర్ 25, 2023 మరియు (సమయానుసారంగా అమలులోవున్న ఏదేని చట్టబద్ధమైన మార్పు(లు) లేదా రీ-ఎన్‌ఆక్ట్‌మెంట్స్‌తోసహా) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 మరియు దానిలోని రూల్స్, కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్స్) రూల్స్, 2014లోని రూల్ 20, 22తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 110 మరియు 108లోని నిబంధనలకు అనుగుణంగా తేది.22 జనవరి, 2024నాటి నోటీసులో పేర్కొన్న పత్యేక తీర్మానాలను ఎలక్ట్రానిక్ విధానం ('రిమోట్ ఇ-ఓటింగ్') ద్వారా ఓటింగ్‌చే పోస్టల్ బ్యాలట్ ద్వారా తీర్మానించుటకు ప్రతిపాధించబడింది.

26 జనవరి, 2024 (కటాఫ్ తేది) నాటికి సభ్యుల రిజిస్టర్‌లో పేర్లు కనిపించిన సభ్యులకు మాత్రమే కంపెనీ / డిపాజిటరీలతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన అట్టి సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ప్రకటనను పంపుట 1 ఫిబ్రవరి, 2024న కంపెనీ పూర్తిచేసింది. పోస్టల్ బ్యాలెట్ ప్రకటన మరియు ఎక్స్‌ప్లెనెటరీ స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న అన్ని పత్రాలను పోస్టల్ బ్యాలెట్ ప్రకటన డిస్పాచ్ చేసిన తేదీ నుండి 2 మార్చి, 2024 వరకు శనివారాలు & ఆదివారాలు మినహా అన్ని పనిదినముల్లో ఉదయం 11.00గం.ల నుండి మ॥1.00గం.లవరకు కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసులో తనిఖీ నిమిత్తం తెరిచి ఉంటాయి. ఇ-ఓటింగ్ కాలవ్యవధి **శుక్రవారం, 2 ఫిబ్రవరి, 2024 (ఐఎస్టీ ఉ॥ 9.00గం.ల) ప్రారంభమై మరియు శనివారం, 2 మార్చి, 2024 (ఐఎస్టీ సా॥5.00గం.లు)వరకు (రెండు రోజులతోసహా) ముగియును.**

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా., www.vsthyd.comలో ఉంచ బడుతుంది.

ఇ-ఓటింగ్ సదుపాయాన్ని అందించే ఏజెన్సీగా కెఫిన్ టెక్నాలజీస్‌ని కంపెనీ నియమించింది. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ మరియు ఇ-ఓటింగ్‌ను న్యాయమైన మరియు పారదర్శకంగా నిర్వహించడం కోసం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు శ్రీ బి.వి. శరవణ కుమార్‌ను (ACS No. 26944, CP No.11727) స్క్రూటినైజర్‌గా నియమించారు.

ఇ-ఓటింగ్ ఫలితాలు ఇ-ఓటింగ్ ముగిసిన రెండు పనిదినాలలోగా ప్రకటించబడతాయి. ఈ ఫలితాలను కంపెనీ వెబ్‌సైట్ i.e. www.vsthyd.com మరియు KFintech Website: https://evoting.kfintech.com నందు ఉంచడంలోపాటు స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేయబడును.

ప్రతిపాదిత తీర్మానాలు, ఒకవేళ ఆమోదించబడితే, పోస్టల్ బ్యాలెట్ విధానం అనగా 2 మార్చి, 2024 ద్వారా అవసరమైన సభ్యుల మెజారిటీ ద్వారా ఇ-ఓటింగ్ కొరకు నిర్దేశించిన చివరి తేదిన సక్రమంగా ఆమోదించినట్లుగా పరిగణించబడుతుంది.

పోస్టల్ బ్యాలెట్/రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని విచారణ/సందేహాలకల విషయంలో సభ్యులు, తరచుగా అడిగిన ప్రశ్నలు ("ఎఫ్ఎక్యూస్) మరియు కెఫిన్‌టెక్ వెబ్‌సైట్‌లోని ఇ-ఓటింగ్ యొక్క డౌన్‌లోడ్‌సెక్షన్‌లో లభించు సభ్యులకొరకు ఇ-ఓటింగ్ యూజర్ మ్యానువల్స్‌ను రిఫర్ చేసుకోవచ్చు లేదా టోల్ ఫ్రీ నెంబరు: 1800 309 4001పై సంప్రదించండి లేదా శ్రీ.మహమ్మద్ షనూర్, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, సెలెనియం టవర్ బి, ప్లాట్‌నెం.లు 31 & 32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ జిల్లా, నానక్రంగూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500032, టెలి: +91-40 67162222, ఇ-మెయిల్ ఐడి: mahammed.shanoor@kfintech.com వారిని సంప్రదించవచ్చును.

వివిఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
సం/- ఫణి కె. మంగిపూడి
కంపెనీ సెక్రటరీ మరియు వైస్ ప్రెసిడెంట్ - లీగల్ & సెక్రటేరియల్
No. ACS 17557
ప్రదేశం: హైదరాబాద్
తేది: 1 ఫిబ్రవరి, 2024

ఎంపీ టికెట్ల కోసం 41 దరఖాస్తులు

- డిప్యూటీ సీఎం భార్య మల్లు నందిని కూడా...

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీకి ఎంపీ టికెట్ల కోసం దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య పెరుగుతున్నది. మంగళవారం ఆరు దరఖాస్తులు వస్తే, బుధవారం మాత్రం ఏకంగా 35 మంది దరఖాస్తులు చేసుకు న్నారు. అందులో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార్య మల్లు నందిని పార్టీకి దరఖాస్తు చేసుకున్నారు. మహబూబ్‌నగర్‌కు 9, నాగర్‌క ర్నూల్‌కు 8, భువనగిరికి 6, ఖమ్మం 2, నిజామా బాద్‌కు మూడు చొప్పున అందాయి. ఖమ్మం కోసం మాజీ ఎంపీ వి. హనుమంతరావు, భువనగిరి నుంచి టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, చలగాని దయాకర్‌గౌడ్, నిజామాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితతోపాటు కె నగేష్, మంద జగన్నాథం దరఖాస్తులు చేసుకున్నారు.

కాంగ్రెస్ గూటికి విద్యాస్రవంతి

ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ విద్యాస్రవంతి కాంగ్రెస్ గూటికి చేరుకోనున్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.

ఉపకారవేతనాల నమోదుకు గడువు పెంపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2023-24 విద్యాసంవత్సరంలో తాజా, రెన్యూవల్ ఉపకారవేతనాల మంజూరు కోసం కళాశాలలు, విద్యార్థులు తెలంగాణ ఇ-పాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునే గడువును మార్చి 31 వరకు పొడిగించినట్టు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు 4,20,262 కొత్త విద్యార్థులు నమోదు చేసుకున్నారని తెలిపారు. వివిధ సెట్ పరీక్షల ఫలితాలు ఇటీవల విడుదల కావడంతో ఆయా విద్యార్థుల సౌకర్యార్థం ఈ గడువును పొడిగించినట్టు ఆయన పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో దూర దృష్టి

- రైతులు, యువకులు, మహిళలకు పెద్దపీట
- ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షులు మీలా జయదేవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓటాన్ ఎకౌంట్‌ను బడ్జెట్ దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిందని తెలంగాణ ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) అధ్యక్షులు మీలా జయదేవ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ గృహని ర్మాణం, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, వ్యవసాయం, ఆక్వాకల్చర్ రంగాలకు కేంద్ర బడ్జెట్లో భారీ ఊతమి స్తుందని తెలిపారు. రైతులు, మహిళలు, యువ కులకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేసినట్టు తెలిపారు. దేశ సామా జిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో అన్ని అంశాలను కవర్ చేశారని అన్నారు.

యుఆర్ సి-2 ఫారం

చాప్టర్ XX1 యొక్క పార్ట్-1 కింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇచ్చే ప్రకటన
(కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (నమోదుకు అధికారం) నిబంధనలు, 2014 యొక్క రూల్ 4(1) కు విరుద్ధంగా)

1. కంపెనీల చట్టం- 2013లోని సెక్షన్ 366లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం యాక్సిస్ ఇన్స్పెక్షన్ సొల్యూషన్స్ అనే రిజిస్టర్డ్ సంస్థను కంపెనీల చట్టం-2013లోని పార్ట్-1 చాప్టర్ ఎక్స్ఎక్స్1 కింద షేర్ల ద్వారా కంపెనీ లిమిటెడ్గా రిజిస్టర్ చేసుకోవచ్చని ఆర్వోసీ- తెలంగాణ రిజిస్ట్రార్కు దరఖాస్తు చేసుకోవాలి.
2. కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:- తనిఖీ, నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్, ట్రైనింగ్, కన్సల్టెన్సీ, మ్యాన్ పవర్ సప్లై, కాంట్రాక్టింగ్ మొదలైన వ్యాపారాలను కొనసాగించడానికి.
3. ప్రతిపాదిత మెమొరాండం ముసాయిదా మెమోరాండం, ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని కృష్ణా రెసిడెన్సీ, నిజాంపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తెలంగాణ, 500072 లోని ప్లాట్ నంబర్ ఎస్-1లోని కార్యాలయంలో పరిశీలించవచ్చు.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరాలున్న ఎవరైనా తమ అభ్యంతరాలను రిజిస్ట్రార్, 4వ అంతస్తు, ఐఎఫ్సీఐ టవర్, 61, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-110019కు లిఖితపూర్వకంగా ఈ నోటీసు వెలువడిన తేదీ నుంచి 21 రోజుల్లోగా, కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలోని కంపెనీకి లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చు.

దరఖాస్తుదారుడి పేర్లు.
పి.ధనుంజయ్
Dated. 01/02/2024

PUBLIC NOTICE

General public notice are hereby noticed/ informed that **M/s. CASPEX** represented by Partners **Mr. VEERAPANENI RAVI SHANKER & Mrs. VEERAPANENI INDUMATHI** having its registered office at H NO. 8-3-430/1/5, NEW SCIENCE COLLEGE SOCIETY, YELLAREDDYGUDA, HYDERABAD TS-500073, India has decided to dissolve the Partnership firm having PAN AACFE9432E and GST N. 36AACFE9432E1ZL any person having any claim or objections may inform to the undersigned in writing a week from today failing which we will proceed with this dissolution process as if there are no objections or claims from anyone.

-Sd- M/s. CASPEX
represented by its partners
Mr. VEERAPANENI RAVI SHANKER & Mrs. VEERAPANENI INDUMATHI
H NO. 8-3-430/1/5, NEW SCIENCE COLLEGE SOCIETY, YELLAREDDYGUDA, HYDERABAD TS-500073, India
Mobile No 9849149084.

మోడీ పాలనలో పేదల సొంతింటి కల నెరవేరలేదు

- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో పేదల సొంతింటి కల నేరవేరలేదని రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఓట్ ఆన్ ఆకౌంట్ బడ్జెట్‌లో అర్హులైన వారికి ఇండ్ల కొనుగోలు, సొంతింటి నిర్మాణం కోసం హౌసింగ్ స్కీమ్ తీసుకువచ్చి బస్తీలు అద్దె ఇండ్లలో ఉండేవారి సొంతింటి కలను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడంపట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఐదేండ్లలో దేశంలోని పేదలందరికీ ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తామని బీజేపీ 2014, 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందనీ, పదేండ్లు గడిచినా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయకుండా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ లోకసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వచ్చే ఐదేండ్లలో రెండు లక్షల ఇండ్లు నిర్మిస్తామని ప్రకటించడం ఎన్నికల లబ్దికోసమే తప్ప పేదవారికి న్యాయం చేయాలన్న ఆలోచన బీజేపీకి ఏమాత్రం లేదని విమర్శించారు. సామాన్యుడి వేదనను మోదీ ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని దుయ్యబట్టారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఎసిపిసి-హిమాయత్‌నగర్, రెండో అంతస్తు, సిసిపిఎల్ స్టెర్లింగ్ బిల్డింగ్, తెలుగు అకాడమి రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత & హామీదారులు బ్యాంక్ నుంచి పొందిన రుణ సౌకర్యాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా వారి యొక్క రుణాలను బ్యాంక్ నాన్ పెర్‌ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగిందని తెలియజేయనైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాకు నోటీసులను పంపగా అవి బట్వాడా కాకుండానే తిరుగు రశీదు లేకుండానే తిరిగివచ్చిన నేపథ్యంలో బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు పేరు/ నోటీసు తేది/ ఎన్‌పిఎ తేది	ఆస్తుల యొక్క వివరాలు/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	బకాయి ఉన్న మొత్తం
1)	కారబూజ మారుతి చక్రవర్తి, తండ్రి: కె.కృష్ణయ్య, ఫ్లాట్ నెం.34, శివపురి ఎన్‌క్లేవ్, వివేకానంద నగర్, బోడుప్పల్, రంగారెడ్డి జిల్లా-500092. అకౌంట్ నెంబర్లు: 38200133191, 38201994208 బ్రాంచ్: ఎంసి ట్యాంక్ బండ్ (20432) డిమాండ్ నోటీసు తేది:25-01-2024 ఎన్‌పిఎ తేది: 13-01-2024	ఆస్తికి సంబంధించి డూప్లెక్స్ నెం.7-196 ప్లాట్ నెం.196, సర్వే నెం.8(పార్ట్), 9/19/2ఎం 10పార్ట్ మరియు 12పార్ట్ మరియు 12/ఏ, 12/ఏ& 12, విస్తీర్ణం 244చ.గ. లేదా 203.98చ.మీ. ఫ్లింత్ ఏరియా 1711చ.అ. (ఆర్సీసీ పైకప్పుతో కూడిన స్వభావం) హవెన్ ఇస్మాయిల్‌ఖాన్‌గూడ గ్రామం & జిపి, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్ఆర్‌ఓ. ఘట్‌కేసర్, రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ నెం.3415/2019, తేది:25-03-2019, సదరు డాక్యుమెంట్ శ్రీ కారబూజ మారుతి చక్రవర్తి, తండ్రి: కె.కృష్ణయ్య పేరిట ఉన్నది. దీని యొక్క హద్దులు: ఉత్తరం:40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.197, తూర్పు: ప్లాట్ నెం.174, పడమర:40'వెడల్పు రోడ్డు.	రూ. 34,68,164/- 25-01-2024 నాటికి వడ్డీ, చార్జీలు మరియు ఇన్సిడెంటల్ వ్యయాలను కలుపుకొని

సబ్‌స్టిట్యూటెడ్ మార్గాల ద్వారా నోటీసులు పంపించేందుకు చర్యలు తీసుకోబడినవి. పైన పేర్కొన్న రుణగ్రహీత (లు)కు మరియు/ లేదా వారి యొక్క హామీదారుడు/లకు (ఒకవేళ వర్తింపదగినట్టయితే) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా తమరు బ్యాంకుకు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ పత్రికా ప్రకటన నోటీసు ప్రచురించిన తేదీ నుంచి 60రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది, లేని పక్షంలో 60రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయనైనది.

తేది:01-02-2024, ప్రదేశం :హైదరాబాద్ అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రకటన

ఫామ్ నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్ 30కు అనుగుణంగా)
కేంద్ర ప్రభుత్వం ఎదుట
రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ రూల్ (5) విషయంలో మరియు

ఇండోస్పేస్ పార్క్ శంషాబాద్ ప్రయివేట్ లిమిటెడ్ (ఇంతకుముందు ఇండోస్పేస్ పార్క్ శంషాబాద్ లిమిటెడ్ మరియు జిఎంఆర్ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ అస్సెట్స్ లిమిటెడ్ పేరిట వ్యవస్థాపన జరిగింది) విషయంలో (సిఐఎన్: యు70109టిజి2020పిటిసి146262) దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ప్లాట్ నెం.42-49, హార్డ్‌వేర్ పార్క్, శ్రీశైలం హైవే, రోడ్ నెం.2, ఇమారత్ కంచ, మహేశ్వరం మండలం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500005, ఇండియా.

.... పిటిషనర్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం కంపెనీ వారు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో పిటిషనర్ కంపెనీ మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం **1, ఫిబ్రవరి,2024 తేదీన** నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని **"తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్"** నుంచి **" మహారాష్ట్ర రాష్ట్రంలోని ముంబయి"** నకు మార్చాలని తీర్మానించింది.

మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం షిఫ్టింగ్‌నకు/ మార్పుకు సంబంధించిన ప్రతిపాదన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్టయితే **ఎంసిఎ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా** అతడు/ ఆమె/వారి యొక్క తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా **రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం** చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 14 (పద్నాలుగు) రోజుల్లోపు అసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయొచ్చు. దీనితో పాటు అప్లికంట్ కాపీని జతచేసి కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా:ప్లాట్ నెం.42-49, హార్డ్‌వేర్ పార్క్, శ్రీశైలం హైవే, రోడ్ నెం.2, ఇమారత్ కంచ, మహేశ్వరం మండలం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500005, ఇండియా చిరునామా వద్ద సంప్రదించాలి.

దరఖాస్తుదారు కొరకు మరియు తరఫున
ఇండోస్పేస్ పార్క్ శంషాబాద్ ప్రయివేట్ లిమిటెడ్
సం/-
అభిలాష్ పసుపులేటి
డైరెక్టర్
డిఐఎన్:09572605
తేది:02-02-2024
ప్రదేశం: ముంబయి
చిరునామా: ఎ-104, గ్రీన్‌ఫీల్డ్ సిహెచ్ఎస్, ఠాకూర్ కాంప్లెక్స్, కందివాలి ఈస్ట్, ముంబయి-400101.

PRISM JOHNSON LIMITED

CIN : L26942TG1992PLC014033

Registered Office : 305, Laxmi Niwas Apartments, Ameerpet, Hyderabad - 500 016
Phone : +91-40-23400218 ; Fax : +91-40-23402249
e-mail : investor@prismjohnson.in ; website : www.prismjohnson.in
Corporate Office : Rahejas, Main Avenue, V. P. Road, Santacruz (West), Mumbai - 400 054

EXTRACT OF CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2023

₹ Crores

Particulars	Unaudited Quarter ended		Unaudited Nine Month ended	Audited Year ended
	Dec. 31, 2023	Dec. 31, 2022	Dec. 31, 2023	March 31, 2023
Total Income from operations	1,728.33	1,774.30	5,508.29	7,360.52
Net Profit/(Loss) before share in Profit of Associates & Joint Ventures, Exceptional item and Tax	(12.70)	(77.98)	(26.21)	(180.60)
Net Profit/(Loss) for the period before tax and after Exceptional item	(8.97)	(76.99)	231.92	(177.79)
Net Profit/(Loss) for the period after tax	(11.47)	(63.35)	192.43	(157.73)
Total Comprehensive Income/(Loss) for the period *(comprising profit/(loss) for the period after tax and other comprehensive income after tax)*	(9.32)	(62.35)	200.08	(182.71)
Paid-up Equity Share Capital (Face value ₹ 10/- per share)	503.36	503.36	503.36	503.36
Reserves	904.44	702.06	904.44	703.33
Net Worth	1,407.80	1,205.42	1,407.80	1,206.69
Earnings Per Share (of ₹ 10/- each) (Not Annualised) Basic & Diluted (₹)	(0.07)	(1.06)	3.92	(2.05)
Outstanding Debt	1,243.87	1,712.39	1,243.87	1,467.65
Capital Redemption Reserve	13.94	12.69	13.94	12.69
Debt Service Coverage Ratio (times)	1.96	1.00	1.83	0.99
Interest Service Coverage Ratio (times)	2.75	1.63	4.98	2.33
Debt - Equity Ratio (times)	0.88	1.42	0.88	1.22

Notes :

(1) Key Standalone Financial information :

₹ Crores

Particulars	Unaudited Quarter ended		Unaudited Nine month ended	Audited Year ended
	Dec. 31, 2023	Dec. 31, 2022	Dec. 31, 2023	March 31, 2023
Total Income from operations	1,657.27	1,610.91	5,100.84	6,711.46
Net Profit/(Loss) before Tax	2.47	(59.79)	222.48	(84.18)
Net Profit/(Loss) after Tax	1.78	(44.74)	190.40	(58.86)

(2) The above is an extract of the detailed format of unaudited Financial Results filed with the Stock Exchanges under regulation 33 and 52 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the unaudited Financial Results is available on the Stock Exchange's websites viz. www.nseindia.com, www.bseindia.com and on the Company's website www.prismjohnson.in.

(3) For other line items referred in regulation 52(4) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, pertinent disclosures have been made to the Stock Exchanges and can be accessed on the Stock Exchange's websites viz. www.nseindia.com, www.bseindia.com and on the Company's website www.prismjohnson.in.

For and on behalf of the Board of Directors

Place : Mumbai
Date : February 1, 2024

Vijay Aggarwal
Managing Director

PRISM CEMENT दूर की सोच | JOHNSON Not just tiles, Lifestyles. | PRISM RMC Complete Concrete Solutions

ANGEL ONE LIMITED

Regd. Off: 601, 6th Floor, Ackruti Star, Central Road, MIDC, Andheri East, Mumbai - 400093
SEBI Registration No (Stock Broker): INZ000161534

PUBLIC NOTICE

Name of SB/AP	Trade Name of SB/AP	NSE Reg. No.	BSE REG. NO.	Regd Address of SB/AP
K RAMU	K RAMU	AP0397162251	AP0106120169513	2-2-56/A/1, 2nd Floor, Sri Satya Sai Nilayam Rahet Nagar, Amberpet, Hyderabad, Telangana, India,500013

This is to inform/confirm that we have discontinued our Business Relations with the above mentioned Authorized Persons. Clients and General Public are warned against Dealing in with them in his/their capacity as our Authorized Persons and we hereby confirm that we will not be liable in any manner for any consequence of such dealings/deals.
Clients are requested to contact our centralized desk 022-3355 1111/4218/5454 or email us to support@angelbroking.com.

Date : 02.02.2024
Place : Telangana

For ANGEL ONE LTD
Sd/-
Authorised Signatory

సబ్సిడీలకు కోతలు

ఆహారం, గ్యాస్, పెట్రోల్, యూరియా వంటి ఎరువులకు తగ్గిన కేటాయింపులు





అంగన్‌వాడీలు, పంట బీమాకు కోత

ఉపాధి హామీ, పీఎం కిసాన్‌కు పెంపు లేదు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో సామాన్య, పేదలు, రైతులకు సంబంధించిన వాటిపై కేంద్ర ప్రభుత్వం కోత విధించింది. ఆహారం, వంటగ్యాస్, పెట్రోలియం, యూరియా వంటి ఎరువులకు బడ్జెట్ కేటాయింపులు తగ్గాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో సామాన్య, పేద ప్రజలకు ఎటువంటి ఉపశమనం కలగలేదు. పైగా ఆయా వర్గాలకు సంబంధించిన రంగాల కేటాయింపుల్లో కోత విధించారు. ఆహారానికి సంబంధించి 2022-23 బడ్జెట్‌లో రూ.2,72,802 కోట్లు కేటాయించగా, 2022-23లో దాన్ని రూ.2,12,332 కోట్లకు తగ్గించారు. దాన్ని 2024-25 బడ్జెట్‌లో రూ.2,05,250 కోట్లకు తగ్గించారు. ప్రజా పంపిణీకి 2023-24లో రూ 137.36 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.106.73 కోట్లకు తగ్గించారు. గ్యాస్ సబ్సిడీకి 2023-24లో రూ 12,240 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.11,925.01 కోట్లకు తగ్గించారు.

పెట్రోలియంకు సంబంధించి 2023-24 బడ్జెట్‌లో రూ.12,240 కోట్లు కేటాయించగా, దాన్ని 2024-25 బడ్జెట్‌లో రూ.11,925 కోట్లకు తగ్గించారు. రైతులకు సంబంధించిన ముఖ్యమైన ఎరువులకు 2022-23 బడ్జెట్‌లో రూ. 2,51,339 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ.1,88,894 కోట్లకు తగ్గించారు. దాన్ని 2024-25 బడ్జెట్‌లో రూ.1,64,000 కోట్లకు తగ్గించారు. అందులోనూ యూరియాకు 2022-23 బడ్జెట్‌లో రూ.1,65,217 కోట్లు కేటాయించగా, 2023-24లో దాన్ని రూ.1,31,100 కోట్లకు తగ్గించారు. 2024-25 బడ్జెట్‌లో రూ.1,19,000 కోట్లకు తగ్గించారు. పంటల బీమా పథకానికి సంబంధించి 2023-24 బడ్జెట్‌లో రూ.15,000 కోట్లు కేటాయించగా, దాన్ని 2024-25 బడ్జెట్‌లో రూ.14,600 కోట్లకు తగ్గించారు.

నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్ఆర్ హెచ్ఎం)కు కేటాయింపులే లేవు. స్మార్ట్ సిటీలకు 2023-24లో రూ 13,200 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.10,400 కోట్లకు తగ్గించారు. అంగన్‌వాడీలకు 2023-24లో రూ 21,523 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.21,200 కోట్లకు తగ్గించారు. అంటే రూ. 323 కోట్లు తగ్గించారు. మహిళా భద్రత పథకాల కేటాయింపుల్లో భారీ కోత విధించారు. 2023-24లో రూ 1,009 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.155 కోట్లకు తగ్గించారు.

ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులకు సంబంధించి 2023-24 బడ్జెట్‌లో రూ.34,354 కోట్లు కేటాయించగా, దాన్ని సవరించిన అంచనాల్లో రూ.32,800 కోట్లకు తగ్గించారు. 2024-25 బడ్జెట్‌లో రూ.31,107 కోట్లకు తగ్గించారు. అంటే రూ.3,247 కోట్లు తగ్గించారు. కోల్ ఇండియా లిమిటెడ్‌కు భారీ కోత పడింది. 2023-24లో రూ 16,500 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.15,500 కోట్లకు తగ్గించారు. ఎన్ఎల్సి ఇండియా లిమిటెడ్‌కు 2023-24లో రూ 2,880 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.2,429 కోట్లకు తగ్గించారు.

సాంస్కృతిక పథకాలకు 2023-24లో రూ 808.77 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.520.24 కోట్లకు తగ్గించారు. అకాడమీ, మ్యూజియంలకు బడ్జెట్‌లో కోత విధించారు. అకాడమీలకు సంబంధించి 2023-24లో రూ.435.45 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.389.37 కోట్లకు తగ్గించారు. మ్యూజియంలకు సంబంధించి 2023-24లో రూ 389.40 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.373.70 కోట్లకు తగ్గించారు. పిఎంకిసాన్, ఉపాధి హామీకి ఎటువంటి పెంపుదల లేదు. గతంలో కేటాయించిన వాటినే కాపీ, పేస్టు చేశారు.

పెరిగిన దేశం అప్పు

ఆరేండ్లలో దాదాపు రూ.82 లక్షల కోట్లు పెరిగిన రుణం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వ హయాంలో అప్పు విపరీతంగా పెరిగిపోతున్నది. ఆరేండ్లలో దాదాపు రూ.82 లక్షల కోట్లకు అప్పు పెరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఈ అప్పులు బహిర్గతమయ్యాయి. 2024 మార్చి 31 నాటికి రూ.168,72,554.16 కోట్లు అప్పు ఉంటే, 2025 మార్చి 31 నాటికి అది కాస్తా రూ. 183,67,132.46 కోట్లకు పెరుగుతుందని అంచనా వేసింది. అంటే ఏడాదిలోనే రూ.14,94,577.85 కోట్ల అప్పు పెరుగుతుందని ప్రభుత్వ బడ్జెట్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. 2019-20లో రూ.101,98,173.64 కోట్ల అప్పు ఉంటే, అదికాస్తా 2024-25 నాటికి రూ.183,67,132.46 కోట్లకు పెరగనున్నది. అంటే, రూ.81,68,958.81 కోట్ల అప్పు పెరిగింది.

2024 మార్చి 31 నాటికి..

దేశీయ అప్పు	: రూ.163,35,070.06 కోట్లు
విదేశీ అప్పు	: రూ.5,37,484.10 కోట్లు
మొత్తం	: రూ.168,72,554.16 కోట్లు

2025 మార్చి 31 నాటికి..

దేశీయ అప్పు	: రూ.177,92,204.95 కోట్లు
విదేశీ అప్పు	: రూ.5,74,927.51 కోట్లు
మొత్తం	: రూ.183,67,132.46 కోట్లు

ఆరేండ్లలో పెరిగిన అప్పుల వివరాలు

ఏడాది	అప్పు (కోట్లల్లో)
2019-20	రూ.101,98,173.64
2020-21	రూ.120,58,987.40
2021-22	రూ.135,45,605.78
2022-23	రూ. 152,23,605.78
2023-24	రూ.168,72,554.16
2024-25	రూ.183,67,132.46

కేంద్ర పన్నుల్లో వాటా కింద

తెలంగాణకు రూ.25,639 కోట్లు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్ర పన్నుల్లో వాటా కింద తెలంగాణకు రూ.25,639 కోట్లు రానున్నాయి. అందులో కార్పొరేట్ పన్ను రూ.8,051.77 కోట్లు, ఆదాయపు పన్ను రూ.8,872.10 కోట్లు, సంపద పన్ను - 0.26 కోట్లు, సెంట్రల్ జీఎస్టీ రూ.7,838.82 కోట్లు, కస్టమ్స్ రూ.523.20 కోట్లు, కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ రూ.312.84 కోట్లు, సర్వీస్ టాక్స్ రూ.0.86 కోట్లు, ఇతర పన్నులు, డ్యూటీలు కలిపి రూ.40.51 కోట్లు తెలంగాణకు రానున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌కు.. రూ.49,364 కోట్లు



ఆంధ్రప్రదేశ్‌కు రూ.49,364.61కోట్లు (4.047శాతం) రానుంది. అందులో కార్పొరేట్ పన్ను రూ.15,502.14 కోట్లు, ఆదాయపు పన్ను రూ.17,081.54 కోట్లు, సంపద పన్ను - 0.50 కోట్లు, సెంట్రల్ జీఎస్టీ రూ.15,092.15 కోట్లు, కస్టమ్స్ రూ.1,007.31 కోట్లు, కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ రూ.602.32 కోట్లు, సర్వీస్ టాక్స్ రూ.1.66 కోట్లు, ఇతర పన్నులు, డ్యూటీలు కలిపి రూ.77.99 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు రానున్నాయి. అలాగే.. కేంద్ర పన్నుల్లో ఉత్తరప్రదేశ్ (రూ. 2,18,816.84 కోట్లు), బీహార్ (రూ. 1,22,685.76 కోట్లు), మధ్యప్రదేశ్ (రూ.95,752.96 కోట్లు), పశ్చిమ బెంగాల్ (రూ. 91,764.26 కోట్లు), మహారాష్ట్ర (రూ. 7,053.69 కోట్లు), రాజస్థాన్ (రూ. 73,504.11 కోట్లు) రాష్ట్రాలకు అత్యధిక వాటా వెళ్తుంది.



కేటాయింపులు ఇలా..

- మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు
- రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
- రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు
- హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.78లక్షలకోట్లు
- ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.2.13లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువుల కోసం రూ.1.68లక్షలకోట్లు
- కమ్యూనికేషన్ రంగానికి రూ.1.37లక్షలకోట్లు
- గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రూ.86వేలకోట్లు
- ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.7500కోట్లు
- పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.6,200కోట్లు
- సెమీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ.6,903కోట్లు
- సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ.8500కోట్లు
- గ్రీన్ హైడ్రోజన్‌కు రూ.600కోట్లు

బడ్జెట్‌పై ఐద్వా అసంతృప్తి

మహిళా సాధికారతపై మోసపూరిత ప్రకటనలని విమర్శ



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ పట్ల ఐద్వా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇది, ఎన్నికల ముందు ప్రచార పత్రం తప్ప మరొకటి కాదని విమర్శించింది. మహిళా సాధికారతలో విజయాల గురించి ఈ ప్రభుత్వం ఆర్భాటంగా చేస్తున్న ప్రచారాన్ని మహిళల ఉపాధి అవకాశాలు క్షీణించడం, కొనసాగుతున్న ఆర్థిక దుస్థితి, పెరుగుతున్న ఆకలి వంటి వాటిల్లో చూడాలని ఐద్వా పేర్కొంది. ఇవన్నీ కలిసి మహిళల జీవితాల్లో అంతులేని కష్టాలను నింపుతున్నాయని పేర్కొంది. ఆర్థిక మంత్రి వాస్తవిక పరిస్థితులను గమనంలోకి తీసుకోవాలని, మహిళలను మోసం చేయడాన్ని ఆపాలని ఐద్వా కోరింది. 2014-2021 మధ్య కాలంలో మహిళా కార్మికుల ఆత్మహత్యలు 137శాతం పెరిగాయని తెలిపింది. మహిళల సాధికారత అనేది పెట్టుబడులపై కాదని, ఫలితాలపై ఆధారపడి వుంటుందని ఆర్థిక మంత్రి వ్యాఖ్యానించారని, అంటే దానర్థం మహిళాభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయింపులు కీలకం కాదని చెప్పకనే చెబుతున్నారని విమర్శించింది. మహిళా లబ్దిదారుల సంఖ్య గణనీయంగా వున్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ గురించి అస్సలు ప్రస్తావనే లేదని, ఈ పథకాన్ని మొత్తంగా నిలిపివేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని స్పష్టమవుతోందని ఐద్వా పేర్కొంది. గత బడ్జెట్‌లో ప్రకటించిన బాలికల పొదుపు మొత్తాల పథకం ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. పైగా జన ధన్ పథకంలో మోసాల గురించి కాగ్ బట్టబయలు చేసింది. అటువంటపుడు ఈ పథకాల గురించి మహిళా సాధికారత అంటూ ఈ ప్రభుత్వం చేసుకునే ప్రచారం ఏ మాత్రమూ సరికాదని ఐద్వా పేర్కొంది. మహిళా రిజర్వేషన్ బిల్లును, మూడుసార్లు తలాక్ బిల్లును ఆమోదించడాన్ని నారీ శక్తిగా ప్రభుత్వం చెప్పుకుంటోంది. గతంలో వీటిపై ఐద్వా తీవ్రమైన విమర్శలు చేసిందని, ఇకపై కూడా ఈ ప్రభుత్వ మహిళా వ్యతిరేక వైఖరిని బహిర్గతం చేస్తామని తెలిపింది. రాబోయే ఎన్నికల్లో ఈ నిరంకుశ, మనువాదీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజాతంత్ర శక్తులు, మహిళలు ఏకం కావాలని పిలుపిచ్చింది.

దొడ్డిదారిన వ్యవసాయ చట్టాల అమలుకు పన్నాగం

- వ్యవసాయ కార్యకలాపాల్లో
- పిపిపి ప్రతిపాదనపై ఎస్‌కెఎం మండిపాటు
- 3న గ్రామస్థాయిలో బడ్జెట్ కాపీలు దగ్ధం చేయాలని పిలుపు

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్‌లో తీసుకొచ్చిన అంశాలు వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీకి, మొత్తంగా ప్రజల సర్వతోముఖాభివృద్ధికి అత్యంత ప్రమాదకరమైనవని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) విమర్శించింది. పంట చేతికి వచ్చిన తర్వాత సాగే కార్యకలాపాల్లో అంటే దిగుబడులను నిల్వ చేయడం, సరఫరా మార్గాలు, ప్రాథమిక, సెకండరీ స్థాయిల్లో ప్రాసెసింగ్, మార్కెటింగ్, బ్రాండింగ్ వంటి వాటిల్లో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచి పోషించేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదించారని, ఇది వ్యవసాయ రంగంలో కార్పొరేట్లకు పెద్ద పీట వేస్తూ, వారి చేతికి పగ్గాలు ఇవ్వడం తప్ప మరొకటి కాదని ఎస్‌కెఎం విమర్శించింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. ప్రభుత్వ రంగాన్ని, సహకార సంఘాలను, ఎంఎస్ఎంఇలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవడానికి బదులుగా ఈ కార్యకలాపాలన్నింటినీ కార్పొరేట్లకు గుత్తంగా కట్టబెట్టడమంటే మోడీ సర్కార్ గతంలో తీసుకొచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడమేనని ఎస్‌కెఎం మండిపడింది. ఈ ప్రతిపాదనను అమలు కానివ్వబోమని స్పష్టం చేసింది.

కనీస మద్దతు ధరను సి2 ప్లస్ 50శాతంగా ఇస్తామని 2021 డిసెంబరు 9న మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా హామీ ఇచ్చిందని, కానీ ఇంతవరకు దాన్ని అమలు చేయలేదని, ఈ బడ్జెట్‌లో కూడా దాన్ని ప్రకటించకపోవడం రైతులను తీవ్రంగా మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. నిరుద్యోగ సమస్య ఇంత తీవ్రంగా వున్నా ఉపాధి ఉత్పత్తికి ఎలాంటి గణనీయమైన కేటాయింపులు లేవని విమర్శించింది. ఈ నేపథ్యంలో, రైతు, కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ, ఈ నెల 3వ తేదీన గ్రామ స్థాయిలో కార్పొరేట్ అనుకూల బడ్జెట్ కాపీలను దగ్ధం చేయాల్సిందిగా ఎస్‌కెఎం రైతులకు పిలుపునిచ్చింది. ఈ నెల 16న జరగబోయే గ్రామీణ బంద్‌ను, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

వ్యవసాయ కార్మికులను గాలికి వదిలిన బడ్జెట్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామీణ వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్ రాములు విమర్శించారు. గురువారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సంఘం విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కోసం పార్లమెంట్‌లో సమగ్ర చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచడంతో పాటు పట్టణాలకు విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, మచ్చ వెంకటేశ్వర్లు, నారి ఐలయ్య, కొండమడుగు నరసింహ, ఆవుల వీరన్న, ములకపల్లి రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, గోపాల్, నరసింహులు, సమ్మయ్య, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల బడ్జెట్ : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యారంగంపై అబద్ధాలతో కూడిన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. ఉన్నత విద్యారంగంలో 28 శాతం విద్యార్థినీల నమోదు పెరిగిందనడం, సైన్స్, టెక్నాలజీ ఇంజినీరింగ్, మెడికల్ విభాగాల్లో వారి చేరిక 43 శాతంగా ఉందనడం హాస్యాస్పదంగా ఉందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ అధికారం చేపట్టాక విద్యార్థినీలు చదువులకు దూరమయ్యారని విమర్శించారు. కేంద్రం నిర్వహిస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో, కేంద్రీయ పాఠశాలల్లో, నవోదయాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవని తెలిపారు. స్కిల్ ఇండియా ఏర్పాటు చేసి ఎనిమిది కోట్ల మందిని స్కిల్ యువతగా తీర్చిదిద్దామన్నారని వివరించారు. పదేండ్లలో ఎన్ని లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారో కేంద్రం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నూతన ఐటీఐలు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఐఐఎంలు ఏర్పాటు చేసినట్టు గొప్పలు చెప్పారని తెలిపారు. కానీ ఆయా కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వమే 390కి పైగా ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులిచ్చి ప్రభుత్వ వర్సిటీలను నిర్వీర్యం చేసిందని తెలిపారు. ఏకలవ్య పాఠశాలలు, సైనిక స్కూళ్లను ఏర్పాటు చేసినట్టు చెప్పిన దేశంలో నూతన విద్యాసంస్థలు ఎక్కడా ప్రారంభం కాలేదని విమర్శించారు. నూతన విద్యావిధానికి అనుగుణంగా విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లేవని పేర్కొన్నారు. నూతన విద్యావిధానం పేరుతో ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు విద్యారంగాన్ని అప్పజెప్పే కుట్రలు చేస్తున్నదని తెలిపారు. దేశంలో విద్యాప్రమాణాలు పెరగాలంటే బడ్జెట్ కేటాయింపులు పెరగాలని సూచించారు.

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్రబడ్జెట్ : ఏఐఎస్ఎఫ్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా 2.61 శాతమే కేటాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ఈ నిధులు ఏమాత్రం సరిపోవని తెలిపారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు త్రిపుల్‌ఐటీ, ఐఐటీ, ఐఐఎంతోపాటు జిల్లాకో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని ఉన్నా ఈ బడ్జెట్‌లో ఆ ఊసే లేదని విమర్శించారు. తెలంగాణ పట్ల బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. ఇంకోవైపు నాణ్యమైన విద్య అందిస్తామంటూ అబద్ధపు మాటలు చెప్తూ విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటికరణ, కాషాయీకరణ చేసే దిశగా నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. దేశంలో విదేశీ ప్రయివేట్ వర్సిటీలకు అనుమతులివ్వడం సరైంది కాదని తెలిపారు. దేశం, ధర్మం అనే మోడీ ప్రభుత్వం విదేశీ వర్సిటీలకు ప్రోత్సాహం అందించి దేశీయ వర్సిటీల అభివృద్ధికి ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించారు.

అబద్ధాల పుట్ట బడ్జెట్ !

సీఐటీయూ విమర్శ



న్యూఢిల్లీ : మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అబద్ధాల పుట్ట అని, ప్రైవేటీకరణ కోసం బరి తెగించి చేసిన ప్రయత్నమని సీఐటీయూ విమర్శించింది. ప్రజల ఆదాయాలు 50శాతం పెరిగాయని, ద్రవ్యోల్బణం ఒక మోస్తరు స్థాయికి చేరుకుందంటూ చెప్పుకోవడం ద్వారా తిరిగి అధికారంలోకి రావడానికి చేసిన ప్రయత్నంగా వుందని విమర్శించింది. ఈ మేరకు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఒక ప్రకటన జారీ చేశారు. నిజానికి వాస్తవిక పరిస్థితులు భిన్నంగా వున్నాయని, నిత్యావసరాల ధరలు పెరుగుతునే వున్నాయని, నిరుద్యోగం పెచ్చరిల్లిందని విమర్శించింది. తమ రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికే పోరాడుతున్న సామాన్యుల్లో విశ్వాసాన్ని పాదుగొల్పడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని విమర్శించింది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు మోడీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారని, రూ.4.09లక్షల కోట్ల మేరకు ప్రైవేటీకరణ జరిగిందని, దేశ చరిత్రలోనే ఇది అత్యంత ఎక్కువని విమర్శించింది. ఈ సంవత్సరంలో రూ.30వేల కోట్ల మేరకు పెట్టుబడులను ఉపసంహరించాలని లక్ష్యంగా పెట్టుకోగా 2025లో ఈ లక్ష్యం 50వేల కోట్లకు పెరిగిందని సిఐటియు విమర్శించింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి రంగాల్లో ప్రైవేటుకు ద్వారాలు తెరిచారని, రూ.లక్ష కోట్లతో కార్పస్‌ను ఏర్పాటు చేశారని విమర్శించింది. వినూత్న ఆవిష్కరణల ముసుగులో ప్రైవేటు రంగానికి 50ఏళ్ల పాటు వడ్డీ లేని రుణాలు అందించేందుకే ఈ చర్యలని విమర్శించింది. రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్యవాదం భావనను సమూలంగా ధ్వంసం చేసేందుకే ఒకపక్క మోడీ సర్కార్ ప్రయత్నిస్తుండగా, మరోవైపు రాబోయే తరం సంస్కరణలు చేపట్టడానికి అవసరమైన బ్లూ ప్రింట్‌ను రాష్ట్రాలతో చర్చించి రూపొందిస్తామని బడ్జెట్‌లో చెప్పడం హాస్యాస్పదంగా వుందని సిఐటియు విమర్శించింది. గత పదేళ్ల మోడీ సర్కార్ పనితీరును చూసినట్లైతే, ఇది కార్మిక, కర్షక, ప్రజా, జాతి వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతోందని తపన్‌సేన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తంగా చూసినట్లైతే కార్మికులు, రైతాంగం, సామాన్యులకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి సానుకూల చర్యలు లేవని విమర్శించారు. ఈ నేపథ్యంలో, సంయుక్త కిసాన్ మోర్చా, సీఐటీయూల పిలుపు మేరకు ఈ నెల 16న జరగనున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాల్సిందిగా సిఐటియు తన అనుబంధ సంఘాలకు, సభ్యులకు పిలుపిచ్చింది.

గ్రామీణ పేదలకు మరణ శాసనం కేంద్ర బడ్జెట్

ఉఫాధి హామీపథకం ఎత్తివేసే కుట్ర

- ఆలిండియా వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ బి.వెంకట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రం ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో బీజేపీ ప్రభుత్వం పేదలకు మరణ శాసనాన్ని విధించిందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ బి.వెంకట్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఉపాధిహామీ పథకానికి నిధులు పెంచకుండా గతేడాది సవరించిన బడ్జెట్ కంటే తక్కువ కేటాయింపులు చేశారని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ. 87 వేల కోట్లతో పాటు మరో రూ.15 వేల కోట్ల మేర చేసిన పనికి బకాయిలు ఉన్నాయని తెలిపారు. మొత్తంగా చూస్తె గతేడాది దాదాపు రూ. లక్ష కోట్లు కేటాయించగా ఈ సారీ రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి, ఎక్కువ కేటాయించామని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రూ. 2లక్షల కోట్లు ఉపాధి హామీకి అవసరమవుతాయని నిపుణులు చెప్పిన మాటను కేంద్రం పక్కన పెట్టిందని ఆరోపించారు.

ఈ ఏడాది 1/3 వంతు కార్మికులు ఉపాధి లేక, పనికి దూరమవుతారని వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. క్రమంగా ఈ పథకానికి నిధులు తగ్గించేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనితో సంబంధం లేకుండా భూములు కేటాయించాల్సిన సర్కార్... పేదలకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. ధనవంతులను మరింత ధనవంతులు చేసే కార్పొరేట్ బడ్జెట్ అని ఆరోపించారు. ప్రజాపంపిణీ, విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణం, ఉపాధి హమీ తదితర పథకాలకు నిధులు కేటాయించకుండా తాను కార్పొరేట్ పక్షపాతినని మోడీ మరోసారి రుజువు చేసుకున్నారని విమర్శలు గుప్పించారు.

రైతు వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌కు నిరసిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్త నిరసనలు

తెలంగాణ రైతు సంఘం పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు వ్యతిరేక, కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్న కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ... శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్టు ప్రకటించినప్పటికీ వాస్తవంగా ఖర్చు చేసింది రూ.1,17,528.79 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. దేశాన్ని వ్యవసాయ దిగుమతులకు కేంద్రంగా తయారు చేస్తూ, వ్యవసాయోత్పత్తులపై కార్పొరేట్ సంస్థలకు ఆధిపత్యం కలిగే లా నిధులు తగ్గిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఉపసంహరించుకున్న మూడు నల్ల చట్టాలను మరో కోణంలో అమలు జరపడాన్ని ఆయన ఖండించారు. తక్షణమే రుణ మాఫీతోపాటు కనీస మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మనం నమ్మి పోరాడే క్రమంలో ఓటమిని చూసి సత్యాన్ని వదులుకోకూడదు - అబ్రహం లింకన్

సంపాదకీయం


జనం చెవుల్లో 'కమలం' పూలు

యాభై ఆరు అంగుళాల ఛాతి ఉందో లేదో తెలీదు గానీ, ఉన్నదాని నిండా గుండె నిబ్బరం ఉన్నట్టుంది. హిండెన్‌బర్గ్ నివేదిక టాయిలెట్ పేపర్ అయింది. కాగ్ నివేదికల నుండి కాచుకొస్తున్న తీరు చూసి ఆధునిక ప్రజాస్వామ్య దేశాలు ముక్కున వేలేసుకుంటున్నాయి. దేవుళ్ళను తన పక్కనే కొలువు తీర్చుకున్న తర్వాత ఈవీఎమ్‌లు కాషాయ శోభతో అలరారడం గ్యారంటీ అనే ధైర్యం ఉన్నది. ఇక బడ్జెట్‌లో ముక్కలో బొక్కలో విసరాల్సిన అవసరమేమొస్తుందని మోడీ బృందం భరోసా.

దానికి తగ్గట్టుగానే నిన్నటి నిర్మలమ్మ 'మధ్యంతర పద్దు' ఉంది. 2022 -23 కంటే 2023 -24 రెవెన్యూ ఆదాయం 13.3 శాతం పెరిగినా ద్రవ్యలోటు తగ్గించడం పేర గత ఏడాది బడ్జెట్ అంచనాల కంటే కేంద్ర ప్రభుత్వ ఖర్చు కుదించి వేయబడింది. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య, వైద్య, సాంఘిక సంక్షేమంపైనా, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పీఎం కృషి సించాల్ యోజన వంటి వాటిపై గత బడ్జెట్ సంఖ్యలకంటే తక్కువే కేటాయించారు. ఆహార సబ్సిడీ, ఎరువులు, సబ్సిడీ, ఉపాధి హామీ నిధులన్నీ 2022 - 23 కంటే తగ్గించి వేయబడ్డాయి. జీడీపీ వృద్ధి 7.3 శాతం ఉంటుందనేది భూమ్మీదుండే అంచనా వేశారా? అనే సందేహం రాకతప్పదు. సర్కారు వారి అంచనా ప్రకారం ద్రవ్యోల్బణం 1.6 శాతం ఉంటుందని అంచనా. వాస్తవానికి వినిమయ ధరల సూచీపై ఆధార పడ్డ ద్రవ్యోల్బణం 6 శాతం, దీన్లో ఆహార ద్రవ్యోల్బణం పది శాతం దాటింది.

అంకెలు, సంఖ్యలు ఎలా ఉన్నా, అయోధ్య దెబ్బతో దేశంలో రామనామం కంటే మోడీ నామస్మరణే మిన్నంటిన వేళ ఓట్లేసే సామాన్యులను భక్తి రసంలో ముంచెత్తి, మైనార్టీలను కత్తులతో కంట్రోల్‌లో పెడితే ఈడీ, సీబీఐతో ప్రతిపక్షాలను బెదిరించి, మళ్లీ గట్టెక్కాలనుకునే ఆత్రుతతో ఉన్న కమలనాథులకు ఇదే చివరి బడ్జెట్ చేయాలి.

ఇప్పటికే దేశంలో వృద్ధి 'K' ఆకారంలో అంటే పేదలు మరింత పేదలవుతూంటే ధనికులు మరింత ధనికులౌతున్నారని అనేక మంది ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్తున్నది నిజమని ఈ మధ్యంతర బడ్జెట్ మరింత రుజువు చేసింది. మోడీ బృందానికేమైనా భవిష్యత్ కన్పడే ఈ పద్దు తయారు చేశారో లేదో తెలియదు గానీ వీరి ప్రగల్భాలకి పరాకాష్టగా ఈ మధ్యంతర బడ్జెట్‌ను నిర్మలమ్మ ప్రజెంట్ చేసింది. 1950 నుండి 2014 వరకు ఒకటిగానూ, 2014 నుండి ఈ పదేండ్ల "అభివృద్ధి" ఒకటిగానూ విడగొట్టి పద్దులు లెక్క కట్టారు. 2023- 24 దేశ అభివృద్ధి 3.7 లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని, రానున్న ఐదేండ్లలో ఇది ఐదు లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందని చెప్తున్నారు. 2030 నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరిస్తుందని పేర్కొన్నారు. 2014 నాటికి ప్రపంచ దేశాల్లో అట్టడుగు ఐదు దేశాల్లో ఒకటిగా ఉన్న భారతదేశం మోడీ వల్ల ఈ స్థాయికి పెరిగిందని చెప్పుకుంటున్నారు. పెరగటం మంచిదే కావచ్చు, దాని వల్ల సామాన్యులకు ఒరిగేదేంటనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. వాళ్ల ఊర్లో మిరియాలు తాటికాయలంత ఉంటాయని చెప్తే జనం తాము చెవుల్లో పెట్టిన కమలం పూల వల్ల నమ్మి తీరతారనే అతి విశ్వాసంలో ఉన్నారు కాషాయ నేతలు.



ప్రభుత్వ రంగ పరిశ్రమలను ధ్వంసం చేయడంలో తామే మొనగాళ్లమని చెప్పుకుంటూ రూ.4.09 లక్షల కోట్ల ప్రభుత్వ రంగ షేర్‌లను అమ్మేశామని నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారు. 2025లో మరో రూ.50 వేల కోట్ల షేర్లను అమ్మేస్తారట. దేశాన్ని, దేశంలో 75 ఏండ్ల పాటు నిర్మించిన ఆస్తులను అమ్మేయడం కూడా ఘనకార్యంగా చెప్పుకోవడం మోడీ ప్రభుత్వానికే చెల్లింది. అటు రాష్ట్రపతి ప్రసంగంలోనూ, ఇటు నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగంలోనూ మోడీ లక్ష్యాలు యువత, మహిళలు, రైతులు, పేదల గురించి నామస్మరణం చేశారు. పేదరికాన్ని నిర్మూలించేశామని చెప్పుకోవడానికి ఈ పాలకులకు నోరెలా వచ్చిందో అర్థం కాదు. ఐక్యరాజ్యసమితి పేదరిక సూచీలో భారత దేశ స్థితి అధ్వాన్నంగా ఉందన్న విషయం మన కళ్లెదుటే ఉంది. ఐఎల్ఓ లెక్క ప్రకారం మన దేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో నిజ వేతనాలు పడిపోవడాన్ని లెక్క తేలిస్తే ఇక పేదరికం ఎలా పడిపోయిందో ఈ పాలకులే చెప్పాలి. నాడు వస్తూ వస్తూ తెలంగాణాకు అన్యాయం చేసిన బీజేపీ నేడు పోతూ పోతూ కూడా దాన్నే కొనసాగించింది. విభజన హామీల ఊసే లేదు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కలికానికి కూడా కానరావు.

అంకెలు, సంఖ్యలు ఎలా ఉన్నా, అయోధ్య దెబ్బతో దేశంలో రామనామం కంటే మోడీ నామస్మరణే మిన్నంటిన వేళ ఓట్లేసే సామాన్యులను భక్తిరసంలో ముంచెత్తి, మైనార్టీలను కత్తులతో కంట్రోల్‌లో పెడితే ఈడీ, సీబీఐతో ప్రతిపక్షాలను బెదిరించి, మళ్లీ గట్టెక్కాలనుకునే ఆత్రుతతో ఉన్న కమలనాథులకు ఇదే చివరి బడ్జెట్ చేయాలి.

అబద్ధాల పునాదిపై అయోధ్య రామాలయం



డాక్టర్ దేవరాజు మహారాజు


అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చేయడం గురించి, అది రాముడి జన్మస్థలం అని ఆరెస్సెస్ - బీజేపీలు ప్రకటించడం గురించి దేశంలో చాలా కాలంగా చర్చ జరుగుతూ ఉంది. ఈ వివాదం గత పాతికేళ్ళ నుండే కాదు, కొన్ని శతాబ్దాలుగా సాగుతూ ఉంది. సుప్రీం కోర్టు తీర్పు కూడా అది రాముడి జన్మస్థలమని నిర్ధారించలేదు. పైగా బాబ్రీ మసీదును కరసేవకులు కూల్చడాన్ని నేరంగా పరిగణించింది. కూలగొట్టిన చోటే రామాలయం కట్టుకోవడానికి అనుమతించలేదు. అందుకే, ఆలయ నిర్మాణం ఆ స్థలానికి దూరంగా కడుతున్నారు. అంతమాత్రానికి మసీదు ఎందుకు కూల్చాల్సి వచ్చిందో, దాని వెనక రాజకీయ మేమిటో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. మరో వైపు అయోధ్యలో రామమందిరం దివ్యంగా నిర్మాణమవుతూ ఉంది. అందుకోసం వేల ఇండ్లు ధ్వంసం చేసిన సంగతి, పురాతన కట్టడాలు కూల్చేసిన సంగతి మీడియా కప్పిపుచ్చింది. ఇండ్లు కూల్చిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా అందరినీ నిరాశ్రయుల్ని చేసిన సంగతి మోడీ మీడియా మరుగు పరిచింది. సమస్యను పరిష్కరించే దిశలో కాకుండా సమస్యలు పెంచే దిశలో బీజేపీ ప్రభుత్వం ముందుకు వెళ్ళింది.

రామ భక్తుడు 'రామ్ చరిత్ మానస్' రాసిన కవి పుంగవుడు తులసీదాస్, రామ మందిరాన్ని తురుష్కరాజులు కూలగొడితే ఊరుకుంటాడా? వళ్ళు మండి తన ఆక్రోశాన్ని భక్తి పూర్వకంగా ఆ రాముడికి నివేదించుకోవాలి కదా? నివేదించుకోలేదు - ఆయనేమైనా వేరే విషయాలు రాశాడా? లేదే - కేవలం రామచరిత్ మానసే రాశాడు. అలాంటప్పుడు తన కాలంలో జరిగిన రామాలయ విధ్వంసం గురించి రాయకుండా ఉంటాడా? ఉండడుకదా? వీటన్నిటి సారాంశం ఏమిటంటే అయోధ్యలో బాబర్ అనే ముస్లిం రాజు హిందూ దేవాలయాన్ని కూలగొట్టించ లేదు. అదే స్థలంలో తన పేరుతో మసీదు కట్టించలేదు-ఇది స్పష్టం!

భారత రాష్ట్రపతిని గానీ, బీజేపీ అగ్రనేతలను గానీ, ఇతర మతాల మతపెద్దలను గానీ ఆహ్వానించలేదు. పరిస్థితి గమనించి విపక్షాల కూటమి 'ఇండియా' రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి వెళ్ళకూడదని నిర్ణయించుకుంది. సృష్టికారకుడు, సర్వశక్తి సంపన్నుడూ అయిన దేవుడు తనకు తానే వెళ్ళి విగ్రహంలో ప్రాణప్రతిష్ట చేసుకోవాలి గానీ, ఎవరో ఒక తుచ్ఛ మానవుడితో ప్రాణప్రతిష్ట చెయించుకోవటమేమిటని హేతువాదులు ప్రశ్నించారు. సనాతన ధర్మం గురించి గొప్పగా ఉపన్యసించే ప్రధాని భార్య లేకుండా పూజలెలా చేస్తాడని మతాధిపతులంతా ఛీత్కరించారు. ఎందుకు ఎన్ని అన్నా, తాను అనుకుంటున్న ఈ హిందూ దేశానికి తనను తానే రాజుగా ప్రకటించుకుంటున్నట్టు ఆర్భాటం చేశాడు ప్రధాని. ఒక మత కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశాడు. ఆ రోజు దేశవ్యాప్తంగా సెలవు ఇవ్వడం అవసరం లేదు. అదీగాక, ఆసుపత్రులు మూసివేయడం మరింత దారుణం. విమానాశ్రయం నుండి రామాలయం దాకా రోడ్డు మీద రాముడి కటౌట్లు మోడీ కటౌట్లు పెట్టారు. దేవుడితో సమానంగా ఈ మానవుడి బొమ్మలేమిటని స్థానికులు ఆగ్రయిస్తే, మోడీ కటౌట్లు రాత్రికి రాత్రి తొలగించారు. ఏమైనా రాముడి స్థాయి తగ్గించి, మోడీ తన స్థాయి పెంచుకున్నాడని విమర్శలు వెల్లువెత్తాయి. బాబ్రీ మసీదు కూలగొట్టిన సందర్భంగా మత ఘర్షణల్లో రెండు వేలకు పైగా మరణించిన విషయం గానీ, కూలగొట్టిన మసీదుకు బదులుగా కొత్త మసీదు నిర్మాణానికి ఐదెకరాల స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం గానీ ఎవరూ మాట్లాడటం లేదు, తప్పు కదా అదీ?

ఇవన్నీ ఇలా ఉంటే చరిత్ర ఏం చెబుతోందీ? బాబర్ ఆయోధ్యలో మసీదు కట్టించాడా? దేవాలయాన్ని కూల్చి కట్టించాడా? బాబ్రీ మసీదు ఆరు డిసెంబర్ 1992న కూల్చేసిన తర్వాత ఆ మసీదు అడుగున ఆర్కియాలజీ విభాగానికి ఏ ఆధారాలు దొరికాయి? లాంటి విషయాల మీద చరిత్రకారులు పరిశోధకులు ఏం చెప్పారో తెలుసుకోవడానికి తప్పని సరై నేను కూడా చరిత్ర పొరల్లోకి వెళ్ళాల్సి వచ్చింది. మొఘల్ చక్రవర్తి బాబర్(1483-1530 C.E)కు తన దినచర్య (డైరీ) రాసుకునే అలవాటు ఉండేది. దాన్ని ఆయన చాగ్తాయే-తుర్కీ అనే తన మాతృభాషలో రాసుకున్నాడు. అది 'తుజక్ ఏ బాబ్రీ' గా వెలువడింది. దాన్ని బాబర్ మనుమడు అక్బర్ ద గ్రేట్ (1542-1605 C.E) తన ఆస్థాన పండితుడితో ఫారసీ భాషలోకి అనువదింపజేశాడు. అప్పుడు అది 'బాబర్‌నామా' గా వెలుగు చూసింది. వీటిలో బాబ్రీ మసీదు ప్రసక్తి లేదు. చాలా కాలం తర్వాత బ్రిటీష్ పరిపాలనా కాలంలో బివిరిడ్జి (Annette Susannah Bevereidge) అనే రచయిత్రి భారతదేశం సందర్శించినపుడు తుజక్ ఐ బాబ్రీ-బాబర్ నామా రెండింటినీ చదివి, వాటి ఆధారంగా 'మెమొయిర్ ఆఫ్ బాబర్' పేరుతో 1921లో ఇంగ్లీషు అనువాదం తెచ్చారు- ఇందులో కూడా బాబర్ మసీదు కట్టించిన విషయం లేదు. మూలగ్రంథాల్లోనే లేనప్పుడు అనువాదంలో ఎందుకుంటుందీ? Ibn Battuta - అనే అరబ్ యాత్రికుడు ఆ కాలంలో తన అనుభవాలనన్నింటినీ RIHLA అనే గ్రంథంలో నిక్షిప్తం చేశాడు. అందులో కూడా బాబర్ మసీదు కట్టించిన విషయం లేదు.

ఆనాటి గ్రంథాలలో ఎక్కడా బాబర్ హిందూ దేవాలయం కూలగొట్టించాడని గానీ, అదే స్థలంలో మసీదు కట్టించాడని గానీ లేదు. అసలు ఆయన జీవిత కాలంలో ఆయోధ్యకు వెళ్ళనే లేదు. తన మంత్రులను గానీ. సైన్యాధికారులను గానీ పంపి అక్కడ దేవాలయమేదీ కూలగొట్టించలేదు. మసీదు కూడా కట్టించ లేదు. అంతే సిర్సా-ఘాఘరా నదుల సంగమానికి బాబర్ 28 మార్చి 1528 C.E న ఒకసారి వెళ్ళాడు. అది అవధ్ ప్రాంతం. అక్కడికి అయోధ్య 72 మైళ్ళ దూరంలో ఉంది, వీరి విషయాలు అలా ఉంచి - రామ భక్తుడు 'రామ్ చరిత్ మానస్' రాసిన కవి పుంగవుడు తులసీదాస్, రామ మందిరాన్ని తురుష్కరాజులు కూలగొడితే ఊరుకుంటాడా? వళ్ళు మండి తన ఆక్రోశాన్ని భక్తిపూర్వకంగా ఆ రాముడికి నివేదించుకోవాలి కదా? నివేదించుకోలేదు- ఆయనేమైనా వేరే విషయాలు రాశాడా? లేదే - కేవలం రామచరిత్ మానసే రాశాడు. అలాంటప్పుడు తన కాలంలో జరిగిన రామాలయ విధ్వంసం గురించి రాయకుండా ఉంటాడా? ఉండడుకదా? వీటన్నిటి సారాంశం ఏమిటంటే అయోధ్యలో బాబర్ అనే ముస్లిం రాజు హిందూ దేవాలయాన్ని కూలగొట్టించ లేదు. అదే స్థలంలో తన పేరుతో మసీదు కట్టించలేదు -ఇది స్పష్టం! ఈ పరిశీలనల్లో ఒక ఫలకం కూడా దొరికింది. దాని మీద బాబర్ ఆదేశాల మేరకు ఆయన కమాండర్ మీర్ బాఖీ (బాఖీ తష్కండి) బాబ్రీ మసీదు కట్టించాడని ఉంది. అంతేగాని దాని మీద హిందూ దేవాలయం కూల్చి కట్టాడని లేదు. నిపుణులు దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తేల్చిందేమంటే ఆ ఫలకం 16వ శతాబ్దం నాటిది కాదని అందులోని భాష శైలి ఆధునిక కాలానికి చెందిందని - 19వ శతాబ్దంలో ఎవరో రాసి పెట్టిందని తేల్చారు. దానితో ఆ చిన్న ఆధారం కూడా పరీక్షకు నిలబడలేదు.



తాను అనుకుంటున్న ఈ హిందూ దేశానికి తనను తానే రాజుగా ప్రకటించుకుంటున్నట్టు ఆర్భాటం చేశాడు ప్రధాని. ఒక మత కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశాడు. ఆ రోజు దేశవ్యాప్తంగా సెలవు ఇవ్వడం అవసరం లేదు. అదీగాక, ఆసుపత్రులు మూసివేయడం మరింత దారుణం. విమానాశ్రయం నుండి రామాలయం దాకా రోడ్డు మీద రాముడి కటౌట్లు మోడీ కటౌట్లు పెట్టారు. దేవుడితో సమానంగా ఈ మానవుడి బొమ్మలేమిటని స్థానికులు ఆగ్రయిస్తే, మోడీ కటౌట్లు రాత్రికి రాత్రి తొలగించారు. ఏమైనా రాముడి స్థాయి తగ్గించి, మోడీ తన స్థాయి పెంచుకున్నాడని విమర్శలు వెల్లువెత్తాయి.

సరే మరి, ఎవరూ కట్టించకపోతే అయోధ్యలో మసీదు ఎలా వచ్చిందీ? అనే అనుమానం సహజంగా వస్తుంది. మరింత విస్తృత పరిశోధనల తర్వాత మరి కొన్ని విషయాలు బయటికొచ్చాయి. చరిత్రకారుడు సశీల్ కుమార్ 'ద డిస్ప్యూటెడ్ మాస్క్' అనే పేరుతో తన పరిశోధనలు గ్రంథస్థం చేశాడు. రొమిల్లా థాపర్, కునాల్ చక్రవర్తి, సుదిర జైస్వాల్ వంటి ప్రసిద్ధ చరిత్ర కారులు కూడా ఈ విషయాలు చర్చించారు. అయోధ్య బాబ్రీ మసీదును మొదట 'జామా మసీదు' అనే పిలిచేవారు. చాలాకాలం దానికి అ పేరే వాడుకలో ఉంది. 1855 తర్వాతే దాన్ని బాబ్రీమసీదు అనడం ప్రారంభించారు. పురాతన నిర్మాణాలు బాగా అధ్యయనం చేసిన నిపుణులు నిర్ధారించిందేమంటే -14-15 శతాబ్దాల మధ్య కాలంలో దాన్ని జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించారని! వారు కట్టించిన ఇతర మసీదుల గోపురాలు, లోపలి దూలాలు, స్థంభాలు, గోడల నిర్మాణం ప్రవేశద్వారం (ఆర్చ్) వగైరా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వారు ఆ నిర్ణయానికి వచ్చారు. ఈ 'బాబ్రీ మసీదు' జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించిన షాహీ అటల మసీదుకు పూర్తి నకలు (డూప్లికేట్ నమోనా)గా ఉంది. అందువల్ల తెలుసుకోదగ్గ విషయమేమంటే బాబర్‌కు బాబ్రీ మసీదుకు ఎలాంటి సంబంధం లేదని! ఇలాంటి చారిత్రక విషయాలు తెలుసుకోకుండా మిడిమిడి జ్ఞానంతో రాజకీయాలు చేయాలన్న కుట్రతో ఎందరో ఎన్నో మాట్లాడారు. ఇంకా మాట్లాడుతూనే ఉన్నారు. అయితే అవన్నీ అబద్దాలు.

అయోధ్యను పూర్వం సాకేత్ అని పిలిచేవారు. సాధారణ శకం 5వ శతాబ్దంలో స్కందగుప్తుడు దానికి అయోధ్య అని పేరు పెట్టాడు. 1818 C.E లో ఫైజాబాద్ జిల్లాకు సంబంధించిన అధికారి దారే ఫరా బక్ష్ ఒక డాక్యుమెంట్ విడుదల చేశాడు. అందులో గూడా హిందూ దేవాలయ-బాబ్రీ మసీదుల ప్రసక్తి లేదు. 1979-80లలో ఆర్కియాలజిస్ట్ బి.బి.లాల్ ఆయోధ్య ప్రాంతంలో విస్తృతంగా తవ్వకాలు నిర్వహించాడు. ఆయన ఉద్దేశమేమంటే, వాల్మీకి రామాయణంలోని వర్ణనల ప్రకారం అక్కడ ఆధారాలేమైనా దొరుకుతాయేమోనని! వాల్మీకి రామాయణాన్ని నిరూపించాలన్న పట్టుదలతో చాలా కష్టపడ్డారు. రామాయణంలో వాల్మీకి వర్ణించిన ప్రదేశాలు, రాముడికి- సీతకు సంబంధించిన వస్తువులు, వారున్న ఇల్లు వంటి వాటి ఆధారాలు తవ్వి తీద్దామని ఆరాటపడ్డాడు. కానీ ఫలితం దక్కలేదు. సాధారణ శకానికి పూర్వం 8వ శతాబ్దం నుండి కొన్ని ఆధారాలు లభించాయే గాని-అవి దేవుడైన రాముడికి సంబంధించినవి కావు. అంత శ్రమకోర్చి చేసిన పనిని బి.బి.లాల్ గ్రంథస్థం చేయలేదు. ఆయన అనుకున్నది దొరకనందుకు బహుశా ఆయనకే నామోషీగా తోచిందేమో-'Nothing of speciel Interest-was found'- అని చెప్పుకున్నాడు. ఇండియన్ ఆర్కియాలజీ రివ్యూ జర్నల్ రెండు సంచికల్లో ఆయన కృషిని కొంత నమోదు చేసింది. అందులో Nothing అనే ఉంది. 1969-70 ప్రాంతంలో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ బృందం అయోధ్యలో కొంత అధ్యయనం చేసింది గానీ కొత్త సమాచారం ఏదీ ఇవ్వలేక పోయింది.

అయోధ్య బాబ్రీ మసీదును మొదట 'జామా మసీదు' అనే పిలిచేవారు. చాలాకాలం దానికి అ పేరే వాడుకలో ఉంది. 1855 తర్వాతే దాన్ని బాబ్రీమసీదు అనడం ప్రారంభించారు. పురాతన నిర్మాణాలు బాగా అధ్యయనం చేసిన నిపుణులు నిర్ధారించిందేమంటే -14-15 శతాబ్దాల మధ్య కాలంలో దాన్ని జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించారని! వారు కట్టించిన ఇతర మసీదుల గోపురాలు, లోపలి దూలాలు, స్థంభాలు, గోడల నిర్మాణం ప్రవేశద్వారం (ఆర్చ్) వగైరా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వారు ఆ నిర్ణయానికి వచ్చారు. ఈ 'బాబ్రీ మసీదు' జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించిన షాహీ అటల మసీదుకు పూర్తి నకలు (డూప్లికేట్ నమోనా)గా ఉంది. అందువల్ల తెలుసుకోదగ్గ విషయమేమంటే బాబర్‌కు బాబ్రీ మసీదుకు ఎలాంటి సంబంధం లేదని!

సర్వే ఆఫ్ ఇండియా : భారతదేశపు తొలి డైరెక్టర్ జర్నల్ ఆఫ్ ఆర్కియాలజీ అలెగ్జాండర్ కన్నింగ్‌హాం దేశవ్యాప్తంగా తవ్వకాలు జరిపించాడు. ఎక్కడ తవ్వినా బౌద్ధానికి సంబంధించిన శిల్పాలు, స్థూపాలు బయటపడసాగాయి. 1862-63 C.Eలో అయోధ్యలో కూడా తవ్వించాడు. అక్కడ రెండు బౌద్ధ స్థూపాలు విశాలమైన ఒక బౌద్ధ విహారం బయటపడ్డాయి. వాటిని పరిశీలించి అవి మౌర్య చక్రవర్తి అశోకుడి కాలంవి అని ఆయన నిర్ధారించాడు. వాస్తవానికి సాకేత్/అయోధ్య ఒక గొప్ప బౌద్ధ క్షేత్రంగా వెలసిల్లిందని చీనా యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ చెప్పింది కూడా అదే! 300-400 C.E మధ్య వెలువడిన బౌద్ధ జాతక కథల ప్రకారం- దశరధుడి, ఆయన కుమారుడు శ్రీరామచంద్రుల రాజధాని ఆయోధ్య కానేకాదు. వారి రాజధాని వారణాసి! 5-8 C.E శతాబ్దాల మధ్య మొదటి/ పద్నాలుగవ జైన తీర్థంకరుల జన్మస్థానం అయోధ్య! ఇక 1853-55 C.E ప్రాంతంలో వైష్ణవ భక్తుడు హనుమాన్ ఘడీ బైరాగి-బాబ్రీ మసీదు ఉన్న స్థలమే శ్రీరాముడి జన్మస్థలమని ప్రచారం ప్రారంభించాడు. 1979 C.Eలో అఖిల భారతీయ రామాయణ మహాసభ వారు వారం రోజులపాటు ఆయోధ్యలో రామాయణ పారాయణం జరిపించారు. ఆ తరువాత రాముడి - సీత విగ్రహాలు బాబ్రీ మసీదులో పెట్టి వివాదాన్ని పెంచారు. ఆ తర్వాతే పిటిషన్లు - కోర్టు కేసులు ఉధృతమయ్యాయి. నిప్పు లేనిదే పొగరాదు అని అంటారుగానీ, బ్రాహ్మణవాదం తల్చుకుంటే నిప్పు లేకుండానే పొగ పుట్టించి దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగలదు. ఇదిగో ప్రత్యక్షంగా చూశాం!

ఇంగిత జ్ఞానంతో ఆలోచిస్తే వాల్మీకి సృష్టించిన కల్పిత పాత్ర రాముడు చారిత్రక పురుషుడే కాదు. అతను ఈ దేశంలో పుట్టడమేమిటీ? పుడితే గిడితే వాల్మీకి మెదడ్లో పుడతాడు కదా? అబద్ధాల పునాది మీద నడుస్తున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అబద్దాల పైనే అయోధ్య రామాలయం నిర్మిస్తోంది. ఈ బాయిస్(B)22జనవరి (J) ప్రాణప్రతిష్ట(P) ప్రభుత్వం ఒక చీకటిలోంచి మరో చీకటిలోకి ప్రవేశించినట్టు 6/12/1992 నుండి 22/1/2024లోకి ప్రవేశించింది! ఎవరి విశ్వాసాలు వారివి. నేను కేవలం నాకు దొరికిన చారిత్రక ఆధారాలు ప్రజల ముందు పెట్టాను. నమ్మడం నమ్మక పోవడం - వారి ఇష్టం!

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త : మెల్బోర్న్ నుంచి



బతుకుబాట

ఎప్పట్లాగే
ఉదయం కన్నెర్ర చేసింది
పొరలు పొరలుగా నేల
చీలిపోతూనే కన్నీరొలికింది
కన్నీటితోనే స్నానమాడిన కర్షకుడు
ఊహల మేడపై
జోరుగా పచార్లు కొడుతున్నాడు

నాగలి ఒంటరిదైపోయాక
కందిరీగలతో చెలిమి చేస్తూనే
మట్టి గూటిలో ఒదిగిపోయింది
కాలం అనుకూలించక
కోయిల రాగం మార్చుకుంది
ఎండు గడ్డి దుప్పటి కింద
పొలాలన్నీ సేదతీరుతున్నాయి


ఆకులు రాల్చిన చెట్టేమో
మరో చిగురు కోసం
నొప్పులు పడుతూ
అంగలార్చుతోంది
అంతో ఇంతో కడుపుకేసిన మేతను
పదే పదే నెమరు వేయలేక
పశువు కాళ్ళు చాపి పడుకుంది
ఎక్కడో తొంగి చూసిన మేఘం
ఏమీ పట్టనట్టు వెళ్ళిపోతుంటే
గాలి బుసలు కొట్టి పడగలిప్పింది

ఏరు నెత్తిన ఇసుక బుట్ట
కాళ్ళ కింద కంప చెట్టు
ఎండమావుల పరుగులతో
ఊరు ఉసూరుమంది
శ్మశానం వెంటనే నిద్ర లేచింది
బతుకు బాట అటు వైపే కదిలింది

అరువు పాటలో రైతు బతుకు
అడుగుల లెక్కన
అమ్ముడుపోయింది
బిక్కు బిక్కు మంటూ భూమి
రియల్ రంగాన ఆశలొదులుకుంది
ఆనందంలోను కన్నీళ్ళే
దు:ఖంలోను కన్నీళ్ళే

- నరెద్దుల రాజారెడ్డి
9666016636


సెమీకండక్టర్స్ ఉత్పత్తిలో మనమెక్కడ?



గీట్ల ముకుంద రెడ్డి
94900 98857

సెమీకండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రస్తుతం అంతర్జాతీయంగా ప్రధానమైన చర్చనీయాంశమైంది. సెమీకండక్టర్స్ అంటే సాధారణంగా చిప్‌గా భావిస్తాము. వీటి తయారీకి ఉపయోగిస్తున్న ప్రధానమైన రా మెటీరియల్ సిలికాన్. చిప్‌లు స్మార్ట్ ఫోన్లు, కార్లు, కంప్యూటర్లు మొదలుకొని భద్రత అవసరాలు, రాకెట్లు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ వరకు అధునాతన సాంకేతిక ఆవిష్కరణలన్నింటికీ ప్రధానమైన అవసరం. పర్యావరణం పరంగా కర్బన్ ఉద్గారాలను తగ్గించడం కోసం సోలార్ విద్యుత్, ఎలక్ట్రికల్ వాహనాలు, డ్రైవర్లు లేకుండా నడవగలిగే వాహనాలకు సెమీకండక్టర్లు పెద్దఎత్తున అవసరం ఉన్నది. ఆర్థిక, సాంకేతిక వ్యవస్థకు ఆయువుపట్టు లాంటి సెమీకండక్టర్స్ ఉత్పత్తికి, సప్లై చైన్‌గా వృద్ధి చెందడానికి అభివృద్ధి చెందిన దేశాలు పోటీపడుతున్నాయి. ఇప్పటికైతే సెమీకండక్టర్స్ టెక్నాలజీపై పట్టు అమెరికాదే. చైనా తక్కువ ధరతో అధిక నాణ్యత కలిగిన సిలికాన్ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నది. సెమీకండక్టర్స్ చిప్స్ తయారీకి వినియోగించే ముడిసరుకులు సిలికాన్ 60లక్షల మెట్రిక్ టన్నులు 70శాతం, జెర్మినియం 95 మెట్రిక్ టన్నులు 68శాతం, గాలియం 420 మెట్రిక్ టన్నులు 98శాతం చైనా సరఫరా చేస్తున్నది.రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (అర్‌ఈఈ)లను అవి కనుగొనబడిన రాతి నుండి వేరు చేయడానికి అవసరమైన ప్రక్రియలు కష్టతరమైనది, ఖరీదైనది. పూర్తి పదార్థాన్ని వెలికితీసేందుకు, శుద్ధి చేయడానికి వేల దశలు అవసరం. అర్‌ఈఈ మైనింగ్, రిఫైనింగ్‌పై దృష్టి సారించిన కొన్ని దేశాలలో చైనా ఒకటి, దీని ఫలితంగా ప్రపంచంలోని టంగ్‌స్టన్, మాలిబ్డినం సరఫరాలో 85 శాతం ఆ దేశం ఉత్పత్తి చేస్తుంది. సెమీ కండక్టర్స్ ఉత్పత్తిలో తైవాన్‌కు చెందిన తైవాన్ సెమీకండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ (టి.ఎస్.యం.సి) దే ఆధిపత్యం. అత్యంత ఆధునికమైన సెమీకండక్టర్స్ 90 శాతం, ఇతర అన్ని రకాల సెమీకండక్టర్స్ ఉత్పత్తిలో 60 శాతం తైవాన్ ఉత్పత్తి చేస్తుంది. ఆపిల్, ఇంటెల్ వంటి దిగ్గజ సంస్థలకు సెమీకండక్టర్స్‌ను టి.ఎస్.యం.సి సరఫరా చేస్తున్నది. నైపుణ్యం కలిగిన మ్యాన్ పవర్ ఉండడం ప్రధాన కారణం.

కోవిడ్-19వల్ల పోర్టులు, ఎయిర్‌పోర్టులు పని చేయలేదు. రవాణారంగం స్తంభించిపోయింది. సరఫరా చైన్ తెగిపోయి అనేక దేశాల ఆర్థిక అభివృద్ధికి ఆటంకమైంది. నాటో కూటమి, రష్యా యుద్ధ క్షేత్రమైన ఉక్రెయిన్ చిప్పుల తయారీలో లేజర్లను నియంత్రించడానికి ఉపయోగించే నియాన్ గ్యాస్‌లో 50 శాతం ఉత్పత్తి చేసేది. ఈగ్యాస్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. చైనాలో విడదీయరాని భాగం అయినా తైవాన్‌పై బీజింగ్ పట్టు సాధిస్తుందని భావిస్తున్న పశ్చిమ యూరప్ దేశాలు సెమీకండక్టర్స్ కోసం తైవాన్‌పై ఆధారపడడం తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మన దేశంతో సహా అనేక అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు తమ తమ దేశీయ అవసరాలు తీర్చుకోవడానికి, అదే సమయంలో సప్లై చైన్‌గా వృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నాయి. సెమీకండక్టర్స్ తయారీకి బూస్టింగ్ ఇచ్చేందుకు అమెరికా ప్రభుత్వం 52 బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెడుతున్నది. యూరోపియన్ యూనియన్ 43 బిలియన్ యూరోలను పెట్టుబడి పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నది. చైనా 145 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నది. సెమీ కండక్టర్స్, డిస్ప్లే తయారీని పెంచడానికి భారత ప్రభుత్వం రూ.76 వేల కోట్ల (10 బిలియన్ అమెరికన్ డాలర్లు) ప్యాకేజీని 2021 డిసెంబర్ 15న ప్రకటించింది. సెమీకండక్టర్స్ మెటీరియల్ మార్కెట్ సుమారు 65 మిలియన్ డాలర్లకు చేరింది. సెమీకండక్టర్స్‌కు ఉపయోగించే సిలికాన్ వంటి కొన్ని రకాల మెటీరియల్ చౌకగా, సమృద్ధిగా ఉన్నప్పటికీ ఉత్పత్తి ఖర్చులు చాలా ఎక్కువ అవుతున్నాయి. సెమీకండక్టర్లు ఎలక్ట్రానిక్ పరికరాలలో ముఖ్యమైన భాగం. ప్రపంచవ్యాప్తంగా రోజుకు బిలియన్లలో ఉత్పత్తి, వినియోగం జరుగుతున్నాయి. ఇండియా 90శాతం సెమీకండక్టర్లను చైనా, తైవాన్, సౌత్‌కొరియా తదితర దేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నది.



స్థిరమైన సెమీకండక్టర్లను అభివృద్ధి చేయడానికి దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేయడానికి "ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్)" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అమెరికా చైనా మధ్య జరుగుతున్న టెక్నాలజీ వార్, రాజకీయ, ఆర్థిక,వాణిజ్య వ్యూహాత్మక వార్ నేపథ్యంలో చైనా తన దేశీయ కొనుగోలు శక్తి పెంచుకోవడానికి, ఉద్యోగుల వేతనాలు గణనీయంగా పెంచిన పరిస్థితిలో ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలు భారత్ వైపు చూస్తాయని కేంద్ర ప్రభుత్వం కలలుగంటున్నప్పటికీ ఒక్కడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కు అన్నట్లుగా ఉంది పరిస్థితి.

ప్రపంచంలోని సెమీకండక్టర్ డిజైన్ ఇంజనీర్లలో భారత దేశం 20శాతం వాటా కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో దాదాపు 1,50,000 మంది భారతీయ ఇంజనీర్లు పనిచేస్తున్నారు. భారత దేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చడం, దేశంలో శక్తివంతమైన సెమీకండక్టర్ డిజైన్ ఎకోసిస్టం రూపొందించడం కోసం జాతీయ ఎలక్ట్రానిక్స్ పాలసీ (2019) లక్ష్యంగా పెట్టుకున్నది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ దేశీయ పరిశ్రమలో సెమీకండక్టర్ డిజైన్లు వృద్ధి చేయడానికి డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ (డిఎల్ఐ) పథకాన్ని ప్రకటించింది. డిఎల్ఐ ఇం టిగ్రేటెడ్ సర్క్యూట్లు (ఐసీలు), చిప్ సెట్లు, సిస్టం ఆన్ చిప్స్ (ఎస్వోసిఎస్), సిస్టమ్‌లు అండ్ సెమీకండక్టర్ డిజైన్ అభివృద్ధి, విస్తరణకు వంద దేశీయ స్టార్ట్‌అప్ కంపెనీలకు వివిధ దశలలో ఆర్థిక ప్రోత్సాహకాలు, డిజైన్ మౌలిక సదుపాయాల మద్దతును అందించడం లక్ష్యంగా పెట్టుకోగా కేవలం ఏడు స్టార్ట్‌అప్‌లను మాత్రమే ఆమోదించింది. ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్, సెమీకండక్టర్స్ (SPECS) సహకారంతో రాజస్థాన్‌కు చెందిన సహస్ర సెమీకండక్టర్స్ కంపెనీ మెమరీ చిప్‌లను ఉత్పత్తిని భివాడి జిల్లాలోని సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్, ప్యాకేజింగ్ యూనిట్‌లో ప్రారంభించింది. గ్లోబల్ చిప్‌మేకర్ అయిన అమెరికా ఆధారిత మైక్రోన్, గుజరాత్‌లో కొత్త అసెంబ్లీ, టెస్ట్ యూనిట్‌ను స్థాపించడానికి 825 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నది. 2024 చివరినాటికి సనంద్‌లో ఉత్పత్తుల తయారీని ప్రారంభిస్తుందని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గణనీయమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 50శాతం, గుజరాత్ ప్రభుత్వం నుండి అదనంగా 20శాతం సహాయం అందిస్తున్నది.

స్వదేశీ ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీ సేవల కంపెనీ కేన్స్ టెక్నాలజీ అనుబంధ సంస్థ కేన్స్ సెమికాన్ ద్వారా హైదరాబాద్ కొంగర కలాన్ వద్ద సెమీకండక్టర్ ఓ.ఎస్.ఏ.టి, కాంపౌండ్ సెమీకండక్టర్ సౌకర్యాన్ని ప్రారంభించడానికి కంపెనీ రూ.28 వందల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. దీని ద్వారా రెండువేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ప్రారంభ మూడేండ్లలో కేన్స్ సెమికాన్ క్యూఎఫ్ఎన్ (క్వాడ్ ఫ్లాట్ నో-లీడ్స్ ప్యాకేజీ), ఎస్.వో.టి (స్మాల్ అవుట్‌లైన్ ట్రాన్సిస్టర్), టివో (ట్రాన్సిస్టర్ అవుట్‌లైన్), బిజీఏ (బాల్ గ్రిడ్ అర్రే) లతో సహా వివిధ ప్యాకేజీ రకాలతో గ్లోబల్ కస్టమర్‌లకు సహాయం చేస్తుంది.

ఎచ్.సి.ఎల్ అవుట్‌సోర్స్డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ (ఓ.ఎస్.ఏ.టి) యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి తైవానీస్ ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల దిగ్గజం ఫాక్స్‌కాన్‌తో జాయింట్ వెంచర్ (జెవి)ని కొనసాగిస్తోంది. ఫాక్స్‌కాన్ 37.2 మిలియన్ల అమెరికన్ డాలర్లుకు 40 శాతం ఈక్విటీని కలిగి ఉన్నది. ఎచ్.సి.ఎల్ హార్డ్‌వేర్ కంపెనీగా ప్రారంభమైనప్పటికీ, సెమీకండక్టర్ డొమైన్‌లో డిజైన్ సేవలందించడంలో దాని ప్రస్తుత దృష్టి ప్రధానంగా ఉంది. సెమీకండక్టర్ స్పేస్‌లో సహకారాన్ని పెంచుకోవడానికి యూరోపియన్ యూనియన్. ఇయు-ఇండియా ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ (టిటిసి) ఫ్రేమ్‌వర్క్ కింద సెమీకండక్టర్ ఎకోసిస్టమ్స్, దాని సరఫరా గొలుసు, ఆవిష్కరణలపై వర్కింగ్ అరేంజ్‌మెంట్స్‌పై భారత్, యూరోపియన్ కమిషన్ మధ్య అవగాహన ఒప్పందం గతేడాది నవంబర్ 21న కుదిరింది.

స్థిరమైన సెమీకండక్టర్లను అభివృద్ధి చేయడానికి దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేయడానికి "ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్)" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అమెరికా చైనా మధ్య జరుగుతున్న టెక్నాలజీ వార్, రాజకీయ, ఆర్థిక, వాణిజ్య వ్యూహాత్మక వార్ నేపథ్యంలో చైనా తన దేశీయ కొనుగోలుశక్తి పెంచుకోవడానికి, ఉద్యోగుల వేతనాలు గణనీయంగా పెంచిన పరిస్థితిలో ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలు భారత్ వైపు చూస్తాయని కేంద్ర ప్రభుత్వం కలలుగంటున్నప్పటికీ ఒక్కడుగు ముందుకు..రెండడుగులు వెనక్కు అన్నట్లుగా ఉంది పరిస్థితి. ఫోక్స్కాన్ వేదాంత కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం నుండి వెనక్కి పోయింది. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం ఉండడం, కేంద్ర ప్రభుత్వం మాటలకు, చేతలకు పొంతన లేక పోవడం వంటి కారణాల వలన భారత్‌కు ఈ రంగంలో అనేక అవకాశాలు ఉన్నప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదు.

This advertisement is for information purposes only and does not constitute an offer or an invitation or a recommendation to purchase, to hold or sell securities. This is not an announcement for the offer document. All capitalized terms used herein and not defined herein shall have the meaning assigned to them in the Letter of offer dated 19th January, 2024 the "Letter of Offer" or ("LOF") filed with the BSE Limited ("BSE"), National Stock Exchange of India Limited ("NSE") and the Securities and Exchange Board of India ("SEBI").

Adroit Infotech Solutions Simplified...

ADROIT INFOTECH LIMITED

(CIN- L72300TG1990PLC011129)

Our Company was originally incorporated on 19th March, 1990 under the Companies act, 1956 in the name and style of "Rusoday Mutual Funds Limited". Further, name of the Company was changed from "Rusoday Mutual Funds Limited" to "Rusoday Finance Limited" vide fresh Certificate of Incorporation dated 04th June, 1996 issued by the Registrar of Companies, Andhra Pradesh, Hyderabad. Later on, the name of the Company was changed to "Global Fiscals Limited" vide fresh Certificate of Incorporation dated 06th June, 1996 issued by Registrar of Companies, Andhra Pradesh, Hyderabad. The name of the Company was further changed to "Arham Fiscals Limited" vide fresh Certificate of Incorporation dated 28th April, 1997 issued by Registrar of Companies, Andhra Pradesh, Hyderabad. The name of the Company was further changed to "Color Chips (India) Limited" vide fresh Certificate of Incorporation dated 05th January, 2000 issued by Registrar of Companies, Andhra Pradesh, Hyderabad. The name of the Company was further changed to "Sphere Global Services Limited" vide fresh Certificate of Incorporation dated 01st October, 2014 issued by Registrar of Companies, Hyderabad, Telangana. The name of the Company was further changed to "Adroit Infotech Limited" vide fresh Certificate of Incorporation dated 01st October, 2014 issued by Registrar of Companies, Hyderabad, Telangana. The Corporate Identification Number (CIN) of the Company is L72300TG1990PLC011129. For further details please refer to the section titled "General Information" beginning on page 59 of this Letter of offer.

Registered Office: # Plot No. 7A, MLA Colony, Road No. 12, Banjara Hills Hyderabad, Telangana - 500034; **Tel: No**. +91-40-23552284/85/86;
E-mail: cs@adroitinfotech.com; **Website:**www.adroitinfotech.com;
Contact Person: **Mr. Piyush Prajapati**, Company Secretary & Compliance Officer **PROMOTER OF OUR COMPANY : MR. SUDHAKIRAN REDDY SUNKERNENI**

THE ISSUE OF UPTO 3,25,01,058 EQUITY SHARES OF FACE VALUE OF RS.10 EACH ("EQUITY SHARES") OF ADROIT INFOTECH LIMITED ("AIL" OR THE "COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF RS. 15 PER EQUITY SHARE (INCLUDING PREMIUM OF RS. 5 PER EQUITY SHARE) ("ISSUE PRICE") FOR AN AGGREGATE AMOUNT NOT EXCEEDING RS. 4,875.16 LAKHS@ TO THE ELIGIBLE EQUITY SHAREHOLDERS ON RIGHTS BASIS IN THE RATIO OF 3 (THREE) EQUITY SHARES FOR EVERY 2 (TWO) EQUITY SHARES HELD BY THE ELIGIBLE EQUITY SHAREHOLDERS ON THE RECORD DATE, I.E. 19TH JANUARY, 2024 (THE "ISSUE"). THE ISSUE PRICE IS 1.5 TIMES OF FACE VALUE OF THE EQUITY SHARES. FOR FURTHER DETAILS, PLEASE SEE THE CHAPTER TITLED "TERMS OF THE ISSUE" ON PAGE 149 OF THE LETTER OF OFFER.

@ assuming full subscription and receipt of all Call Monies with respect to the Rights Equity Shares.

ISSUE PROGRAMME		
ISSUE OPENS ON	LAST DATE OF MARKET RENONCIATIONS*	ISSUE CLOSES ON**
WEDNESDAY, 07TH FEBRUARY, 2024	MONDAY, 12TH FEBRUARY, 2024	FRIDAY, 16TH FEBRUARY, 2024

**Eligible Equity Shareholders are requested to ensure that renunciation through off-market transfer is completed in such a manner that the Rights Entitlements are credited to the demat account of the Renouncee(s) on or prior to the Issue Closing Date.*
***Our Board or a duly authorized committee thereof will have the right to extend the Issue period as it may determine from time to time but not exceeding 30 (thirty) days from the Issue Opening Date (inclusive of the Issue Opening Date). Further, no withdrawal of Application shall be permitted by any Applicant after the Issue Closing Date.*

ASBA*
Simple, Safe, Smart way of Application - Make use of it!!!
***Applications Supported by Blocked Amount (ASBA) is a better way of applying to issues by simply blocking the fund in the bank account, investors can avail the same. For details, check section on ASBA below.**

In accordance with Regulation 76 of the SEBI ICDR Regulations, SEBI circular bearing reference number SEBI/HO/CFD/DIL2/ CIR/P/2020/13 dated January 22, 2020, SEBI circular bearing reference number SEBI/HO/CFD/CIR/CFD/DIL/67/2020 dated April 21, 2020, SEBI circular bearing reference number SEBI/HO/CFD/DIL2/CIR/P/2020/78 dated May 6, 2020, SEBI circular bearing reference number SEBI/HO/CFD/DIL1/CIR/P/2020/136 dated July 24, 2020 and SEBI circular bearing reference number SEBI/HO/CFD/DIL2/CIR/P/2021/633 dated 01 October 2021 (Collectively hereafter referred to as "SEBI Rights Issue Circulars") and SEBI circular SEBI/CFD/DIL/ASBA/1/2009/30/12 dated December 30, 2009, SEBI circular CIR/CFD/ DIL/1/2011 dated April 29, 2011 and the SEBI circular, bearing reference number SEBI/HO/CFD/DIL2/CIR/P/2020/13 dated January 22, 2020 and SEBI circular bearing reference number SEBI/HO/CFD/DIL2/P/CIR/2022/75 dated May 30,2022 (Collectively hereafter referred to as "ASBA Circulars"), all Shareholders desiring to make an Application in this Issue are mandatorily required to use the ASBA process. Shareholders should carefully read the provisions applicable to such Applications before making their Application through ASBA. For details, see "Making of an Application through the ASBA Process" on page 152 of the Letter of Offer.

Please note that in accordance with Regulation 77A of the SEBI ICDR Regulations read with the SEBI Rights Issue Circulars, the credit of Rights Entitlements and Allotment of Equity Shares shall be made in dematerialised form only. Accordingly, Eligible Equity Shareholders holding Equity Shares in physical form as on Record Date and desirous of subscribing to Equity Shares in this Issue are advised to furnish the details of their demat account to the Registrar or our Company at least two Working Days prior to the Issue Closing Date, to enable the credit of their Rights Entitlements in their respective demat accounts at least one day before the Issue Closing Date.

Prior to the Issue Opening Date, the Rights Entitlements of those Eligible Equity Shareholders, among others, who hold Equity Shares in physical form, and whose demat account details are not available with our Company or the Registrar, shall be credited in a demat suspense escrow account opened by our Company.

Please note that if Eligible Equity Shareholders holding Equity Shares in physical form as on Record Date, have not provided the details of their demat accounts to our Company or to the Registrar, they are required to provide their demat account details to our Company or the Registrar not later than two Working Days prior to the Issue Closing Date, i.e.,14th February, 2024 to enable the credit of the Rights Entitlements by way of transfer from the demat suspense escrow account to their respective demat accounts, at least one day before the Issue Closing Date, i.e., 15th February, 2024.

PROCEDURE FOR APPLICATION: In accordance with Regulation 76 of the SEBI ICDR Regulations, the SEBI Rights Issue Circulars and the ASBA Circulars, all Shareholders desiring to make an Application in this Issue are mandatorily required to use the ASBA process. Shareholders should carefully read the provisions applicable to such Applications before making their Application through ASBA. For details of procedure for application by the resident Eligible Equity Shareholders holding Equity Shares in physical form as on the Record Date i.e.,19th January, 2024, see "Procedure for Application by Eligible Equity Shareholders holding Equity Shares in physical form" on page 155 of the Letter of Offer.

PROCEDURE FOR APPLICATION THROUGH THE ASBA PROCESS: A Shareholders, wishing to participate in this Issue through the ASBA facility, is required to have an ASBA enabled bank account with an SCSB, prior to making the Application. Shareholders desiring to make an Application in this Issue through ASBA process, may submit the Application Form in physical mode to the Designated Branches of the SCSB or online/ electronic Application through the website of the SCSBs (if made available by such SCSB) for authorizing such SCSB to block Application Money payable on the Application in their respective ASBA Accounts.

Shareholders should ensure that they have correctly submitted the Application Form and have provided an authorisation to the SCSB, *via* the electronic mode, for blocking funds in the ASBA Account equivalent to the Application Money mentioned in the Application Form, as the case may be, at the time of submission of the Application.

Self-Certified Syndicate Banks:

For the list of banks which have been notified by SEBI to act as SCSBs for the ASBA process, please refer to https://www.sebi.gov.in/sebiweb/other/OtherAction.do?doRecognisedFpi=yes&intmId=34.

APPLICATION BY ELIGIBLE EQUITY SHAREHOLDERS HOLDING EQUITY SHARES IN PHYSICAL FORM: Please note that in accordance with Regulation 77A of the SEBI ICDR Regulations read with the SEBI Rights Issue Circulars, the credit of Rights Entitlements and Allotment of Equity Shares shall be made in dematerialised form only. Accordingly, Eligible Equity Shareholders holding Equity Shares in physical form as on Record Date and desirous of subscribing to Equity Shares in this Issue are advised to furnish the details of their demat account to the Registrar or our Company at least two Working Days prior to the Issue Closing Date, to enable the credit of their Rights Entitlements in their respective demat accounts at least one day before the Issue Closing Date.

ALLOTMENT OF THE RIGHTS EQUITY SHARES IN DEMATERIALIZED FORM: PLEASE NOTE THAT THE RIGHTS EQUITY SHARES APPLIED FOR IN THIS ISSUE CAN BE ALLOTTED ONLY IN DEMATERIALIZED FORM AND TO THE SAME DEPOSITORY ACCOUNT IN WHICH OUR EQUITY SHARES ARE HELD BY SUCH INVESTOR ON THE RECORD DATE i.e., JANUARY 19, 2024.

DISPATCH OF THE ABRIDGED LETTER OF OFFER ("ALOF") AND APPLICATION FORM: The Dispatch of the ALOF and Application Form for the Issue was completed on January 29, 2024 by the Registrar to the Issue.

CREDIT OF RIGHTS ENTITLEMENTS IN DEMAT ACCOUNTS OF ELIGIBLE EQUITY SHAREHOLDERS: In accordance with Regulation 77A of the SEBI ICDR Regulations read with the SEBI Rights Issue Circulars, the credit of Rights Entitlements and Allotment of Equity Shares shall be made in dematerialized form only. Prior to the Issue Opening Date, our Company shall credit the Rights Entitlements to (i) the demat accounts of the Eligible Equity Shareholders holding the Equity Shares in dematerialised form; and (ii) a demat suspense escrow account (namely, "**ADROIT INFOTECH LTD RIGHTS ESCROW SUSPENSE ACCOUNT**" and "**ADROIT INFOTECH LIMITED UNCLAIMED SECURITIES SUSPENSE ACCOUNT**") opened by our Company, for the Eligible Equity Shareholders which would comprise Rights Entitlements relating to (a) Equity Shares held in the account of the IEPF authority; or (b) the demat accounts of the Eligible Equity Shareholder which are frozen or suspended for debit or credit or the Equity Shares which are lying in the unclaimed suspense account (including those pursuant to Regulation 39 of the SEBI Listing Regulations) or details of which are unavailable with our Company or with the Registrar on the Record Date; or (c) Equity Shares held by Eligible Equity Shareholders holding Equity Shares in physical form as on Record Date where details of demat accounts are not provided by Eligible Equity Shareholders to our Company or Registrar; or (d) credit of the Rights Entitlements returned/reversed/failed; or (e) the ownership of the Equity Shares currently under dispute, including any court proceedings, if any; or (f) non-institutional equity shareholders in the United States.

Eligible Equity Shareholders are requested to provide relevant details (such as copies of self-attested PAN and client master sheet of demat account etc., details/ records confirming the legal and beneficial ownership of their respective Equity Shares) to our Company or the Registrar not later than two Working Days prior to the Issue Closing Date, i.e., by 14th February, 2024 to enable the credit of their Rights Entitlements by way of transfer from the demat suspense escrow account to their demat account at least one day before the Issue Closing Date, to enable such Eligible Equity Shareholders to make an application in this Issue, and this communication shall serve as an intimation to such Eligible Equity Shareholders in this regard. Such Eligible Equity Shareholders are also requested to ensure that their demat account, details of which have been provided to our Company or the Registrar account is active to facilitate the aforementioned transfer.

APPLICATIONS ON PLAIN PAPER UNDER ASBA PROCESS: The Application on plain paper, duly signed by the Eligible Equity Shareholder including joint holders, in the same order and as per specimen recorded with his/her bank, must reach the office of the Designated Branch of the SCSB before the Issue Closing Date and should contain the following particulars:

(a) Name of our Company, being Adroit Infotech Limited;
(b) Name and address of the Eligible Equity Shareholder including joint holders (in the same order and as per specimen recorded with our Company or the Depository);
(c) Folio Number (in case of Eligible Equity Shareholders who hold Equity Shares in physical form as on Record Date)/DP and Client ID;
(d) Except for Applications on behalf of the Central or State Government, the residents of Sikkim and the officials appointed by the courts, PAN of the Eligible Equity Shareholder and for each Eligible Equity Shareholder in case of joint names, irrespective of the total value of the Equity Shares applied for pursuant to this Issue
(e) Number of Equity Shares held as on Record Date;
(f) Allotment option – only dematerialised form;
(g) Number of Equity Shares entitled to;
(h) Number of Equity Shares applied for within the Rights Entitlements:
(i) Number of additional Equity Shares applied for, if any (applicable only if entire Rights Entitlements have been applied for);
(j) Total number of Equity Shares applied for;
(k) Amount paid = total applied shares x Rs.3.75 per share on application (the remaining amount at rate of Rs.11.25 per share will be paid on calls);
(l) Details of the ASBA Account such as the SCSB account number, name, address and branch of the relevant SCSB;
(m) In case of non-resident Eligible Equity Shareholders making an application with an Indian address, details of the NRE/FCNR/NRO account such as the account number, name, address and branch of the SCSB with which the account is maintained;
(n) Authorisation to the Designated Branch of the SCSB to block an amount equivalent to the Application Money in the ASBA Account;
(o) Signature of the Eligible Equity Shareholder (in case of joint holders, to appear in the same sequence and order as they appear in the records of the SCSB); and
(p) All such Eligible Equity Shareholders are deemed to have accepted the following:

"I/ We will not offer, sell or otherwise transfer any of the Rights Equity Shares which may be acquired by us in any jurisdiction or under any circumstances in which such offer or sale is not authorized or to any person to whom it is unlawful to make such offer, sale or invitation except under circumstances that will result in compliance with any applicable laws or regulations. We satisfy, and each account for which we are acting satisfies, all suitability standards for Shareholders in investments of the type subscribed for herein imposed by the jurisdiction of our residence.

I/ We understand and agree that the Rights Entitlement and Rights Equity Shares may not be reoffered, resold, pledged or otherwise transferred except in an offshore transaction in compliance with Regulation S, or otherwise pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the US Securities Act.

I/ We (i) am/ are, and the person, if any, for whose account I/ we am/ are acquiring such Rights Entitlement and/ or the Rights Equity Shares is/ are, outside the U.S., (ii) am/ are not a "U.S. Person" as defined in ("Regulations"), and (iii) is/ are acquiring the Rights Entitlement and/ or the Rights Equity Shares in an offshore transaction meeting the requirements of Regulations.

I/ We acknowledge that the Company, its affiliates and others will rely upon the truth and accuracy of the foregoing representations and agreements."

In cases where Multiple Application Forms are submitted for Applications pertaining to Rights Entitlements credited to the same demat account or in demat suspense escrow account, as applicable, including cases where a Shareholders submits Application Forms along with a plain paper Application, such Applications shall be liable to be rejected.

Shareholders are requested to strictly adhere to these instructions. Failure to do so could result in an Application being rejected, with our Company, and the Registrar not having any liability to the Shareholders. The plain paper Application format will be available on the website of the Registrar at www.vccipl.com.

Our Company, and the Registrar shall not be responsible if the Applications are not uploaded by the SCSB or funds are not blocked in the Shareholders' ASBA Accounts on or before the Issue Closing Date.

LAST DATE FOR APPLICATION: The last date for submission of the duly filled in the Application Form or a plain paper Application is 16th February, 2024, *i.e.*, Issue Closing Date. Our Board or any committee thereof may extend the said date for such period as it may determine from time to time, subject to the Issue Period not exceeding 30 days from the Issue Opening Date (inclusive of the Issue Opening Date).If the Application Form is not submitted with an SCSB, uploaded with the Stock Exchanges and the Application Money is not blocked with the SCSB on or before the Issue Closing Date or such date as may be extended by our Board or any committee thereof, the invitation to offer contained in the Letter of offer shall be deemed to have been declined and our Board or any committee thereof shall be at liberty to dispose of the Equity Shares hereby offered, as set out in "*Basis of Allotment* " mentioned on page 174 of the Letter of Offer.

PROCEDURE FOR RENUNCIATION OF RIGHTS ENTITLEMENTS: The Eligible Equity Shareholders may renounce the Rights Entitlements, credited to their respective demat accounts, either in full or in part (a) by using the secondary market platform of the Stock Exchanges (the "**On Market Renunciation**"); or (b) through an off-market transfer (the "**Off Market Renunciation**"), during the Renunciation Period. The Shareholders should have the demat Rights Entitlements credited/lying in his/her own demat account prior to the renunciation. The trades through On Market Renunciation and Off Market Renunciation will be settled by transferring the Rights Entitlements through the depository mechanism.

Shareholders may be subject to adverse foreign, state or local tax or legal consequences as a result of trading in the Rights Entitlements. Shareholders who intend to trade in the Rights Entitlements should consult their tax advisor or stock-broker regarding any cost, applicable taxes, charges and expenses (including brokerage) that may be levied for trading in Rights Entitlements.

Please note that the Rights Entitlements which are neither renounced nor subscribed by the Shareholders on or before the Issue Closing Date shall lapse and shall be extinguished after the Issue Closing Date.

Our Company accept no responsibility to bear or pay any cost, applicable taxes, charges and expenses (including brokerage), and such costs will be incurred solely by the Shareholders.

On Market Renunciation

The Eligible Equity Shareholders may renounce the Rights Entitlements, credited to their respective demat accounts by trading/selling them on the secondary market platform of the Stock Exchanges through a registered stock-broker in the same manner as the existing Equity Shares of our Company.

In this regard, in terms of provisions of the SEBI ICDR Regulations and the SEBI Rights Issue Circulars, the Rights Entitlements credited to the respective demat accounts of the Eligible Equity Shareholders shall be admitted for trading on the Stock Exchanges under ISIN INE737B20017 subject to requisite approvals. Prior to the Issue Opening Date, our Company will obtain the approval from the Stock Exchanges for trading of Rights Entitlements. No assurance can be given regarding the active or sustained On Market Renunciation or the price at which the Rights Entitlements will trade. The details for trading in Rights Entitlements will be as specified by the Stock Exchanges from time to time.

The Rights Entitlements are tradable in dematerialized form only. The market lot for trading of Rights Entitlements is one Rights Entitlements.

The On Market Renunciation shall take place only during the Renunciation Period for On Market Renunciation, *i.e.*, from 07th February, 2024 to 12th February, 2024 (both days inclusive).

The Shareholders holding the Rights Entitlements who desire to sell their Rights Entitlements will have to do so through their registered stock-brokers by quoting the ISIN INE737B20017 and indicating the details of the Rights Entitlements they intend to trade.

The Shareholders can place order for sale of Rights Entitlements only to the extent of Rights Entitlements available in their demat account.

The On Market Renunciation shall take place electronically on secondary market platform of BSE under automatic order matching mechanism and on 'T+2 rolling settlement basis', where 'T' refers to the date of trading. The transactions will be settled on trade-for-trade basis. Upon execution of the order, the stock-broker will issue a contract note in accordance with the requirements of the Stock Exchanges and the SEBI.

Off Market Renunciation

The Eligible Equity Shareholders may renounce the Rights Entitlements, credited to their respective demat accounts by way of an off-market transfer through a depository participant. The Rights Entitlements can be transferred in dematerialised form only.

Eligible Equity Shareholders are requested to ensure that renunciation through off-market transfer is completed in such a manner that the Rights Entitlements are credited to the demat accounts of the Renouncees on or prior to the Issue Closing Date to enable Renouncees to subscribe to the Equity Shares in the Issue.

The Shareholders holding the Rights Entitlements who desire to transfer their Rights Entitlements will have to do so through their depository participant by issuing a delivery instruction slip quoting the ISIN INE737B20017, the details of the buyer and the details of the Rights Entitlements they intend to transfer. The buyer of the Rights Entitlements (unless already having given a standing receipt instruction) has to issue a receipt instruction slip to their depository participant. The Shareholders can transfer Rights Entitlements only to the extent of Rights Entitlements available in their demat account.

The instructions for transfer of Rights Entitlements can be issued during the working hours of the depository participants.

The detailed rules for transfer of Rights Entitlements through off-market transfer shall be as specified by the NSDL and CDSL from time to time.

INVESTORS TO KINDLY NOTE THAT AFTER PURCHASING THE RIGHTS ENTITLEMENTS (RE) THROUGH ON MARKET RENUNCIATION / OFF MARKET RENUNCIATION, AN APPLICATION HAS TO BE MADE FOR SUBSCRIBING THE SHARES OFFERED UNDER RIGHTS ISSUE. IF NO APPLICATION IS MADE BY THE PURCHASER OF RES ON OR BEFORE ISSUE CLOSING DATE, THEN SUCH RES WILL GET LAPSED AND SHALL BE EXTINGUISHED AFTER THE ISSUE CLOSING DATE. NO SHARES FOR SUCH LAPSED RE WILL BE CREDITED, EVEN IF SUCH RE WERE PURCHASED FROM MARKET AND PURCHASER WILL LOSE THE AMOUNT PAID TO ACQUIRE THE RE. PERSONS WHO HAVE BOUGHT RIGHTS ENTITLEMENTS, SHALL REQUIRE TO MAKE AN APPLICATION AND APPLY FOR SHARES OFFERED UNDER RIGHTS ISSUE, IF THEY WANT TO SUBSCRIBE TO THE SHARES OFFERED UNDER RIGHTS ISSUE.

Fractional Entitlements

The Equity Shares are being offered on a rights basis to existing Eligible Equity Shareholders in the ratio of 3 (Three) Equity Shares for every 2 (Two) Equity Shares held as on the Record Date. As per SEBI Rights Issue Circulars, the fractional entitlements are to be ignored. In terms of present ratio, there will no fractional shares. Accordingly, if the shareholding of any of the Eligible Equity Shareholders is less than 2 (Two) Equity Shares or is not in the multiple of 2 (Two) Equity Shares, the fractional entitlements of such Eligible Equity Shareholders shall be ignored by rounding down of their Rights Entitlements. However, the Eligible Equity Shareholders whose fractional entitlements are being ignored, will be given preferential consideration for the Allotment of one Additional Rights Equity Share if they apply for Additional Rights Equity Shares over and above their Rights Entitlements, if any, subject to availability of Rights Equity Shares in this Issue post allocation towards Rights Entitlements applied for.

Further, the Eligible Equity Shareholders holding less than 2 (Two) Equity Shares shall have 'zero' entitlement for the Rights Equity Shares. Such Eligible Equity Shareholders are entitled to apply for Additional Rights Equity Shares and will be given preference in the Allotment of one Rights Equity Share, if such Eligible Equity Shareholders apply for Additional Rights Equity Shares, subject to availability of Rights Equity Shares in this Issue post allocation towards Rights Entitlements applied for. However, they cannot renounce the same in favour of third parties.

FOR PROCEDURE OF APPLICATION BY SHAREHOLDERS WHO HAVE PURCHASED THE RIGHT ENTITLEMENT THROUGH ON MARKET RENUNCIATION / OFF MARKET RENUNCIATION, PLEASE REFER TO THE HEADING TITLED "PROCEDURE FOR APPLICATION THROUGH THE ASBA PROCESS" ON PAGE 152 OF THE LETTER OF OFFER.

LISTING AND TRADING OF THE RIGHTS EQUITY SHARES TO BE ISSUED PURSUANT TO THE ISSUE: The existing Equity Shares are listed and traded on BSE (Scrip Code: 532172) and NSE (Symbol: ADROITINFO) under the ISIN: INE737B01033. The Equity Shares shall be credited to a temporary ISIN which will be frozen until the receipt of the final listing/ trading approvals from the Stock Exchanges. Upon receipt of such listing and trading approvals, the Equity Shares shall be debited from such temporary ISIN and credited to the new ISIN for the Equity Shares and thereafter be available for trading and the temporary ISIN shall be permanently deactivated in the depository system of CDSL and NSDL.

DISCLAIMER CLAUSE OF SEBI: The Letter of Offer has not been filed with SEBI in terms of SEBI ICDR Regulations as the size of issue is up to Rs. 5,000 Lakhs. The present Issue being of less than Rs. 5,000 Lakhs, our Company is in compliance with first proviso to Regulation 3 of the SEBI ICDR Regulations and our Company shall file the copy of the Letter of Offer prepared in accordance with the SEBI ICDR Regulations with SEBI for information and dissemination on the website of SEBI i.e. www.sebi.gov.in.

DISCLAIMER CLAUSE OF BSE: It is to be distinctly understood that the permission given by BSE Limited should not, in anyway, be deemed or construed that the Letter of Offer has been cleared or approved by BSE Limited; nor does it certify the correctness or completeness of any of the contents of the Letter of Offer. The Investors are advised to refer to the Letter of Offer for the full text of the "Disclaimer Clause of BSE" beginning on page 143 of the LOF.

DISCLAIMER CLAUSE OF NSE: It is to be distinctly understood that the permission given by NSE Limited should not, in anyway, be deemed or construed that the Letter of Offer has been cleared or approved by National Stock Exchange of India Limited; nor does it certify the correctness or completeness of any of the contents of the Letter of Offer. The Investors are advised to refer to the Letter of Offer for the full text of the "Disclaimer Clause of NSE" beginning on page 143 of the LOF.

DISPATCH AND AVAILABILITY OF ISSUE MATERIALS: In accordance with the SEBI ICDR Regulations, the Abridged Letter of Offer, the Application Form, the Rights Entitlement Letter and other Issue material will be sent/ dispatched only to the Eligible Equity Shareholders who have provided Indian address. In case such Eligible Equity Shareholders have provided their valid e-mail address, the Abridged Letter of Offer, the Application Form, the Rights Entitlement Letter and other Issue material will be sent only to their valid e-mail address and in case such Eligible Equity Shareholders have not provided their e-mail address, then the Abridged Letter of Offer, the Application Form, the Rights Entitlement Letter and other Issue material will be dispatched, on a reasonable effort basis, to the Indian addresses provided by them.

Further, the Letter of Offer will be sent/ dispatched to the Eligible Equity Shareholders who have provided Indian address and who have made a request in this regard. In case such Eligible Equity Shareholders have provided their valid e-mail address, the Letter of Offer will be sent only to their valid e-mail address and in case such Eligible Equity Shareholders have not provided their e-mail address, then the Letter of Offer will be dispatched, on a reasonable effort basis, to the Indian addresses provided by them.

Shareholders can access the Letter of Offer, the Abridged Letter of Offer and the Application Form (provided that the Eligible Equity Shareholder is eligible to subscribe for the Equity Shares under applicable laws) on the websites of:

(i) Our Company at www.adroitinfotech.com;
(ii) The Registrar at www.vccipl.com;
(iii) The Stock Exchanges at www.bseindia.com and www.nseindia.com;

Eligible Equity Shareholders can also obtain the details of their respective Rights Entitlements from the website of the Registrar (i.e.,Venture Capital and Corporate Investments PrivateLimited at www.vccipl.com) by entering their DP ID and Client ID or Folio Number (for Eligible Equity Shareholders who hold Equity Shares in physical form as on Record Date) and PAN. The link for the same shall also be available on the website of our Company (*i.e.*,www.vccipl.com).

BANKERS TO THE ISSUE: AXIS BANK LIMITED

MONITORING AGENCY: Not Applicable

FOR RISK FACTORS AND OTHER DETAILS, KINDLY REFER TO THE LETTER OF OFFER AND ALOF OTHER IMPORTANT LINKS AND HELPLINE: The Investors can visit following links for the below-mentioned purposes:

a. Frequently asked questions and online/ electronic dedicated investor helpdesk for guidance on the Application process and resolution of difficulties faced by the Investors : www.vccipl.com;
b. Updation of Indian address/ email address/ mobile number in the records maintained by the Registrar or our Company : www.vccipl.com/ cs@adroitinfotech.com;
c. Updation of demat account details by Eligible Equity Shareholders holding shares in physical form : www.vccipl.com; and
d. Submission of self-attested PAN, client master sheet and demat account details by non-resident Eligible Equity Shareholders by email to: www.vccipl.com.

REGISTRAR TO THE ISSUE	
VENTURE CAPITAL AND CORPORATE INVESTMENTS PRIVATE LIMITED Door No. 4-50/P-II/57/4 & 5th Floor, Plot No.57, Jayabheri Enclave, Phase II, Gachibowli, Hyderabad, Seri Lingampally, Telangana, India, 500032. **Tel No.:** +91 040-23818475/ 23818476 **Website :** www.vccipl.com **E-mail ID :** rights@vccipl.com **Contact Person :** Mr. P V Srinivasa Rao **SEBI Registration No.:** INR000001203	**COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER** **Mr. Piyush Prajapati** # Plot No.7A, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad, Telangana – 500034. **Email** : cs@adroitinfotech.com **Website** : www.adroitinfotech.com **Tel** : +91-40-23552284/85/86

Investors may contact the Registrar to the Issue or the Company Secretary and Compliance Officer for any pre- Issue/ post-Issue related matters. All grievances relating to the ASBA process may be addressed to the Registrar to the Issue, with a copy to the SCSB, giving full details such as name, address of the applicant, number of Equity Shares applied for, amount blocked, ASBA Account number and the Designated Branch of the SCSB where the CAF, or the plain paper application, as the case may be, was submitted by the ASBA Investors.

For Adroit Infotech Limited,
On Behalf of the Board of Directors,
Sd/-
Mr. Piyush Prajapati,
Company Secretary and Compliance officer.

Date: 01st February, 2024
Place: Hyderabad

Disclaimer: Our Company is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations, to issue Equity Shares on a rights basis and has filed a Letter of Offer dated January 19, 2024 with the Securities and Exchange Board of India, BSE and NSE. The Letter of Offer is available on the website of SEBI at www.sebi.gov.in, website of Stock Exchanges where the Equity Shares are listed i.e., BSE at www.bseindia.com and NSE at www.nseindia.com. Investors should note that investment in equity shares involves a high degree of risk and are requested to refer to the Letter of Offer including the section "Risk Factors" beginning on page 27 of the Letter of Offer. This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement does not constitute an offer of Rights Equity Shares for sale in any jurisdiction, including the United States, and any Rights Equity Shares described in this announcement may not be offered or sold in the United States absent registration under the US Securities Act of 1933, as amended, or an exemption from registration. There will be no public offering of Rights Equity Shares in the United States.

ప్రజల ఆశయాలు.. ఆకాంక్షలే లక్ష్యం

మంత్రి సీతక్క



నవతెలంగాణ-హాజీపూర్

ఓట్ల కోసం, అధికారం కోసం బీఆర్ఎస్ తరహాలో కుటిల రాజకీయాలు చేయబోమని, ప్రజల ఆకాంక్షలు, ఆశయా లను నెరవేర్చడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మహిళా, శిశు సంక్షేమ, పంచా యతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అనసూయ అన్నారు. ఇంద్రవెల్లిలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్తూ గురువారం మార్గమధ్యలో మంచిర్యాల లోని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో మంత్రి మీడియా సమావేశం లో మాట్లాడారు. ప్రజల సమస్యలను పరి ష్కరించాల్సిన కేసీఆర్ హంగు,ఆర్భాటాల కు.. దేశ రాజకీయాలు అంటూ హంగామా చేశారని విమర్శించారు. ప్రగతి భవన్, సెక్రటేరియెట్ లాంటి సౌదాలు నిర్మించి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశార న్నారు. మారుమూల గ్రామాల్లో, తండాల్లో, ఆదివాసీ ప్రాంతాల్లో వారి జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకునే ప్రయత్నం చేయలేదని విమ ర్శించారు. కోదండరామ్ లాంటి ఉద్యమ కారునికి ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఎందుకు అక్కసు వెళ్ల గక్కుతున్నారని ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో సాగర హారంలో లక్షలాది మందిని ఏకతాటిపైకి తీసుకొచ్చి ఆంధ్ర పాలకుల గుండెల్లో దడ పుట్టించింది కోదండరామ్ కాదా అని నిలదీశారు. తెలంగాణ త్యాగధనులను వాడుకొని వదిలిపెట్టే తత్వం బీఆర్ఎస్‌ది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితి ఉండేదని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐదో తేదీలోపే అందరికీ జీతాలు ఖాతాలో పడుతున్నాయని చెప్పారు. ప్రశ్నించే తెలంగాణ ఉద్యమ కారుల గొంతు నొక్కడంతోపాటు ధర్నా చౌక్‌ను ఎత్తేసిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ పేరును శాశ్వతంగా రూపుమాపడానికి కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి చేతులు కాల్చుకున్నారన్నారు.

ఆటోను ఢీ కొట్టిన కారు.. నలుగురికి తీవ్రగాయాలు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి అమీర్‌పేట్ ధరంకరం రోడ్డులో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో కారు డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్విఫ్ట్ డిజైర్ కారులో సునిల్ అనే వ్యక్తి, సోదరుడు, స్నేహితునితో కలిసి అమీర్‌పేట్ గురుగోవింద్ స్టేడియం నుంచి ప్రధాన రహదారి వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో సునిల్ ఒక్కసారిగా పొర పాటున హ్యాండ్ బ్రేక్ వేశాడు. దాంతో వేగంగా ఉన్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఆటో డ్రైవర్‌తోపాటు అందులో ఉన్న వ్యక్తులకు, కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారందరినీ సమీపంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలిం చారు. ఘటన స్థలానికి చేరుకున్న సంజీవ రెడ్డినగర్ పోలీసులు.. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

వాళ్లే తిట్టుకుంటారు..వాళ్లే దిగిపోతారు...

- హామీలను అమలు చేయటం కాంగ్రెస్‌కు అంత ఈజీ కాదు
- ప్రజల నుంచే ఆ పార్టీకి వ్యతిరేకత వస్తుంది
- లోక్‌సభ ఎన్నికల్లో మనకే ఎక్కువ సీట్లు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో భేటీలో కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'కాంగ్రెస్ నేతలు వాళ్లను వాళ్లే తిట్టుకుంటారు.. వాళ్లే ప్రభుత్వం నుంచి దిగిపోతారు...' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఆ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయటం అంత ఈజీ కాదంటూ ఆయన వ్యాఖ్యానించారు. అందువల్ల ప్రజల నుంచే రేవంత్ సర్కారుకు వ్యతిరేకత వస్తుందని తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌ను పెద్దగా తిట్టాల్సిన పని లేదనీ, గ్యారెంటీల అమలుకు ప్రభుత్వానికి తగిన సమయమిద్దామంటూ సూచించారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గురువారం హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో కేసీఆర్...బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ప్రతిపక్షంలో ఉన్నామనే కారణంతో ఎవరూ అధైర్యపడొద్దనీ, విపక్షంలో ఉండటం తప్పేమీ కాదని ఆయన ఈ సందర్భంగా వారికి సూచించారు. అయితే కాంగ్రెస్ నేతల ట్రాప్‌లో ఎవరూ పడొద్దంటూ హెచ్చరించారు. ముఖ్యంగా మొదటిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు జాగ్రత్తగా ఉండాలంటూ కోరారు. ఒక మంచి ఉద్దేశం తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను కలిసినా... అలాంటి వారి వ్యక్తిత్వాన్ని బదనాం చేస్తున్నారని గుర్తు చేశారు. అందువల్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రజల సమక్షంలోనే మంత్రులకు వినతిపత్రాలనివ్వాలని అన్నారు. రానున్న బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలం దరూ సిద్ధమవ్వాలని ఆదేశించారు. ప్రజలు బీఆర్ఎస్ మీద నమ్మకం కోల్పోలేదనీ, లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల ను తమ పార్టీయే కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణను సాధించిన పార్టీగా బీఆర్ఎస్ అనతికాలంలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిందని కేసీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కాపాడేదీ, వాటి కోసం కొట్లాడేది ముమ్మాటికీ తమ పార్టీయేనని ఆయన తెలిపారు.

జ్ఞానవాపి మసీదులో హిందువుల పూజలు

- వారణాసి కోర్టు అనుమతించటంతో నిర్వహణ
- ముందుండి జరిపించిన జిల్లా యంత్రాంగం
- మసీదు కమిటీ అభ్యంతరం
- తొలుత సుప్రీంకోర్టు..ఆ తర్వాత హైకోర్టును ఆశ్రయించిన ముస్లిం పక్షం



లక్నో : జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి హిందువులు పూజలు చేశారు. వారణాసి జిల్లా మేజిస్ట్రేట్ ఎస్. రాజలింగం నేతృత్వంలో ఈ ప్రార్థనలు జరిగాయి. హిందువులు పూజలు నిర్వహించుకోవటానికి వారణాసి కోర్టు ఆదేశాలు జారీ చేసిన కొన్ని గంటలకే ఈ పరిణామం చోటు చేసుకోవటం గమనా ర్హం. సీల్ చేసిన బేస్‌మెంట్‌లో ప్రార్థనలు చేసుకోవచ్చని వారణాసి న్యాయస్థానం హిందువులకు అనుకూలంగా బుధవారం తీర్పును వెలువర్చింది. మసీదు స్థానంలో హిందూ ఆలయం ఉన్నదన్న భార త పురావస్తు శాఖ నివేదిక బయటపడిన తర్వాత ఈ తీర్పు రావట ం గమనార్హం. ప్రభుత్వాధికారులతో కలిసి మసీదు కాంప్లెక్స్‌లోకి వెళ్లిన రాజలింగం అక్కడ దాదాపు రెండు గంటల పాటు గడిపారు.

సైన్‌బోర్డులను ధ్వంసం చేసిన హిందూత్వ గ్రూపు

అయితే, ఈ పూజల సందర్భంగా హిందూత్వ శక్తులు రెచ్చిపోయాయి. హిందూత్వ గ్రూపు రాష్ట్రీయ హిందూ దళ్.. ఆ ప్రాంతంలోని సైన్‌బోర్డులను ధ్వంసం చేసింది. జ్ఞాన్‌వాపీ మసీదుకు వైపున్న సైన్ బోర్డులపై 'మందిర్', 'టెంపుల్' అనే పదాలను చేర్చింది. అయితే, తాజా పరిణామంపై తమకు సమాచారం అందలేదని అంజుమాన్ ఇంతెజామియా మజీద్ కమిటీ ఆరోపించింది. కోర్టు ఆదేశాలకు సంబంధించిన కాపీ తమకు ఇంకా అందలేదని మసీదు కమిటీ జాయింట్ సెక్రెటరీ ఎస్.ఎం యాసిన్ తెలిపారు.

'తొందరపాటుగా వ్యవహరిస్తున్న జిల్లా యంత్రాంగం'

ఈ విషయంలో ముస్లిం పక్షం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, వారణాసి జిల్లా కోర్టు ఆదేశాల విషయంలో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని మసీదు కమిటీకి సుప్రీంకోర్టు తెలిపింది. దీంతో హైకోర్టును మసీదు కమిటీ ఆశ్రయించింది. కోర్టు ఆదేశాల తర్వాత జిల్లా యంత్రాంగం తొందరపాటుతో వ్యవహరిస్తున్నదని తన పిటిషన్‌లో ఆరోపించింది. జిల్లా యంత్రాంగం తీరును తప్పుబడుతూ పిటిషన్‌లో పలు అభ్యంతరాలను మసీదు కమిటీ లేవనెత్తింది.

6న జీఆర్ఎంబీ భేటి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గోదావరి నదీ యాజ మాన్య బోర్డు (జీఆర్ఎంబీ) 15వ సమావేశం ఈనెల ఆరు న హైదరాబాద్‌లో జరగ నుంది. ఈమేరకు గురువారం జీఆర్ఎంబీ సభ్య కార్యదర్శి తెలంగాణ సాగునీటి శాఖకు నోటీసులు పంపారు. ఇప్పటికే ప్రతిపాదించిన ఏజెండాపై సమావేశంలో చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. జలసౌధలో ఉదయం 11 గంటలక సమావేశం ప్రారంభమవుతుందని సభ్యకార్యదర్శి నోటీసుల్లో పేర్కొన్నారు.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఓ డాక్యుమెంట్..

- నిర్మలా సీతారామన్ ప్రసంగం అబద్ధాల పుట్ట ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశ సంపదను పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతున్నదని, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఎన్నికల కోసం ప్రవేశపెట్టిన డాక్యుమెంట్‌లా ఉందని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ శ్రామిక తిరోగమన విధానాలను తిప్పికొట్టేందుకు ఈనెల 16న దేశవ్యాపితంగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. గురువారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్లమెంటులో ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ శ్రామికవర్గానికి, ప్రజలకు ఎంతమాత్రం దోహదం చేయదన్నారు. మంత్రి ప్రసంగాన్ని అబద్ధాల పుట్టగా అభివర్ణించారు. 50 శాతం పేదరికం తొలిగిపోయిందని ప్రకటించటాన్ని తప్పుబట్టారు. రైతుల ఆత్మహత్యలను నివారించటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాముని పేరిట రాజకీయం చేస్తూ మళ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలన్న దుర్బుద్ధితో బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ.. ఈ నెల 16న అన్ని సెక్టార్‌లతో పాటు గ్రామీణ సమ్మె నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ.. ఇప్పటికి 47 కోట్ల మంది కట్టెలతో వంట చేసుకుంటున్నారని, ఇంత కంటే పేదరికానికి ఉదాహరణ ఏమిటని ప్రశ్నించారు. తొలుత ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మ స్వాగతోపన్యాసం చేయగా.. వేదికపై బి.చంద్రయ్య, పి.ప్రేంపావని, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వి.ఎస్.బోస్, రామాంజనేయులు, ఓరుగంటి యాదయ్య వేదికపై ఆశీనులు కాగా ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి వందన సమర్పణ చేశారు.

నదుల అనుసంధానంలో సగం వాటా ఇవ్వాలి

- 74 టీఎంసీల నీటిని కేటాయించాలి
- తుపాకులగూడెం నుంచే నీళ్లు తీసుకెళ్లండి
- ఇచ్చంపల్లికి 'నో'
- కేంద్రానికి స్పష్టం చేసిన తెలంగాణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గోదావరి-కావేరీ అనుసంధానంలో తరలించే 148 టీఎంసీల్లో 74 టీఎంసీలను తమకే కేటాయించాలని తెలంగాణ కోరింది. గోదావరి-కావేరీ అనుసంధానంపై తెలంగాణ లేవనెత్తిన అభ్యంతరాలపై చర్చించడానికి గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో జాతీయ నీటి అభివద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) హైదరాబాద్ విభాగం చీఫ్ ఇంజినీర్ దేవేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనికి తెలంగాణ నుంచి ఈఎన్సీ (ఓ అండ్ ఎం) బి. నాగేంద్రరావు, అంతరాష్ట్ర విభాగం చీఫ్ ఇంజనీర్ మోహన్‌కుమార్, ఎస్ఈ కోటేశ్వరరావు, గోదావరి బేసిన్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రమణ్యప్రసాద్, కష్ణా బేసిన్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.విజయకుమార్ హాజరయ్యారు. గోదావరి కావేరీ అనుసంధానంలో తెలంగాణకు 45 టీఎంసీలు కేటాయించాలని ప్రతిపాదించారనీ, అయితే పూర్వ నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి లభ్యత లేదని, ఈ ప్రాంతాలకు సాగునీటిని అందించాల్సి ఉందన్నారు. ఈనేపథ్యంలో 45 టీఎంసీలు సరిపోవనీ, వీటిని 74 టీఎంసీలకు పెంచాలని తెలంగాణ కోరింది. ఇక రెండో దశలో 530 టీఎంసీలను గోదావరి-కావేరీ అనుసంధానంలో తరలించనున్న కారణంగా, ఇందులో 175 టీఎంసీలైనా కేటాయించాలని పట్టుబట్టారు. ఇచ్చంపల్లి వద్ద బ్యారేజీ కడితే, ఇది మరో బాబ్లీ లాగా మారే అవకాశం ఉందన్నారు. సమ్మక్కసాగర్ (తుపాకులగూడెం)లో నీటిని నిల్వ చేస్తే వెనుకవైపు 12 కిలోమీటర్ల దాకా నీళు ంటాయనీ, అందులో 8వ కిలోమీటర్ వద్ద ఇచ్చంపల్లిని ప్రతిపాదించారని గుర్తు చేశారు.

ఇక ఇచ్చంపల్లి బ్యారేజీ కట్టి 87 మీటర్ల మేర నీటిని నిల్వ చేస్తే, ఆ నీరు మేడిగడ్డ బ్యారేజీ దాకా ఉండే అవకాశం ఉంటుందన్నారు. దీంతో మేడిగడ్డ నుంచి విడుదలయ్యే నీటి ప్రవాహానికి ఇబ్బందులు వచ్చే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని చెప్పారు. మేడిగడ్డ నుంచి సీతమ్మసాగర్ దాకా లైడార్ సర్వే చేయించామని తెలంగాణ అధికారులు గుర్తు చేయగా, ఆ ఫలితాలు ఇవ్వాలని ఎన్‌డబ్ల్యూడీఏ విజ్ఞప్తి చేసింది. ఆ వివరాలు ఇవ్వడానికి సిద్ధమేననీ, అయితే మేడిగడ్డ వద్ద సిమ్యులేషన్ అధ్యయనం చేయాలని తెలంగాణ కోరింది. ఇక గోదావరి-కావేరీ అనుసంధానం హెడ్ వర్క్‌గా సమ్మక్కసాగర్(తుపాకులగూడెం) ను ఎంచుకోవాలనీ, 83 మీటర్లపైన వచ్చే నీటిని గోదావరి-కావేరీ అనుసంధానంలో మళ్లించడానికి అభ్యంతరాలేమీ లేవని గుర్తు చేశారు. తెలంగాణ అభ్యంతరాలపై మరోసారి సమావేశం ఉంటుందని ఎన్‌డబ్ల్యూడీఏ స్పష్టం చేసింది. అనుమానాలన్నీ నివత్తి చేశాకే నదుల అనుసంధానంలో ముందుకెళతామని చెప్పారు.

శ్రామిక మహిళా హక్కులపై కేంద్ర ప్రభుత్వ దాడి

ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

- వర్కింగ్ ఉమెన్ కోఆర్డినేషన్ కమిటీ (సీఐటీయూ) జాతీయ కన్వీనర్ ఏఆర్ సింధు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కనీస వేతనాలు, నిరుద్యోగం, అధిక ధరల వంటి సమస్యలతో దేశంలోని శ్రామిక మహిళా హక్కులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తున్నదని, ఈ వినాశకర విధానాలకు ప్రతిఘటనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని వర్కింగ్ ఉమెన్ కో ఆర్డినేషన్ కమిటీ (సీఐటీయూ) జాతీయ కన్వీనర్ ఏఆర్ సింధు పిలుపునిచ్చారు. గురువారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని బాలవికాస్ లో జరిగిన సీఐటీయూ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాల సందర్భంగా నిర్వహిం చిన వర్కింగ్ ఉమెన్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. 2024 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పని ప్రదేశాలన్నిటిలోనూ విస్తృతంగా జరపాలని కోరారు.

ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం శ్రామిక మహిళల జీవితాలను ప్రభావితం చేస్తున్న సమస్యలను పక్కదారి పట్టిం చేందుకు హిందూ మతతత్వవాదాన్ని, భావోద్వేగా లను, వైషమ్యాలను రెచ్చగొడు తోందని విమర్శించారు. మనువాదంతో మహిళల హక్కులకు భంగం కలిగిస్తున్న దన్నారు. ఈ పరిస్థితుల్లో ఐక్యతతో భవిష్య పోరాటాలకు సిద్ధం కావాలని శ్రామిక మహిళలకు పిలుపునిచ్చారు. నర్సికొట్టే అమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటీయూ జాతీయ అధ్యక్షులు కే.హేమ లత, జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, జాతీయ కోశాధికారి ఎం.సాయి బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు జే.వెంకటేష్, రాగుల రమేష్, తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళా నాయకులు ఎస్‌వీ రమ, పి.జయ లక్ష్మి, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు టి.ఉప్పలయ్య, గాదె ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తారీకున జీతాలు

- కొన్ని జిల్లాల్లో జమ చేసిన ప్రభుత్వం
- ఉద్యోగుల హర్షం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొన్నేండ్ల తర్వాత ఒకటో తారీకున జీతాలు పడ్డాయి. హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, నారాయణపేట్, నల్లగొండ, సూర్యాపేట, నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల్లో జీతాలు జమ అయ్యాయి. అయితే ఆయా జిల్లాల్లో కొన్ని ఎస్‌టీవోల పరిధిలోని ఉద్యోగులకే జీతాలు వచ్చినట్టు సమాచారం. గతంలో బీఆర్ఎస్ హయాంలో జిల్లాల వారీగా జీతాలు జమయ్యేవి. అది కూడా ఆలస్యంగా వచ్చేవి. కొన్ని జిల్లాల్లో నెలాఖరున వచ్చే పరిస్థితి ఉండేది. అయితే బ్యాంకుల్లో తీసుకున్న ఇంటి రుణం, విద్యారుణం, వ్యక్తిగత రుణం, వాహన రుణాలకు సంబంధించి ఐదో తేదీలోపు ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం జీతాలు జమ చేయకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారు. బ్యాంకుల వద్ద తీసుకున్న రుణాలు చెల్లించేందుకు కొందరు అప్పులు చేసే పరిస్థితి ఉండేవి. అందుకే ఒకటో తేదీన జీతాలివ్వాలంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు గత ప్రభుత్వాన్ని పలుమార్లు డిమాండ్ చేశాయి. అయినా కదలిక రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గతనెల ఐదో తేదీ నాటికి కొన్ని జిల్లాల్లో జీతాలను జమచేసింది. రెండోనెల ఇప్పుడు ఒకటో తేదీనే జీతాలిచ్చింది. కొన్నేండ్ల తర్వాత ఒకటో తేదీన జీతాలు తీసుకోవడం పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ప్రజలను వేధిస్తే...వేటే

- అధికారులను హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి
- మహబూబ్‌నగర్‌లో అతి చేసిన విద్యుత్ అధికారులపై చర్యలు
- డిస్కం డైరెక్టర్‌కు ఉద్వాసన.. ఎస్ఈపై బదిలీపై వేటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"ప్రజలను ఇబ్బంది పెట్టి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే అధికారులపై కఠినంగా ఉంటాం. సర్కార్ అనుమతి లేకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులకు సంబంధించిన వ్యవసాయ కనెక్షన్లను తనిఖీ చేయటంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల సమీక్ష జరుగుతుండగా ఈ అంశం చర్చకు వచ్చింది. రైతుల వ్యవసాయ కనెక్షన్లపై సర్వే చేయాలని చెప్పిందెవరు? తనిఖీ చేయాలని ఆర్డర్లు ఇచ్చింది ఎవరు? అని సమీక్షలో ఉన్న ట్రాన్స్‌కో సీఎండీ రిజ్వీని సీఎం ప్రశ్నించారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నారా? లేదా? అని ఆరా తీశారు. సమావేశంలోనే ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించి.. రైతుల కరెంట్ కనెక్షన్ల తనిఖీ, సర్వే చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని సీఎంకు వివరించారు. శాఖాపరమైన నిర్ణయమేదీ లేకుండానే డిస్కం డైరెక్టర్ (ఆపరేషన్స్) జె.శ్రీనివాసరెడ్డి సొంతంగా ఆదేశాలు ఇచ్చారనీ, ఆయన ఆదేశాల మేరకు అక్కడున్న ఎస్ఈ ఎన్ఎస్ఆర్ మూర్తి సర్వే చేసినట్టు తెలిపారు. ఈ వ్యవహారంలోనే డైరెక్టర్ శ్రీనివాసరెడ్డిని విధుల నుంచి తొలిగించామనీ, ఎస్ఈని అక్కడి నుంచి బదిలీ చేశామని భట్టి జరిగిన సంఘటనను మొత్తం వివరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ప్రయత్నించి తమ ఉద్యోగాలు పోగొట్టుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

పలు పార్టీల ఆఫీసులకు మంత్రి పొంగులేటి

సీపీఐ, టీడీపీ, ప్రజాపంథా కార్యాలయాల సందర్శన



- అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతిచ్చినందుకు కృతజ్ఞతలు
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ మద్దతు కోసం విజ్ఞప్తి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన పార్టీల కార్యాలయాలను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఆయా పార్టీల నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోనూ తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఖమ్మంలోని సీపీఐ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, టీడీపీ కార్యాలయాలను గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకూ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కోసం నిద్రపోకుండా పనిచేసిన పలు పార్టీల కార్యకర్తల పనితీరు, వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. తమకు సహకరించిన వాళ్లను మరిచిపోమని, ప్రజల అవసరం కోసం తామెప్పుడు తమతోనే ఉంటామని తెలిపారు. చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని స్పష్టం చేశారు. వందకు వందశాతం అభయహస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. అంతకుముందు టీపీసీసీ నాయకులు రాయల నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. ఆయనతో కలిసి పార్టీ కార్యాలయాలకు వెళ్లారు. పొంగులేటి వెంట కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, చావా శివరామకృష్ణ, బ్రా రాజశేఖర్, మహ్మద్ జావీద్, బాగం హేమంతరావు, మౌలాన, పోటు రంగారావు, గోకినేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

బీసీ కులగణనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బీసీ కుల జనగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం రాష్ట్రంలో సమగ్ర కుల జనగణన సాధన కోసం 'బీసీ మేధావుల.. విద్యావంతుల, కుల సంఘాల పాత్ర' అనే అంశంపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జస్టిస్ చంద్రకుమార్, మాజీ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు, బీసీ కమిషన్ మాజీ ఛైర్మెన్ బీఎస్ రాములు, చిన్న శ్రీశైలం యాదవ్ తదితరులు మాట్లాడారు. బీసీ కులగణన ఆవశ్యకత, బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారదర్శకంగా బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బీసీ సంఘాలు 33 జిల్లాల్లో పర్యటించి బీసీ కులగణనకు చేపట్టాల్సిన అంశాలను సూచించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. బీసీల కోసం పనిచేసే ప్రతి ఒక్క సంఘం అభిప్రాయాలను తప్పకుండా తెలియజేయాలని కోరారు.

మేడారం జాతర నేపథ్యంలో పర్యావరణ రుసుం నిలిపివేత: మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మేడారం జాతరకు నేపథ్యంలో ఏటూరు నాగారం అభయారణ్యంలో వాహనాల నుంచి వసూలు చేసి పర్యావ రణ రుసుము(ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఫీజు)ను ఫిబ్రవరి రెండో తేదీ నుంచి 29 తేదీ వరకు నిలిపేస్తున్నట్టు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. త్వరలో జరగనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తరఫున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గురు వారం ఈ నేపథ్యంలోనే ఏటూరు నాగారం అభయారణ్యంలో పర్యావరణ రుసుంను వసూలు చేయొద్దని చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎమ్.సి.పర్గెయిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా అటవీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది.

పర్యావరణ రుసుము మినహాయింపు వల్ల జాతరకు వచ్చే వాహనాల రద్దీని నియంత్రించేందుకు కొంత మేర దోహపడనున్నది. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారం మీదుగా వెళ్లే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీ శాఖ వసూలు చేస్తున్నది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్‌ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తున్నది. అయితే వివిధ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపే యనున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలనీ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక

డైరీని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక 2024 సంవత్సరం డైరీని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక బృందానికి శు భాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరేందుకు జర్నలిస్టులు తమవంతు కృషి చేయాలని సీఎం కోరారు. కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక అధ్యక్షులు బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాధిక్ పాష, ఉపాధ్యక్షులు కోడురు శ్రీనివాసరావు, జంగిటి వెంకటేష్, సంయుక్త కార్యదర్శి మధు మల్కేడికర్, కోశాధికారి సురేశ్ వేల్పుల, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సోము సముద్రాల, కంచెరాజు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు

(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,440	▲ 170
22 క్యారెట్లు	58,150	▲ 150
కిలో వెండి	77,800	▼ 200



చికెన్ ధరలు

హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 109
రిటైల్ (లైవ్)	రూ. 131
స్కిన్‌తో	రూ. 190
స్కిన్‌లెస్	రూ. 216

కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనే నేను..

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం చేయించారు. తుంటి ఎముకకు శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ సీఎం... వీల్‌చైర్‌లో వస్తారని అందరూ భావించారు. కానీ ఆయన కారు దిగి, చేతికర్ర సాయంతో స్పీకర్ ఛాంబర్ వద్దకు నడుచుకుంటూ వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆయన శాసనసభలో అడుగుపెట్టటం ఇదే మొదటిసారి కావటంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. 'కేసీఆర్ జిందాబాద్, లాంగ్‌లివ్ కేసీఆర్...' అంటూ వారు నినదించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడు, తిరిగి వెళ్లేటప్పుడు అసెంబ్లీ ప్రాంగణంలో హడావుడి కనిపించింది. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కేసీఆర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి, జగదీశ్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కదంతొక్కిన విద్యార్థి లోకం

(మొదటిపేజీ తరువాయి)

తిరస్కరించండి, విద్య రంగాన్ని కాపాడండి... బీజేపీని తిరస్కరించండి, ఇండియాను కాపాడండి' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రాష్ట్ర యువజన సంక్షేమం, క్రీడల అభివృద్ధి శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాల విద్యా శాఖ మంత్రి అనిల్ మహేష్ పొయ్యమొళి, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూఖ్ బిశ్వాస్, ఇతర విద్యార్థి సంఘాల నేతలు ర్యాలీలో పాల్గొన్నారు. 16 విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడిన బహిరంగ సభతో ర్యాలీ ముగిసింది. ఎస్ఎఫ్ఐ తరపున అఖిల భారత అధ్యక్షుడు విపి సాను మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ఎలా నిర్వీర్యం చేసిందో, సమాఖ్య నిర్మాణంపై దాడి చేసేందుకు ప్రస్తుత పాలన గవర్నర్ హోదా వంటి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎలా దుర్వినియోగం చేస్తోందో ఎత్తిచూపారు. ఎస్ఎఫ్ఐ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి జి. అరవిందస్వామి కూడా ప్రగతిశీల, ప్రజాస్వామిక విద్యార్థి సంఘాలు ఎన్ఐపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని బలంగా చేపట్టాల్సిన ఆవశ్యకతను, ప్రభుత్వ విద్యను రక్షించాల్సిన అవసరాన్ని తెలిపారు. ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి దీప్షితా ధర్ మాట్లాడుతూ, "అధికారంలో ఉన్న పార్టీ వ్యాప్తి చేస్తున్న ద్వేషం , మతం ఎజెండా మాకు వద్దు. మాకు విద్యార్థుల ఎజెండా కావాలి" అని అన్నారు.

తెలంగాణకు గుండుసున్నా..

- విభజన హామీల ఊసేలేని కేంద్ర బడ్జెట్
- రైల్వే కోచ్ ఫ్యాక్టరీ.. బయ్యారం ఉక్కుకు దిక్కే లేని వైనం
- ఎన్నికల వేళా రాష్ట్రానికి రిక్తహస్తమే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల్లో ఓట్లు దండుకోవటం కోసమైనా కొన్ని తాయిలాలను పాలకులు ప్రజలకు విదుల్చుతూ ఉంటారు. కానీ ఆ చిన్నపాటి విదిలింపులను కూడా మోడీ సర్కార్ రాష్ట్రంపై విదల్చలేదు. రాష్ట్ర విభజన (2014) నాటి నుంచి పెండింగ్‌లో ఉన్న అనేక హామీలకూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లోనూ మోక్షం లభించలేదు. రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు నిధుల ఊసే లేకుండా పద్దు కొనసాగింది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, ప్రాజెక్టులకు జాతీయ హోదా తదితరాంశాల గురించి రేఖా మాత్రంగా కూడా బడ్జెట్‌లో ప్రస్తావించకపోవటం గమనార్హం. గతంలో రాష్ట్రంలోని ఎంపీలు నవోదయ పాఠశాలలు, పసుపు బోర్డులను ఏర్పాటు చేయాలంటూ ప్రధాని మోడీతోపాటు ఆయా శాఖల మంత్రులకు వినతిపత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం మోడీని కలిసి... తమ డిమాండ్లను ఏకరువు పెట్టారు. రాష్ట్రానికి ఇతోధికంగా నిధులను ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. విభజన హామీలను అమలు చేయాలంటూ మరోసారి కోరారు. కానీ ప్రస్తుత ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వాటి ఊసే లేకపోవటం గమనార్హం. దీంతోపాటు రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులపై సైతం కేంద్రం నోరు మెదపలేదు. మొత్తంగా చూస్తే ఎన్నికల వేళ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్‌లోనూ మోడీ సర్కార్... రాష్ట్రానికి మొండి చెయ్యే చూపింది.

విధ్వంసమైన తెలంగాణను పునర్‌నిర్మిద్దాం

- ఐపీఎస్‌లతో సీఎం రేవంత్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆర్థికంగా, సామాజికంగా విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మించాల్సిన అవసరం ఉందనీ, ఇందులో పోలీసులు కీలకపాత్ర పోషించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఐపీఎస్ ఆఫీసర్ల గెట్ టు గెదర్ కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులపై ప్రభుత్వ పెత్తనం ఉండబోదన్నారు. తాము పాలకులం కాబట్టి, పోలీసులను సబ్‌ఆర్డినేట్లుగా చూసే పద్ధతి చూడబోమన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఓ అవకాశంగా మాత్రమే ఈ అధికారాన్ని తాము భావిస్తున్నామనీ, అందరినీ కలుపుకుపోతామని సీఎం అన్నారు. రాష్ట్ర అభివద్ధి, పునర్‌నిర్మాణంలో పోలీసులు ఇచ్చే సలహాలు, సూచనలను వినమ్రంగా స్వీకరిస్తామని సీఎం అన్నారు. గత పదేండ్ల కాలంలో రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతిన్నదనీ, ఈ పరిస్థితి నుంచి తెలంగాణను బయటపడేయాల్సిన సమయం వచ్చిందని సీఎం గుర్తు చేశారు. ఈ పనిలో పోలీస్ ఆఫీసర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ క్రయ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలనీ, హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలని వారికి సూచించారు. యువతీ, యువకులను డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడేయాలన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్స్ అతిపెద్ద ముప్పుగా పరిణమించాయనీ, వాటిని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఆఫీసర్లకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలనీ, అభివద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న పద్ధతులపై అధ్యయనం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కష్టపడుతున్నారని సీఎం అభినందించారు. పోలీసుల సమస్యలు తెలుసుకోవడానికి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి, సీఐడీ అడిషనల్ డీజీ షికా గోయల్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా హైదరాబాద్

మూసీ ప్రక్షాళనతో మహానగరానికి షాన్

- హైదరాబాద్ ఖ్యాతిని పెంచాలి
- ఓఆర్ఆర్ చుట్టూ ఖాళీగా ఉన్న భూములను వినియోగంలోకి తేవాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్‌ను గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా అభివృద్ధి చేయడం, మూసీని ప్రక్షాళన చేసి హైదరాబాద్ షాన్‌ను పెంచడం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఖ్యాతిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, దానికనుగుణంగా ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో 2024-25 వార్షిక బడ్జెట్‌కు సంబంధించి రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ రూపొందించిన ప్రతిపాదనలపై సంబంధిత అధికారులతో భట్టి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ మహనగరానికి సంబంధించి నాలుగు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారిస్తున్నదని తెలిపారు. హైదరాబాద్ ఖ్యాతిని పెంచడం, డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చడం, గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా అభివృద్ధి చేయడం, మూసీని ప్రక్షాళన చేసి హైదరాబాద్ షాన్‌ను పెంచడం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్నామని వివరించారు.

హైదరాబాద్‌లో డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డ్రగ్స్ దొరికిన చోట కఠినమైన కేసులు నమోదు చేయడంతో పాటు వాటికి ఉండేటువంటి అన్ని రకాల అనుమతులు రద్దు చేసి సౌకర్యాలను నిలిపివేయాలని ఆదేశించారు. గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా మార్చడానికి మురుగు నీటి కాలవల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువుల సంఖ్య ఒక్కో సందర్భంలో ఒక్కో సంఖ్య చెబుతున్నారని, అసలు చెరువులు ఏమయ్యాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న చెరువుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు భాగస్వాములను చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. మూసీ ప్రక్షాళన పనులు జూన్ నాటికి పూర్తి చేసి సుందరీకరణ చేయాలన్నారు. హెచ్ఎండీఏలో ప్రత్యామ్నాయ వనరులు పెంచడానికి ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న ఖాళీ భూముల్లో పెట్టుబడులు పెట్టి టౌన్‌షిప్‌ల నిర్మాణం చేపట్టి ఆదాయాన్ని సృష్టించాలని సూచించారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి హెచ్ఎండీఏ గుండెకాయగా నిలువాలన్నారు. 2031 మాస్టార్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో మార్కు చేయాలని, అక్కడ ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రియల్టర్లు వెంచర్లను పూర్తి స్థాయిలో డెవలప్ చేయకుండా, ప్రభుత్వానికి మార్టిగేజ్ చేసిన ప్లాట్లను సైతం రిలీజ్ చేసుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారన్నారు. దాంతో ప్లాట్లను కొనుగోలు చేసిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించడానికి హెచ్ఎండీఏ చొరవ చూపాలని తెలిపారు. రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ కింద 39లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారాన్ని అందిస్తామన్నారు. పారిశ్రామిక వాడల్లో టెండర్ల ద్వారా భూములు దక్కించుకున్నవారు వాటిని వినియోగించుకుంటున్నారా? లేదా? ఖాళీగా ఉంటే వాటిని వెనక్కి తీసుకోవాలని చెప్పారు. ఇది సాధ్యం కాకుంటే అందులో ప్రభుత్వానికి రావాల్సిన వాటాను రాబట్టాలన్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ డైరెక్టర్ దివ్య, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మతం వేరు.. రాజకీయం వేరు

- మోడీ ఆధునిక.. నయా నియంత
- నేటి నుంచి సీపీఐ జాతీయ సమావేశాలు
- ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి : కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మతం వేరు, రాజకీయం వేరు అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీరాముని పేరుతో బీజేపీ ఓట్లు కొల్లగొట్టడం అంటే అది శ్రీరామునికి అపచారం చేయడమేనని అన్నారు. గురువారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ జాతీయ సమితి సమావేశాలు శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానున్నట్టు వెల్లడించారు. మూడు రోజులపాటు మగ్ధూం భవన్‌లో జరిగే ఈ సమావేశాల్లో తాజా రాజకీయ పరిణామాలు, లోక్‌సభ ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలి, అందులో సీపీఐ పాత్ర ఎలా ఉండాలి, ఇండియా కూటమి నేపథ్యంలో సీట్ల సర్దుబాటు, రాజకీయపరమైన చర్చ జరగనుందని వివరించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది జాతీయ సమితి సభ్యులు హాజరు కానున్నారని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 4న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాలస్తీనా సంఘీభావ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీఎం ఎ.రేవంత్ రెడ్డి, కేరళ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరు కానున్నట్టు చెప్పారు. రామ జపంతో మొదలై మోడీ జపం వరకు వచ్చిందని, మోడీ ఫ్లెక్సీలే కనిపిస్తాయని విమర్శించారు. కేసీఆర్‌కు వేసే ప్రతి ఓటు బీజేపీకి పోయినట్టేనని, అలాగే ఏపీలో జగన్‌కు వేసిన ఓట్లు కూడా బీజేపీకి వెళ్తాయన్నారు. నియంతలలో ఆధునీకతను జోడించి ప్రధాని మోడీ ఆధునిక, నయా నియంతగా మారారని విమర్శించారు. అమయాక ప్రజల భక్తిని ఆసరాగా చేసుకుని మోడీ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరున్న భద్రాచలం శ్రీరాముని దేవాలయం మాత్రం మోడీ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్, కృష్ణానది, గోదావరి నిర్వహణ బాధ్యతను కేంద్రం బలవంతంగా రాష్ట్రాల నుంచి తీసుకుందన్నారు. బీజేపీ అరాచకత్వంతో ప్రతిపక్షాలను విచ్ఛిన్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై జరిగిన అవినీతిని కక్కించాలన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ఎమ్మెల్యేల ఉత్తరాలను తీసుకోవడం లేదని, మన డబ్బులు కూడా టీటీడీలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ ఎమ్మెల్యేలు రాసే ఉత్తరాల అంశాన్ని ఏపీ ప్రభుత్వం సరిదిద్దాలని, లేకపోతే ఈ అంశంలో రాష్ట్రంతోపాటు తిరుపతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, టి.శ్రీనివాస్ రావు, ఎన్.బాల మల్లేష్, కలవేణి శంకర్ తదితరులు ఉన్నారు.

జేఏఓ పోస్టులపై ఏసీబీ విచారణ

టీఎస్‌యూఈఈయూ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ జెన్‌కోలో అక్రమంగా రిక్రూట్ చేసిన జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులపై ఏసీబీతో విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) రాష్ట్ర అధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'కాంట్రాక్టు ఒప్పందంపై రూ.20 వేలకు ఉద్యోగంలో జాయిన్ అయిన వారికి ఎట్లా ఉద్యోగమిచ్చారు? జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కాంల్లో డిగ్రీలు-పీజీలు చేసిన వాళ్లను ఎందుకు పక్కనబెట్టారు? ట్రైనీల పేరుతో జెన్‌కోలోకి 12 మందిని తీసుకురావడం ప్లాన్ ప్రకారమే జరిగింది. ముందు కాంట్రాక్ట్ ఒప్పందం చేసుకుని ఆ తర్వాత బేరసారాలు చేసుకున్నారు. జూనియర్ అకౌంట్ ఆఫీసర్ పోస్టుకు ఒక్కొక్కరి నుంచి రూ.30 లక్షలు తీసుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలి' అని డిమాండ్ చేశారు. 'ప్రభుత్వం మారినప్పుడు ఒక ఏఈ జెన్‌కో ఆఫీసులో ప్రత్యక్షమవ్వటాన్ని చూసి తోటి ఉద్యోగులే ఆశ్చర్యపోయారు. ఆ ఏఈ విషయంలో పాలకమండలి సమావేశంలో కూడా ఆమోదం పొందారంటే జెన్‌కో బోర్డులో ఉన్నత స్థానంలో ఉన్న అధికారుల హస్తం కూడా ఉందని అర్థమవుతున్నది. వారిపైనా చర్యలు తీసుకోవాలి' అని కోరారు. 'ఆర్టిజన్ విషయంలోనూ అనేక లోపాలు జరిగాయి. జడిస్కాంలో 136 సెక్యూరిటీ గార్డులుగా మరో 150 మందికి ఆర్టిజన్స్‌గా అవకాశం రాలేదు. వాళ్ళందరికీ 2016 డిసెంబర్ నాలుగో తేదీ కంటే ముందు నుంచే ఈఎస్ఐ-ఈపీఎఫ్ ఉంది. అయినా వాళ్ళందరికీ అన్యాయం జరిగింది. మొత్తం ఈ స్కీములో ఇద్దరు కార్మిక సంఘాల నాయకులు, కొంతమంది పైస్థాయి అధికారుల ప్రమేయం ఉంది. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని విచారణ జరిపించేలా చూడాలి' అని కోరారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా రూ.25 వేల కోట్లు

- ప్రాయోజిత పథకాల నిధులు రూ.19 వేల కోట్లు ఓటాన్ అకౌంట్‌లో వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే ఆర్థిక సంవత్సరా(2024-25)నికి కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా రూ.25,615 కోట్లుగా నమోదైంది. గురువారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. మరోవైపు కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్‌లు) కింద మరో రూ.19,760 కోట్లను తెలంగాణకు కేంద్రం ప్రకటించింది. డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ కింద జనాభా ప్రాతిపదికన మన రాష్ట్రానికి మొత్తం కేంద్ర పన్నుల్లో 2.102 శాతం వస్తాయని పేర్కొన్నారు. సీఎస్ఎస్‌లకు కేటాయించిన మొత్తం నిధుల్లోంచి 2.9 శాతం తెలంగాణకు కేటాయించామని మోడీ సర్కార్ పేర్కొంది. అయితే వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొన్నింటికి 40 శాతం, మరికొన్నింటికి 20 శాతం నిధులను తన వాటాగా కచ్చితంగా చెల్లించాల్సి ఉంటుంది. అప్పుడే కేంద్రం తాను ఇవ్వాల్సిన నిధులను విడుదల చేస్తుంది. రాష్ట్రం తన వాటా సొమ్మును విడుదల చేయకపోతే మనకు రావాల్సిన నిధులు వెనక్కి వెళ్లిపోతాయి.

పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- ఆల్ ఇండియా హార్టీకల్చర్ షో ప్రారంభంలో మంత్రి తుమ్మల
- నెక్లెస్‌రోడ్‌లో 5వరకు ప్రదర్శన



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రతి ఒక్కరూ పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన 15వ గ్రాండ్ నర్సరీ మేళాను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో లభించే అనేక రకాల మొక్కలు ఒకే చోట లభించే విధంగా ఆల్ ఇండియా హార్టీకల్చర్ పేరుతో గ్రాండ్ నర్సరీ మేళాను గత పదేండ్లుగా నిరంతరంగా ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిర్వాహకులను అభినందించారు. దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లోని నర్సరీల్లో పెరిగిన మొక్కలు, మెడిసినల్ ప్లాంట్‌లు, ఆర్గానిక్ ఫర్టిలైజర్స్ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రజల ఇష్టాలకు అనుగుణంగా కిచెన్ గార్డెన్, వర్టికల్ గార్డెన్, టెర్రస్ గార్డెన్‌ను హబీగా చేసుకుని చిన్నపాటి గార్డెన్ ఏర్పాటు చేసుకుంటే, ఆక్సిజన్‌తోపాటు పని వత్తిడి తగ్గి మానసిక ఉత్సాహాన్ని పొందగలుగుతామన్నారు. పచ్చదనం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు పెంపకం చక్కటి ఆరోగ్యాన్ని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పొందేందుకు తోడ్పాటును అందిస్తాయన్నారు. నేడు మొక్కలను నాటడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వారం అవుతామని చెప్పారు. మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. మేళా ఇన్‌చార్జి ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ ఈనెల 5 వరకు (ఉ. 9 గంటల నుంచి రాత్రి 9 గంటల) గ్రాండ్ నర్సరీ మేళా జరుగుతుందని తెలిపారు. థాయ్‌లాండ్ వంటి విదేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి 160కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్టాల్స్‌లో అరుదైన మొక్కలు, విత్తనాలు, ఎరువులు, పరికరాలు ప్రదర్శన, విక్రయాలు జరుగుతాయన్నారు. నర్సరీల తో మేలు జాతి మొక్కలు, అంటుకట్టిన మొక్కలు అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు.

కిసాన్ అగ్రి షోను ప్రారంభం

వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఆర్గానిక్ సేంద్రీయ వ్యవసాయ ఉత్పాదకాలు, మిషనరీతో కూడిన కిసాన్ అగ్రి షోను గురువారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. కిసాన్ ఫోరం ప్రయివేటు లిమిటెడ్ పూణే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. నూతన పద్ధతులు అవలంభించి పంటలు పండిస్తే దిగుబడులు తద్వారా ఎగుమతులు బాగా జరిగే అవకాశం ఉందని వివరించారు. దాదాపు 120 ప్రయివేటు, ప్రభుత్వ స్టాళ్లు ఏర్పాటు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు.

మోడీ మార్క్ 'అభివృద్ధి నమూనా' !

(మొదటిపేజీ తరువాయి)

పార్శ్వాన్ని చూపించింది. 2024-25 సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే బాధ్యత 2024 ఎన్నికల తర్వాత ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం, పార్లమెంట్‌దే అయినా 2023-24 సంవత్సరానికి సవరించిన గణాంకాలు ఈ కథనాన్ని తెలియచేస్తున్నాయి.

2023-24లో రెవెన్యూ వసూళ్ళు బడ్జెట్ అంచనాలను అధిగమించాయి, అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 13.3 శాతం పెరిగాయి. అయినప్పటికీ, ద్రవ్యలోటును కుదించేందుకు గానూ బడ్జెట్ అంచనాల కన్నా కిందిస్థాయికి కేంద్ర ప్రభుత్వ వ్యయాలు తగ్గించబడ్డాయి. అధికారికంగా 8.9శాతంగా అంచనా వేయబడిన జీడీపీ నామమాత్రపు వృద్ధి కన్నా ఈ ఖర్చులు కేవలం 7శాతమే మాత్రమే పెరిగాయి. బడ్జెట్‌లో పేర్కొన్నదానికన్నా ప్రభుత్వ నిర్వహణా ఖర్చులు అధికంగా వున్నప్పటికీ ఈ ఖర్చుల్లో కోత పడింది. ఫలితంగా, సంక్షేమ పథకాలపై అలాగే మూలనిధి పెట్టుబడులపై చేయాల్సిన ఖర్చులు తగ్గిపోయాయి. ఇది భవిష్య వృద్ధిని, ఆర్థిక మూల సూత్రాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, పీఎం క్రిషి సించాయ్ యోజన, ఎస్సీ, ఎస్టీలకు ఇతర గ్రూపులకు అంబ్రెల్లా పథకాలు వంటి అనేక అంశాలపై పెట్టే వ్యయాలన్నీ బడ్జెట్ స్థాయిల కన్నా తక్కువగానే వుంచారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామ్ సడక్ యోజన, పీఎం పోషణ్‌లపై సవరించిన వ్యయాలు బడ్జెట్‌లో పేర్కొన్నదాని కన్నా తక్కువగా వుండడమే కాకుండా 2022-23లోని వ్యయాల కన్నా కూడా తక్కువగా వున్నాయి. మహిళలు, చిన్నారుల కోసం నిర్దిష్టంగా ఉద్దేశించిన పథకాలపై వ్యయాలు కూడా తగ్గాయి. 2022-23లో కన్నా 2023-24లో ఇలా వ్యయాలు తగ్గడమనేది ఎరువులు, ఆహార సబ్సిడీలు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై పద్దుల్లో కూడా కనిపిస్తోంది. 2023-24లో ఎంఎన్ఆర్ఈజీఏపై ఖర్చు అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే రూ.4806కోట్లు తక్కువగా వుంది. గ్రామీణాభివృద్ధి వ్యయాలు, రాష్ట్రాలకు బదలాయింపులు స్తంభించిపోయాయి. అంటే వాస్తవిక రూపంలో చూసినట్టైతే కోతలు పడ్డాయి. జీఎస్టీ నష్టపరిహారానికి అనుగుణంగా గతంలో ఇచ్చిన రుణాల కన్నా మూల నిధి పెట్టుబడుల కోసం ఇచ్చిన రుణాలు చాలా తక్కువగా వుండడంతో రాష్ట్రాలు మరింత ఇబ్బందులు పడ్డాయి. 2023-24లో అంచనా వేయబడిన 'వాస్తవిక' వృద్ధి పూర్తిగా కల్పితమే. పైగా, 2023-24లో ద్రవ్యోల్బణ రేటు 1.6శాతం మేరా తగ్గిందన్న అసంబద్ధమైన ప్రతిపాదన ఇందుకు ప్రాతిపదికగా వుంది. దాదాపు ఆరు శాతంగా వున్న వినిమయ ధరల సూచీ (సీపీఐ), దాదాపు పదిశాతంగా వున్న ఆహార ద్రవ్యోల్బణం ప్రాతిపదికన ద్రవ్యోల్బణ రేట్లు చూసినట్టైతే ఇది పూర్తిగా అసమానంగా, విరుద్ధంగా వుంది. ధరల పెరుగుదలను అరికట్టేందుకు గానూ 2023 ఫిబ్రవరి నుండి ఆర్‌బిఐ తన రెపో రేటును 6.5శాతంగానే కొనసాగిస్తూ రావడం భారతదేశంలో ద్రవ్యోల్బణం వాస్తవిక కథనాన్ని వెల్లడిస్తోంది.

అభివృద్ధి పేలవంగా వున్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం నెమ్మదిగా పెరుగుతున్న ఆ ఆదాయాన్ని కూడా బడా వ్యాపార సంస్థలకు, ధనవంతులు, సంపన్నులకు అనుకూలంగా పంపిణీ చేసి ప్రయోజనాలు పొందింది. కోవిడ్ ముందు కాలంతో పోలిస్తే కార్పొరేట్ పన్నులు, ఆదాయ పన్నుల నుండి ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. పన్ను రేట్లు పెరగడం వల్ల ఇది జరగలేదు, మొత్తం ఆదాయంలో సంపన్నుల వాటా పెరగడం వల్ల ఇది జరిగింది. ఇది కె-నమూనా రికవరీ, ఎక్కువగా పనిచేస్తూ తక్కువగా ఆదాయం పొందేలా కార్మికవర్గాన్ని పీల్చి పిప్పి చేస్తున్న 'అభివృద్ధి' ఇది.

అభివృద్ధి క్రమంలో కార్మికులను కూడా భాగస్వాములుగా చేరుస్తూ 'వాస్తవికమైన సామాజిక న్యాయం' సాధిస్తున్నామంటూ మోడీ ఆర్భాటంగా చేసుకుంటూ వస్తున్న ప్రచారంలోని డొల్లతనాన్ని, పటాటోపాన్ని ఈ తాత్కాలిక బడ్జెట్ పూర్తిగా బహిర్గతం చేసింది. దేశంలోని కొద్దిమంది లాభాలను గరిష్టంగా పెంచడానికి అనుకూలంగా దేశంలోని అపార కార్మిక వర్గం జీవనోపాధులను పీల్చి పిప్పి చేస్తున్న మోడీ ప్రభుత్వ మార్క్ దుర్మార్గమైన 'అభివృద్ధి నమూనా' ను ఈ బడ్జెట్ అమలు చేసింది.

నేటి నుంచే ప్రత్యేక పాలన

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరించింది. అభివృద్ధికి సంబంధించిన నిధులను ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి సంయుక్త ఆమోదంతో డ్రా చేసుకునేలా జాయింట్ చెక్‌పవర్ అవకాశాన్ని కల్పించింది. అయితే, డిజిటల్ కీకి అధీకృత అధికారిగా ప్రత్యేక అధికారులే ఉంటారు. డిజిటల్ కీ, చెక్కులు, రికార్డుల్లో ఏదైనా సమస్య తలెత్తితే కార్యదర్శిదే బాధ్యత. ఇక నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులన్నింటికీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ఖర్చు చేయాల్సి ఉంటుంది.

పుస్తక పఠనం మన జీవితంలో భాగం కావాలి

- 'హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన' పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పుస్తక పఠనమనేది మన జీవితాల్లో భాగం కావాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సమాజ మార్పునకు అది నాంది పలుకుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈనెల 9 నుంచి 19 వరకూ జరిగే 'హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన' పోస్టర్‌ను మంత్రి గురువారం హైదరాబాద్ అత్తాపూర్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. బుక్‌ఫెయిర్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని హామీనిచ్చారు. కార్యక్రమంలో హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. పుస్తక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ వారు ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

ఈ నెల 21 కిత్తూరులో భారీ ర్యాలీ

- రాణి చెన్నమ్మ విజయోత్సవాలను జయప్రదం చేయండి : ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కిత్తూరు రాణి చెన్నమ్మ స్ఫూర్తితో మహిళలంతా పోరాటాల్లోకి రావాలని ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నేతలు పిలుపునిచ్చారు. దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న కిత్తూరులో భారీ ర్యాలీ నిర్వహిస్తామనీ, కిత్తూరు డిక్లరేషన్ చేస్తామని ప్రకటించారు. ర్యాలీని, రాణి చెన్నమ్మ విజయోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో ఐద్వా-ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. అందులో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెదునూరి జ్యోతి, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఎన్.ఆశాలత, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ మండ సదాలక్ష్మి, రాష్ట్ర నాయకులు కృష్ణకుమారి మాట్లాడారు. 1824లో ఈస్టిండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన సాయుధ ప్రతిఘటనకు చెన్నమ్మ నాయకత్వం వహించి విజయం సాధించిందని గుర్తుచేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ ముఖ్య నాయకులలో ఆమె ఒకరని చెప్పారు. బ్రిటీష్ సామ్రాజ్యంపై స్వేచ్ఛా స్వాంతంత్ర్యం, ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన మొదటి మహిళ ఆమెనే అని కొనియాడారు. సామ్రాజ్యవాదానికి ఆమె చేసిన పోరాటానికి 200 ఏండ్లు నిండిన సందర్భంగా కిత్తూరు రాణి చెన్నమ్మ విజయోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహిళా, ప్రజా వ్యతిరేక విధానాలతో కుల, మతతత్వంలో పాలన సాగిస్తున్న మోడీ సర్కార్‌ను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

టాలీవుడ్ డ్రగ్స్ కేసులో కీలక మలుపు

- ఆరు కేసులను కొట్టేసిన నాంపల్లి కోర్టు
- మరో డ్రగ్స్ కేసులో విదేశీ యువతికి 14 ఏండ్ల జైలు శిక్ష
- రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్/చైతన్యపురి

టాలీవుడ్ డ్రగ్స్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. 2017లో నమోదైన 8 కేసుల్లో ఆరు కేసులను నాంపల్లి కోర్టు కొట్టేసింది. డ్రగ్స్ కేసులో పాటించాల్సిన ప్రొసీజర్ ఫాలో కాలేదని, ఆరు కేసుల్లో సాక్ష్యాలు లేవని ధర్మాసనం స్పష్టం చేసింది. అప్పట్లో టాలీవుడ్‌లో డ్రగ్స్ కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దాంతో టాలీవుడ్ నటులను విచారించిన ఎక్సైజ్ శాఖ.. ఎనిమిది కేసులను నమోదు చేసింది. నటీనటుల నుంచి గోళ్లు, వెంట్రుకల నమూనాలను తీసుకుని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించింది. ఈ క్రమంలో పూరీ జగన్నాథ్, తరుణ్ శాంపిల్స్‌ను పరిశీలించిన ఎఫ్ఎస్ఎల్ వాళ్ల శరీరంలో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లు లభించలేదని తేల్చి ంది. ఎఫ్ఎస్ఎల్ నివేదిక, సాక్ష్యాలు చూసి 6 కేసులు నాంపల్లి కోర్టు కొట్టేసింది.

విదేశీ యువతికి 14 ఏండ్ల జైలు శిక్ష

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో జాంబియా దేశానికి చెందిన యువతికి 14 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానాను రంగారెడ్డి జిల్లా కోర్టు గురువారం విధించింది. భారీగా హెరాయిన్‌తో ఇటీవల ఎయిర్‌పోర్టులో ఆమె పట్టుబడింది.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం : మురళీధర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ ముందుకు పోతున్నదని బీజేపీ నేత మురళీధర్‌రావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, అన్నదాత, మహిళా సాధికారత అనేవి నాలుగు స్తంభాల లాంటివని చెప్పారు. పదేండ్లలో దేశంలోని 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. మోడీ సర్కార్ పేద, బడుగు వర్గాల అభివృద్ధికి అంకితమన్నారు. మూడు రైల్వే అకడమిక్ కారి డార్ల అభివృద్ధిపై మధ్యంతర బడ్జెట్ లో ప్రవేశపెట్టామన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను నిరసించిన టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను నిరసిస్తున్నామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్ పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఏమాత్రం సంతోషంగా లేరని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించకుండా, రాయితీలను పెంచకుండా వేతన జీవులను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల పట్ల కనికరం చూపని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని తెలిపారు. దీనిద్వారా కేంద్రం ఏ వర్గానికి మేలు చేకూరుస్తున్నదో అర్థమవుతున్నదని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

విద్యారంగానికి 2.61 శాతం నిధులా? : టీపీటీఎఫ్

కేంద్ర బడ్జెట్ రూ.47.65 లక్షల కోట్లలో విద్యారంగానికి 1.24 లక్షల కోట్లు (2.61 శాతం) నిధులను కేటాయించడం సమంజసం కాదని టీపీటీఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి ఎం రవీందర్ తెలిపారు. ఈ నిధులతో విద్యారంగ అభివృద్ధి ఏమాత్రం జరిగే అవకాశం లేదని పేర్కొన్నారు. విద్యకు కనీసం పది శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. మాటలు, ఆకర్షణీయమైన నినాదాలతో విద్యా ప్రమాణాలు మెరుగుపడబోవని తెలిపారు. తక్కువ నిధులతో విద్యాసంస్థలను నెలకొల్పే అవకాశం లేదని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను పరిమితిని పెంచకపోవడం ఉద్యోగులను నిరాశకు గురిచేసిందని తెలిపారు.

వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్ : టీఆర్టీఎఫ్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదనీ, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80 సీ, 80 డీ, ఇంటి అద్దె, విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలంటూ మూడేండ్లుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని తెలిపారు. బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఉపశమనం కలిగించాలని కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రేటర్‌లో నిలిచిన సీవరేజ్ ఎయిర్‌టెక్ మిషన్స్

మూడు నెలలుగా చెల్లించని బిల్లులు

పేమెంట్స్ ఇస్తేనే బండ్లలో డిజిల్..

- వర్కర్లకు వేతనాలు చెల్లించే పరిస్థితి

గ్రేటర్ హైదరాబాద్‌లో మురుగునీటి నిర్వహణలో కీలక పాత్ర వహించే సీవరేజ్ ఎయిర్‌టెక్ జెట్టింగ్ మెషిన్లు ఆగిపోయాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 200 ఎయిర్‌టెక్ జెట్టింగ్ మిషన్లు అద్దెకు తీసుకొచ్చారు. అయితే మూడు నెలలుగా జలమండలి నుంచి యజమానులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆ బండ్లను గురువారం నుంచి నిలిపివేశారు.



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలోని ప్రధాన రహదారులు, బస్తీలు, గల్లీల్లో మురుగు లీకేజీలకు చెక్ పెట్టడంతోపాటు అండర్‌గ్రౌండ్ డ్రయినేజీలు బ్లాక్ అయిన సమయంలో క్లియర్ చేసేందుకు 1989 నుంచి జలమండలిలో ఈ ఎయిర్‌టెక్ మిషిన్లను ఉపయోగిస్తున్నారు.

అంతకు ముందే 1987లో పాత మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ (ఎంసీహెచ్) పరిధిలో మురుగు నీటి వ్యవస్థ నిర్వహణకు ఎయిర్‌టెక్ వాహనాలను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత యంత్రాలు సరిపోకపోవడంతో ప్రయివేటు వాహనాలను కాంట్రాక్టు పద్ధతిలో ఉపయోగిస్తున్నారు. మినీ జెట్టింగ్ వాహనాలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు.

ప్రమాదాల నివారణకు

గతంలో సీవరేజీతోపాటు డ్రయినేజీ పైపులైన్ల లోపలికి దిగి కార్మికులే శుభ్రం చేసేవారు. ఈ క్రమంలో విషవాయువులతో కార్మికులు ప్రమాదాలకు గురికావడం, మ్యాన్‌హోళ్లను శుభ్రం చేస్తున్న సమయంలో కార్మికులు ప్రాణం కోల్పోయిన ఘటనలూ ఉన్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సివరేజ్ ఎయిర్‌టెక్ జెట్టింగ్ మెషిన్లను ఉపయోగిస్తున్నారు. అయినా, నగరంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికీ మురుగు ప్రవహిస్తోంది. ఇక ఎయిర్టెక్ మిషన్లను నిలిపేస్తే నగరంలో మురుగు నిర్వహణ పరిస్థితి చెప్పనక్కర్లేదు.

స్పందించని అధికారి

ఎయిర్‌టెక్ జెట్టింగ్ మెషిన్ల యజమానులకు బిల్లులు చెల్లించకపోవడంపై డైరెక్టర్ ఆపరేషన్స్-1ను వివరణ కోరేందుకు జలమండలి ప్రధానకార్యాలయంలో 'నవతెలంగాణ' రిపోర్టర్ సంప్రదించగా ..సదరు అధికారి 'బిజీగా ఉన్నాం తరువాత కలుద్దాం' అని సమాధానమిచ్చారు. అసలు విషయం తెలుసుకుందామంటే కనీసం కలిసేందుకే నిరాకరించారు.

నిలిపేసిన 200 బండ్లు

మురుగునీటి నిర్వహణ కోసం సీవరేజ్ ఎయిర్‌టెక్ జెట్టింగ్ మెషిన్లను అద్దెకు తీసుకున్నారు. ఒక్కో వాహనానికి ప్రతి నెలా రూ.2లక్షలు జలమండలి చెల్లించాల్సి ఉంటుంది.

అయితే, మూడు నెలల నుంచి యజమానులకు పేమెంట్స్ బంద్ అయినాయి. యజమాను లు అప్పుల్లో కూరుకుపోయారు. కనీసం బండిపై పనిచేసే వర్కర్లకు వేతనాలిచ్చే పరిస్థితి లేదు. బండ్లలో డీజిల్ పోయడానికి కూడా డబ్బులు లేకపోవడంతో గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 200 బండ్లను ఆపేశారు.

అప్పుడిప్పుడంటూ.. వాయిదాలు

మూడు నెలల నుంచి డబ్బులివ్వకుండా ఇవ్వాల.. రేపు అంటూ వాయిదాలు వేస్తున్నారని వాహనాల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. డీఓపీకు పలుసార్లు లెటర్లు ఇచ్చామని తెలిపారు. తమ సమస్యలను వివరించినా జీఎం, సీజీఎంలను అడిగి చెపుతానని, దానికి టైం పడుతుందని వాయిదాలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాగైనా జలమండలి నుంచి డబ్బులు వస్తాయన్న నమ్మకంతో అప్పులు తీసుకొచ్చి మూడు నెలలుగా వాహనాలను నడిపించామన్నారు. ప్రస్తుతం డబ్బులిస్తేగానీ బండ్లలో డీజిల్ పోసుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే అప్పులపాలై తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని ఎయిర్‌టెక్ వాహన యజ మానులు చింతల రాజలింగం, గౌస్, శ్రీధర్, వేణుగోల్, రాజ్‌కుమార్, నరేష్, విజయ్‌కుమార్ తదితరులు డిమాండ్ చేశారు.

సామాజికోద్యమకారుల కరదీపిక

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణలో టీపీఎస్‌కే రాష్ట్ర కన్వీనర్ జి రాములు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామాజికోద్యమకారులకు కరదీపికగా కేవీపీఎస్ డైరీ ఉంటుందని టీపీఎస్‌కే రాష్ట్ర కన్వీనర్ జి రాములు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేవీపీఎస్ డైరీని ఆయన ఆవిష్కరించారు. మొట్టమొదటి డైరీని కేవీపీఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి టి సాగర్‌కు అందించారు. అనంతరం జి రాములు మాట్లాడుతూ మహనీయుల జీవిత ముఖ్య ఘట్టాలు రాజ్యాంగం కల్పించిన చట్టాలు జీవోలు వంటి అనేక విషయాలు ఈ డైరీలో ఉన్నాయని చెప్పారు. అందుకే ఇది సామాజికోద్యకారుల చేతుల్లో ఒక కరదీపిక ఉంటుందన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు కేవీపీఎస్ అనేక సామాజికోద్యమాలను నిర్మించిందని చెప్పారు. కులవివక్ష, అంటరానితనంపై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందని వివరించారు. ఆ పోరాటాల స్పూర్తితో రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సోషల్ మీడియా ప్రతినిధి జి జగదీష్, టీపీఎస్‌కే, ఎస్వీకే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, నల్లపు సోమయ్య, కేవీపీఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం దశరథ్, బి సుబ్బారావు, నాయకులు జి రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విరమణ సర్పంచ్ పదవికే... ప్రజాసేవకు కాదు : మాజీ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదవీ విరమణ అనేది సర్పంచ్ పదవికే కానీ ప్రజాసేవకు కాదని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఐదేండ్లపాటు ప్రజలకు సేవలందించి గ్రామ సర్పంచ్ లుగా పదవీ విరమణ చేస్తున్న వారికి గురువారం ఎక్స్ వేదికగా కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలను నెలకొల్పడంలో వారు క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గ్రామాలను దేశానికి ఆదర్శంగా నిలబడంలో వారి కృషి ఎనలేనిదని కొనియాడారు.

ప్రభుత్వ సలహాదారుగా హర్కర వేణుగోపాల్ రావు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా హర్కర వేణు గోపాలరావు గురువారం పదవీ భాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్‌లోని బీ.అర్.అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయంలో వేదపండితులు నిర్వహించిన పూజల అనంతరం పదవీ భాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారుగా పదవీ భాధ్యతలు స్వీకరించిన హర్కర వేణుగోపాల్ రావును రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మెన్ కృష్ణ మోహన్ రావు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మాజీ ఎంపీలు వి.హనుమంత రావు, సుబ్బరామిరెడ్డి, మధు యాష్కీ, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ దీపా దాస్ మున్షీ తదితర ప్రజాప్రతినిధులు అభినందించారు.

ఎర్ర సముద్రంలో ఏర్పడిన సంక్షోభం

బయటపడిన ఐరోపా ఇంధన బలహీనత : ఫైనాన్షియల్ టైమ్స్



న్యూయార్క్ : గత మూడు నెలల్లో ఎన్నడూ లేనంతగా ప్రపంచ వ్యాప్తంగా ఇందన ధరలు పెరగటానికి కారణం ఎర్ర సముద్రం గుండా వాణిజ్య నౌకాయానం దుర్లభం కావటమే. దీనితో ఐరోపా ఆర్థిక వ్యవస్థల మీద ఒత్తిడి పెరుగుతోందని బుధవారం ఫైనాన్షియల్ టైమ్స్ రాసింది. ఎర్ర సముద్రంలో పయనిస్తున్న వాణిజ్య నౌకల మీద యెమెన్‌కు చెందిన హౌతీ మిలిటెంట్లు దాడులు చేయటంతో ఆసియా నుంచి చమురును ఐరోపాకు ఎగుమతి చేసే నౌకలు దక్షిణ ఆఫ్రికాను చుట్టి రావటం రవాణా వ్యయాన్ని విపరీతంగా పెంచుతున్నది. శుద్ధి చేయబడిన చమురును అత్యధికంగా దిగుమతి చేసుకునే ప్రాంతాల్లో ఐరోపా ఒకటి.

ప్రపంచంలో డీజిల్ ధరలను సూచించే గ్యాసాయిల్ ఫ్యూచర్స్ ఒక నెల రోజుల్లో 15శాతం పెరిగి అది మెట్రిక్ టన్నుకు 845డాలర్లకు చేరుకుందని ఫైనాన్షియల్ టైమ్స్ వాణిజ్య సమాచారాన్ని ఉటంకిస్తూ రాసింది. 2022లో రష్యా ముడి చమురుపైన, శుద్ధి చేయబడిన చమురు ఉత్పత్తులపైన ఆంక్షలను విధించిన తరువాత యూరోపియన్ యూనియన్ దేశాలు ఆసియా, అమెరికాల నుంచి వచ్చే దిగుమతులపైనే ఆధార పడుతున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ పాల్పడుతున్న మానవ హననానికి నిరసనగా హౌతీ మిలిటెంట్లు చేస్తున్న దాడులతో ఎర్ర సముద్రంలో జరిగే రవాణాలో ఏర్పడిన సంక్షోభం కారణంగా నౌకలు దక్షిణ ఆఫ్రికాలోని కేప్ ఆఫ్ గుడ్ హెూప్‌ను చుట్టి వస్తున్నాయి. దీనితో రవాణా, భీమా చార్జీలు గణనీయంగా పెరుగుతున్నాయి.

మరోవైపు అమెరికాలో చమురు శుద్ధి కర్మాగారాలలో నిర్వహణకు సంబంధించిన మరమ్మత్తులు జరుగుతుండటంతో అమెరికా నుంచి దిగిమతి అవుతున్న చమురులో కోత పడుతున్నది. దీనితో చమురు ధరలు పెరుగుతాయని నిష్ణాతులు హెచ్చరిస్తున్నారు. పర్యవసానంగా ఐరోపా దేశాలు సుయెజ్ కాలువకు తూర్పు నుంచి వచ్చే దిగుమతులపైన ఎక్కువగా ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇటువంటి స్థితిలో ఎర్ర సముద్రం గుండా జరిగే రవాణాలో ఏర్పడిన ప్రతిష్టంభన ప్రభావం ఐరోపా దేశాలపై తీవ్రంగా ఉంటుందని, దానివల్ల చమురు ధరలు పెరుగుతాయని ఎనర్జీ యాస్పెక్ట్స్ కంపెనీలో చమురు ఉత్పత్తుల ఎనలిస్టుగావున్న నటాలియా లొసాడా అన్నది. ఐరోపా దేశాలు సరుకు రవాణాలోను, విమాన ప్రయాణాలకు, గృహాల హీటింగ్ కొరకు డీజిల్‌ను విపరీతంగా వాడతాయి. డీజిల్ ధరలు పెరిగితే ఇప్పటికే విపరీతమైన వత్తిడిలో వున్న ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలు మరింత వత్తిడికి లోనవుతాయి. గాజాలో యుద్ధం మొదలవ్వక ముందు యూరోపియన్ యూనియన్‌కు అవుతున్న మొత్తం చమురు సరఫరాలో మధ్య ప్రాచ్యం నుంచి దిగుమతి అయ్యే ఇందనం వాటా 60శాతం ఉండేది. అది ఇప్పుడు మూడవ వంతుకు పడిపోయిందని ఎస్ అండ్ పి గ్లోబల్ కమ్మోడిటీ ఇన్‌సైట్స్ డ్యాటాను బట్టి అర్థం అవుతోంది. ఎర్ర సముద్రంలో ఏర్పడిన సంక్షోభంతోపాటు అమ్‌స్టర్ డాం -రోటర్‌డాం- అన్వర్ప్(ఏఆర్ఏ) నిల్వలు క్షీణించ టంతో ఐరోపా దేశాలలో చమురు సరఫరా మరింతగా దెబ్బతిన్నది.

ఉక్రెయిన్ సర్వసైన్యాధ్యక్షుడి తొలగింపునకు యత్నం



కీవ్ : ఉక్రెయిన్ సర్వసైన్యాధ్యక్షుడైన వలేరి జలుజన్యిని తొలగించటానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమీర్ జెలెన్ స్కీ సోమవారం నాడు ప్రయత్నించాడు. దీనితో ఉక్రెయిన్ ప్రభుత్వంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభం ఒక నూతన దశకు చేరుకున్నట్టయింది. పశ్చిమ దేశాలనుంచి, ఉక్రెయిన్ నుంచి వస్తున్న రిపోర్టులను బట్టి తెలుస్తున్నదేమంటే ఉక్రెయిన్ సర్వసైన్యాధ్యక్షుడైన వలేరి జలుజన్యిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, రక్షణ మంత్రి రుస్తెమ్ ఉమెరోవ్ మౌనంగా రాజీనామా చేసి అంతగా ప్రాధాన్యతలేని జాతీయ భద్రత, రక్షణ మండలికి చీఫ్‌గా వెళ్ళమని కోరారు. ఈ సూచనని జలుజన్యి నిరాకరించగా తనను భర్తరఫ్ చేయటం జరుగుతుందని బెదిరించాడని వివిధ వార్తాసంస్థలు రిపోర్ట్ చేశాయి.

ఫైనాన్షియల్ టైమ్స్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. సోమవారంనాడు జరిగిన సమావేశం తరువాత ఏర్పడిన రాజకీయ సంక్షోభం పర్యవసానంగా జెలెన్‌స్కీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగే అవకాశం ఉన్నట్టు రష్యన్, ఉక్రెయిన్ టెలిగ్రామ్ చానల్సు ప్రసారం చేశాయి. కొన్ని గంటల్లోనే అటువంటి వార్తలో నిజంలేదని రక్షణ మత్రిత్వ శాఖ ప్రకటించవలసి వచ్చింది. ఉక్రెయిన్ సర్వసైన్యాధ్యక్షుడిని భర్తరఫ్ చేయలేదని జెలెన్ స్కీ అధికార ప్రతినిధి సెర్గే నికిఫొరోవ్ చెప్పాడు. ఆ తరువాత పశ్చిమ దేశాల పత్రికలు గార్డియన్, ఫైనాన్షియల్ టైమ్స్, ఎకనోమిస్ట్ వంటి వార్తా సంస్థలు తమతమ కథనాలను రాశాయి. సామ్రాజ్యవాద దేశాలు ఈ భర్తరఫ్ ను వ్యతిరేకించాయని ఈ పత్రికలు పేర్కొన్నాయి.

ఏం చేసినా చెల్లుతుందిలే అనుకోవద్దు..

పాలకులకు జస్టిస్ జాస్తి చలమేశ్వర్ పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలు ఓటేసి గెలిపించాక తాము ఏం చేసినా చెల్లుబాటవుతుంది, అది రాజ్యాంగబద్ధం, ప్రజా స్వామికమని పాలకులు అనుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ హితవు పలికారు. గురువారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ రాసిన మూడు దారులు-రాజకీయ రణరంగాన భిన్న ధృవాలు పుస్తక పరిచయ సభలో చలమేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టడం పెరిగినప్పటికీ గెలుపునకు అది మాత్రమే కారణం కాదనీ, దానితో పాటు ప్రజలను నమ్మించడం కూడా ఒక కారణమని తెలిపారు. దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన మహాత్మా గాంధీ ప్రజల్లో తిరిగాక ఆయనకు అనేక అంశాలపై వచ్చిందని తెలిపారు. అదే విధంగా పాదయాత్ర తర్వాత తనలో పూర్తిగా మార్పు వచ్చిందని గతంలో వైఎస్ చెప్పినట్టు చలమేశ్వర్ వెల్లడించారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబునాయుడు, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిల ముగ్గురి గమ్యం ఒక్కటేననీ, అదీ ముఖ్యమంత్రి కావడం అని తెలిపారు. ఒక రకంగా వారి దారులు కూడా ఒక్కటేనన్నారు. తెలుగు రాష్ట్రాల రాజకీయాల గురించి రాసేటప్పుడు ఎన్టీరామారావు గురించి రాయడం తప్పనిసరి అని అన్నారు. ఎలాంటి పూర్వానుభవం లేకుండా నేరుగా ప్రజల్లోకి వచ్చి మంచి చేస్తానని చెప్పిన వ్యక్తి ఆయన అని గుర్తుచేశారు. పుస్తక రచయిత అమర్, వాస్తవాలను చెప్పడంలో ఎక్కడా రాజీ పడలేదని తెలిపారు. అయితే కచ్చితమైన ఏ చరిత్ర అయినా ఒక తరం గడిచిన తర్వాతే బయటి వస్తుందని చలమేశ్వర్ అభిప్రాయపడ్డారు.

సీనియర్ పాత్రికేయులు కల్లూరి భాస్కరం పుస్తకాన్ని పరిచయం చేశారు. పత్రికలపై ఉద్యమాల ఒత్తిడి, సంపాదకుల ఇష్టాయిష్టాలు, పార్టీల పక్షపాతాలుంటాయని వివరించారు. పక్షపాతం లేకుండా ఏ పత్రికా ఉండబోదని తెలిపారు. రాచరికం నుంచి ప్రజాస్వామ్యం వరకు అధికారంకోసం జరిగిన అనేక ఘటనల మధ్య సారూప్యత ఉందని తెలిపారు. ఇలాంటి అనేక సంఘటనలు జరిగినప్పుడు పాత్రికేయులు వాస్తవాలను చెప్పే ప్రయత్నం చేసినా.. ఆయా పత్రికలకు ఉన్న పరిమితులు, యాజమాన్యాల ఇష్టాలతో పూర్తి వాస్తవాలు బయటికి వచ్చే అవకాశం లేదని తెలిపారు. నడుస్తున్న పరిణామాలు చరిత్రగా మారినప్పుడే స్పష్టత వస్తుందని చెప్పారు. ప్రేక్షకుల అభిమానమే పెట్టుబడిగా అనుభవం లేకుండానే రాజకీయరంగ ప్రవేశం చేసిన ఎన్టీరామారావు చివరిదశలో నాయకుడిగా విఫలమయ్యారని తెలిపారు.

దళితుల సమగ్రాభివృద్ధిపై చిత్తశుద్ధి లేని కేంద్ర బడ్జెట్

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళితుల సమగ్రాభివృద్ధిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు విమర్శించారు. అంకెల్లో పెరుగుదల ఖర్చులో తరుగుదల ఉండేలా కేంద్ర బడ్జెట్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం బడ్జెట్ రూ.47.65 లక్షల కోట్లలో దళితులకు సబ్‌ప్లాన్ కింద రూ.16,5597 కోట్లు కేటాయించారని వివరించారు. గత బడ్జెట్‌తో పోల్చితే అంకెల్లో పెరుగుదల ఉందని పేర్కొన్నారు. కానీ గతేడాది కేటాయించిన నిధుల్లో 40 శాతం ఖర్చు చేయలేదని విమర్శించారు. దళితుల ప్రత్యక్ష ప్రయోజనాలు నెరవేర్చేలా సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించి దళితుల విద్యా వైద్యం, ఇండ్లు, ఉపాధి, విదేశీ చదువులు, మౌలిక వసతుల కల్పన కోసం ఖర్చు చేయాలని సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 2015 నుంచి 2023 వరకు 2,50,084 పక్కా గృహాలు తెలంగాణ కోసం మంజూరు చేసిందని తెలిపారు.

వాటిలో 2,24,339 ఇండ్ల నిర్మాణం చేసి కేవలం 1,23,933 ఇండ్లను పంపిణీ చేసిందని పేర్కొన్నారు. ఈ సారి బడ్జెట్‌లో రెండు కోట్ల ఇండ్ల నిర్మాణం చేపడతామంటూ ప్రకటిం చిందని తెలిపారు.

సామాజిక న్యాయాన్ని సమాధి చేసే విధంగా రిజర్వేషన్లను రద్దు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ తీరు చూస్తే బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ పేదలకు ద్రోహం చేసేదిగా ఉందని ఆయన విమర్శించారు.

హామీలు అమలు చేయని కాంగ్రెస్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, మాణిక్ రావు విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడారు. అబద్ధాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ సర్కారు బీఆర్ఎస్ చేసిన వాటిని తనవిగా చెప్పుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వ లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఏమి చేసి ఉండక పోతే, నర్సింగ్ ఆఫీసర్లకు సీఎం రేవంత్ రెడ్డి నియామకపత్రాలు ఇవ్వ గలిగే వారా? అని ప్రశ్నించారు. 200 యూనిట్ల వరకు ఎవరూ కరెంటు బిల్లులు కట్టొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.

రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీలో రూ.10 లక్షలతో చేపట్టిన రోడ్డు పునరుద్ధరణ పనులకు గురువారం కార్పొరేటర్ సుజాతా నాయక్, ఏ.ఈ హీము నాయక్‌లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు మరమ్మతులకు జీహెచ్ఎంసీ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, నాయకులు గోపీరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.



త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని దిల్‌సుఖ్ నగర్‌లో చైతన్య పురి డివిజన్ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ఘనంగా సన్మానించారు. ఆయన వెంట జంగారెడ్డి, వినోద్ యాదవ్ ఉన్నారు.
నవతెలంగాణ - ఎల్బీనగర్

ముంపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్ పేట్

నాబిల్ కాలనీ ముంపు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని నాబిల్ కాలనీలో గురువారం రూ.6.50 కోట్ల నిధులతో ఎస్ఎన్‌డిపి నాలా పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాబిల్ కాలనీ నుండి 14 కాలనీల ప్రజలు ఈ ముంపు నీటి సమస్య వలన ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం గతంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రతి చెరువు కింద ఎస్ఎన్‌డిపి నాలాలు నిర్మించాలని ఆదేశించారని గుర్తుచేశారు. అందులో భాగంగానే నేడు నాబిల్ కాలనీ నుండి గుర్రం చెరువు వరకు ఎస్ఎన్‌డిపి నాలా (బాక్స్ డ్రైన్) నిర్మించి, ముంపునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. ఈ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌ను కోరారు. త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, మున్సిపాలిటీ కమిషనర్ వసంత, డిఈఈ వెంకన్న, ఏఈ అయేషా, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాబిల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన సమస్యల మీద రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలెక్టర్‌తో పలు అంశాలపై ప్రస్తావించారు. ముఖ్యంగా 118 జీఓ మీద ప్రొసీడింగ్ ఆర్డర్స్ సబ్ రిజిస్ట్రార్ మరియు ఎం.ఆర్.ఓ. వద్ద మిగిలిపోవడం జరిగిందని, వాటిని అందరికీ పంపిణీ చేయాలని కోరారు. అలాగే రోషన్ దౌల కాలనీ విషయం కూడా చాలా రోజులుగా పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు. హయత్ నగర్ సర్వే నెంబర్ 255 అసైన్మెంట్ ల్యాండ్ విషయం కూడా చర్చకు రావడం జరిగిందన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 93/1 నందు ప్రభుత్వ భూమి దాదాపు రెండు ఎకరాల 20 గుంటలు ఉంటే.. ప్రస్తుతానికి 20 గుంటలు మాత్రమే చూపిస్తుందని తెలిపారు. కావున దానిమీద పూర్తి స్థాయి విచారణ జరిపించి, రీ సర్వే చేయాలని కోరారు. సాహెబ్ నగర్ గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి రెండు ఆకుపెన్సి రైట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది అన్నారు. దేవాలయానికి 1997లో ఒక ఓఆర్సీ, పూజారికి 2005లో మరో ఓఆర్సీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో పూజారికి ఇచ్చిన ఓఆర్సీ కరెక్టా కాదా అని విచారణ జరిపించాలన్నారు. అలాగే గ్రీన్ పార్క్ కాలనీ ఎఫ్.టీ.ఎల్. విషయంపై చర్చించినట్లు తెలిపారు. శాశ్వత పరిష్కారం చూపాలని కోరినట్లు పేర్కొన్నారు. నందనవనం జెఎన్ఎన్‌ఆర్ఎం ఇండ్ల గురించి చర్చించినట్లు చెప్పారు. వారికి గతంలో డబల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్టు గుర్తు చేశారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆయా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన పనుల మీద చర్చించి, ప్రతీ అంశం మీద త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, కందుకూరు ఆర్డీవోలు అనంతా రెడ్డి, సూరజ్ కుమార్, హయత్ నగర్, సరూర్ నగర్ ఎమ్మార్వోలు సునీత రెడ్డి, కృష్ణ, పలువురు ఆర్ఐలు, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

- కుర్మల్ గూడలో 17 ఇండ్లు, 8 బెస్‌మెంట్లు కూల్చివేత
- తహసీల్దారు మాధవిరెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ మండలంలో ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మాధవిరెడ్డి హెచ్చరించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుర్మల్‌గూడలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 46లో ఇటీవల వెలసిన అక్రమ నిర్మాణాలను తహసీల్దార్ మాధవిరెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు, ఆదిభట్ల పోలీసులు, అధికారులు సిబ్బంది సహకారంతో జేసీబీ సహాయంతో 17 ఇండ్లు, 8 బెస్ మెంట్లను కూల్చివేశారు.

ఒక్క నోటీస్‌తో ఇండ్లు కూల్చివేస్తారా..?

మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఒక నోటీస్ ఇచ్చి..ఇండ్లను కూల్చి వేయడం ఏమిటని అక్కడే నివాసం ఉంటున్న సందీప్ అనే వ్యక్తి ఆవేదనతో డీజిల్‌ను ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. దీంతో ఒక్కసారిగా స్థానికులు ఆందోళన చేశారు. ఆదిభట్ల పోలీసులు, అధికారులు వారిని అడ్డుకున్నారు.

పన్నులు, బిల్లులు చెల్లిస్తున్నాం..

ఎంతో కాలంగా ఇంటి పన్నులు, కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నామని స్థానికులు తెలిపారు. తమ వద్ద 1990 సంవత్సరంలో ఇచ్చిన ఇండ్ల సర్టిఫికెట్లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా 60, 80, 100, 120 గజాలలో ఇండ్ల నిర్మాణాలను గత ఎన్నికల సమయంలో నిర్మాణం చేయగా..మిగతా ఇండ్లు ఎన్నికల అనంతరం కొందరు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ విషయాలను తహసీల్దార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్టు తహసీల్దారు మాధవి రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జూనియర్ అథ్లెటిక్స్‌లో రెండో సారి అర్హత సాధించిన లావణ్య



నవతెలంగాణ-హయత్ నగర్

గత నెల 14 నుండి 18 తేదీ వరకు గుజరాత్ అహ్మదాబాద్‌లో నిర్వహించిన 19వ నేషనల్ ఇంటర్ డిస్టిక్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ అండర్ 16 హైజంప్ క్యాటగిరిలో హయత్ నగర్‌కు చెందిన లావణ్య అర్హత సాధించిందని కోచ్ వినోద్ తెలిపారు. ఈ మేరకు గురువారం కోచ్ మాట్లాడుతూ నిమ్మగడ్డ ఆనందమ్మ గర్ల్స్ మెమోరియల్ స్కూల్లో లావణ్య 8వ తరగతి చదువుతుందన్నారు. గత సంవత్సరం నుండి లావణ్య రెండో సారి నేషనల్ జట్టుకి అర్హత సాధించిందని గుర్తు చేశారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్



నవతెలంగాణ - సంతోష్ నగర్

భాగ్యనగర్ జిల్లా కార్పొరేటర్స్ జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను గురువారం సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సైదాబాద్ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్నటువంటి స్టీల్ బ్రిడ్జ్‌ను హనుమాన్ దేవాలయం మీద నుండి కాకుండా స్ట్రక్చర్‌ను మార్చి నిర్మించాలని కోరుతూ కమిషనర్‌కు వినితి పత్రం అందజేశారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ ఈ విషయమై సంబంధిత అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

గెలుపు కంటే పోరాటం ముఖ్యం : సీపీ సుధీర్ బాబు

- సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో రాచకొండ పోలీస్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గెలుపు కంటే పోరాటం ముఖ్యం అని సీపీ సుధీర్ బాబు అన్నారు. గురువారం సరూర్ నగర్ లోని ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన ఐదో రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2024 ప్రారంభ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ముఖ్య భాగం అన్నారు. వివిధ రకాల మానసిక శారీరక ఒత్తిడులను అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పోలీస్ సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను, వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా, నూతన తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి స్పోర్ట్స్ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్రీడా పోటీల ద్వారా వివిధ రకాల పోలీస్ విభాగాల మధ్య సుహ ద్భావ వాతావరణం, సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. ఈ పోటీల్లో అన్ని రకాల ప్రధాన క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని, మొత్తం ఎనిమిది జట్లు తలపడనున్నాయని, మినిస్టీరియల్ సిబ్బందికి కూడా ఒక ప్రత్యేక జట్టు ఉంటుందని పేర్కొన్నారు. అన్ని జట్లూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను చిన్న వయసు నుంచే క్రీడలలో ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల ద్వారా కొన్నిసార్లు విద్యలో కొంత వరకు మార్కులు తగ్గినా అంతిమంగా క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా నేర్చుకునే పోటీ తత్వం, పోరాటతత్వం భవిష్యతులో ఎదురయ్యే వివిధ రకాల సవాళ్లను అధిగమించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, ఎస్ఓటీ డీసీపీ 1 గిరిధర్ రావుల ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎస్ఓటి డీసీపీ 2 మురళీధర్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ కుమార్, డీసీపీ అడ్మిన్ ఇందిరా , ఎస్బీ డీసీపీ కరుణాకర్, ట్రాఫిక్ డిసిపిలు, అడిషనల్ డిసిపిలు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లెనిన్‌కు అర్పించే నివాళి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.అబ్బాస్

నవతెలంగాణ - ధూల్ పేట్

బీజేపీ మతోన్మాద విధానాలను ప్రజల్లోకి విస్తారంగా తీసుకెళ్లడమే లెనిన్‌కు అర్పించే నివాళి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.అబ్బాస్ అన్నారు. ఐ.ఎస్.సదన్ లోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) హైదరబాద్ సౌత్ జిల్లా కమిటీ గురువారం నిర్వహించిన కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభకు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. పోరాడే సంస్థల పట్ల, కమ్యూనిస్టుల పట్ల దుష్ప్రచారం చేస్తూ.. తన మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ముందుకు తీసుకెళ్లాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భావిస్తుందని ఆరోపించారు. ఈ పరిస్థితులలో ప్రజాస్వామిక వాదులు, కమ్యూనిస్టులు వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదే కామ్రేడ్ లెనిన్‌కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రపంచంలో మొట్ట మొదటి సోషలిస్ట్ దేశం రష్యాకు రథసారధిగా ఉన్న లెనిన్ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని విప్లవాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. క్యాబినెట్‌లో సరిగ్గా చర్చించకుండా, ప్రతిపక్షపార్టీలు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండానే 370 ఆర్టికల్ రద్దుచేసిన మోడీ నిర్వాకాన్ని ఆయన ఎండగట్టారు. రైతులకు వ్యతిరేకంగా చట్టాలు చేసినప్పుడు, కొత్త లేబర్ కోడ్ల చట్టం చేసినప్పుడు కూడా ఇదే పద్ధతి అవలంబించారన్నారు. ఈ విధంగా రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను తొలిగించి, నియంతృత్వం వైపు దేశాన్ని తీసుకెళ్తున్న మోడీ బీజేపీ విధానాల ప్రమాదాన్ని ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి. నాగేశ్వర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఇతర కార్యదర్శివర్గ సభ్యులు ఎల్.కోటయ్య, జి.విఠల్, ఎం. మీనా, పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ- నాగోల్

ఓ ప్రయివేట్ బస్ ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బుధవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి నాగోల్ ఫ్లైఓవర్ నుండి నడుచుకుంటూ వెళ్తుండగా... వెనక నుండి వస్తున్న ప్రయివేట్ బస్సు (టిఎస్ 08 యుఏ 72 72) ఢీ కొట్టింది. దీంతో అతని తలకు బలమైన గాయమైంది. వెంటనే గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి అతడు మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుడు గ్రీన్ కలర్ టీ షర్టును ధరించి, గడ్డం కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. ప్రయివేట్ బస్సును స్వాధీనం చేసుకుని డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి సంబంధిత వివరాలు తెలిసిన వారు 872662751, 871266 2752 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ - బడంగ్ పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్ గుల్ లోని 31వ డివిజన్ పరిధిలో ఉన్న బాలాజీ నగర్ కాలనీలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రావణ కుమార్ యాదవ్, కాలనీ నాయకులు శ్యాం సుందర్ రెడ్డి, పి.శ్రీనివాస్, ధర్మేంద్ర కుమార్ శర్మ మనోహర్, శ్రీశైలం, ధనంజయ రావు, రాజ్ కుమార్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-హయత్ నగర్

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..జీవన్ అపార్ట్మెంట్స్ రాక్ టౌన్ కాలనీలో నివాసం ఉంటున్న కన్నెకంటి దీప్తి(18). గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. గురువారం తన గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను తరలించారు. వైద్యులు పరిక్షించి అప్పటికే ఆమె మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ఈ మేరకు పోలీసులు కేస్ నమోదు చేసుకుని, మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.

ముక్తి ఘాట్‌ను సందర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని ఫత్తుల్లగూడలో ఉన్న ముక్తి ఘాట్‌ను కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్‌నాథ్ యాదవ్ గురువారం అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ముక్తి ఘాట్‌లోని దహన సంస్కరణల యంత్రాలను, వివిధ రకాల పూలు, పచ్చని పార్కులను పరిశీలించి, అక్కడి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ముక్తి ఘాట్ స్మశాన వాటికకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు, సిబ్బందిని కోరారు. తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్దాల ఐలయ్య, సంజీవరెడ్డి, రాము గౌడ్, అమర్, ముక్తి ఘాట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలి'



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొంటున్నారని ఏఐటీయూసీ నాయకులు మద్దిలేటి జీహెచ్ఎంసీ అధికారులకు గురువారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ఏఐటీసీ, ఐఎన్‌టీసీ, హెచ్ఎంఎస్, బీఆర్‌టీయూ, బీఎస్‌టీయూ, సీఐఎఫ్‌టీ, యూటీయూసీ కార్మిక సంఘాలు, వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్, సంహిత కిసాన్ మోర్చా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మెలతో పాటు భారత్ బంద్ పాటించాలని కోరారు. ఈ జాతీయ సమ్మెతో పాటు గ్రామీణ బంద్‌లో భాగస్వాములు అవుతున్నామని తెలియజేస్తూ.. పారిశ్రామిక విధానాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ వన్ అనుసరించి ఈ సమ్మె నోటీసు ఇస్తున్నామని వివరించారు. సమ్మె నోటీస్ ఇచ్చిన వారిలో నాయకులు మనం పెళ్లి జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. సరూర్‌నగర్ సర్కిల్ ప్రాంతంలో ఆర్కే పురం భవన నిర్మాణ కార్మిక సంఘం లేబర్ అడ్డా దగ్గర దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో వి. వెంకటయ్య కార్మికులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక యూనియన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి జి చైతన్య, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, సరూర్‌నగర్ సర్కిల్ సీపీఎం పార్టీ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, ఆర్కేపురం డివిజన్ సీపీఎం పార్టీ నాయకులు కే శ్రీనివాస్, ఎం.గోపి నాయక్‌లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంతకాల సేకరణలో ఆర్కేపురం ప్రధాన కార్యదర్శి బి పరుశరాములు, యేసు, వి.ఎల్లయ్య, వెంకన్న, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు లెవెల్స్ పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

నవతెలంగాణ-హయత్ నగర్

సీసీ రోడ్ అస్తవ్యస్తంగా ఉండడంతో వాహన దారులు, కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారని తెలపడంతో సంబంధిత అధికారులతో కలిసి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి గురువారం సీసీ రోడ్ లెవెల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టిమేషన్స్ రూపొందించి, వెంటనే నూతన సీసీ రోడ్ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పరిశీలనలో ఏఈ చంద్ర శేఖర్, వర్క్ ఇనిస్పెక్టర్ సురేష్, కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-హయత్ నగర్

మనస్తాపం చెందిన ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మన్సూరాబాద్ సరస్వతి నగర్ కాలనీ, చింతల కుంటలో వరాల సునీత(42) తన పిల్లలతో కలిసి నివాసం ఉంటుంది. 2016లో తన భర్త అనారోగ్యంతో మృతి చెందగా..తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె గత నెల 29న తన ఇంట్లో పురుగుల మందు తాగింది. అది గమనించిన కుమార్తె ఆమె ను ఎల్బీనగర్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చేర్పించింది. చికిత్స పొందుతూ గత నెల 31న తుదిశ్వాస విడిచారని ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'డ్రయినేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి'



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్‌లోని ఆయా కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్‌నాథ్ యాదవ్ అధికారులను కోరారు. డివిజన్‌లోని మన్సూరాబాద్‌లో గల వాంబే కాలనీలో జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం కార్పొరేటర్ పర్యటించారు. తర్వాత కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హిందూ స్మశాన వాటిక వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడెక్కడ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయో గుర్తించి..శాశ్వతంగా పరిష్కరిచాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్, జలమండలి ఏరియా మేనేజర్ అర్చన రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : బాలకృష్ణారెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కల్గుతుందని శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ అధినేత చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలోని ఎం.సీ.జీ. క్రీడా మైదానంలో డైరెక్టర్స్ బాల్ రాంరెడ్డి, శరత్ బాబు, రాం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది 12 జట్లుతో ఎస్.పి.ఎల్.ప్రీమియర్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. మహిళలకు మ్యూజిక్ చేర్, లెమన్ స్పూన్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేతలైన జట్టు వారికి కప్ తో పాటు ప్రైజ్ మనీ, రెండవ విజేత అర్ ఎం అర్ జట్టుకు కప్ తో పాటు ప్రైజ్ మని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ చీఫ్ తన్యారాణి, సుజాతారాయ్, మధుసూదన్ గౌడ్, మార్కెటింగ్ ప్రెసిడెంట్ జ్యోతి జైపాల్ నాయక్, మార్కెటింగ్ సభ్యులు బాలాజీ నాయక్, రంగారావు, యాదగిరి, రాంమోహన్, లక్ష్మణ్, క్రీడాకారులు ు పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలం కబ్జాపై ఎమ్మార్వో ఆఫీస్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని వంపుగూడ గ్రామం సర్వే నంబర్ 102లోని ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని, ఆ స్థలాన్ని కాపాడాలని కాప్రా తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌కు కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఎస్సీసెల్ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ శేషులు గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం పత్తి కుమార్ మాట్లాడుతూ.. అధికారులు ప్రభుత్వ స్థలాలను కాపాడి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలన్నారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, బట్టల శ్రీనివాస్, కందుకూరి రాజు, ఆరీఫ్, షాబుద్దీన్, శ్రీధర్‌రెడ్డి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ అన్నారు. గురువారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సౌందర్యలతతో కలిసి హాస్పిటల్‌లోని అన్ని గదులను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన గోడలను, స్లాబు, పేషెంట్లకు సంబంధించిన బెడ్లను, లేబర్ రూమ్ డోర్స్‌ను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది భోగ ప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు, శ్యామ్, బాలు, తదితరులున్నారు.

'మల్కాజిగిరి' పై కాంగ్రెస్ గురి

- లోక్‌సభ స్థానం గెలిచేందుకు ప్లాన్
- సీఎం సిట్టింగ్ స్థానం కావడం స్పెషల్
- నియోజవర్గాల వారీగా సమావేశాలు

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జోష్‌తో ఉన్న కాంగ్రెస్.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి సెగ్మెంట్‌ను క్లీన్ స్వీప్ చేయాలని భావిస్తోంది. ఇప్పటికే ఈ స్థానంపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి పెట్టింది. మరోసారి విజయకేతనం ఎగరేయడానికి వ్యూహాలకు పదును పెడుతోంది. 15 రోజుల క్రితం నుంచే సమావేశాలు నిర్వహిస్తూ.. చర్చిస్తూ.. వస్తున్నారు. ఇప్పటికే సీఎం, మంత్రులు, ముఖ్య నేతలు సమన్వయంతో ముందుకు సాగేలా అధిష్టానం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించగా.. పార్లమెంట్ ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు జాగ్రత్తలకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు టీపీసీసీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించింది. మల్కాజిగిరి స్థానం బాధ్యతలను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు అప్పగించింది. ఆయన ఇప్పటికే ఒక దఫా నాయకులతో సమావేశమై మల్కాజిగిరి సెగ్మెంట్‌లో పార్టీ పరిస్థితిపై ఆరా తీశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం సిట్టింగ్ స్థానం ప్రతిష్టాత్మకం..

మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. సీఎం రేవంత్‌రెడ్డి సిట్టింగ్ స్థానం కావడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ సెగ్మెంట్‌లో మరోసారి పాగా వేయాలని అధికార పార్టీ భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే ప్లానింగ్ చేస్తోంది. ఈ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజవర్గాలన్నింటికీ ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహిస్తోంది. గత ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నా.. ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టారు. అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తరుపున రేవంత్‌రెడ్డి బరిలోకి దిగి అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిపై దాదాపు 10వేల ఓట్ల మెజార్టీతో గెలుపొంది పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. ఈ సారి సైతం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నా.. మరోసారి పాగా వేసేందుకు అధికార కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది.

ప్రభంజనంలో పరాభవం..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగినా.. మల్కాజిగిరి లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో పరాభవం తప్పలేదు. తెలంగాణ అవిర్భావం అనంతరం కాంగ్రెస్ అసెంబ్లీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఘోర పరాభవానికి గురవుతూ వస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఫలితాలు సైతం ఈ సెగ్మెంట్ పరిధిలో నిరాశ పర్చాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో ఓట్లు సాధించడంలో కాంగ్రెస్ పూర్తిగా వెనుకబడింది. దాదాపు రెండు నియోజవర్గాల్లో మూడో స్థానం, ఐదు స్థానాల్లో రెండో స్థానంలో నిలిచింది. అయినా లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు రెడీ అయింది. ఇందులో భాగంగా నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.

పార్టీని వీడిన వారికి పచ్చజెండా

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ కారణాలతో పార్టీని వీడిన వారు తిరిగి పార్టీలో చేరేందుకు అధిష్టానం ఇప్పటికే పచ్చజెండా ఊపింది. 'సర్దుకు పోదాం రండి' అంటూ పార్టీని వీడిని వారికి ఇప్పటికే ఆహ్వానం సైతం పలికారు. పాత చేరికలు, కొత్త చేరికల నాయకులతో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ భావిస్తోంది. కాగా.. పార్టీ మారిన వారు మళ్లీ పార్టీలోకి వచ్చేందుకు కొందరు సానుకూలంగా ఉన్నా.. మరికొందరు వెళ్లాలా..? వద్దా..? అనే అంతర్మథనంలో పడ్డారు. మరి వీరి వైఖరి ఎలా ఉంటుందో తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే..!

ఎస్‌వీ నగర్ కాలనీలో నెమలి సురేష్ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని మల్లాపూర్ డివిజన్‌లోని ఎస్‌వీ నగర్ కాలనీలో ఉన్న ఆయన విగ్రహం వద్ద సూర్యచంద్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, కాలనీ సంక్షేమ నాయకులు, వివిధ పార్టీ నాయకులు, అభిమానులు నెమలి సురేష్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

16న చేపట్టే కార్మిక సమ్మెను విజయవంతం చేయండి



నవతెలంగాణ- జవహర్ నగర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న తలపెట్టే దేశ వ్యాప్త కార్మిక సమ్మె-గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, సీపీఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం జవహర్‌నగర్‌లో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలన్నారు.పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను వెనక్కి తీసుకుని, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం, ప్రయివేట్‌పరం చేయడం ఆపాలని, ఉపాధిహామీ చట్టాన్ని విస్తరించాలన్నారు. ధరల పెరుగుదలను అరికట్టి, ఆహార నిత్యావసర వస్తువులపై విధిస్తున్న జీఎస్టీలను ఉప సంహరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వి. స్వరూప, ఏ.ఐ.టీ.యూ.సీ మండల కార్యదర్శి ఎల్లయ్య, ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఎల్. నర్సింహులు, కోశాధికారి శివరాములు, నాయకులు కె. భీమా, టి. అర్జున్, భాస్కర్, బి. ప్రవీణ్, మస్తాన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర


కుష్ఠు వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి పట్ల ప్రజలు అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాధి వచ్చిన వారి పట్ల వివక్షత చూపరాదని సూచించారు. వ్యాధి సోకిన వారు నిర్లక్ష్య చేయకుండా దగ్గరలోని పబ్లిక్ హెల్త్ సెంటర్లలో చూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు, డాక్టర్లు కుమార్, డాక్టర్ ఎం.సింధూజ, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, సూపర్‌వైజర్ ఎస్.చండిదేవి, రంగనాయకమ్మ మాధవి, రేణుక, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు ఆడుకోడానికి ఆట వస్తువులు ఏర్పాటు



నవతెలంగాణ-కీసర

మండల పరిధిలోని గోధుమకుంట గ్రామంలోని ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్ పార్కు స్థలంలో పిల్లలు ఆడుకొనుటకు గ్రామ సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి సొంత నిధులతో పిల్లలకు ఆట వస్తువులను ఏర్పాటు చేసి పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చిన్నారులకు పార్కు స్థలం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, వార్డు సభ్యులు పుట్ట బాలరాజు గౌడ్, చీర శేఖర్ కురుమ, చీర రజితశ్రీ, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి తాండూరి సంధ్య దశరథ గౌడ్, నాచారం పద్మ, మంచాల స్వరూప, జంగం శివ యాదవ్, ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్ కాలనీవాసులు పాల్గొన్నారు.



గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడానికి అసెంబ్లీకి వచ్చిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. -నవతెలంగాణ,కాప్రా



కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చిన ఎం.మహేష్‌ను టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. -నవతెలంగాణ,కాప్రా

భారత ప్రగతిశీల మహిళా సంఘం ఏర్పాటు

- మూడు విప్లవ మహిళా సంఘాల విలీనం
- జాతీయ కన్వీనర్‌గా సంపంగి పద్మ ఎన్నిక



నవతెలంగాణ-జవహర్‌నగర్

దేశంలో కొనసాగుతున్న మనువాద బ్రాహ్మణీయ పాలకవర్గం అభివృద్ధి చెంది ఆధునిక సమాజాన్ని ధ్వంసం చేసి స్త్రీలను పాత బూనిస సమాజంలోకి నెట్టివేసే కుట్రలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళా లోకం సంఘటితంగా ఉద్యమించాలని సీపీఐ (ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, మల్లెపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మూడు విప్లవ మహిళా సంఘాల ప్రతినిధుల సభ నిర్వహించారు. పీఓడబ్ల్యూ (విముక్తి) ఎం.పుణ్యవతి, పీఓడబ్ల్యూ (స్త్రీ విముక్తి-రాంచంద్రన్), బి.పావనీ, అఖిల భారత విప్లవ మహిళా సంఘం కన్వీనర్ సంపంగి పద్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మల్లెపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్త్రీలను వంటింటికి, పిల్లలను కనే యంత్రాలుగా మార్చేందుకు మతం ముసుగులో జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఇలాంటి కుట్రలకు వ్యతిరేకంగా మూడు విప్లవ మహిళా సంఘాలు ఐక్యంగా కలిసి పని చేయాలనుకోవడం మంచి పరిణామమని అభినందించారు. అన్నిరకాల వివక్షత, అణిచివేత, లైంగిక దోపిడికి వ్యతిరేకంగా మహిళలను సంఘటితం చేసి ఉద్యమించాలన్నారు. సతీసహగమనం, బాల్య వివాహాలు గొప్ప సాంప్రదాయంగా కీర్తిస్తున్న మతతత్వ పార్టీలను, కార్పొరేట్ల శక్తుల దోపిడీని ఎండగట్టారు. నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే స్త్రీలకు సంపూర్ణమైన స్వేచ్ఛ, స్వతంత్రం వస్తుందని స్పష్టం చేశారు. అనంతరం మూడు విప్లవ మహిళా సంఘాలు ఇండియన్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఉమెన్స్ (భారత ప్రగతి శీల మహిళా సంఘం)గా కొనసాగుతుందని విలీన ప్రకటన చేశారు. ఐపీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా బి.పావనీ, పెర్క సునీత, కోశాధికారి ఎం.పుణ్యవతి, సహాయ, ఉపాధ్యక్షులుగా జరాఖాన్, భానుబేగం, బందెల అరుణ, బొనుగుల లలిత తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, రైతు-కూలీ సంఘం నాయకులు నకిరేకంటి చిట్టిబాబు, మహ్మద్ రషీద్, సుధాకర్ నూతనంగా ఏర్పడిన ఐపీఓడబ్ల్యూ కార్యవర్గాన్ని అభినందించారు.

బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి : మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బోగారం గ్రామానికి చెందిన కో ఆప్షన్ మెంబర్ డబ్బి నర్సింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చెప్యాల వెంకట్రాం రెడ్డి, కీసర మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ. ఆరీఫ్‌లు ఎమ్మెల్యే మల్లారెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో కష్టపడాలన్నారు. పట్టుదలతో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.

కీసర మండలంలో ప్రత్యేక అధికారులు నియామకం

నవతెలంగాణ-కీసర

కీసర మండలంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ గౌతమ్ గురువారం నియమించారు. అంకిరెడ్డిపల్లికి అశోక్ కుమార్ (తహసీల్దార్ కీసర), భోగారం గ్రామానికి రాజేందర్ (జిల్లా సివిల్ సప్లై), చీర్యాల్‌కు పద్మాజారాణి (డీఆర్‌డీవో), గోధుమకుంటకు రవీందర్ (జనరల్ మ్యానేజర్ జిల్లా ఇండస్ట్రీస్), కరీంగూడకు లింగ స్వామి (జిల్లా ఏడీ మైన్స్), కీసరకు నంద కిషోర్ (ఎంపీవో ఘట్కేసర్), నర్సంపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలకు పి.గ్యామ నాయక్ (ఎండీవో కీసర), రాంపల్లి దాయరకు శశిధర్ (ఎంఈవో కీసర), యాద్గార్‌పల్లికి పద్మావతి (జిల్లా అసిస్టెంట్ కమిషనర్ లేబర్)లను నియమించారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వీ నగర్ రోడ్ నెంబర్-2లో మున్సిపల్ నిధులు రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాగారం మున్సిపాలిటీలో ప్రజలకు దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కౌకుంట్ల మమతా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో అక్రమ హోర్డింగ్‌లపై చర్యలు తీసుకోవాలి : మాజీ సర్పంచ్

- హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-ఘట్కేసర్

మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌పై చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ హెచ్ఎండ ఏ కమిషనర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ పట్టణం పరిధిలో ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా సేకరించిన భూమిలో ఏర్పాటైన యంనంపేట్ చౌరస్తా స్థలంలో అనుమతి లేకుండా రాత్రికి రాత్రే స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి, అతడి అనుచరుల సహకారంతో భారీ హోర్డింగ్‌లు నిర్మించారని తెలిపారు. ఆ హోర్డింగ్లను వ్యాపార సంస్థలకు అద్దెలకిస్తూ డబ్బు దండుకుంటున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా నిర్మించిన భారీ హోర్డింగ్‌లతో ప్రజలు, వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని, పూర్తిస్థాయిలో విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు హోర్డింగ్‌లను తొలగించాలని కోరారు.

అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి : బీసీ సంఘాలు



నవతెలంగాణ-ఓయూ

అసెంబ్లీల జ్యోతిరావుపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భారత జాగృతి, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చేస్తున్న ఉద్యమాన్ని అవహేళన చేస్తు మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ మంత్రిగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహని ఏర్పాటుకు కృషి చేయాలని భారత్ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, ఎంబీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్య క్షుడు డా.బి.లింగం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీసీ. నర్సన్న, దళిత సంఘ నాయకులు డి.ఆనంద్, గోపీరెడ్డి, కమలాకర్, సాయి, నరేష్, సునీల్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండలంలోని జీపీలకు ప్రత్యేకాధికారుల నియామకం

నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియయడంతో మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. అంకుషాపూర్‌కు ఘట్‌కేసర్ ఎంపీడీవో అరుణ, అవుషాపూర్‌కు జిల్లా హార్టికల్చర్ అధికారిని నీరజ గాంధీ, చౌదరిగూడకు డీఆర్ డీవో అధికారి కె. పద్మజారాణి, ఎదులాబాదుకు ఘట్‌కేసర్ ఎంపీవో బి. నందకిషోర్, ఘనపూర్‌కు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి. సరిత, కాచవాని సింగారంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి. దేవాసాయం, కొర్రెములకు డిప్యూటీ తహశీల్దార్ ఒ. రఘునందన్ రెడ్డి, మాధారానికి జిల్లా యూత్- స్పోర్ట్స్ అధికారి బి. బలరామారావు, మర్పల్లిగూడకు జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి జి. వినోద్ కుమార్, ప్రతాప్ సింగారానికికు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బి. కేషురాం, వెంకటాపూర్‌కు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి. సరితను నియమించారు.

ఓయూ వీసీకి సమ్మె నోటీస్ అందజేసిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి యూనివర్సిటీ ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఓయూ వీసీ ప్రొ.రవీందర్‌కు ఫిబ్రవరి 16న చేపట్టే దేశ వ్యాప్త సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఓయూలో కార్మికులు 30ఏండ్లుగా పనిచేస్తున్నా కనీస వేతనాలు అమలు చేయకపోవడంతో బాధాకరం అన్నారు. వారికి వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని కోరినా పెంచటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరకుల ధరలు పెరుగుతుంటే దానికి అనుగుణంగా పెంచాలని కోరారు. వేతనాలు పెంచకపోవడంతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని వాపోయారు. సుప్రీం కోర్టు ఆదేశాలకి అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలన్నారు. ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి పర్మినెట్ చేయాలన్నారు. రిటైర్మెంట్ అయిన సిబ్బందికి రూ.5లక్షలు బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు,ఉపాధ్యక్షులు నాగరాజు,పి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు టి.నరేష్ ,శివ కుమారు, లక్ష్మణ్ బాలకృష్ణ ,రాజు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-ఓయూ

సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 6,956 స్టాఫ్‌నర్సు అభ్యర్థులకు ఉద్యోగాల నియామక పత్రాలు అందజేయడంతో ఓయూఆర్ట్స్ కాలేజీ ఎదుట సీఎం చిత్రపటానికి ఓయూ జేఏసీ చైర్మెన్ ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అంజి, యేసు, సతీష్, సింహాద్రి, అనీల్, యాదగిరి గౌడ్, మధు,రమణ, మచ్చ శ్రీను తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బాలానగర్

[illegible] ... సమస్యలపై రాత పూర్వకంగా గురువారం రమేష్‌కు బాలానగర్ [illegible] ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల నరేందర్, సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సీఐకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా పదవి భాద్యతలు చెట్టిన సిఐకీ గురువారం ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడ్ల మోహన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల నరేందర్, ఎస్సీ కన్వీనర్ జిల్లా శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాన్ని తిప్పికొట్టాలి

- చార్వాక క్యాలెండర్ ఆవిష్కరణలో పలు రంగాల వక్తల పిలుపు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దేశంలో పెరిగిపోతున్న మత విద్వేషాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని పలువురు మేధావులు, వక్తలు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి జగద్గిరిగుట్టలోని సీపీఐ కార్యాలయంలో చార్వాక క్యాలెండర్ 2024 ను వారు ఆవిష్కరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలైన, అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతి, కుల హత్యలు లాంటి అంశాలను పట్టించుకోకుండా కేవలం మత ప్రచారం పై దృష్టి పెట్టి అధికారంలోకి రావడానికి ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని దాన్ని అడ్డుకోవాల్సిన భాద్యత చదువుకున్న ప్రతి మేధావి పైన ఉందని వారు వ్యాఖ్యానించారు. ఈ సమావేశానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ అధ్యక్షత వహించారు. అరుణోదయ అధ్యక్షుడు మోహన్ బైరాగి, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం నాయకులు గ్యారా శ్రీనివాస్, జన విజ్ఞాన్ వేదిక కోశాధికారి రావుల వరప్రసాద్, నాస్తిక హేతువాదులు బోయినపల్లి కిషన్ రావు, ప్రభాకర్, షేక్ బురాన్, డప్పు రామస్వామిలతో కలిసి క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉపయోగిం చేది క్రీస్తుపూర్వం, క్రీస్తుశకం అంటు క్యాలెండర్‌లను ఉపయోగిస్తున్నారని కానీ అంతకుముందు నుండే మానవులు ఉన్నారని ఆ యుగాలను కలిపి చార్వాక రామకృష్ణ ఈ క్యాలెండర్‌ను రూపొందించారని తెలిపారు. అలాగే మూఢనమ్మకాలు, దేవుడు, దయ్యం అంటూ కాకుండా, అభివృద్ధికి మూలం జ్ఞానం, విజ్ఞానం అని దానికి మూలం సైన్స్ అంటూ ప్రచారం చేశారని అన్నారు. సైన్స్‌ను ప్రకారం చేసి ప్రజల్లో నెలకొన్న భయాలను తొలగించడానికి ప్రతి ఒక్కరూ కృషిచేసి ప్రజలు పడే కష్టాలు ప్రజలే తీర్చుకోవచ్చని వ్యాఖ్యానించారు. అనవసరంగా బాబాలు, మంత్రాలు అంటూ మోసపోకుండా పనిచేయాలని ఈ సందర్భంగా వారు ఏకాభిప్రాయాని కి వచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం అల్లాపూర్ డివిజన్‌లోని సర్దార్ నగర్‌లో గత కొన్ని రోజులుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా సర్దార్ నగర్‌లోని ఈ బ్లాక్‌లో రోడ్డుకు దిగువ బాగాన ఉన్న మజీద్ వైపు లోతట్టు ఉండడం వలన రాబోయే వర్షాకాలంలో రోడ్డు వేసినట్లయితే మజీద్ వైపు ఇండ్లు మునిగిపోయే అవకాశం ఉంటుందని స్థానికులు సమస్యను వ్యక్తపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు పనుల్లో జాప్యం లేకుండా సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి రోడ్డుకు సమానంగా దిగువ భాగాన ఉన్న లోతట్టు ప్రాంతాన్ని సమానంగా చేయాలని ఎట్టి పరిస్థితిలోనూ వర్షపు నీరు డ్రయినేజీ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా వెళ్లిపోవాలన్నారు. రోడ్డు పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి పైప్ లైన్‌ను ఏర్పాటు చేసి, కనెక్షన్లు మాత్రం ఇవ్వలేదని మహిళలు తెలిపారు. వెంటనే వాటర్ వర్క్స్‌తో మాట్లాడి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్, వీరారెడ్డి, హమీద్, రియాజ్, బాబా, సలీం, రఫిక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే...

ఈ నెల 3వ తేదిన జరిగే బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ నెల 3వ తేదిన కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాట్లను గురువారం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరాతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, భోజన ఏర్పాట్లు సవ్యంగా జరిగేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి నియోజకవర్గ విచ్చేసి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.



గుండె పోటుతో నిమ్మల కిరణ్ గౌడ్ మృతి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మల కిరణ్ గౌడ్ గురువారం గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందారు. మధ్యాన సమయంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక బిబిఆర్ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలోనే తను మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించటంతో... మృతుని ఇంట శోక సంద్రం నెలకొంది. బంధు మిత్రులు కిరణ్ గౌడ్ మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

11న 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' 8వ ఎడిషన్



- 10వేల మందితో రన్ : సేవా భారతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సేవా భారతి తెలంగాణ - ఏ నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ (లాభాపేక్షలేని సంస్థ) ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన గచ్చిబౌలిలో 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' 2024 5కే, 10కే, 21కే 8వ ఎడిషన్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సన్నాహక పోస్టర్, జర్సీ, మెడల్‌ని సేవా భారతి తెలంగాణ అధ్యక్షులు దుర్గా రెడ్డి, ఫ్రీడం ఆయిల్ మార్కెటింగ్ జీఎం చేతన్, గ్లోబల్ డాటా డైరెక్టర్ సప్నా మహేరియ బుధవారం అమీర్‌పేటలోని ఆదిత్య పార్క్ సరోవర్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆవిష్కరించారు. కిషోరీ వికాస్ (బాలిక సాధికారత) పై అవగాహన కల్పించేందుకు సేవా భారతి ఆధ్వర్యంలో ఈ నెల 11న గచ్చిబౌలి స్టేడియంలో ఈ రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ కార్యక్రమం జరుగుతుందని దుర్గా రెడ్డి, డాక్టర్ సుమలత తెలిపారు. 10వేల మందికి పైగా ఈ రన్‌లో పాలు పంచుకోనున్నట్టు తెలిపారు. మురికివాడలు, బస్తీల్లోని ఆడపిల్లలకు విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్య అభివృద్ధి, వత్తిలో మార్గదర్శకత్వం అందించడానికి తెలంగాణలో సేవా భారతి 363 కిషోరీ వికాస్ కేంద్రాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ రన్‌లో పాలుపంచుకునేందుకు ఆసక్తి గల వారు ఈ నెల 6వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ కు www.runforagirlchild.org, మరింత సమాచారం కోసం 9618036965 ద్వారా తెలుసుకోవచ్చని కోరారు. ఫ్రీడం ఆయిల్ మార్కెటింగ్ జీఎం చేతన్, గ్లోబల్ డాటా డైరెక్టర్ సప్నా మహేరియ 10 మంది బాలికలను విద్య, జీవిత నైపుణ్యాలు, కౌన్సెలింగ్‌తో సాధికారత పై శిక్షణ ఇస్తున్న సేవా భారతిని వారు అభినందించారు. ఈ రన్ విజయవంతం కావాలని, 10 వేల మందికి ఈ శిక్షణ చేరుకోవాలని, ఇందుకు తమ ప్రోత్సాహం, సహకారం ఉంటుందని తెలిపారు. ఇందుకు యువతీ, యువకులు, కుటుంబ సభ్యులు రన్‌లో పాలుపంచుకుని మరిత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

భర్త మందలింపు... భార్య ఆత్మహత్య...

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భర్త మందలించినందుకు భార్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కొండల్ రావు, అశ్విని దంపతులు బతుకుదెరువు నిమిత్తం బాపునగర్ వచ్చి నివాసం ఉంటున్నారు. కొండల్ రావు ఓ భవన నిర్మాణ సంస్థలో సూపర్ వైజర్‌గా పని చేస్తున్నాడు. తన భార్య తరచూ ఫోన్‌లో మాట్లాడడంతో భర్త పలుమార్లు మంచిగా చెప్పి చూశాడు. తన ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో మందలించాడు. బుధవారం ఫోన్‌లో మాట్లాడుతుంటే నీ నంబర్ కాల్ లిస్ట్ తీస్తానని హెచ్చరించి, పనికి వెళ్ళాడు. ఇంటికి వచ్చేసరికి ఉరేసుకుంది.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారికి జరిమానా

- రోడ్ల పై చెత్త వేసే ప్రాంతాల్లో అడ్డుకోవడానికి సిబ్బంది ఏర్పాటు
- రోడ్ల పై చెత్త వేయొద్దని అడ్డుకుంటే వాగ్వాదం





నవతెలంగాణ-కూకట్‌పల్లి

బహిరంగ ప్రదేశాల్లో, రోడ్డు పైన చెత్త వేసి వెళ్లే వారిని నివారించడంకోసం జీహెచ్ఎంసీ శానిటరీ విభాగం అధికారులు, స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లలో నీ పలు ప్రాంతాల్లో, జగద్గిరిగుట్ట, ఆల్విన్ కాలని పరిసర ప్రాంతాల నుంచి కొందరు ప్రజలు తమ ద్విచక్ర వాహనాలు, అలాగే ఆటోల్లో వెళ్తూ చెత్త కవర్లను పలు ప్రాంతాల్లో వేసి వెళ్ళే వారిని గుర్తించి, వారికి వెంటనే జరిమానా విధించింది. మరోసారి రోడ్ల పై చెత్త వేయకుండా జీహెచ్ఎంసీ అధికారుల ఆదేశాల మేరకు అవగాహన కల్పిస్తున్నారు. జీహెచ్ఎంసీ ఎస్ఆర్‌పీ వినయ్ కాంత్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లలోని చెత్తను, ఇంటి వద్దకు వచ్చే చెత్త ఆటోలో వేయకుండా, డ్యుటీలకు వెళ్ళే సమయంలో తమ ద్విచక్ర వాహనాల పై వెళ్తూ రోడ్ల పై చెత్తను వేసి, శుభ్రంగా ఉంచాల్సిన రోడ్లను చెత్తతో నింపుతూ.. రోడ్లు అపరిశుభ్రతకు కారణమవుతున్న వారికి, జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బందిని నియమించడంతోపాటు, చెత్త వేయకుండా నివారించేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా గురువారం రోజున, ఎస్ఆర్‌పీ వినయ్ కాంత్, ఎస్ఎఫ్ఏలు శ్రీనివాస్, సుదర్శన్, తులసి దాస్‌లు, ఆల్విన్ కాలని ఎస్ఎస్‌డి గ్రామర్ హై స్కూల్ సమీపంలోనీ నాలా వద్ద ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశారు. ఆ సమయంలో కొందరు తమ ద్విచక్రవాహనాల పై వెళ్తూ చెత్తని పడేసే క్రమంలో వారిని అడ్డుకుని, చెత్త వేసిన వారికి రూ.100 జరిమాన విధించడం జరిగింది. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే చెత్తని రోడ్ల పై వేయకుండా, తమ ఇంటి వద్దకు వచ్చి చెత్తని సెకరించే ఆటోలో మాత్రమే చెత్త వేయాలని, రోడ్ల పై చెత్త వేసే వారికి జరిమానా విధిస్తామని తెలిపారు. ఇక ముందు కూడా చెత్త వేసే ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి ఎవ్వరూ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

ప్రజలకు మద్దతుగా ఉంటా..



- కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజలకు మద్దతుగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. అనంతరం ఆయన వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని, శాంతినగర్, బాగ్ అమీర్ కాలనీలో పర్యటించి, స్థానిక ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, రఘునందన్ రెడ్డి, వీరేందర్ గౌడ్, కున సత్యం గౌడ్, బాషిపాక నాగమణి యాదగిరి, విద్యా కల్పన ఏకాంత్ గౌడ్, శాంతినగర్ అధ్యక్షుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను వెంటనే ఖాళీ చెయ్యాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్‌లో ఉన్న బస్తీ కమ్యూనిటీ హాల్‌ను గత బస్తీ అధ్యక్షుడు కమ్యూనిటీ హాల్‌ను నిర్మించేటప్పుడు బస్తీకే వర్తిస్తుందని అని చెప్పి నిర్మించాడని... తరువాత ఎవ్వరికి చెప్పకుండా సులేమాన్ అనే వ్యక్తి పేరు మీద దొంగతనంగా (అక్రమంగా) కరెంట్ మీటర్ ఇప్పించి లీజ్‌కు ఇవ్వడం జరిగింద సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ ఆరోపించారు. ఇది ముమ్మాటికి బస్తీ ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఈ మేరకు బస్తీ కమ్యూనిటీ హాల్‌ను వెంటనే ఖాళీ చేయాలని నిరసిస్తూ, గురువారం కమిటీ హాల్ వద్ద బస్తీ ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు బస్తీ ప్రజలు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ విషయమై బస్తీ వాసులు గతంలోనే నిలదీస్తే ఒక్క సంవత్సరంలోపు ఖాళీచేయిస్తానని చెప్పి ఇప్పుడు ఖాళీ చేయించకుండా సదరు కమిటీ అధ్యక్షులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వెంటనే అధికారులు స్పందించి, కిరాయిదారుడిని ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చర్యలు తీసుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వచ్చే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు సీనియర్ నాయకులు నర్సయ్య, బస్తీ కమిటీ సభ్యులు ఖాయుమ్, ప్రవీణ్, మురళి గౌడ్, ప్రకాష్, కిరణ్, సంతోష్, రాజులతోపాటు బస్తీ పజలు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేద్దాం



- బంగారు నర్సింగ రావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఈ నెల 16 వ తేదిన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు బంగారు నర్సింగ రావు కోరారు. జాతీయ దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ గురు వారం మల్కాజిగిరి చౌరస్తాలో వాల్ పోస్టర్ విడుదల చేసి, కరపత్రాలు పంపిణీ చేశారు. బీసీడబ్ల్యూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకుడు యాదగిరి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన బంగారు నర్సింగ రావు మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ, కార్మికులను, కర్షకులను, సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా భారత దేశంలో పేదరికం నిర్మూలించామని ప్రకటించు కోవడం సిగ్గు చేటన్నారు. దేశంలో అనేక జాతీయ ఆర్థిక సర్వేలు పేదరికం భారీగా పెరుగుతుందని చెబుతుంటే, మోడీ మాత్రం పేదరికం నిర్మూ లించామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్మిక చట్టాలను నిర్లక్ష్యంగా రద్దు చేసి నాలుగు లేబర్ కోర్డ్‌లుగా కుదించిందన్నారు. దీనిని నిరసిస్తూ యావత్ ప్రజానికం కార్మికులు, కర్షకులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మల్కాజిగిరి మండల నాయకులు మూడ వత్ కృష్ణమ్మ, నరేష్, సీతా రాంనాయక్, రాజు, నవీన్ కుమార్, మల్కయ్య, బీసీ డబ్ల్యూ కార్మికులు పాల్గొన్నారు.

చదివితేనే సత్ఫలితాలు



- మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్య వ్యవస్థలో పెరుగుతున్న సాంకేతికత దృష్ట్యా ఆలోచన విధానం తో చదివితేనే సత్ఫలితాలు వస్తాయని మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు, ఆర్.ఎస్.కే. పాఠశాల కరస్పాండెంట్ కే.రామేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాపు నగర్‌లోని (స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్) కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులు అభ్యసించిన పాఠ్యాంశాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే సామాజిక విలువలను బాధ్యతలతో కూడిన జీవన విధానం తప్పనిసరిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు ఇదే స్ఫూర్తితో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అరుణ రెడ్డి, అధ్యాపక బృందం ఉష, సరిత, రాజేశ్వరి, ప్రసన్న, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్ రావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయూ యూనివర్సిటీ ఇంచార్జ్ రిజిస్ట్రార్ గా డాక్టర్ కె. వెంకటేశ్వర్ రావు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డి వివిధ డిపార్ట్‌మెంట్‌ల్లో పని చేస్తున్న ప్రొఫెసర్స్‌ను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను, యూనివర్సిటీలో పని చేస్తున్న పలువురు ఉన్నత అధికారులను వారి డిపార్ట్‌మెంట్ వారిగా పరిచయం చేశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డి అభినందనలు, యూనివర్సిటీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న , ప్రిన్సిపాల్ కె. విజయకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జీ.వి. నర్సింహా రెడ్డి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వర్ రావుకు పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియచేసారు. పలువురు ఆయా డిపార్ట్‌మెంట్‌ల వారు ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు.

జేఎన్ ఆడిటోరియంలో రెండు రోజుల సదస్సు

జేఎన్టీయూ సుల్తాన్ పూర్‌లోని ఫార్మ్ కళాశాలలో కాలేజీ అఫ్ ఫార్మ్ సెటికల్ సైన్స్ వారి నిర్వహణలో జేఎన్టీయూ యూనివర్సిటీ జేఎన్ ఆడిటోరియంలో ఈ నెల 2, 3వ తేదిలలో రెండు రోజుల సదస్సు నిర్వహించనున్నారని జేఎన్‌టీయూ, సుల్తాన్ పూర్. ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ సదస్సు నిర్వాహకురాలు డా.సునీత రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ (స్పెర్ -2024) వారి 13వ ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్‌కు జేఎన్‌టీయూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ సదస్సులో ఇన్నోవేశన్ అండ్ కొలబ్రేషన్ అడ్వాంచింగ్ హెల్త్ కేర్ అన్న అంశం మీద పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ ఇండియా మినిస్ట్రీ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గౌరవ అతిథిగా డాక్టర్ ఎ. రామకృష్ణ వ్యవహ రించనున్నారని తెలిపారు. అరబిందో ఫార్మ్ ప్రవేటు లిమిటెడ్ చీఫ్ సైట్ ఆఫీసర్ డాక్టర్ నాగ ప్రసాద్, ఫార్మ్ సెటికల్ కాన్సల్ టెంట్ న్యూయార్క్, యుఎస్ డాక్టర్ దినేష్ జైస్వాల్, నేషనల్ ప్రెసిడెంట్ స్పెర్ డాక్టర్ సతీష్ సర్థన, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ఇన్‌చార్జి డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, డీన్ అనురాగ్ యూనివర్సిటీ హైదరాబాద్ డాక్టర్ వసుధాబక్షి, యూనివర్సిటీ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. సదస్సు చైర్ పర్సన్ డాక్టర్ సునీతా రెడ్డి, నేషనల్ సెక్రటరీ స్పెర్ డాక్టర్ ఉపేందర్ కాన్ఫరెన్స్, ఎక్సబిషను అరంభించనున్నారు. దేశ విదేశాల్లో జరుతున్న ఫార్మ్ రంగాలలో చేస్తున్న కృషి సాధించిన విజయాలు అన్ని విషయాలును పూర్తి స్థాయిలో చర్చ చేసే ఓ ఉత్తమ వేదిక అన్నారు.

చలాన్ల బాధల నుంచి మమ్మల్ని కాపాడండి...!

- జేసీబీ ట్రాక్టర్ యూనియన్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాంకీ సంస్థ వేస్తున్న చలాన్ల బాధల నుంచి మమ్మల్ని కాపాడాలని జేసీబీ ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ వేముల శ్రీను, వైస్ ప్రెసిడెంట్ ఓర్స్ పరశురాములు కోరారు. ఈ మేరకు గురువారం జేసీబీ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ క్రాస్ రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న వారు మాట్లా డుతూ... నేరేడ్‌మెట్‌లో గత 15 సంవత్సరాలుగా ట్రాక్టర్ నడిపిస్తున్నామని, పోలీసు వారు ఆదేశించినట్టుగా ప్రజలపై దుమ్ము, ధూళి పడకుండా కవర్లు కట్టి నడిపిస్తున్నామని చెప్పారు. అయితే తమ ట్రాక్టర్ ఎక్కడ కనబడితే అక్కడ రాంకీ సంస్థ సిబ్బంది వాళ్ళు ఫోటో తీసి రూ 25,000లు చలాన్ కట్టాలంటూ ఇంటికి నోటీసులు పంపుతున్నారని వాపోయారు. ఈ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు తాము ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్లనే నేడు రోడ్డు ఎక్కి, ధర్నా నిర్వహించినట్లు చెప్పారు. ఇంత వరకూ ఏ సంవత్సరము లేని ఇబ్బంది, గత నాలుగు నెలల నుంచి తమకు వస్తుందన్నారు. జీహెచ్ఎంసీ, రామ్‌కి సంస్థ వాళ్లస్పందించి, తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ సభ్యులు నరసింహ,బాలు, మహే ష్,బాలయ్య, రజనీకాంత్, రవి, చంద్రయ్య, శ్రీనివాస్, గిరిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో, సీసీ రోడ్ల నిర్మాణ పనులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఏఈ శ్రావణితో కలిసి పరిశీలించారు. గతంలో ముప్పై ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దత్తత్రయ కాలనీలో సీసీ రోడ్ల కొరకు నిధులు మంజూరైన గల్లీలలో చాలా వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయని, పెండింగ్ పనులను కూడా నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. శంకర్ గౌడ్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, మురళి కృష్ణ, శ్రీధర్, శేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

నల్లకుంట డివిజన్ సంజయ్ గాంధీ నగర్‌లో రూ.16 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులను గురువారం నల్లకుంట కార్పొరేటర్ వై.అమృతతో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వనం రమేష్, జలమండలి అధికారి షకీల్, డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్ నాయకులు నరేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ చేతుల మీదుగా తెలంగాణ వైద్యాఆరోగ్య బంజారా ఉద్యోగుల సంఘం-2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దరవత్ గోవిందు నాయక్, అడిషనల్ డైరెక్టర్ నెప్రూబా, రాధ, భాస్కర్, లలిత, విజయ, కౌసల్య, రమణి తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారినీపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గిరిజన ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారిని డా.జె.వి.ఎల్.శిరీషను విధుల నుంచి తొలగించి ఆమెపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పీ ఎస్) రాష్ట్ర అధ్యక్షులు జి.రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. పోరాట సమితి ప్రతినిధులతో కలిసి గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా ఎయిడ్స్, లెప్రసీ అధికారిగా పని చేయాల్సిన శిరీష ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా స్టాఫ్ నర్సుల నియామకాలు చేపట్టి లక్షల రూపాయలు దండుకున్నారన్నారు. శిరీష అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కేశవ నాయక్, సింగరేణి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ నందు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం సంగారెడ్డి జిల్లా నాయకులు సురేష్ నాయక్, రాందాస్ నాయక్, అశోక్ నాయక్, ప్రేమ్ నాయక్, కిషోర్ నాయక్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



- సేవాలాల్ సేన త్రిసభ్య రాష్ట్ర కమిటీ చైర్మెన్ ప్రేమ్‌చంద్ నాయక్

నవతెలంగాణ-ముషీరాబాద్

గిరిజన తండా పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, తండాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన త్రిసభ్య రాష్ట్ర చైర్మెన్ ప్రేమ్‌చంద్ నాయక్ డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఫిబ్రవరి 15న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ.. గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి గిరిజన ప్రాంతాల్లో విద్య, ఉద్యోగ రంగాల్లో నూటికి నూరు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రాంబాబు నాయక్ మాట్లాడుతూ తండాను పంచాయతీ సాధించుకున్నామని తెలిపారు. తప్పనిసరిగా ఒక్క ప్రణాళిక ప్రకారంగా రూ.500 కోట్ల బడ్జెట్ పంచాయతీలకు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కళ్యాణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

'హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్‌గా సనగవరపు హిమ విద్యా ఎన్నిక'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా సీఎంఏ సనగవరపు హిమ విద్యా ఎన్నికయ్యారు. గురువారం హిమాయత్ నగర్‌లోని సీఎంఏ భవన్‌లో నూతన కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆమెకు పేరోల్‌తో సహా ఫైనాన్షియల్ అకౌంటింగ్, కాస్టింగ్, టాక్సేషన్ పై రెండు దశాబ్దాల అనుభవం ఉంది. వివిధ సంస్థలు స్వతంత్రంగా నిర్వహించే అంతర్గత ఆడిట్‌లు, హెచ్‌ఆర్ ఆడిట్‌లలో నైపుణ్యం కలదు. గత పదేళ్లుగా ప్రాక్టీస్ కాస్ట్ అకౌంటెంట్‌గా ఉన్నారు. ఎన్జీవోలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఇతర ఆఫీస్ బేరర్లుగా వైస్-చైర్‌పర్సన్‌గా సీఎంఏ కందూరి లావణ్య, కార్యదర్శిగా సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, కోశాధికారిగా సీఎంఏ డి.వెంకట రామ్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా సీఎంఏ సీఎస్ కీర్తి అగర్వాల్, సీఎంఏ ఎన్.గణేష్, సీఎంఏ ముసునూరి బాలకృష్ణ, సీఎంఏ ఎల్.ఎస్ శృతి, సీఎంఏ ఈవీ ఉషారాణి ఎన్నికయ్యారు.

ఐదుగురు జలమండలి ఉద్యోగుల పదవీ విరమణ

నవతెలంగాణ-సిటీబ్యూరో



జలమండలిలో పనిచేస్తున్న అయిదుగురు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. బోర్డు పరిధిలోని ఓ అండ్ ఎం డివిజన్ - 2 ఏ, 3, 4, 6లలో ఎస్పీఈలుగా విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు జనవరిలో రిటైర్ అయ్యారు. గురువారం ఖైరతాబాద్‌లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది వారిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఅండ్ఏ జీఎం సరస్వతి, డీజీఎంలు రమేష్ బాబు, సుజాతతో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు స్వాగతం పలికిన గౌతమ్‌రావు

నవతెలంగాణ-అంబర్‌పేట:



లోకసభ ఎన్నికలలో తెలంగాణలో అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తామని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన సందర్భంగా తొలిసారి నగర కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా చంద్రశేఖర్‌ను గౌతమ్ రావు సాదరంగా స్వాగతించారు. రాజస్థాన్ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడంలో చంద్రశేఖర్ విశేషమైన కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, బీజేపీ నేతలు అట్లూరి రామకృష్ణ, పాండు యాదవ్, సురేందర్ రెడ్డి, జ్యోతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

4న ప్రగతి మహా విద్యాలయలో ఎన్‌టి వేదాచలం శ్రద్ధాంజలి సభ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రగతి మహావిద్యాలయ పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌టి వేదాచలం శ్రద్ధాంజలి సభను 4న కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థులు ప్రకాష్ కుమార్ గుప్తా, బంగారు సుధీర్ కుమార్, గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌టి వేదాచలం విద్యార్థులతో మమేకమై విద్యార్థులు ఎంచుకున్న గమ్యాన్ని సాధించేందుకు ఆయన ఎంతో పాటు పడ్డారని కొనియాడారు. గత నెల 12న మృతి చెందిన డాక్టర్ వేదాచలం సంస్మరణ సభను కళాశాల ఆడిటోరియంలో నిర్వహించేందుకు యాజమాన్యం పూర్వ విద్యార్థులు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ సంస్మరణ సభకు కళాశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

హైదరాబాద్ ట్రాఫిక్‌పై స్పెషల్ ఫోకస్

- పలు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంతోపాటు సాఫీ ప్రయాణం కోసం జీహెచ్ఎంసీ, పోలీస్ అధికారులు స్పెషల్ ఫోకస్ సారించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ కమిషనర్ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నగరంలో పలు ప్రాం తాలను పరిశీలించారు. ఎక్కడెక్కడ రద్దీవుందని, ఏఏ రూట్లలో అధికంగా వాహనాలు వెళ్తున్నాయి, ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆరా తీశారు. అవసరమైన చోట ఫ్లై ఓవర్, అండర్‌పాస్‌లు, జంక్షన్ అభివృద్ధి చేయాలో చర్చించారు. గురవారం ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి జూబ్లీ హిల్స్ రోడ్డు నంబర్ 45,36 చెక్ పోస్ట్ ప్రాం తాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యను అధిగ మించడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశించారు.

టీజీటీలకు ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి



- టీమ్రిస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగ స్వామి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లకు(టీజీటీ) ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యూకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్(టీమ్రిస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగస్వామి, కార్యదర్శి విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం టీమ్రిస్ బాయ్స్-2 స్కూల్ యాకుత్‌పూర, బండ్లగూడ మండలంలోని వివిధ పాఠశాలల్లో లింగస్వామి, విజయ్ ఆధ్వర్యంలో టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న టీజీటీ ఉపాధ్యాయుల ప్రమోషన్స్ తక్షణమే ఇవ్వాలని, మిగతా సొసైటీలో ప్రమోషన్లు ఇచ్చి.. టీమ్రిస్ ఉపాధ్యాయులు రెండేండ్లుగా తమ విలువైన సర్వీస్ కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి టీమ్రిస్ పాఠశాలలను కనీస వసతులు లేని బిల్డింగ్‌లో నడపటం వల్ల పిల్లల్లో మానసిక, శారీరక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, కనీస ఆట స్థలాలకు అవకాశ మున్న బిల్డింగ్స్‌లో స్కూల్స్ నడపాలని కోరారు. రెండో శనివారం సెలవుదినం ఇవ్వాలని, కేర్ టేకర్స్ నియమించి ఉపాధ్యాయలపై ఒత్తిడి తగ్గించాలన్నారు. సెలవు దినంలో డ్యూటీ చేసినవారికి సీసీఎల్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు శైలజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజారావు, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రభుత్వ విలీనంపై త్వరగా ప్రకటన చేయండి

- ఇతర వేతన సవరణలపై తగిన చర్యలు తీసుకోవాలి
- రవాణాశాఖ మంత్రికి టీజేఎంయూ రాష్ట్ర కమిటీ వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో సంపూర్ణంగా విలీనం చేసి.. రావాల్సిన రెండు పీఆర్సీలు, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ రవాణాశాఖ మంత్రిని కోరింది. ఈ మేరకు గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ని వారి నివాసంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, డీసీసీ ఉపాధ్యక్షుడు డీవీకే రావు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పున్న సీనయ్య, స్వాములయ్య, గోలి రవీందర్ తదితరులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యావత్తు ఆర్టీసీ సిబ్బంది ప్రభుత్వం అందించే శుభవార్త కోసం ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు నెలలు కావస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేయాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే అమలు చేస్తే ఆర్టీసీ కార్మికులు సంతోష పడుతారని ఆయన గుర్తుచేశారు. దీనికి రవాణా శాఖ మంత్రి స్పందిస్తూ.. సీఎంతో చర్చించి తగు నిర్ణయం వెంటనే తీసుకుంటామని.. కొద్దిగా సంయమనం పాటించాలని టీజేఎంయూ కమిటీకి తెలియజేశారు.

జీహెచ్ఎంసీ పాలకమండలి సమావేశం నిర్వహించాలంటూ హైకోర్టులో పిటీషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ పాలకమండలి సమావేశం నిర్వహించాలని హైకోర్టులో మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్ గురువారం పిటిషన్ దాఖలు చేశారు. పాలక మండలి ఎన్నిక అయ్యి మూడేళ్లు కావొస్తున్నా కనీసం 30 గంటలు కూడా జరగలేదని, ప్రజా సమస్యలపైన చర్చ జరగలేదని పిటీషన్‌లో పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారైనా పాలకమండలి సమావేశం కావాలిన, అయితే కనీసం ఆరు నెలలకు కూడా కావట్లేదని, ఇప్పటి వరకు కేవలం ఏడు సమావేశాలు నామమాత్రంగానే జరిగాయని పిటీషన్‌లో వివరించారు. జరిగిన ఏ ఒక్క మీటింగ్‌లో కూడా ఎజెండా పైన, పూర్తి స్థాయి సభ్యుల ప్రశ్నల పైన చర్చ జరగలేదని హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

మంత్రిని కలిసిన కర్మన్‌ఘాట్ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



కర్మన్ ఘాట్ శ్రీ ధ్యాన ఆంజనేస్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు, అర్చుకులు గురువారం సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రాలు సమర్పించి, ఆశీర్వచనాలను అందించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో చేపట్టిన పలు అభివద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా మంత్రిని ఆహ్వానించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మెన్ రఘుమ రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాస శర్మ ప్రధానార్చకులు అంబ ప్రసాద్ తదితరులు మంత్రిని కలసిన వారిలో ఉన్నారు.

'16న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు ఐఎన్‌టీయూసీ సంపూర్ణ మద్దతు'



- ఐఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న తలపెట్టిన ఒక రోజు దేశవ్యాప్త సమ్మెలో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి పిలుపు మేరకు ఐఎన్ టీయూసీలోని అన్ని సంఘాలు సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఐఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్ తెలిపారు. గురువారం నారాయణగూడలోని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మెలో ఆటో, క్యాబ్, లారీ, బస్సు యూనియన్లు మద్దతు ప్రకటించాయని పేర్కొన్నారు. ఈనెల 16న నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.పేదల, కార్మికులు, రైతు వ్యతిరేక ప్రభుత్వ మోడీని గద్దెదించేందుకు 73 రకాలుగా పని చేస్తున్న వారికి 73 రకాల జీవో లు జారీ చేయకుండా కార్మిక వ్యతిరేక చర్యలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ సెక్టార్లకు సంబంధించిన నాయకులు ఎస్.నరసింహారెడ్డి, గోదా మల్లేష్ గౌడ్, రామావత్ శంకర్ లాల్, ఎం.రాజేందర్ రెడ్డి, ఎస్.దయానంద్, బి.రామ కృష్ణారెడ్డి, జి.మల్లేష్, ఈ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్ తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్ రెడ్డి తదితరు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

స్వచ్ఛంద పదవీ విరమణ.. సత్యనారాయణకు సన్మానం



నవతెలంగాణ-ముషీరాబాద్

స్వచ్ఛంద పదవీ విర మణ చేసిన సత్యనారాయణ కు సుందరయ్య విజ్ఞాన కేం ద్రం నగర పోలీసు కమీషనర్ కార్యాలయంలో ఏఏవోగా పదవీ విరమణ చేసిన గిడి సత్యనారాయణను గురు వారం పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపి ఘనం గా సత్కరించారు. పదవీ విరమణ అనేది ఉద్యోగానికే కానీ వయస్సుకు కాదని నిరంతరం సామాజిక సేవలో పాల్గొనే అవకాశం ఉంటుందని ప్రముఖ సామాజికవేత్త రాయపాటి రవి, విజ్ఞాన్ విద్యానికేతన్ కరస్పాండెంట్ కె. ఐజాక్ అరవిందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షులు ఎం.ఎస్. ప్రకాశ్రరావు, సీనియర్ జర్నలిస్టు కందుకూరి నర్సింహ్మా, దుర్గం మోహన్నేత, ఆర్.ప్రవీణ్ గౌడ్, వెంకటకృష్ణారావు(బబ్లూ) సంతోష్ గౌడ్, ఎం.దామోదర్‌రెడ్డి, రాజు, కృష్ణ తదితరులున్నారు.

కర్పూరి ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం జననాయక్ కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించడం హర్షం వ్యక్తం చేస్తున్నామని బీజేపీ పార్టీ నాయి బ్రాహ్మణ సెల్ కన్వీనర్ పి.వికాస్ కుమార్ అన్నారు. గురువారం జుమ్మా రాజ్ బజార్ వద్ద కర్పూరి ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈనెల మూడో తేదీన తెలంగాణ పరిషత్‌లో సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు బీజేపీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ . మాజీమంత్రి ఈటెల రాజేందర్, గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజాసింగ్, బీజేపీ పార్టీ ఎంబీసీ కో -కన్వీనర్ సూర్యపల్లి శ్రీనివాస్‌లు హాజరవుతారని చెప్పారు. సభకు పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నాయకులు రాజేందర్, భీమ్ రాజ్, మురహరి రామ్, సంపత్ నాయకులు పాల్గొన్నారు.

స్కూలుకు ఉచితంగా కంప్యూటర్ల అందజేత

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

చిరాగ్ అలీలోని జీపీఎస్ కూచే ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా రెండు కంప్యూటర్లను అందజేసిన రామ్ మనో హర్ లోయ ట్రస్ట్ ప్రతినిధులు విశాల్ , కైలాష్ కేడియా, వినయ్ అగర్వాల్, దీపక్ గుప్తా, డిప్యూటీ ఐఓఎస్ కే సత్యవతి, ఇన్‌చార్జీ హెచ్‌ఎం కె. ఏంజలీనా అర్పిత విద్యార్థులు పాల్గొన్నారు.



యువతి అదృశ్యం..



నవతెలంగాణ-బడంగ్‌పేట్

యువతి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలో నివాసముంటున్న వడ్ల నాగమణి దంపతులకు ఒక కూతురు ఇద్దరు కుమారు లతో కలిసి జీవనం సాగిస్తున్నారు. చదువు మానేసి ఇంటిలోనే ఉంటున్న 19 ఏండ్ల కూతురు రాజేశ్వరి గత నెల 31న ఉదయం 8గంటల సమయంలో బయటకు వెళ్లి తిరిగిరాలేదు.తండ్రి మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చి చూడగా కూతురు కనిపించలేదు. బంధువులను స్నేహితులను ఆచూకీ కోసం సంప్రదించగా సమాచారం అందక పోవటంతో తల్లి వడ్ల నాగమణి పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

'త్యాగరాజస్వామి కీర్తనలు సంగీత బద్ధం'



నవతెలంగాణ-కల్చరల్

అన్నమాచార్య కీర్తనల్లో సాహిత్యం పాలు ఎక్కువ కాగా త్యాగరాజ స్వామి కీర్తనలు సంగీత బద్ధం అనీ స్వర జ్ఞానం ఉన్నవారే వాటిని ఆలపించగలరని విశ్రాంత న్యాయమూర్తి కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ సమ్మోహన స్కూల్ ఫర్ వోకల్ మ్యూజిక్ సంయుక్త నిర్వహణలో జరుగుతున్న త్యాగరాజ స్వామి ఆరాధన వేడుకల ముగింపు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిలుగా కాశీ విశ్వేశ్వరరావు, పర్యటక శాఖ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ పాల్గొని త్యాగరాజ కీర్తనలు అజరామరం గా శతాబ్దాలు గడిచినా నిలిచి వుంటానికి కారణం గురు పరంపర సంప్రదాయం అని పేర్కొన్నారు. రమా ప్రభ శిక్షణలో ఉత్తమ సంగీత కళాకారులు కాగలరని ఆకాంక్ష వ్యక్తం చేశారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో పాలక వర్గ సభ్యురాలు గుండవరపు గీత పాల్గొన్నారు. అనంతరం రమా ప్రభ శిష్య బృందం శాస్త్రీయ బద్ధం గా అరుదుగా వినిపించే త్యాగరాయ కీర్తనలు గానం చేశారు.

హరికథ కళను కాపాడుకోవాలి

- రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం
- పద్మశ్రీ ఉమామహేశ్వరికి ఘన సత్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సంస్కృతి సంప్రదాయలు వెల్లివిరిసే సమాహార ప్రాచీన హరికథ కళను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. సంస్కృతంలో హరికథ చెప్పగలిగే ఒకే ఒక్క భాగవతారిణి దాలిపర్తి ఉమా మహేశ్వరిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం అభినందనీయం అని కొనియాడారు. గురువారం ప్రణవ్ కూచిపూడి నృత్య శిక్షణాలయం ఆధ్వర్యంలో తాజా పద్మశ్రీ ప్రకటిత భాగవతారిణి డి. ఉమా మహేశ్వరి అభినందన సత్కారం లక్డికపూల్‌లోని సెంట్రల్ కోర్టు హెూటల్‌లో జరిగింది. పలువురు నృత్య కళాకారులు పాల్గొని ఆమెను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బుర్రా వెంకటేశం మాట్లాడుతూ పద్మశ్రీ గ్రహీత డాక్టర్ పద్మజా రెడ్డి పద్మశ్రీ ప్రకటిత మరో కళాకారిణి ఉమా మహేశ్వరిని సన్మానించుకోవడం స్ఫూర్తిని స్తున్నదని అభినందించారు. తెలంగాణలో ప్రభుత్వ సహకారంతో హరికథ పాఠశాల ఏర్పాటు చేసి యువ హరికథకులను తీర్చిదిద్దాలని సూచించారు. డాక్టర్ పద్మజారెడ్డి మాట్లాడుతూ ప్రముఖ నాట్య గురువు కళాకృష్ణ సతీమణి ఉమా మహేశ్వరి గొప్ప కళాకారిణి అని ప్రశంసించారు. కళలకు అంకితమైన వారిరువురు ధన్యులు అని అభినందించారు. ఈ వేడుకలో నాట్య గురువులు నృత్య కళాకారులు కళాకృష్ణ, డా. పసుమర్తి రామలింగ శాస్త్రి, డా. కోట్ల హనుమంతరావు, డా. ఎస్. పి. భారతి, డాక్టర్ వనజా ఉదయ్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ భాగవతుల సేతురామ్, కథక్ అంజుబాబు కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మజారెడ్డి శిష్యులు కూచిపూడి నృత్యాంశాలు ప్రదర్శించి అలరించారు.

ప్రజా భవన్ ఎదుట ఆటో తగలబెట్టిన డ్రైవర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజాభవన్ ఎదుట ఓ ఆటో డ్రైవర్ తన ఆటోను తగలబెట్టాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం ఓ ఆటో డ్రైవర్ ప్రజాభవన్ వద్ద తన ఆటోను తగులబెట్టుకున్నాడు. అనంతరం అక్కడే ఆందోళన చేపట్టాడు. గమనించిన పోలీసులు వెంటనే ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆటోకు అంటుకున్న మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అందుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. సదరు ఆటో డ్రైవర్‌ను మహబూబ్‌నగర్‌కు చెందిన దేవ్లా (45)గా పోలీసులు గుర్తించారు. ఆటోకు కిరాయిలు దొరక్కపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నానని.. అందుకే తన ఆటోను తగులబెట్టినట్టుగా దేవ్లా చెప్పినట్టు తెలిసింది.



నిర్మాణరంగ కార్మికులకు పనులు కల్పించాలి..

- సీఐటీయు నాయకులు ఖదీర్

నవతెలంగాణ - ధూల్ పేట్

నిర్మాణరంగ కార్మికులకు పని దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐటీయు నాయకులు ఖదీర్ డిమాండ్ చేశారు. సీఐటీయు చాంద్రాయణ గుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాంగిరాబాద్ లేబర్ అడ్డా వద్ద కరపత్రాలు పంచుతూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. మోడీ అధికారంలో వచ్చినప్పటి నుంచి అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య రోజు రోజుకి పెరుగు పోతుందన్నారు. వాళ్లకు సరైన ఉపాధి దొరకగా అడ్డా కూలీలుగా పడిగాపులు కాస్తూ జీవనం గడుపుతున్నారన్నారు. అడ్డాలపై కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. లేని పక్షాన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామనీ హెచ్చరించారు.యూనియన్ నాయకులు ఖదీర్, లక్ష్మణ్, గౌస్, హుస్సేన్, రాములు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ శశాంకనీ గురువారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్



బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌ను బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్



బైస దేవదాసుకు తెలుగు భాషా రత్న జీవన సాఫల్య పురస్కారం

నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ నేటి నిజం దినపత్రిక సంపాదకుడు బైస దేవదాసు ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘం తెలుగు భాషా రత్న జీవన సాఫల్య పురస్కారంకు ఎంపిక చేశారు. ఈ మేరకు సంఘం చైర్మెన్ విజయ బాబు అధికారిక ప్రకటనను విడుదల చేస్తూ భాషకు సాహిత్యానికి సుదీర్ఘ కాలంగా చేస్తున్న కృషికి గుర్తింపుగా ఎంపిక చేశామన్నారు ఈ నెల 5న నాగార్జున సాగర్ వద్దనున్న నాగార్జున విశ్వవిద్యాల యంలోనీ డెక్ మెన్ హాల్‌లో జరిగే వేడుకలలో పురస్కారాన్ని బహుకరి స్తామని తెలిపారు

IN THE COURT OF THE HON'BLE IST ADDL DISTRICT JUDGE: AT BHONGIR

A.S. NO. 18 OF 2023

BETWEEN:
Dundigalla Shankaraiah @ Shanker ... Appellant

AND

M/s. DMR Infra Developers and others ... Respondents

To,
1.Lakkaraju Ramadevi, W/o. L.V.R. Kumar, Aged about 60 years, Occ : Housewife, R/o. H.No.8-64/2, Dwaraka Nagar, Boduppal, Peerzadiguda, Ghatkesar Mandal ,Ranga Reddy District -501 301.

2.Tenneti Ravi, S/o. T. Rama Krishna,Aged about 41 years,Occ: Housewife, R/o. MIGI B4F4, Vegetable Market, Baghlingampally, Hyderabad – 500 020.

3.Jinuka Lingaiah, S/o. Maraiah, Aged about 64 years, Occ : Retired RTC Employee, R/o. H. No.109/NP, Venkatadri Township,Near Post Office, Chowdaryguda, Narepally, Venkatadri, Ranga Reddy District -501 301.
... Respondent No.5, 9 & 14

NOTICE

Please take notice that the appellant filed the above appeal suit against the Respondents in respect of Schedule property. The above case is posted on 12-02-2024 at 10-30 A.M for your appearance. If you failed to appear on the said date before the Hon'ble Court either in person or through advocate the matter will be decided in your absence as exparte.

(BY ORDER OF THE COURT)

KOMATIREDDY ANJI REDDY
A.MAHESH
ADVOCATES:BHONGIR

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE : RANGA REDDY: AT : IBRAHIMPATNAM
O S No. 35 OF 2019

BETWEEN:
CANARA BANK, A nationalized Bank, Constituted and Functioning Under the Provisions of the (Banking companies Acquisition and Transfer of undertakings) Act of 70, Having its H.O. at Bangalore, Karnataka State, branches at various places, one of its at Ibrahimpatnam, R.R.District, rep. by its and Authorized Officer ...**Plaintiff**

AND

Sri. Vemula Sampath Kumar S/o. V. Jagannath Aged about 40 years, Occ : Business R/o. H.No. 6-1, Boyawada Road, Ibrahimpatnam, R.R.District and H.No. 18-368, Vruddhula Ashram Road, Near Gandhi Bomma Centre, Vijayawada 520 007.
...**Defendant**

To
Sri. Vemula Sampath Kumar S/o. V. Jagannath Aged about 40 years, Occ : Business R/o. H.No. 6-1, Boyawada Road, Ibrahimpatnam, R.R.District

PUBLIC NOTICE OF RS.92,362.63 Ps.

Please take Notice that, the money recovery suit was filed by the Plaintiff against you for a sum of Rs.92,362.63 ps. before the Additional Junior Civil Judge, Ranga Reddy District, at Ibrahimpatnam.

The matter in the above Suit, is posted for your appearance on 19/02/2024, at 10.30 A.M. As per the directions of the Hon'ble Court, your presence is required and in case, you fail to attend the hearing on the date, time, and place, mentioned above, the matter will be settled ex-Parte, accordingly.

// BY ORDER OF THE COURT //
Sd/-PRABHAKARA RAO ADIRAJU, Advocate
Plot No.15/A, H.No 2-26/7, Patiguda, Ragannaguda Post R.R Dist-501510 Ph:7799657171/7989351366

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
C.M.A.S.R.NO. 24134 OF 2023

BETWEEN:
Mohd Abdul Quddus ...Appellant

AND

B.Srinivas Reddy & others ...Respondent

To.
1.B.Srinivas Reddy S/o.B. Buchi Reddy, aged: Major,Occ:Business,
2.B.Srikanth Reddy S/o.B.Buchi Reddy aged Major, Occ: Business D1 & D2 are R/o.H.No.16-2-51/F/4,Akbar Bagh Malakpet, Hyd

The above named appellant filed the above CMASR No.24134 of 2023 and you No.1 & 2 are avoiding the service of notices, as such the Hon'ble Court order for publishing the notice and matter is posted **to 16-02-2024 at 10:30 AM** as such you are may appear before the Hon'ble Court on the given date and time either in person or through pleader, otherwise the matter will be decides according to law.

//BY ORDER OF THE COURT//
M/S.MIRZA SULEMAN BAIG ADVOCATE
#Shop No.12, Small Mall Complex, Opp Grammer School, Abids, Hyderabad, Telangana State. Cell.No.9701122848

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD.
O.S.NO. 3101 OF 2021

BETWEEN:
Canara Bank, Mehdipatnam Branch ...Plaintiff

AND

Syed Ashraf Ali ...Defendant

To,
SYED ASHRAF ALI S/o.JAFFER HUSSAINI R/o.H.No.9-10-430/19, GOIKONDA FORT, HYDERABAD

The above Plaintiff herein filed the above suit for Recovery of Amount against the Defendant as the Defendant is avoiding to receive the court summons and as per the orders of the Hon'ble court the Plaintiff published the summons to appear before the above said Court.

The above case is posted **on 02/02/2024 at 10:30 AM** for your appearance before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, at Hyderabad, failing which the matter will be disposed aff according to Law.

"BY THE ORDER OF THE COURT"

SD/-
M/S.MAHESH ASSOCIATES, N.MAHESH,C.R.SHIVANI, S.NIRMALA DEVI ADVOCATES,
#5-33, Durganagar, Beside DSNR Bus stand, Dilsukhnagar, Hyderabad, Cell.No.9908462777

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: HAYATHNAGAR
O.S.No. 317 OF 2023

Between:
Smt. M.Sridevi & Others ....Plaintiffs

AND

Sapsven Homes and Estats and another ..Defendants

To,
1. Sapsven Homes and Estates, rep. by Mg. Partner Srinivas Rao.P S/o. Late P. Satyananda Rao, aged: 50 years, Occ.: Business, R/o. Flat No.7, Pearl Apartments, Begumpet, Hyderabad-16, T.S.
2. GPR Housing Pvt. Ltd., rep. by its Mg. Director, G. Punna Rao, S/o. Late Lakshminarayana, aged: 63 years, Occ.: Business, 0/0. 603, 604, Babu Khan Estates, Basheerbagh, Hyderabad-29.
... Defendants 1&2

NOTICE TO DEFENDANTS

Please take notice that, in the Above suit, the Hon'ble Court has ordered service of summons by way of paper publication and Posted the matter on 21-02-2024 for your appearance either through person or through advocate/s. If you fail to appear on that day, the matter will be decided in your absence, as Per law.

(by order of the Court)

M/s. Ramesh Mallam Advocate
F-206, Diamond Towers Nallakunta, Hyderabad Cell: 9848444856 Counsel for plaintiffs

---

HIGH COURT FOR THE STATE OF TELANGANA AT : HYDEERABAD
CRL.P.NO.10569 OF 2023

BETWEEN:
NADIMPALLI RAMAKRISHANA RAJU & OTHERS ....PETITIONERS

AND

THE STATE OF TELANGANA AND another ...RESPONDENTS

To,
R2.SRI RAVI VARMA, S/o.krisham Raju, Occ: Private Job, R/o.Flat No.102, Apple Homes, HMT Swarnapuri Colony, Miyapur Hyderabad At Present R/o.D.No. 1-10-161/A,Bharathi Nagar Colony, Opp; Lane to Sree Bakery, Temple Alwal, Secunderabad-500010.

NOTICE

The Petitioners had filed the above Criminal Petition CRL.P.No. 10569/2023 seeking to call for the records relating to the Proceedings in C.C.No.1032 of 2023 on the file of the XI Additional Metropolitan Magistrate, Medchal- Malkajgiri District, at : Kukatpally and quash the same against them.The Hon'ble High Court was pleased to order for publication of this notice for your appearance and posted the matter **to 22.02.2024** in the above criminal petition. Therefore you may appear before the Hon'ble High Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this notice

(BY ORDER OF THE HIGH COURT, TS)
CH.VENKAT RAMAN ADVOCATE
H.no.2-2-647/A/32,1st floor, Azam complex,Shivam road, Bagh Amberpet, Hyderabad. 13, ph. 040.27429938 (Counsel for Petitioners)

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.NO. 405 OF 2022

BETWEEN:
Gundu Kalamma Dongara Kalamma, W/o.Gundu Venkata Ramana Kumar ...**Plaintiff**

AND

Sade Janardhan, S/o.S.Ramaiah & 18 Others ...**Defendants**

To
Syed Khaleel Ahmed, S/o.S.M. Ahamed @ Akbar Age.Major, Occ:Pvt.Employee, R/o.H.No.17-1-376, Santosh Nagar (MIGH), Saidabad, Hyderabad-500 059, Telangana ...**Defendant No.2**
Syed Aqil Ahmed,S/o. S.M.Ahamed @ Akbar Age:Major Occ:Pvt. Employee, R/o.H.No.17-2-592, Saidabad, Hyderabad -059, TS. ...**Defendant No.3**
S.M.Ahamed, S/o.Syed Shabbir Ahamed,Age.Major,Occ:Business, R/o.H.No.17-2-592, Saidabad, Hyderabad-059, TS. ...**Defendant No.4**
K.Nageshwar Rao,S/o. K.Jangaiah,Age.Major, Occ:Business, R/o.Flat.No.202, Ravi Kiran Apartments Vinay Nagar, Saidabad, Hyderabad - 500 059, Telangana . ...**Defendant No.15**
Madhusudhan Reddy, S/o.B.Penta Reddy Age.Major, Occ. Business, R/o.H.No.17-2-597 /1, Saidabad Colony, Hyderabad - 059, TS ...**Defendant No.17**
Maddi Padma Reddy, S/o.Rami Reddy Age.Major, Occ.Agriculture, R/o.Kandagatla Village, Atmakur Mandal Suryapet Taluq, Nalgonda District - 508 224, Telangana ...**Defendant No.18**
Gagenapalli Savitramma, W/o. Ranga Reddy Age.Major, Occ. Agriculture, R/o.Kandagatla Village, Atmakur Mandal Suryapet Taluq, Nalgonda District - 508 224, Telangana ...**Defendant No.19**

Please take notice that, the above said Plaintiff in the above suit has filed suit against you and others, to Suit Filed For Declaration To Suit Filed For Declaration To Declare The Plaintiff As Absolute Owner And Possessor Of Suit Scheduled Property & Consequently To Declare The Regd.Sale Deeds No's - Un-Registered Agreement Of Sale **On.15.04.1983**,Un-Registered Sale Deed, Dated.**09.05.1984**- By The Stamp Vendor Syed. Mohammad, In The Premises Of City Civil Court, Hyderabad, Doc. No. 10451/2000, Dated.**18.12. 2000**, 10546/2000, Dated. **27.12. 2000** At SRO Peddamberpet, A.P, 718/1v/1987, Dated.**19.08.1987**, 6497/1991, Dated.**15.06.1991** And 6499/1991, Dated.**15.06.1991**, At Hyderabad East, As Null And Void And Not Binding On The Plaintiff & Grant Of Perpetual Injunction, against the Defendants. The above suit is posted to **05.02.2024.** You are hereby summoned to appear before this Hon'ble Court **on 05.02.2024, at about 10.30 A.M.**, either in person (or) through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULED PROPERTY

All that the OPEN PLOT bearing No.241 (S/P) Southern Part, admeasuring 200 Sy.Yards (or) 167.22 Sy.Meters (Out of 840 S. Yards), in Sy. No. 266, situated at Peddamberpet Kalan, Peddam berpet Village & Gram Panchayat, Hayathnagar Mandal, presently Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana, is bounded by:
NORTH :Plot No.241 Northern Part
SOUTH: Neighbors Land
EAST:25' Road
WEST:Plot No. 241 Part

(BY ORDER OF THE COURT)
M/S.CHAKRAVARTHY TALLURI ADVOCATES & ASSOCIATES
Hayathangar - RangaReddy Mobile No.99890 66858, 94910 55858, Counsel for the Plaintiff

---

IN THE COURT OF HON'BLE PRINICIPAL DISTRICT & SESSIONS JUDGE - CUM - PRINICIPAL FAMILY JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
G.W.O.P.NO. 5 OF 2024

BETWEEN :
1.Smt.Kadari Swetha W/o.Late K.Venkat Reddy, aged about: 31 years, Occ: Housewife.
2.Master Kadari Tarun, S/o.late K.Venkat Reddy, aged about 07 years, Occ: Student. Both are R/o.H.No.2-2-127/32, Vijayapuri Colony, Near Saibaba Temple, Uppal, Medchal-Malkajgiri District - 500039.
Petitioner No.2 being minor Rep.by his mother/ guardian Petitioner No.1 ...Petitioners

AND

To :
ALL CONCERNED ...Respondent

Please take notice that the above GWOP has been filed by the Petitioners to declare the Petitioner No.1 to act as Guardian upon the minor Petitioner No.2 i.e., **MASTER TADARITARUN** under Guardian and Wards Act and the above matter posted **on 19-02-2024,** for calling objections if any person or Persons having any objections / claims may appear either in person or through an Advocate in the said date before the Hon'ble Principal District & Sessions Judge-cum-Principal Family Judge, at Malkajgiri **at 10-30 a.m.** on the above said date, as otherwise the matter will be decided accordingly.

// UNDER THE ORDERS OF THE HON'BLE COURT //
G.NAVEEN GOUD SINGAM BHAIGAIAH MOHD SAMADULLAH ADVOCATES
#1-7-139,E-22/A,KAMALA NAGAR,ECIL POST, Hyderabad. Cell: 9393932623

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
OS. NO. 384 OF 2022

BETWEEN:
Yarram Setti Sneha, D/o.Yarram Setti Narayana, W/o.Ramineni Venkateshwarlu ...Plaintiff

AND

Sade Janardhan, S/o.S.Ramaiah & 20 Others ...Defendants

To
Syed Khaleel Ahmed, S/o.S.M. Ahamed @ Akbar Age. Major, Occ. Pvt. Employee, R/o.H.No.17-1-376, Santosh Nagar (MIGH), Saidabad Hyderabad-500 059, Telangana ...**Defendant No. 2**
Syed Aqil Ahmed, S/o.S.M. Ahamed @ Akbar Age.Major, Occ.Pvt. Employee, R/o.H.No.17-2-592 Saidabad, Hyderabad - 059, TS. ...**Defendant No.3**
S.M.Ahamed, S/o. Syed Shabbir Ahame Age.Major, Occ.Business, R/o.H.No.17-2-592, Saidabad, Hyderabad - 059, TS. ...**Defendant No.4**
K.Nageshwar Rao, S/o.K.Jangaiah Age.Major, Occ. Business, R/o.Flat No.202, Ravi Kiran Apartments, Vinay Nagar, Saidabad, Hyderabad - 500 059, Telangana ...**Defendant No.15**
Tumma George Reddy S/o. Inna Reddy Age.Major,Occ.Pvt. Employee , R/o.H.No.12-7-298/1, Mettuguda, Secunderabad - 017, TS. ...**Defendant No.17**
Maddi Sudhakar Reddy, S/o. Veera Reddy Age. Major, Occ. Agriculture, R/o.Kandagatla Village, Atmakur Mandal Suryapet Taluq, Nalgonda District - 508 224, Telangana ...**Defendant No.19**

Please take notice that, the above said Plaintiff in the above suit has filed suit against you and others, to Suit Filed For Declaration Suit Filed For Declaration To Declare The Plaintiff As Absolute Owner And Possessor Of Suit Scheduled Property & Consequently To Declare The Regd.Sale Deeds No's - Un-Registered Agreement Of Sale **On 15.04.1983**, Un-Registered Sale Deed, Dated, **09.05.1984** - By The Stamp Vendor Syed. Moham mad, In The Premises Of City Civil Court, Hyderabad, 10449/2000, Dated.**18.12.2000**, 605/2001, Dated, **18.01.2001**, 10451/2000, Dated.**18.12.2000**, At SRO Pedda mberpet, A.P, 718/Iv/ 1987, Dated. **19.08.1987**, 6496/ 1991, Dated. **15.06.1991**, 6497/ 1991, Dated. **15.06.1991** And 6499/ 1991, Dated. **15.06.1991**, At Hyderabad East, As Null And Void And Not Binding On The Plaintiff & Grant Of Perpetual Injunction, against the Defendants. The above suit is posted **to 05.02.2024.** You are hereby summoned to appear before this Hon'ble Court **on 05.02.2024, at about 10.30 A.M.**, either in person (or) through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULED PROPERTY

All that the OPEN PLOT bearing No.240 Part & 241 North Part, admeasuring 740 Sy.Yards (or) 618.71 Sy.Meters, in Sy. No.266, situated at Peddamberpet Kalan, Peddamberpet Village & Gram Panchayat, Hayathnagar Mandal, presently Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana, is bounded by;
NORTH: Plot No.240
SOUTH: Plot No. 241 South Part
EAST:25' Road
WEST: Plot No. 235

(BY ORDER OF THE COURT)
M/S. CHAKRAVARTHY TALLURI ADVOCATES & ASSOCIATES
Hayathangar -Ranga Reddy Mobile No.99890 66858, 94910 55858, Counsel for the Plaintiff

---

PUBLIC NOTICE

The general public hereby informed that **PAGILLA RAJITHA W/O. PAGILLA BALASWAMY** aged about 34 Years, Occupation: Housewife, R/o. H.No.9-B/864, R.K.Nagar, Thattiannaram Village, Pedda Amberpet Mandal, Ranga Reddy District., has approached for obtaining loan from the Shriram Finance Ltd., Miyapur Branch, Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **PAGILLA RAJITHA W/O. PAGILLA BALASWAMY** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the H.No.9-B/865, (Assessment No.1176007505), admeasuring 60 Sq.Yds., having Plinth area of 265 Sft., with A.C.C., Situated at R.K.Nagar, Thattiannaram Village, Hayathnagar Revenue Mandal, Now Under Abdullapurmet Mandal, Under Pedda Amberpet Municipality, Ranga Reddy District and bounded as follows:-
North: House No.9-B/864 belongs to Balaswamy
South: House No.9-B/866
East: 10' Wide Passage.
West: House No.9-B/883

By
R. VENKATESHWAR RAO B.A., L.L.B.,
Advocate, Notary & Panal Advocate
of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad - 72.
Cell.: 9391093566/8519985749

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE:CITY CIVIL COURTS COMPLEX AT: SECUNDERABAD.
O.S.No. 774 of 2022

Between:
C.PRAHALAD KRISHNA ....PLAINTIFF

AND

C.PUSHPANJALI AND OTHERS ... DEFENDANTS

To
SRI.B. CHANDER RAO S/O. SRI. B. KOMARAIAH,AGED 57 YEARS, OCC: PEON,R/O. THE SINGARENI COLLIERIES COMPANY LTD.,RED HILLSL, KHAIRATABAD,HYDERABAD. -4. ...DEFENDANT NO; 3

NOTICE

Please take notice that the plaintiff herein filed the above suit for Recovery of an amount of Rs.6,18,873=00 against Smt. Pushpanjali and others vide O.S.NO. 774 of 2022 on the file of the Hon'ble XI Junior Civil Judge, City Civil Courts Complex at Secunderabad. And you are the Defendant No.3 in the above said suit. The above said case is posted on 09-02-2024 at 10-30 A.M, for your appearance either in person or through an advocate. If you fail to appear before the above said Hon'ble Court on that day, the suit will be decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/
M/s.V.Sunil Kumar, G.Narsing Rao Smt.P.Jayamma Advocates,
PLOT NO.37, H.NO.9-55/8/A, ROAD NO:2,KESHAVNAGAR, BEHIND NTR STATUE, Counsel for the Plaintiff

---

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.1641 OF 2023

Between:
UNION BANK OF INDIA (erstwhile ANDHRA BANK) Kendriya Sadan Branch, Sultan Bazar, Hyderabad-500020 .... **Plaintiff**

AND

M/S. CITY STAR READY MADE GARMENTS, Rep. by its Proprietor, Mr. Rajappa Mitra, S/o. Shanthappa Mitra, H.No. 3-2-298, Chappal Bazar, Moti Market, Himayathnagar, Hyderabad-500027. ...**Defendant**

SUMMONS

Where as the Plaintiff Bank has instituted a Civil Suit under Section 26 of the Civil Procedure Code for recovery of money of Rs.6,54,259 (Rupees Six Lakh Fifty Four Thousand Two hundred Fifty Nine only) as on 31.01.2023, Together with current and future interests and other interests, **and that you are the DEFENDANT,** and the same is posted to **12.02.2024 at 10.30 A.M.** for your appearance. You are hereby required to show cause on the date and time mentioned above either in Person or through an Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that in case of default , the Suit will be heard and decided in your absence.

//By the Order of The Hon'ble V Junior Civil Judge Court//
T. SASI KUMAR B.ANASUYA, ADVOCATES
502, Classic Enclave, Gandhinagar Hyderabad-500080. Ph:9966234316

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE-CUM II ADDL.ASSISTANT SESSIONS JUDGE AT: RANGA REDDY, L.B.Nagar
O.S No. 506 OF 2023

Between:
1) DV VIJAYALAKSHM W/o Late D.V.S Raju
2) D Roshini D/o D.V.S Raju ...Plaintiff

And

1) The Sub Registrar office, Gandipet
2) The Sub Registrar office, ShamshaBad
3) The Sub Registrar office, BanjaraHills
4) All concerned ... Defendants

NOTICE

To,
All concerned, please take notice that the plaintiffs/petitioners filed the above O.S 506 of 2023 against all the concerned for issuance of declaration of legal heirs to petitioners who are Legal heirs of late DVS Raju and you are hereby summoned to appear before the court on 08.02.2024 at 10.30 Am before the court of Hon'ble II Additional senior civil judge-cum-II Addl Assistant sessions judge, At Ranga Reddy. In person or an advocate duly instructed. If you fail to appear on the above said date and time, the matter will be heard and determined on merits.

(BY ORDER OF THE COURT)
M.KRANTHI KUMAR T.YAMINI SRI, HARI KRISHA Advocates
1ST FLOOR, SVSKL Mansions, 3-6-369/A/18, Himayat Nagar, Hyd-51.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE. RANGA REDDY DISTRICT: AT KUKATPALLY
O.S.NO. 1326 OF 2022

BETWEEN:
LATE MALLIPEDDI JAGAN MOHAN RAO, (DIED PER LRS PLAINTIFFS NOS.2 TO 4)
SRI MALLIPEDDI PRASAD AND OTHERS ...PLAINTIFFS

AND

SRI DULIPALLA HARI BABU ....DEFENDANTS

To
SRI DULIPALLA HARI BABU, S/O SITA RAMAIAH, AGED ABOUT 58 YEARS, OCC BUSINESS R/OH.NO:H-61, MADHURA NAGAR HYDERABAD-500008.
AND ALSO AT
JAGARLAMUDIVARI PALEM, JANAKAVARAM BONGULURU MANDAL. PRAKASHAM DISTRICT, ANDHRA PRADESH STATE PINCODE 523261 ...DEFENDANT

Please take notice that the Plaintiff filed the above suit for Recovery of Money on the file of Hon'ble I Addl. Junior Civil Judge, Ranga Reddy District: At. Kukatpaly against above mentioned DEFENDANT in the above said suit. The said O.S.No. 1326 of 2022 is posted on 27-02-2024 for your appearance. Therefore you should be present in person or through Advocate on the aforesaid date at 10:30 A.M. otherwise you will be set exparte on the said day and the same will be decided on merits

By Order of the Court.
V.SRINIVAS P.SRINIVAS Advocates
Res:H.No.8-2-268/C/10, Road No. 3, Arora Colony, Banjara Hills, Hyderabad-34 Ph.no. 9948086465

IN THE HONOURABLE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S.NO. 2684 OF 2020

Between:
ICICI BANK LIMITED ...**Plaintiff**

AND

Mannepalli Sharath Babu ...**Defendant**

To
Mannepalli Sharath Babu S/o Veera Prasad Rao Mannepalli, Flat No-577, H.No-2-23-541, Near Ramalayam Temple, HMT Hills, Kukatpally, Hyderabad. ...**Defendants**

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **15-02-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B.PRAVEEN KUMAR, Advocate
Office at 105, Plot 31, Hanmanth Reddy Complex, ChittareddyColony, Tadbund XRoad, Secunderabad-09

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRCT AT : L.B.NAGAR.
OP.No.476 of 2021

Between:
D.Srinivas .... Petitioner

AND

B.Dora Kona and others ....Respondents

To,
B.Dora Konda, S/o. B.Ramulu, Aged bout 33 Years, Occ: Driver, R/o. Nakkapalli Village and Mandal, Visakhapatnam - 531081 Andhra Pradesh .... Respondent No.1

Sir,
Please take notice that the petitioner has filed petition bearing Op.No.476 of 2021 claiming compensation against you also and the same is coming up for your appearance before the above said Hon'ble Court on 05.02.2024 at 10.30 A.M., If you fail to appear on the above said date and time, the matter will decided as per law.

(BY ORDER OF THE COURT)
N.KRISHNA Advocate
H.No.2-3-64/1/16/A Namala Nilayam, Tirumalanagar, Amberpet, HYDERABAD-500 013. Cell: 9701141516. Cell: 8121909090.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR
SOP.No. 9 of 2022

Between:
Gollapally Prasad ...**Petitioner**

And

The Associate Vice President (Claims) ICICI Prudential Life Insurance Co.,Ltd.,UNIT No.IA and 2A Raheja Tipco Plaza,Rani Sati Marg,Malad (East)Mumbai-400025.&others ...**Respondents**

To
(R.s)Smt.K.Srilatha W/o G.Sunder,age 49 years Occ;Pvt.Employee,R/o plot No.31-E,Satyanagar Colony,N.G.Os Colony,Vanasthalipuram,Hyderabad.

WHEREAS the above petitioner have filed above S.O.P. against you and others U/Sec.372 of India Succession Act for grant of Succession Certificate in his favour in respect of Insurance Claim Benefits from ICICI Prudential Life Insurance Co. Ltd vide Policy No.16827319 on the death of his father namely Late Gollapally Sunder.The said O.P. stands posted on 23-02-2024,for your appearance,You are hereby directed to appear before the above Court on said date at 10-30 a.m. either in person or through Advocate and in default the matter will be decided on the material available on record.

//BY ORDER OF THE COURT//
Counsel for Petitioner P.RAJENDRA PRASAD, Advocate, Mahabubnagar. Cell No.9848537684.

IN THE COURT OF IXTH ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT COURT. AT: L.B.NAGAR
I.A.NO 57 OF 2024 IN I.A.NO 595 OF 2023 IN O.S.NO.10 OF 2012

Between:
SHRIRAM CHITS PRIVATE LIMITED.,(HIMAYATHNAGAR) formerly known as SHRIRAM CHITS LTD., rep.by it's Authorsied SignatorY Sri.G.Raj Kumar ....PETITIONER/PLAINTIFF

AND

D.Mahesh &Others ...Respondents/Defendants 1 to 4

To,
1.D.Mahesh S/o Mala Kondaiah Naidu, aged 28 years, Occ:Managing Partner in M/s.PrimeProjects, 6-3-349/35, Plot No.21/B, Flat No.202, IInd Floor, Dwaraka Avenue, Dwrakapuri Colony,Punjagutta, Hyderabad – 500 082, R/o H.No.8-3-191/92, Flat No.302, Sai Vaishnavi Vihar,Vengalraonagar, Hyderabad.
2 .Shankaraiah,S/o.P.Mallesh,Aged 37 Years,Occ:President Penjarla Mandal,Sahadnagar,Mahaboob nagar District,R/o.H.No:18-207/1,Ayyappa Colony, Shadnagar Maha boobnagar District.
3.Yedla Raju, S/o Y.Narahari, aged 31 years, Occ:Building Material Supplier, R/o H.No.12-13-801, Kimtee Colony, Tarnaka, Secunderabad.
.........(Respondents/Defendants No.1,2 & 4)

WHEREAS the Petitioner/Plaintiff above named filed the above Petition under Order34 Rule 3 of C.P.C. for Final Decree against you and another. The same is coming up for your appearance, counter and disposal to 28-02-2024 at 10.30 A.M. You are hereby summoned to appear either in person or through your pleader with your counter if any on the above date and time, failing which the matter will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HONOURABLE COURT)
(K.VIJAYENDER REDDY) ADVOCATE
15A, 3-4-757/22, IInd Floor, APHB Buildings, Barktpura, HYDERABAD-500 027
COUNSEL FOR PETITIONER/PLAINTIFF

కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నందిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్యనందిత, ఆమె సోదరి బీఆర్ఎస్ సీని యర్ మహిళ నాయకురాలు నివేదికలు కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి



భర్తే కొట్టి చంపాడని బంధువుల ఆరోపణ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వివాహిత ఇంట్లో మృతి చెందిన ఘటన ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్ధనగర్‌లో జ్యోతి(30) రాజు దంపతులు రోజువారి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. భర్త కూలి పనులు చేస్తూ, భార్య ఇండ్లలో పనులు చేస్తూ జీవిస్తున్నారు. వారికి వివాహం జరిగి13 సంవత్సరాలు అయ్యిందని, వారికి సంతానం కలగలేదన్నారు. ప్రతి రోజు భర్త తాగి కొట్టి హింసించేవాడని, అనేకసార్లు బంధువులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భర్త చంపి ఉంటాడని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తూ ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ వద్ద బంధువుల ఆందోళన దిగారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సార్ నగర్ పోలీసులు తెలిపారు.

భారత జాగృతి పోరాటలు చారిత్రాత్మకమే

- యునైటెడ్ పులె ఫ్రెండ్ వక్తలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహాత్ముడు జ్యోతిబాపూలే విగ్రహాన్ని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా తెలంగాణ అసెంబ్లీలో ప్రతిష్టించాలని భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో గతవారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గౌరవ గడ్డం ప్రసాద్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పూలే విగ్రహాన్ని ఆవిష్కరించాలని వినతి అందజేసిందని యునైటెడ్ పులె ఫ్రెండ్ వక్తలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడతూ కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు,నాయకులు చివరికి ముఖ్య మంత్రి కూడా పూలే విగ్రహ ప్రతిష్టను ఏర్పాటు చేయకుండా విగ్రహం కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితపైన అవాక్కులు చేవాక్కులు పేలుస్తూ వ్యక్తిగతంగా విమర్శించడం ఎంతవరకు సమంజసమాని ఆవేదన వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర మెప్పు పొందడం కోసం మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ ఇచ్చారని మరో ప్రొఫెసర్ కంచ ఐలయ్య,చేస్తున్న పిచ్చి ప్రేలాపనలను ఖండిస్తున్నమన్నారు. పవిత్రమైన మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ ఏర్పాటుకు రాజకీయ రంగు పులమడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసే వరకు యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తుందనీ ఫిబ్రవరి 5 నుండి 10 వరకు తెలంగాణ ఉమ్మడి పది జిల్లాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి జిల్లాలో ఉన్న బీసీ మేధావులు విద్యార్థులు కుల సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని, ఫిబ్రవరి రెండో వారంలో హైదరాబాద్ కేంద్రంగా మహాధర్నా నిర్వహణకు పిలుపునిస్తున్నామన్నారు. షరతుగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 11 లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని ఉధృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రెంట్ రాష్ట్ర నాయకులు రాజారామ్ యాదవ్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్,బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డా. ఎల్చల దత్తాత్రేయ,బోల్ల శివ శంకర్ పద్మశాలి సంఘం జాతీయ నాయకులు,గౌతమ్ ప్రసాద్,కోలా శ్రీనివాస్ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఆలకుంట్ల హరి బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంతుల్లో 'నిజాం నజారణ'

- అబ్బురపరిచేలా త్రీడి ప్రదర్శన లైట్ అండ్ లేజర్ షో
- 600 లైట్స్ 16 మిలియన్స్ రంగులతో హై ఇన్సెంటివ్ హెడ్‌లైట్లు
- లేజర్ వెలుగుల ప్రాజెక్షన్‌తో వర్సిటీ చరిత్ర
- ప్రత్యేక ఆకర్షణగా సాయికుమార్ వాయిస్ ఓవర్







నవతెలంగాణ-ఓయూ

105 ఏండ్ల పురాతనమైన, ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల భవనం పర్యాటకులకు లేజర్ వెలుగులతో కనువిందు చేసింది. రూ.12 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక, పర్యాటక మంత్రిత్వశాఖ ఆర్ట్స్ కళాశాల భవనానికి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ లైట్స్, ప్రాజెక్షన్ షోను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జనవరి 29న విషయం తెల్సిందే. దీనితో ఓయూ మరొక రికార్డ్స్ సృష్టించి తన చరిత్రను తానే తిరగరాసుకుంది.

600 లైట్స్,16 మిలియన్స్ రంగుల ఎంపిక.. హై ఇన్సెంటివ్ హెడ్ లైట్స్

లేజర్ వెలుగుల ద్వారా తెలంగాణ, ఉస్మానియా విశ్వ విద్యాలయ చరిత్రను చెప్పేలా ఏర్పాట్లు చేశారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో 16 మిలియన్లకు పైగా రంగుల ఎంపికలతో వివిధ రంగులు మారేలా డిఎంఎక్స్ ప్రొటోకాల్‌ని ఉపయోగించి 600 కంటే ఎక్కువ లైట్లతో ఈ లేజర్ షోను రూపొందించారు. మూడు హై-డెఫినిషన్ ప్రొజెక్టర్లు ఏర్పాటు చేసి 23, 600 లైట్లు వెలిగేలా ప్రత్యేకమైన లైన్లను ఆర్ట్స్ కళాశాలకు అభిముఖంగా ఏర్పాటు చేశారు. లేజర్ వెలుగుల ప్రాజెక్షన్ ద్వారా వర్సిటీ చరిత్రను, తెలం గాణ రాష్ట్ర ఏర్పాటులో ఓయూ పాత్రను, భారత స్వాతంత్రోద్యమాన్ని సజీవంగా, సవివరంగా తెలియజేసేలా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం 5.1 డాల్బీ-స్టైల్ రౌండ్ సౌండ్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేశారు. కథను నాటకీయంగా ప్రదర్శించేందుకు హై ఇంటెన్సివ్ బీమ్ మూవింగ్ హెడ్‌లైట్‌లను జోడించారు. మొత్తం మరొక రెండు సంవత్సరాల పాటుగా లేజర్ షో నిర్వ హణ బాధ్యతలు కేంద్ర ప్రభుత్వ పర్యటన శాఖ వారే పర్య వేక్షిస్తారని ఈ సందర్భం గా తెలి పారు. ప్రతి శనివారం ఆదివారం రాత్రిపూట ఈ లేజర్‌షో ప్రదర్శన సుమారు 30నిమిషాల పాటు ఉంటుందని, ఇప్పటికే వీకెండ్‌లో ఆర్ట్స్ కళా శాలకు భారీగానే స్థానికులు తిలకిస్తున్నారని, ఈ సందర్శకుల సంఖ్య రెట్టింపు ఐయ్యే అవకాశం ఉంద న్నారు. మారుతున్న టెక్నాలజీని జోడించి ఇంక ఈ లైట్‌షో పలు మార్పులు చేర్పులు చేయనున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి తెలిసేలా ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టామ ఆయన అన్నారు. ప్రతిష్టాత్మక ఆర్ట్స్ కళాశాల భవనంపై లేజర్ వెలుగుల ద్వారా చారిత్రక వాస్తవాలను కథ రూపంలో చెప్పటం ద్వారా తెలంగాణ ప్రజలను, పర్యాటకులను ఈ ప్రాజెక్టు ద్వారా కనువిందు చేస్తుందని, ఓయూ ఆర్ట్స్ కళాశాలకు ప్రత్యేకమైన చారిత్రక నేపథ్యం ఉందని, ఈ ప్రాంత యువతను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటం, సాంస్కృతిక, రాజకీయ, సాంకేతిక నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత సొంతం చేసుకుందని అన్నారు. ఓయూకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే బాలుర, బాలికల హాస్టళ్ల కోసం రూ.15కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఖేలో ఇండియా కింద సింథటిక్ కోర్టులు మంజూరు చేసి ప్రారంభించామన్నారు. ఓయూలో ఆర్ట్స్ కళాశాలలో లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ ప్రారంభోత్సవం సాంస్కృతిక గొప్పతనాన్ని, కళాత్మక వ్యక్తీకరణను పెంపొందించే నిబద్ధతకు ప్రతీకగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

కేంద్రమంత్రికి కృతజ్ఞతలు : వీసీ ప్రొ.రవిందర్ యాదవ్

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సాంస్కృతిక మౌళిక సదుపాయాల పెంపునకు సహకారం అందించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వశాఖకు ఓయూ ఓయూ వీసీ ప్రొ. దండెబోయిన రవిందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల లేజర్ వెలుగులు ఓయూకు కొత్త కళను తీసుకొచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.ఆర్ట్స్‌కళాశాల మరమ్మతుల కోసం మరో నాలుగు కోట్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ఓయూకు డాక్యుమెంటరీకి వాయిస్ ఇవ్వడం నా అదృష్టం : హీరో సాయి కుమార్



నటులు సాయి కుమార్ మాట్లాడుతూ వెయ్యికిపైగా సినిమాలకు నేను డబ్బింగ్ చెప్పానని, ఈ సందర్భంగా ఓయూ డాక్యుమెంటరీకి వాయిస్ ఓవర్ ఇవ్వడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తు న్నానని స్పష్టం చేశారు. అంతకు ముందు ఖేలో ఇం డియా ప్రోగ్రాం లో భాగంగా నిర్మించిన సింథెటిక్ అథ్లెటిక్ ట్రాక్ ను ప్రారంభించారు. కేంద్ర మంత్రి విద్యార్థుల దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయో గపడతాయన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఛాంపి యన్లను తీర్చిదిద్దేందుకు ఇలాంటి మౌలిక వసతులు అపయోగ పడతాయన్నారు.

టీకాకు కేంద్ర బడ్జెట్ ప్రోత్సాహం అభినందనీయం

- అపోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గర్భాశయ క్యాన్సర్ టీకా ఆవశ్యకతను గుర్తించడం అభినందించదగ్గ విషయమని, అపోలో ఆస్పత్రి గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ అనేది మహిళలకు తీవ్రమైన సమస్య అని, ఇది అధిక మరణాలకు, వ్యాధులకు దారి తీస్తుందన్నాని, మహిళల ఆరోగ్య సంరక్షణలో ఈ చర్య పురోగతిని సూచి స్తుంద న్నారు. తల్లి ఆరోగ్యానికి సమాన ప్రాముఖ్యత ఉన్నదని, దానిని నిర్లక్ష్యం చేయకూడద న్నారు. గర్భాశయ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు టీకాలు వేయడాన్ని బడ్జెట్ ప్రోత్సహిస్తుందని, ఇది కచ్చితంగా బాలికలకు సకాలంలో టీకాలు వేయడానికి, గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి ప్రేరేపిస్తుందన్నారు. మావంతుగా స్త్రీ శ్రేయ స్సును దృష్టిలో పెట్టుకొని వివిధ కార్యక్రమాల ద్వారా గర్భాశయ క్యాన్సర్ టీకాపై అవగాహన పెంచడానికి అన్ని విధాల కార్య క్రమాలు చేస్తున్నామని తెలి పారు. గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌లో తప్పనిసరిగా బూస్ట్ ఉంటుందన్నారు. గతంలో అవగాహన లేకపోవడంతో టీకాలు వేసుకోలేద న్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో ఆరోగ్య రంగంలో 12.59 శాతం పెరుగుదల ఉన్నదని, ఇది మహిళలకు ఎంతో శుభ పరిణామమన్నారు.



ప్రతీ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం తరపున నంది అవార్డులు ప్రకటి స్తుందని, ఇప్పుడు వాటి స్థానంలో "గద్దర్" పేరిట అవార్డులుగా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో ప్రజాయుద్ధనౌక గద్దర్‌కి ప్రజా ప్రభుత్వంలో అత్యున్నత గౌరవం దక్కిందని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నరికెల నరేష్ కుమార్ అన్నారు. ఈ గౌరవాన్ని పురస్కరించుకొని గురువారం సోమాజిగూడ డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలి యజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.సోమాజిగూడ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫిబ్రవరి 15 నుంచి గిరిజన చైతన్య యాత్ర

- భీమ్‌రావు నాయక్



నవతెలంగాణ-ఓయూ

గిరిజన లంబాడీలకు రాజకీయంగా జరిగిన అన్యాయాలపై శ్రీసంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి-15 నుంచి గిరిజన చైతన్య యాత్ర ఉమ్మడి 10 జిల్లాల పార్లమెంట్ పరిధిలో 30అంశాలతో కూడిన విషయాలను వివరించి గిరిజన లంబాడీలను చైతన్యం చేయడమే ఈ యాత్ర ముఖ్య ఉదేశ్యం అని టీపీసీసీ ఎస్టీ సెల్ వైస్ చైర్మెన్, రాష్ట్ర నిరుద్యోగ విద్యార్థి జేఏసీ చైర్మెన్-ఓయూ వి.భీవమ్‌రావు నాయక్ పేర్కొన్నారు. గిరిజన లంబాడి సోద రులను, ఆదివాసి గోండ్రుల మధ్య చిచ్చుపెట్టి పరోక్షంగా బీజేపీ పార్టీకి మేలు జరిగేలా కృషిచేసిన బీఆర్ ఎస్ పార్టీకి బుద్ధి చెప్పిన గిరిజనుల పైన కక్ష పెంచుకు న్నారన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయపరంగా అన్ని పదవులలో వారికి అన్యాయం జరిగింద న్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో గిరిజన లం బా డీలకు దక్కాల్సిన జనాభా దామాషా ప్రకా రం రావాల్సిన పదవులు రాలేక, ఒక సంవత్సరం ముందు ట్రైక చైర్మెన్ ఇచ్చి అన్ని విధాలుగా గిరిజన లంబా డీలను ఆదివాసి, గోండ్రు కోయ లం బాడీల మధ్య చిచ్చు పెట్టిన బీఆర్ఎస్ పార్టీకి గిరిజన లంబాడీలు తగిన గుణ పాఠం చెప్పార న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన లంబాడి సోదరుల కు రావలసిన రాజకీయ పరంగా పదవులను తప్పకుండా అమలు చేసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పి.సురేందర్, సుభాకర్, మోతిలాల్, భీమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఒత్తిడిని అధిగమించే శక్తినిస్తాయి





- పాఠశాల ఉపాధ్యాయులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

క్రీడలు మానసిక ఒత్తిడిని అదిగమంచే శక్తిని అందిస్తాయనీ రికగ్నైజ్ మేనేజ్‌మెంట్ పాఠశాల నిర్వాహక సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 30,31,ఈనెల 1వ తేదీన నిర్వహించిన ఆట ల పోటీల కార్యక్రమంలో సత్తా చాటిన ఇండియన్ బ్లూమ్స్ హై స్కూల్ రెండు ప్రథమ,ఓ ద్వితీయ బహుమతిని అందు కుందని, విద్యార్థులకు రికగ్నైజ్‌డ్ మేనేజెమెంట్ స్కూల్స్ సభ్యులతో కలిసి ఈ బహుమతులు అందుకున్నార న్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడాలకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించినట్టు అవుతుందదన్నారు.ఈ ఆటల పోటీల్లో నగరంలోని 60 పాఠశాలలు పాల్గొనగా అందులో రెండు ప్రథమ, ఓ ద్వితీయ బహుమతులనూ తమ స్కూలు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒత్తిడి మాన సిక సమస్యలు దూరమై ఆరోగ్యంగా ఉండడానికి క్రీడాలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు.

పార్లమెంటరీ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



- ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ వీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ హబ్సిగూడలోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే సమావేశాన్ని పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని, అదే విధంగా అతి త్వరలో జరగబోయే పార్లమెంటరీ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ అభ్య ర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంబీసీ మా జీ చైర్మెన్ తాడూరి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్, ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి



మహారాజ్ ఫౌండేషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫిబ్రవరి 19ని చత్రపతి శివాజీ జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్‌లో తీర్మానించి చత్రపతి శివాజీ జయంతిని వైభవంగా జరపాలని మహారాజ్ ఫౌండేషన్ కన్వీనర్ సీడీ చవాన్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రోజున అన్ని పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాలు, పార్లమెంటు పాటు అన్ని ప్రభుత్వ భవనాలలో చత్రపతి శివాజీ ఫొటోను ప్రదర్శి ంచాలని, శివాజీ కోటలను నాటి చరిత్రక ప్రాముఖ్యతను సాంస్కృత గౌరవం కోసం పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ,శ్రీధర్, భాస్కర్, సంజు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కతికర్, దిలీప్ ఘనతే, శ్రీధర్ లోఖండే, హితేష్ ఖతే, పాల్గొన్నారు.

ఫుట్‌బాల్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి



- కంటోన్మెంట్ స్పోర్ట్స్ సోసియేషన్ చైర్మెన్ జంపన్న ప్రతాప్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఫుడ్‌బాల్‌కు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు క్రీడాకారులు అందరూ కృషి చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మెన్ జంపన్న ప్రతాప్ కోరారు. యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తిరుమలగిరి గ్రౌండ్‌లో జరుగుతున్న సీఎం కప్ ఔటర్ ఫైనల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటో న్మెంట్ నుండి ఎందరో క్రీడాకారులు జాతీయ అంతర్జా తీయ ఒలింపిక్ క్రీడల్లో ప్రాతినిధ్యం వహించి పేరుప్రఖ్యా తులు సాధించారని, కాల క్రమేణా ఫుట్బాల్ క్రీడా పట్ల ఆదరణ తగ్గుతుందన్నారు. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసి యేషన్ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ క్రీడాకారులు ఆలింఖాన్, రేమండ్ హార్వార్డ్, మైకేల్ అబ్రహం, సాదిక్ హుస్సేన్ పాల్గొన్నారు.

డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించండి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/బేగంపేట్

రాంగోపాల్‌పేట డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాయస్ యాదవ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే, అత్తిలి అరుణ శ్రీనివాస్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు, డివిజన్ నాయకులు స్థానిక బస్తీవాసులతో కలిసి రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో కండోజీ బజార్‌బస్తీలో పర్యటించారు. ఈ మేరకు స్థానిక బస్తీవాసులు పలు సమస్యలైన సీసీరోడ్, కమ్యూనిటీ హాల్, ఎస్-ఎస్ ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పోల్స్, డ్రయినేజ్ పైప్‌లైన్ వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ సందర్భంగా త్వరితగతిన పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. అనంతరం నల్లగుట్ట బస్తీలో బీఆర్ఎస్ పార్టీ రాంగోపాల్ పేట్ డివిజన్ మైనారిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ యాసిన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని సమాచారం మేరకు ఎమ్మెల్యే తదితర డివిజన్ నాయకులతో కలిసి ఆయన నివాసంలో పరామర్శిరంచి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

మంత్రి పొన్నంకు సత్కారం



నవతెలంగాణ-ఓయూ


ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నాయ కుడు డాక్టర్ పొన్నం ముత్యం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి బీసీ సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఓయూ విద్యార్థులు అయిన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న పలు సమస్యల గురించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.దానికి వారు ప్రతి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా.దూడపాక సురేష్, డా.జనగామసంతోష్, బొప్పు కమలాకర్, చంద్రకాంత్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వెంగళరావు నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలిగా సురేఖ

నవతెలంగాణ-సిటీబ్యూరో



కాంగ్రెస్ వెంగళరావునగర్ డివిజన్ మహిళా అధ్య క్షురాలిగా బొమ్మిశెట్టి సురేఖ నియమితులయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పీ కవిత ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ అందచేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే సురేఖ స్థానికం గా అందరికి రేఖగా పరిచయం. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా వ్యహరించే రేఖను మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలిగా నియమించటం పట్ల పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ డివిజన్ మహిళా అధ్య క్షురాలిగా తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ, ముఖ్యంగా కాంగ్రెస్ రాష్ట్ర మహిళా, జిల్లా నాయకత్వానికి కతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివద్ధికి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తోందన్నారు. అందుకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటమే ఒక ఉదాహరణ అని తెలిపారు. రూ.500 వందలకే గ్యాస్ సిలెండర్, ఆడపిల్లల పెండ్లికి తులం బంగారంతో పాటు ఆర్థిక సాయం, ఇతర పథకాల కు కూడా త్వరలో ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. పార్టీ విజయానికి మహిళా కాంగ్రెస్ శక్తీ వంచన లేకుండా కృషిచేస్తుందని తెలిపారు.



యాలకులతో...

సుగంధ ద్రవ్యాల్లో యాలకులు కూడా ఒకటి. వీటిని వంటల్లో మంచి సువాసన కోసం మాత్రమే కాదు... ఆరోగ్య పరంగా అందులో వున్న విలువలను శరీరానికి అందించేందుకు వేస్తుంటారు. ఈ యాలకులు చేసే ఉపయోగాలు కొన్నింటిని చూద్దాం.

- కొందరు కడుపు ఉబ్బరంతో బాధపడుతుంటారు. అలాంటి వారు యాలకులు పొడి చేసి, అర చెంచా పౌడర్ తీసుకొని చిన్న గ్లాసులో సగం నీళ్ల తీసుకుని ఉడకబెట్టాలి. ఆ నీటిని తాగితే కడుపు ఉబ్బరం తగ్గిపోతుంది.
- పిల్లలలో జలుబుకి యాలకులు మంచి ఔషధంగా చెప్పవచ్చు. నాలుగు లేదా ఐదు యాలకులు నిప్పులపై వేసి ఆ పొగను పీల్చినట్లయితే ముక్కు కారటం తగ్గుతుంది.
- అధిక సూర్యరశ్మిలో తిరిగినప్పుడు తేలికపాటి తల నొప్పి రావచ్చు. ఇందుకోసం, నాలుగు లేదా ఐదు యాలకులు చూర్ణం చేసి, వాటిని సగం టంబ్లర్ నీటిలో వేసి, కషాయాలను తయారు చేసి, కొద్దిగా తాటి జామ్ వేసి తాగాలి, వెంటనే మైకం తొలగిపోతుంది.
- డిప్రెషన్ ఉన్నవారు 'యాలకుల టీ' తాగితే సాధారణ స్థితికి వస్తారు. తక్కువ టీ పౌడర్, ఎక్కువ యాలకులు కలిపిన టీ తీసుకుంటే మనసుకు ఆహ్లాదం కలుగుతుంది. అయితే యాలకులు ఎక్కువగా నమలడం లేదంటే నోటిలో చాలా సమయం అలాగే ఉంచడం మంచిదికాదు.

డా.జ్యోతి జీవితం స్ఫూర్తిదాయకం

డాక్టర్ సిరిపురపు జ్యోతి... గొప్ప మానవతావాది. ఎనస్తీషియా వైద్యురాలిగా సుపరిచితురాలైన ఆమె నిస్వార్థ సేవల గురించి ఉయ్యూరు ప్రాంతంలో తెలియని వారంటూ లేరు. వృత్తి లోనూ, ప్రవృత్తిలోనూ మానవత్వం మూర్తీభవించిన వ్యక్తి ఆమె. తన గురించి పక్కన పెట్టి ఇతరుల కష్టసుఖాల గురించి ఆలోచించడం ఆమె పుట్టుకతో వచ్చిన తత్వం. పేదలకు విద్య, వైద్య పరంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టింది కాబట్టే ఆమె ఇలా జీవించగలిగిందని నా నమ్మకం. సామాజిక స్పృహతో నిత్యం పేదలకు చేయూతనిచ్చే ఆమె క్యాన్సర్‌తో పోరాడి ఇటీవలె మరణించింది. మరణానంతరం కూడా కొంతమంది మహనీయులుగా సమాజంలో అలా మిగిలిపోతారు. అలాంటి కోవకే చెందుతారు ఆమె. అలాంటి గొప్ప వ్యక్తిత్వమున్న ఆమె జయంతి ఈ రోజు. స్ఫూర్తిదాయకమైన ఆమె జీవిత పరిచయం మానవి పాఠకులకు ప్రత్యేకం.



నాగేళ్ల రాజేశ్వరమ్మ, జానకి రామయ్యలకు ఏకైక కుమార్తె జ్యోతి. బాల్యం నుండి అల్లారు ముద్దుగా బంధువులు, ఇరుగుపొరుగు వారి ఆలనా పాలనలో పెరిగింది. అమ్మ ఎప్పుడూ తన దగ్గరే ఉండాలని కోరుకుంది. 'నా 12 ఏండ్ల వయసులో చదువు కోసం ఫిరంగిపురం హాస్టల్‌కు నన్ను పంపుతున్న రోజున నేను వెళ్లే వరకు నాతో ఉండమని అమ్మను అడిగాను. కానీ నాకు మీటింగ్ ఉంది, నాన్నకు కూడా నీవే భోజనం పెట్టి వెళ్ళమని చెప్పినప్పుడు చాలా బాధ పడ్డాను. వయసు పెరిగే కొద్దీ అమ్మ చేస్తున్న ప్రజాసేవకు గురించి అర్థమయింది. బంధువులు, ఇరుగుపొరుగువారు 'భర్తను, పిల్లను పట్టించుకోకుండా మీటింగ్‌లంటూ వెళుతుంది' అని అంటే అస్సలు సహించేదాన్ని కాదు. మా అమ్మ ఆశయం చాలా గొప్పది అని వారితో వాదించేదాన్ని' అంటూ తన తల్లి గురించి మాతో ఎప్పుడూ చెప్తుండేవారు. ఆ మాటలు మాలో ఎంతో స్ఫూర్తిని నింపేవి.

మహనీయుల మధ్యన...

స్వాతంత్రోద్యమం ముమ్మరంగా సాగుతున్న కాలం అది. మరో వైపు రామ్మోహనరావు, గురజాడ, వీరేశలింగం వంటి సంఘ సంస్కర్తల నాయకత్వంలో సాంఘిక దురాచారాలు, సతీసహ గమనం, బాల్య వివాహాలు, వివక్ష, అసమానత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ఆడవాళ్లు గడప దాటి బయటకు వెళ్ల కూడదని అంక్షలు నడుస్తున్న కాలంలో కడియాల గోపాలరావు, పుచ్చలపల్లి సుందరయ్య, మానికొండ సుబ్బారావు వంటి మహనీయులు మహిళలను చైతన్య పరిచి 1936లో కృష్ణా జిల్లా మహిళా సంఘాన్ని ఏర్పాటు చేశారు. దానిని నిర్వహించే బాధ్యతలు మానికొండ సూర్యవతి, నాగేళ్ల రాజేశ్వరమ్మ, వల్లభనేని సీతామహాలక్ష్మీ, చంద్ర సావిత్రీదేవి, డా॥అచ్చమాంబ తదితరులకు అప్పగించారు. ఆనాటి నుండి జరిగిన పోరాటాల ఫలితంగానే తర్వాత కాలంలో మహిళలకు అనేక హక్కులు అందించాయి. అలాంటి వారి మధ్య పెరిగి, అభ్యుదయ భావాలను అందిపుచ్చుకున్న మానవతా వాది డా.జ్యోతి. ఎమర్జెన్సీ ముగిసిన తర్వాత జరిగిన ఓ సమావేశానికి రాజేశ్వరమ్మతో పాటు జ్యోతి కూడా వచ్చింది. అప్పుడే నాకు ఆమెతో పరిచయం. అప్పటి నుండి ఆమెను అప్యాయంగా అక్కా అని పిలుచుకునేదాన్ని.

తల్లి నిర్బంధ జీవితంతో...

కృష్ణాజిల్లాలోని కాటూరు గ్రామానికి 'ఆంధ్రామాస్కో'గా పేరుంది. కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉన్న ఇలాంటి గ్రామాలు ఆనాడు పెద్ద ఎత్తున జరుగుతున్న తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి ఎన్నుదన్నుగా నిలబడ్డాయి. అలాంటి బలమైన గ్రామాలపై ప్రభుత్వం నిఘా పెంచింది. పార్టీపై నిషేదం విధించింది. ఆ రోజుల్లో జ్యోతి తల్లి రాజేశ్వరమ్మ రహస్య జీవితంలో ఉన్నారు. రహస్యంగా ఉన్న వారిని పట్టి ఇవ్వాలని ప్రభుత్వం ప్రజలను భయపెట్టింది. భయపెట్టడమే కాక మలబారు పోలీసులు గ్రామంలో ప్రజలపై దాడులు చేసి అత్యంత అమానుషంగా 150 మందిని వీధుల్లోకి లాక్కొచ్చారు. వివస్త్రలను చేసి లాఠీలతో కొట్టారు. ఊరంతా నగ్నంగా ఊరేగించుకుంటూ గాంధీ బొమ్మ చుట్టు ప్రదర్శనలు చేయించారు. ఈ హేయమైన, అమానుషమైన చర్య రాష్ట్రమంతా దావానంలా వ్యాపించింది. అప్పటికి చిన్నదైన జ్యోతిని ఈ ఘటన భయభ్రాంతులకు గురిచేసింది.



ఆనాటి మహిళా నాయకులు సూర్యవతి, భిక్షవతి గార్లతో...

స్ఫూర్తిని నింపాయి...

తన తల్లి జైలు, రహస్య జీవితం అనుభవించింది. అయినా ఎన్ని కష్టాలు ఎదురైనా తల్లి తాను నమ్మిన మార్క్సిజం - లెనినిజం సిద్ధాంతానికి చివరి దశ వరకు కట్టుబడి ఉండటం జ్యోతిలో స్ఫూర్తిని నింపాయి. 'నా చదువు విషయంలో అమ్మ ప్రత్యేక శ్రద్ధ తీసుకోనేది. విశాఖ ఆంధ్ర యూనివర్శిటీలో మెడిసన్ చదివేటప్పుడు ఊరి నుండి మా ఇంట్లో పని చేస్తున్న రాములును నాకు సాయం చేసేందుకు పంపింది. అప్పట్లో నేను నా క్లాస్‌మేట్ జగత్‌ను ఇష్ట పడ్డాను. వివాహం చేసుకుంటానని అమ్మతో చెప్తే తనే నాన్నను ఒప్పించింది. 1965లో నా వివాహాన్ని ఘనంగా జరిపించింది. కానీ 1967లో డాక్టర్ జగత్ అనారోగ్యంతో మరణించారు. దాంతో చాలా కుంగిపోయాను' అంటూ మాతో అప్పుడప్పుడు చెప్పుకొని బాధపడేవారు.



ఆదాయం మొత్తం పేదలకే...

జ్యోతి స్పెషలైజేషన్ (ఎనస్తీషియా) చేయటానికి ఇంగ్లాండ్ వెళ్లింది. 1977లో తల్లిదండ్రుల ప్రోద్భలంతో డాక్టర్ ప్రసాద్‌ను వివాహం చేసుకుంది. తర్వాత అమెరికా, ఇంగ్లాండు, దుబాయ్, అబూదబి మొదలైన దేశాల్లో వైద్యురాలిగా పని చేసింది. ఇండియా వచ్చి కొద్ది కాలం హైదరాబాద్‌లో ప్రాక్టీస్ కొనసాగించింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకునేందుకు సొంతూరైనా కాటూరు వచ్చి అక్కడి నుండే ఉయ్యూరు, కానూరు, విజయవాడ, మచిలీపట్నం హాస్పిటల్స్‌లో ఎనస్తీషియాగా వైద్యాన్ని అందించేది. వైద్యురాలిగా తనకు వచ్చిన ఆదాయం మొత్తం పేద రోగుల మందులు, వారి పిల్లల ఫీజులకు ఉపయోగించేది. తన చివరి దశలోనూ పేదవారు ఎవరైన వైద్య సహాయం కోసం వస్తే డాక్టర్ దగ్గరకు పంపడమే గాక ఒక్కో సందర్భంలో వారి ఫీజులు కూడా ఈమే చెల్లించేది. తన ఇంట్లో పని చేసే వారి పిల్లలకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకుంది.

ట్రస్ట్ ఏర్పాటు చేసి...

తల్లి అనారోగ్యంగా ఉన్న సమయంలో జ్యోతి ఆమెను కంటికి రెప్పలా కాపాడుకుంది. ఏలాంటి బెడ్‌సోర్స్ రాకుండా జాగ్రత్త పడింది. ఆ సమయంలోనే జ్యోతి చర్మ క్యాన్సర్ బారిన పడ్డారు. అయినా తన ఆరోగ్యం కన్నా తల్లి ఆరోగ్యాన్నే చూసుకుంది. తాను ఓ డాక్టర్ అయి ఉండి కూడా తన ఆరోగ్యం గురించి పట్టించుకోక పోవడం మాకు చాలా బాధగా అనిపించేది. తన తల్లి కోసమే జీవిస్తుందా అన్నట్టుగా ఉండేది. అలా చివరి వరకు పేదల కోసమే పని చేసిన తల్లి రాజేశ్వరమ్మ 2016లో చనిపోయారు. తన తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ఆమె వారి పేరుతో ఉయ్యూరులో ఓ ట్రస్టును ఏర్పాటు చేసి దాని నిర్వహణకు, ఆఫీసు నిర్మాణానికి 30 లక్షలు ఖర్చుపెట్టింది. కరెంటు పోతే ఇబ్బంది అవుతుందని జనరేటర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసింది.

తన తర్వాత కూడా...

క్యాన్సర్ వ్యాధితో చివరి దశలో ఉన్న జ్యోతి తన అమ్మ నాన్న ఆశయాలు చిరకాలం నిలవలని బ్యాంకులో తన అకౌంట్ పేరుతో ఉన్న 71 లక్షలను ఉయ్యూరులో నాగళ్ళ రాజేశ్వరమ్మ, జానకి రామయ్య విజ్ఞాన కేంద్రానికి కార్పస్ ఫండ్‌గా ఏర్పాటు చేసింది. దాని పైన వచ్చే వడ్డీని పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వృత్తి శిక్షణా కేంద్రాలు నిర్వహించాలని ఆమె కాంక్షించింది. మనుషులు పుడతారూ, చనిపోతూనే ఉంటారు. ఈ రెండు సంఘటనల మధ్య జీవితాన్ని ఎలా గడిపారు, తన చుట్టూ ఉన్న సమాజం పట్ల ఎలా ప్రవర్తించారు అనేదే ముఖ్యం. అలా నిజంగా జీవించిన జ్యోతి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. తల్లి రాజేశ్వరమ్మ ఆశయాన్ని, ఆదర్శాన్ని తేది వరకు పాటించి, తన తర్వాత కూడా పేదలకు సేవలు కొనసాగాలని కోరుకున్న గొప్ప మానవతా వాది, ధన్యజీవి ఆమె.

- కె.స్వరూపారాణి



భ్రమలు కల్పించడానికే...

(మొదటిపేజీ తరువాయి)

రూ.45 లక్షల కోట్లు కాగా, 2024-25 సంవత్సరానికి రూ.47.6 లక్షల కోట్లతో మధ్యంతర బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని తెలిపారు. గత బడ్జెట్లలో దేశంలో 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి ఎగువకు తెచ్చామని చెప్పిందని గుర్తు చేశారు. మరోవైపు దారిద్ర్యరేఖలో మగ్గుతున్న వారికి రానున్న ఐదేండ్లు ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం సరఫరా చేస్తామని ఇప్పుడు ప్రకటించారని పేర్కొన్నారు. పేదలు, యువకులు, మహిళలు, రైతులే ప్రధాన లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించామని చెప్పినా పేదల పరిస్థితి మరింత దిగజారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ నిధులు 2022-23లో రూ.91 వేల కోట్లు వ్యయం చేయగా, 2024-25లో రూ.86 వేల కోట్లు ప్రవేశపెట్టారని తెలిపారు. ఆహార సబ్సిడీ రూ.మూడు లక్షల కోట్ల నుంచి రూ.2.63 లక్షల కోట్లకు కుదించారని పేర్కొన్నారు. ఎరువుల సబ్సిడీని రూ.2.55 లక్షల కోట్ల నుంచి రూ.1.68 లక్షల కోట్లకు తగ్గించారని వివరించారు. కేంద్రం ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ, మరోవైపు సబ్సిడీలకు కోత పెడుతున్నదని విమర్శించారు. నిరుద్యోగం, ఆరోగ్యం తదితర సమస్యలను ప్రస్తావించకుండా రామమందిరం నిర్మాణం ద్వారా రానున్న కాలంలో దేశాభివృద్ధి అవుతుందనీ, 2047 నాటికి దేశంలో దారిద్ర్యం పూర్తిగా నిర్మూలించబడుతుందని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు.

త్వరలో మరో రెండు గ్యారంటీలు

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది? ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ప్రవేశ పెట్టే ఓటాన్ అకౌంట్ బడ్జెట్లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి క్యాబినేట్ సబ్ కమిటీతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గతేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి6 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అయిదు గ్యారంటీలకోసం మొత్తం 1,09,01,255 దరఖాస్తులు వచ్చాయనీ, వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. అందులో కొందరు ఒకే పేరుతో రెండు, మూడు దరఖాస్తులు ఇచ్చారనీ, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని తెలిపారు. అలాంటి వాటిని మరోసారి పరిశీలించాలనీ, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమివ్వాలని సూచించారు. గ్యారంటీల అమలుకు లేని పోని నిబంధనలు పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. ఇంకా దరఖాస్తు చేయని వారుంటే నిరంతర ప్రక్రియగా దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజీపీ రవిగుప్తా,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హెూం శాఖ సెక్రటరీ జితేందర్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

అరెస్టును సవాలు చేస్తూ..

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం విచారణ జరుపతామని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ తెలిపింది. 'మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 19పై న్యాయస్థానం వివరణ ఇవ్వాల్సి ఉంది. ఓ వ్యక్తిని ఈ విధంగా ఎలా అరెస్ట్ చేస్తారు?' అని సిబల్ ప్రశ్నించారు. దీనిపై ఈడీ తరపు న్యాయవాది తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ ఇదే తరహా పిటిషన్‌ను జార్ఖండ్ హైకోర్టులో కూడా దాఖలు చేశారని తెలిపారు. అయితే హైకోర్టులో ఉన్న పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని సిబల్ చెప్పారు.

ఇదిలావుండగా రాంచీలోని మనీ లాండరింగ్ నిరోధక న్యాయస్థానం సొరేన్‌ను ఒక రోజు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలన్న ఈడీ అభ్యర్ధనను తోసిపుచ్చింది.

నిరాశపరిచిన నిర్మలమ్మ బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

కల్పన కోసం ఏదైనా పథకమో లేక కార్యక్రమమో ప్రకటిస్తారని ఎదురు చూసిన నిరుద్యోగుల ఆశలు ఆవిరయ్యాయి.

ఈ వరాలతో సరి

పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో రెండు కోట్ల ఇళ్లను నిర్మిస్తామని నిర్మల తెలిపారు. విద్యుత్ బిల్లుల నుండి సామాన్యులకు ఊరట కల్పించే ఉద్దేశంతో కొత్తగా సౌరశక్తి పథకాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా కోటి ఆవాసాలకు ప్రతి నెలా 300 యూనిట్ల ఉచిత విద్యుత్ లభిస్తుందని చెప్పారు. ఇళ్లపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకునే వారికి ఏడాదికి రూ.15,000 నుండి రూ.18,000 ఆదా అవుతుందని తెలిపారు.

పట్టణ పేదల కోసం కూడా ఆర్థిక మంత్రి ఓ పథకాన్ని ప్రకటించారు. 'అద్దె ఇళ్లు, మురికివాడలు, అనధికారిక కాలనీలలో నివసించే మధ్యతరగతి ప్రజలు ఇళ్లను కొనుగోలు చేసేందుకు లేదా నిర్మించుకునేందుకు సాయం అందిస్తాం' అని చెప్పారు. అయితే ఈ పథకం లక్ష్యాన్ని మాత్రం వివరించలేదు. 9-14 సంవత్సరాల మధ్య వయసున్న బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా వ్యాక్సిన్ల తయారీని ప్రోత్సహిస్తామని అన్నారు. దేశంలో మరిన్ని వైద్య కళాశాలల ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేస్తామని, ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు కూడా వర్తింపజేస్తామని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి ద్వారా ఇప్పటి వరకూ 78 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణాలు అందించామని, రాబోయే కాలంలో మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. పంటలకు నానో డీఏపీ ఎరువులు అందజేస్తామని అన్నారు. చమురు గింజల రంగంలో ఆత్మ నిర్భరత సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. 2, 3 తరగతులకు చెందిన నగరాలకు కొత్తగా విమాన సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ స్టేషన్లు, ప్రజా రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల్ని ప్రోత్సహిస్తామని వివరించారు.

స్వల్పంగా పెరిగిన కేటాయింపులు

మధ్యంతర బడ్జెట్‌లో పలు కీలక పథకాలకు కేటాయింపులు పెద్దగా పెంచలేదు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను కేవలం రూ.26,000 కోట్లు మాత్రమే పెంచారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి రూ.60,000 కోట్లు కేటాయించగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.86,000 కోట్లు (సవరించిన అంచనాలు) కేటాయించారు. ఇక ఆయుష్మాన్ భారత్ (పీఎంజేఏవై) పథకానికి కేటాయింపులు రూ.7,200 కోట్ల నుండి రూ.7,500 కోట్లకు అంటే కేవలం రూ.300 కోట్లు మాత్రమే పెరిగాయి.

కీలకమైన ఆరోగ్యం, విద్య రంగాలకు సైతం మధ్యంతర బడ్జెట్‌లో కేటాయింపులు అరకొరగానే ఉన్నాయి. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయమేమంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ రంగాలకు జరిపిన కేటాయింపుల్ని సైతం పూర్తి స్థాయిలో ఖర్చు చేయలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విద్యపై రూ.1,16,417 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా రూ.1,08,878 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అదే విధంగా ఆరోగ్య రంగంపై రూ.88,956 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా రూ.79,221 కోట్లు వ్యయం చేశారు.

కేటాయింపుల్లోనూ కోతలే

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమం కోసం ఉద్దేశించిన కీలక పథకాలకు కూడా మధ్యంతర బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించారు. ఉదాహరణకు షెడ్యూల్డ్ కులాల వారి అభివృద్ధి కోసం ఒకే గొడుగు కింద సాయం చేసేందుకు ఉద్దేశించిన పథకానికి (అంబ్రెల్లా స్కీమ్) బడ్జెట్ అంచనాలు రూ.9,409 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.6,780 కోట్లు. షెడ్యూల్డ్ తెగలకు బడ్జెట్ అంచనాలు రూ.4,295 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.3,286 కోట్లు. మైనారిటీలకు బడ్జెట్ అంచనాలు రూ.610 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.555 కోట్లు. ఇతర బలహీన వర్గాలకు బడ్జెట్ అంచనాలు రూ.2,194 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.1,918 కోట్లు.

పన్నులే ఆదాయం

ప్రభుత్వానికి ఇప్పుడు ఆదాయ పన్ను ద్వారానే అధిక ఆదాయం లభిస్తోంది. ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక వనరు అప్పులే అయినప్పటికీ అతి పెద్ద రెండో ఆర్థిక వనరు ఆదాయ పన్ను నుండి లభించే రాబడి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఆర్థిక వనరుల్లో 19 శాతం రాబడి ఆదాయ పన్ను ద్వారా లభించేదేనని బడ్జెట్ పత్రాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ఆర్థిక వనరుల్లో 17శాతం కార్పొరేట్ పన్నులు, 18శాతం జీఎస్టీ, 28శాతం అప్పుల ద్వారా సమకూరుతోంది.

ద్రవ్యలోటును మరింత తగ్గిస్తాం

రాబోయే ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువులు, సేవల మొత్తం మార్కెట్ విలువ (నామినల్ జీడీపీ) 10.5శాతం పెరగవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. తాజా బడ్జెట్ పత్రాల ప్రకారం ఈ విలువ రూ.3,22,71,808 కోట్లు ఉండవచ్చునని అంచనా. ద్రవ్య లోటును 5.8శాతానికి తగ్గించామని నిర్మలా సీతారామన్ చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి దీనిని 5.1శాతానికి, 2025-26 నాటికి 4.5శాతానికి తగ్గిస్తామని తెలిపారు. మూలధన వ్యయాన్ని రూ.10 లక్షల కోట్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నప్పటికీ సవరించిన అంచనాలను బట్టి అది సాధ్యపడలేదని తేలింది. మూలధన వ్యయం రూ.9.5 లక్షల కోట్లకే పరిమితమైంది.

ప్రతిపక్షాలపై విసుర్లు

గంట పాటు సాగిన నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగంలో... బీజేపీపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్ని తిప్పికొట్టారు. బీజేపీ మెజారిటీ వాదానికే కొమ్ముకాస్తోందన్న విమర్శను ప్రస్తావిస్తూ మోడీ ప్రభుత్వం లౌకికవాదాన్ని బలపరిచే చర్యలు చేపడుతోందని చెప్పారు. అవినీతి ఆరోపణలతో ప్రతిపక్ష నేతలపై జరుగుతున్న విచారణలను గురించి మాట్లాడుతూ 'గతంలో సామాజిక న్యాయం ఓ రాజకీయ నినాదంగా ఉండేది. మా ప్రభుత్వానికి సంబంధించి అది సమర్థవంతమైన, అవసరమైన పరిపాలనా మోడల్. ప్రజలందరికీ సామాజిక న్యాయం అందేలా చూడాలి. అవినీతిని తగ్గించాలి. బంధుప్రీతిని రూపుమాపాలి' అని అన్నారు.

ప్రమాణస్వీకారంలో ఆలస్యమెందుకు?

(మొదటిపేజీ తరువాయి)

నెలకొన్నదని మనుసింఘ్వీ చెప్పారు. శాసనసభలో అధికార పక్షానికి 47-48 మంది, ప్రతిపక్షానికి 33 లేదా 32 మంది ఉన్నారని స్పష్టమైందని గుర్తు చేశారు. అయినా గవర్నర్ ఇప్పటి వరకూ ఎందుకు చర్య తీసుకోలేదని నిలదీశారు. మెజారిటీ శాసనసభ్యులు మద్దతు లేఖలు ఇచ్చినప్పటికీ ఎందుకింత ఆలస్యం జరుగుతోందో అర్థం కావడం లేదని అన్నారు. 'మీరు ప్రధాని లేదా హోం మంత్రి కార్యాలయం నుండి ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారా? లేక ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులు జరపడం కోసం చూస్తున్నారా? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని తొలగించి రాష్ట్రపతి పాలన విధించేందుకు వేచి ఉన్నారా?' అంటూ గవర్నర్‌పై మనుసింఘ్వి ప్రశ్నల వర్షం కురిపించారు.

నేడు ఇంద్రవెల్లికి సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయమే లక్ష్యంగా సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు రానున్నారు. పోరాటాల పురిటిగడ్డగా భావించే ఇంద్రవెల్లిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. రెండేండ్ల కిందట టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో దళిత, గిరిజన దండోరా పేరిట ఇంద్రవెల్లిలో బహిరంగ సభ నిర్వహించడంతో భారీ సంఖ్యలో జనాలు హాజరయ్యారు.

ఈ సభ విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు ఒక ఊపు వచ్చింది. హస్తం పార్టీ అధికారంలోకి రావడానికి ఈ సభ దోహదం చేసిందని చెప్పొచ్చు. అదే సెంటిమెంట్‌ను పునరావృతం చేస్తూ సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి ఇక్కడే తొలి బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. రానున్న లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనకు ఇంద్రవెల్లి నుంచి శ్రీకారం చుడుతున్నారు. ఇంద్రవెల్లి స్థూపం వద్ద స్మృతివనం నిర్మాణాన్ని ప్రారంభించడంతోపాటు నాగోబా ఆలయంలో పూజలు నిర్వహించి అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. రెండ్రోజులుగా జిల్లాలోనే మకాం వేశారు. ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో సమావేశాలు నిర్వహించి భారీ జన సమీకరణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సభకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భారీ స్థాయిలో జనాన్ని తరలించేందుకు ఆ పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి.

కేఆర్ఎంబీ చేతికి సాగర్, శ్రీశైలం !

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చినట్టు తెలిపారు. పవర్ స్టేషన్లపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జునసాగర్‌ను తెలంగాణ శ్రీశైలంను ఏపీ చూసుకుంటాయన్నారు. ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయని తెలిపారు. తమ డిమాండ్లపై కేంద్రానికి లేఖలు రాసినట్టు ఈఎన్సీ మురళీధర్ తెలిపారు. ఇంకా అక్కడ నుంచి నిర్ణయం రాలేదని తెలిపారు. నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రాజెక్టుల వద్ద భద్రత అనేది పరిస్థితిని భట్టి బోర్డు ఆదేశాల మేరకు జరుగుతుందన్నారు. కేఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలోకి వెళ్తాయన్నారు. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదనీ, ఆపరేషన్లు, నీటి విడుదల బోర్డు చూసుకుంటుందన్నారు. సీఆర్‌పీఎఫ్ భద్రత సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటుందన్నారు. నిర్వహణ కోసం సిబ్బంది కేటాయింపు 40: 45 కావాలని కోరుతున్నట్టు తెలిపారు. కృష్ణాజలాల్లో 50 శాతం వాటా డిమాండ్‌కు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే ఢిల్లీ వేదికగా పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

మాకు అభ్యంతరం లేదు : ఏపీ ఈఎన్సీ

ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపెనెంట్స్‌లో తొమ్మిది తెలంగాణ, ఆరు ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయన్నారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఆపరేషన్ ఇరు రాష్ట్రాల నుంచి సిబ్బంది కేటాయింపు ఉంటుందన్నారు. నీటి కేటాయింపులపై త్రిసభ్య కమిటీదే తుది నిర్ణయమని చెప్పారు. ప్రాజెక్టుల నిర్వహణ ప్రోటోకాల్ త్రిసభ్య కమిటీ అప్పుడున్న పరిస్థితుల్లో తీసుకుంటుదని, లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీలు, మార్చి సమయంలో రైట్ మెయిన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదల చేసేందుకు ఒప్పుకున్నారన్నారు. ఏప్రిల్‌లో ఐదు టీఎంసీలు ఏపీకి ముందుగానే కేటాయింపులు ఉన్నాయనీ, ప్రాజెక్టుల నిర్వహణ కోసం తెలంగాణ ఒప్పుకుందన్నారు.

గందరగోళంలో రాష్ట్రం : మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రాజెక్టుల నిర్వహణకు కృష్ణా బోర్డుకు అప్పగించడం గందరగోళాన్ని తలపిస్తున్నది. ప్రభుత్వం తప్పుదోవన వెళుతున్నది. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం. ఇక నుంచి చుక్క నీరు తీసుకోవాలన్నా బోర్డు అనుమతి తప్పనిసరి. పర్మిషన్ లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేయడం సాధ్యమా ! ఇంజినీర్లు, అధికారులు అక్కడకు వెళ్లలేరు. మార్పు అంటే ఇదా ? రాష్ట్రం హక్కులు, అధికారాలు కేంద్రం చేతిలో పెట్టడమా ? కాంగ్రెస్‌కు మెజారిటీ కట్టబెట్టిన పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే మేలు ఇదేనా ? తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది ఎవరో ఈ చర్యతోనే స్పష్టమవుతున్నది.

రాష్ట్రాల హక్కులకు భంగం కలగొద్దు: సాగునీటి రంగ నిపుణులు సారంపల్లి మల్లారెడ్డి

ప్రాజెక్టులను కృష్ణాబోర్డుకు అప్పగించొద్దు. హక్కులను కాపాడాలి. మార్గదర్శకాలకు అనుగుణంగా నీటి వాటాలు అమలు చేయించాలి. స్వయంగా తానే చేయకూడదు. ఇది రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించడమే. అనవసర సమస్యలు రాకుండా చూడాలి. శాంతిభద్రతలను కాపాడాలి. గెజిట్‌కు భిన్నమైన చర్యలు తీసుకోవద్దు. ఏ ప్రాజెక్టును బోర్డునూ స్వాధీన పరచొద్దు. కృష్ణా బోర్డు అధికారాలను అమలు చేయడం కాదు, ఇరు రాష్ట్రాలతో ఎక్కడిక్కడ అమలుచేయించాలి.

నవచిత్రం

ఈగల్ మ్యూజిక్ అత్యద్భుతం



దేవ్ జాంద్

రవితేజ నటిస్తున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.

ఈనెల 9న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈచిత్ర సంగీత దర్శకుడు దేవ్ జాంద్ మీడియాతో మాట్లాడుతూ, 'నేను సెల్ఫ్ ఫ్రీ లాన్స్ మ్యుజిషియన్‌ని. హీరో శ్రీ విష్ణు, నేను గీతమ్ కాలేజ్‌లో క్లాస్ మేట్స్. శ్రీ విష్ణుని కలిసినప్పుడు కార్తీక్‌కి కూడా నా ట్యూన్స్ వినిపించేవాడిని. ఆయన రాసుకున్న ప్రతి స్క్రిప్ట్‌కి ముందు నుంచే మ్యూజిక్ కంపోజ్ చేసేవాడిని. అలా కార్తీక్‌తో జర్నీ కొనసాగింది. ఈ సినిమా కోసం మూడు ట్రాక్స్ కంపోజ్ చేసి కార్తీక్‌కి ఇచ్చాను. ఈ మూడు ట్రాక్స్ రవితేజ విన్నారు. ఆయనకి చాలా నచ్చాయి. అలా నన్ను తీసుకున్నారు. ఈ చిత్ర నేపథ్య సంగీతం విని అద్భుతంగా చేశానని రవితేజ ప్రశంసించారు. అది చాలా తృప్తిని ఇచ్చింది. ఇందులో చాలా కొత్త తరహా సంగీతం చేశాం. ఈ సినిమాలో స్క్రీన్ ప్లే, యాక్షన్, దర్శకుడు తీసిన విధానం చాలా యూనిక్‌గా ఉంటాయి. విడుదలైన మూడు పాటలు

విశ్వంభర షూటింగ్ షురూ..



చిరంజీవి

చిరంజీవి నటిస్తున్న ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'విశ్వంభర'. ఈ సినిమా కోసం చిరు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ప్రత్యేకంగా సిద్ధమౌతున్నారు. ఈ వర్క్ అవుట్‌కి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో టాప్ ట్రెండ్‌లో వైరల్ అవుతోంది. వీడియో చివర్లో 'గెట్టింగ్ రెడీ ఫర్ విశ్వంభర' అని మెగాస్టార్ చెప్పడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ నెల నుంచి చిరు ఈ సినిమా షూటింగ్‌లో జాయిన్ అవుతున్నారు.

'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. యువి క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తునారు.వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, సంగీతం: ఎంఎం కీరవాణి, డీవోపీ : ఛోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కాస్ట్యూమ్ డిజైనర్: సుస్మిత కొణిదెల, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, సంతోష్ కామిరెడ్డి, సాహిత్యం: శ్రీ శివ శక్తి దత్తా, చంద్రబోస్.

ఈ నెలలోనే రిలీజ్



విలేజ్ బ్యాక్ డ్రాప్ లవ్ స్టోరీలోని సహజత్వాన్ని ఉట్టి పడేలా 'రాధా మాధవం' సినిమాను తెరకెక్కించారు. వినాయక్ దేశాయ్, అపర్ణా దేవీ హీరో, హీరో యిన్లుగా గోనాల్ వెంకటేష్ నిర్మించిన ఈ అందమైన ప్రేమ కథా చిత్రానికి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. వసంత్ వెంకట్ బాలా కథ, మాటలు, పాటలు అందించారు. షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ మూవీ ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ట్రైలర్ చూస్తే అందమైన ప్రేమ కథా చిత్రమని తెలుస్తోంది. ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. హీరో, దర్శక, నిర్మాతలకు మంచి గుర్తింపు తీసుకురావాలి' అని చెప్పారు. 'మా సినిమా ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఈనెలలోనే మా సినిమా రాబోతోంది. ఆడియెన్స్ మా సినిమాను చూసి సక్సెస్ చేయాలి' అని నిర్మాత గోనాల్ వెంకటేష్ అన్నారు. దర్శకుడు ఇస్సాకు మాట్లాడుతూ, 'ఓ మంచి పాయింట్‌తో రూపొందిన ఈ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నాం. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి' అని తెలిపారు.

సరికొత్త పాయింట్



అమరదీప్ చౌదరి, సుప్రీత

బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి హీరోగా, నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా నూతన చిత్రం ప్రారంభమైంది.

మహర్షి కూండ్ల సమర్పణలో ఎం3 మీడియా బ్యానర్‌పై మహా మూవీస్‌తో కలిసి ప్రొడక్షన్ నెం 2గా మహేంద్ర నాథ్ కూండ్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గురువారం ప్రసాద్ ల్యాబ్‌లో పూజా కార్యక్రమంతో ఈ సినిమా ఆరంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి బసిరెడ్డి క్లాప్ కొట్టగా, నిర్మాత ఏఎం రత్నం కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దర్శకుడు వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ, 'భారతీయ సినిమాలో ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్. చాలా చాలా కొత్త పాయింట్' అని అన్నారు. 'మాలాంటి కొత్త వాళ్ళని ఎం3 మీడియా ఎంతో ప్రోత్సహించింది' అని దర్శకుడు మాల్యాద్రి రెడ్డి చెప్పారు.

అమర్ దీప్ చౌదరి మాట్లాడుతూ, 'ఈ సినిమా ఎలా ఉండబోతోందని మేం చెప్పడం కంటే.. మూవీ చూసి మీరే చెప్పాలి' అని తెలిపారు. 'అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు థ్యాంక్స్' అని సుప్రీత చెప్పారు.

ఎవరూ ఊహించలేరు..



గీతానంద్

గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గేమ్ ఆన్'. మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించారు. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి నిర్మించారు.

ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో గీతానంద్ మీడియాతో మాట్లాడుతూ, 'ఇదొక యూనిక్ స్టోరీ. రెగ్యులర్‌గా కాకుండా డిఫరెంట్‌గా చేయాలని ప్రయత్నించాం. హీరో లూజర్ నుంచి విన్నర్‌గా ఎలా మారాడు అనేది ఆసక్తికరంగా ఉంటుంది. దీనిలో భాగంగా ఉండే టాస్కులు ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి. డైరెక్టర్ దయానంద్ మా తమ్ముడు కావడంతో స్క్రిప్ట్ విషయంలో ఇద్దరం బాగా డిస్కస్ చేసుకునే వాళ్ళం. మేమిద్దరం కలిసి చాలా షార్ట్ ఫిలిమ్స్ చేశాం. రియల్ టైమ్ సైకలాజికల్‌గా సాగే ఈ సినిమాతో ప్రేక్షకులు గేమ్ వరల్డ్‌లోకి వెళ్ళిపోతారు. యాక్షన్ సీక్వెన్సెస్ కూడా చాలా కొత్తగా ఉంటాయి. నేహా సోలంకి, నాకు మధ్య ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది. మధుబాల ఇప్పటివరకు కనిపించని కొత్త క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఇందులో క్రేజీ బ్యాక్ స్టోరీ ఉంటుంది. ప్రేక్షకులు ఎవరు ఊహించలేరు అనేంతగా ఉంటుంది. ఆదిత్య మీనన్ గ్రేషేడ్‌లో కనిపిస్తారు. శుభలేఖ సుధాకర్ మా తాత పాత్రలో ఇన్స్పైరింగ్ రోల్ చేశారు. ఈ సినిమాకి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా ఉంటుంది. నిర్మాత రవి కస్తూరి ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. అందుకే విజువల్స్, పాటలు చాలా రిచ్‌గా ఉంటాయి. ప్రీమియర్స్‌కి మంచి స్పందన వస్తుంది. రిలీజ్‌కి ముందే ఈ సినిమా డిజిటల్ రైట్స్‌కు ఫ్యాన్సీ ఆఫర్ రావడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.



ఆటలు

నా పాత్ర ముగిసింది అనుకున్నాను!

కారు ప్రమాద ఘటనపై రిషబ్ పంత్



ముంబయి : 30 డిసెంబర్, 2022. భారత క్రికెట్‌ను షాక్‌కు గురి చేసిన రోజు. టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ తీవ్ర కారు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన రోజు అది. కుటుంబంతో గడిపేందుకు న్యూఢిల్లీ నుంచి రూర్కీ వెళ్తున్న సమయంలో కారు రోడ్డు డివైడర్‌కు ఢీకొని రిషబ్ పంత్ దారుణంగా గాయపడ్డాడు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఇతర వాహనదారులు రిషబ్ పంత్‌ను కారు నుంచి బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. పంత్ బయట పడని కాసేపట్లోనే అతడి ఎస్‌యూవీ కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. మరణం అంచు వరకు వెళ్లి వచ్చిన రిషబ్ పంత్ ఓ టెలివిజన్ ఛానల్‌తో కారు ప్రమాదంపై మనోభావాలను పంచుకున్నాడు. ' ఈ ప్రపంచంలో నా సమయం అయిపోయింది' అని అనిపించిందని పంత్ భావోద్వేగంగా అన్నాడు.

'జీవితంలో తొలిసారి అంతా అయిపోయింది.. పోనీలే అనిపించింది. ఈ ప్రపంచంలో నా సమయం ముగిసిందని అనిపించింది. గతంలో ఎన్నడూ అటువంటి భావన నాలో కలుగలేదు. ప్రమాదం జరిగిన సమయంలో నాకు తగిలిన గాయాలు గుర్తున్నాయి. కానీ మరింత ప్రమాదకర గాయాలు కాకుండా బయటపడటం నా అదృష్టం. కుడి కాలు మోకాలుకు మూడు శస్త్రచికిత్సలు జరిగాయి. బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో రిహాబిలిటేషన్ కొనసాగించాను. రికవరీ సమయాన్ని కుదించేందుకు శ్రమించాను. గాయం నుంచి కోలుకునే ప్రక్రియ చాలా చిరాగ్గా ఉంటుంది. ప్రతి రోజు చేసిందే మళ్లీ చేయాలి. అది అసహనం కలుగజేస్తుంది. అయినా, చేయక తప్పదు. మళ్లీ క్రికెట్ ఆడటం మొదలు పెట్టే వరకు ఎటువంటి భవిష్యత్ ప్రణాళికలు వేసుకోవాలని అనుకోవటం లేదు. నేను కోలుకునే సమయంపై ఒక్కొక్కరు ఒక్కోలా చెప్పారు. నేను నా డాక్టర్‌ను నేరుగా అడిగాను. కనీసం 16-18 నెలలు సమయం పడుతుందని ఆయన చెప్పారు. అందులో కనీసం ఆరు నెలలు ముందుగానే పూర్తిగా కోలుకుంటానని డాక్టర్‌తో చెప్పాను. ప్రమాదం జరిగిన సమయంలో రజత్ కుమార్, నిషు కుమార్‌లు నన్ను కారు నుంచి బయటకు లాగారు. ఆ ఇద్దరిని జీవితాంతం రుణపడి ఉంటాను' అని రిషబ్ పంత్ అన్నాడు. బెంగళూర్‌లో ఆగస్టు 24, 2023న రిషబ్ పంత్ ఇంటర్వ్యూ తీసుకోగా.. సదరు ప్రసారదారు ఫిబ్రవరి 1న ప్రసారం చేశారు.

హైదరాబాద్‌లో స్పిన్‌బాల్‌పై బజ్‌బాల్ సూపర్ హిట్ కొట్టింది. టీమ్ ఇండియా ఓటమెరుగని ఉప్పల్ స్టేడియంలో ఇంగ్లాండ్ అనూహ్య విజయంతో టెస్టు సిరీస్‌ను గొప్పగా మొదలెట్టింది. తొలి టెస్టులో ఊహించని ఓటమికి కీలక ఆటగాళ్ల గాయాలు జతకలవటంతో టీమ్ ఇండియా కాస్త నైరాశ్యంలో పడింది. విశాఖ తీరంలో కుర్రాళ్ల అండతో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న రోహిత్‌సేన కోసం బజ్‌బాల్ సవాల్ ఎదురుచూస్తోంది. భారత్, ఇంగ్లాండ్ రెండో టెస్టు నేటి నుంచి ఆరంభం.

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి లేడు. తొలి టెస్టులో రాణించిన కెఎల్ రాహుల్ దూరమయ్యాడు. మహా మాయగాడు రవీంద్ర జడేజా అందుబాటులో లేడు. ప్రతిభావంతులైన శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ ఫామ్‌లో లేరు. ఇంగ్లాండ్‌తో విశాఖ టెస్టు ముంగిట టీమ్ ఇండియా పరిస్థితి ఇది. గతంలో విశాఖలో టెస్టు ఓపెనర్‌గా తొలి మ్యాచ్‌లోనే హిట్ కొట్టిన రోహిత్ శర్మ.. ఇప్పుడు టెస్టు జట్టు సారథిగా అదే ఫలితం పునరావృతం చేయాలని చూస్తున్నాడు. లోకల్ బాయ్ భరత్‌కు తోడు తెలుగింటి తేజం రోహిత్ శర్మ విశాఖ టెస్టులో ఫ్యాన్స్ ఫేవరేట్స్‌గా బరిలోకి దిగుతున్నారు.

బాల్‌బాయ్ టూ పోస్టర్‌బాయ్!



కె.ఎస్ భరత్. భారత టెస్టు జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కుర్రాడు. 30 ఏండ్ల శ్రీకర్ భరత్ సొంత మైదానం విశాఖపట్నంలో తొలి మ్యాచ్‌కు రంగం సిద్ధం చేసుకున్నాడు. హైదరాబాద్ టెస్టులో వికెట్ కీపర్‌గా జట్టులో నిలిచిన భరత్.. విశాఖ టెస్టులోనూ వికెట్ కీపింగ్ గ్లౌవ్స్ అందుకోనున్నాడు. విశాఖలోని డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఏసీఏ వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో బాల్‌బాయ్‌గా అంతర్జాతీయ మ్యాచులకు పని చేసిన భరత్.. ఇప్పుడు అదే స్టేడియంలో టెస్టు క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఆంధ్ర ఆటగాడు జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న సందర్భాన్ని ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) వేడుకగా జరుపుతోంది. విశాఖ నలువైపులా కె.ఎస్ భరత్ పోస్టర్లతో టెస్టు మ్యాచ్‌కు క్రేజ్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. బాల్‌బాయ్ ఇప్పుడు ఆంధ్ర క్రికెట్‌కు పోస్టర్‌బాయ్‌గా నిలిచాడని సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత్, ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్ ముంగిట భరత్‌ను ఆంధ్ర క్రికెట్ సంఘం సన్మానించింది. ' సొంత మైదానంలో టెస్టు మ్యాచ్ ఆడటం గొప్పగా అనిపిస్తుంది. కానీ భారత జట్టుకు ఇది నాకు ఇంకో సవాల్ వంటిదే. సొంత మైదానంలో అభిమానుల నడుమ ఆడటం ఎప్పటికీ ప్రత్యేకమే. భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవటం కీలకం' అని కె.ఎస్ భరత్ అన్నాడు.

సమం చేస్తారా?

గెలుపే లక్ష్యంగా టీమ్ ఇండియా

- ఆత్మవిశ్వాసంతో ఇంగ్లీశ్ జట్టు దూకుడు
- భారత్, ఇంగ్లాండ్ రెండో టెస్టు నేటి నుంచి

ఉదయం 9.30 నుంచి స్పోర్ట్స్ 18లో...





నవతెలంగాణ-విశాఖపట్నం

ఆ ఇద్దరు మెరవాలి

హైదరాబాద్ టెస్టు ఓటమి కంటే ఎక్కువగా భారత్‌ను వేధిస్తున్న సమస్య శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ ఫామ్. వైట్‌బాల్ ఫార్మాట్‌లో పరుగుల వరద పారించిన ఈ ఇద్దరు.. రెడ్‌బాల్ క్రికెట్‌లో ఇబ్బంది పడుతున్నారు. సహజంగానే స్పిన్ పిచ్‌లపై శ్రేయస్ అయ్యర్‌కు మంచి రికార్డుంది. స్పిన్నర్లపై వేగంగా, దూకుడుగా పరుగులు చేయటంలో శ్రేయస్ అయ్యర్ దిట్ట. కానీ, ఇంగ్లాండ్ స్పిన్నర్లపై అయ్యర్ ఆశించిన ప్రదర్శన చేయలేదు. శుభ్‌మన్ గిల్ పరిస్థితీ ఇంతే. వైట్‌బాల్ ఫార్మాట్ తరహాలో వేగంగా పరుగులు చేయాలనే ఆలోచనలో కనిపిస్తున్న గిల్.. అనవసర షాట్లకు వికెట్ పారేసుకుంటున్నాడు. గిల్, అయ్యర్ ఇద్దరూ దూకుడు, షాట్ల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే బ్యాటింగ్ లైనప్ కష్టాలు తీరినట్టే. కెప్టెన్ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్‌లు దూకుడుగా ఆడుతున్నారు. ధనాధన్ ఓపెనింగ్ భాగస్వామ్యాలు నమోదు చేస్తూ మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి తొలగిస్తున్నారు. కె.ఎస్ భరత్ హైదరాబాద్ టెస్టులో రాణించినా.. అద్భుత ఇన్నింగ్స్ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. సొంత మైదానంలో భరత్ అటువంటి అసమాన ఇన్నింగ్స్ ఆడతాడేమో చూడాలి. ఇక కెఎల్ రాహుల్ స్థానంలో యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ అరంగ్రేటం ఖాయంగా అనిపిస్తోంది. నెట్స్‌లో స్పిన్నర్లపై ఎక్కువగా సాధన చేసిన సర్ఫరాజ్.. నేడు ఇంగ్లాండ్‌పై ఎంట్రీ ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నాడు. బౌలింగ్ విభాగంలో బుమ్రా, సిరాజ్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. అశ్విన్, అక్షర్‌లకు తోడుగా వాషింగ్టన్ సుందర్ స్పిన్ బాధ్యతలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

భయమెరుగని ఇంగ్లాండ్

ఇంగ్లాండ్ అతిపెద్ద బలం ఆ జట్టు భయమెరుగని క్రికెట్. కెప్టెన్ బెన్ స్టోక్స్, కోచ్ బ్రెండన్ మెక్‌కలమ్ ఓటమికి ఏమాత్రం భయపడటం లేదు. ఓటమి ఎదురైనా.. గెలుపు కోసం ప్రయత్నించాలనే పట్టుదలతో కనిపిస్తున్నారు. ఆ తెగువే హైదరాబాద్ టెస్టులో మంచి విజయాన్ని కట్టబెట్టింది. భారత స్పిన్నర్ల మాయను ఎదురొడ్డి బ్యాటర్లు పరుగులు చేయటం, భారత బ్యాటర్లను మాయలో పడేటం.. ఇదే ఇంగ్లాండ్ గెలుపు ఫార్ములా. స్పిన్ పిచ్‌లు అంటూ గోల చేయకుండా.. స్పిన్ పరీక్షను స్పిన్‌తోనే ఎదుర్కొనేందుకు అద్భుతంగా సిద్ధమైంది. తొలి టెస్టు హీరో ఒలీ పోప్, టామ్ హార్ట్‌లీలు విశాఖలోనూ ఇంగ్లాండ్ ట్రంప్ కార్డులే. జాక్ క్రాలీ, బెన్ డకెట్, బెన్ స్టోక్స్ ఫామ్‌లో ఉన్నారు. జో రూట్ సైతం ఈ త్రయానికి తోడైతే విశాఖలో భారత్‌కు గట్టి సవాల్ విసరవచ్చు. జానీ బెయిర్‌స్టో బజ్‌బాల్‌తో ఎప్పుడు విరుచుకుపడే ప్రమాదం పొంచి ఉంది. బౌలింగ్ విభాగంలో మరోసారి ముగ్గురు స్పిన్నర్లు తుది జట్టులో నిలిచారు. ఏకైక పేసర్‌గా మార్క్‌వుడ్ స్థానంలో జేమ్స్ అండర్సన్ ఆడనున్నాడు. మోకాలి గాయంతో ఇబ్బంది పడుతున్న జాక్ లీచ్ స్థానంలో బషీర్ అరంగ్రేటం చేయనున్నాడు. రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్‌లీలతో కలిసి జో రూట్ సైతం మాయ చేయనున్నాడు.

పిచ్, వాతావరణం

భారత్, ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్‌కు సంప్రదాయ ఉపఖండ పిచ్‌ను సిద్ధం చేశారు. విశాఖ పిచ్ సహజంగానే స్పిన్‌కు అనుకూలం. తొలి రెండు రోజుల ఆటలో బ్యాటర్లకు కాస్త మొగ్గు ఉండవచ్చు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. నాల్గో ఇన్నింగ్స్‌లో ఇక్కడ పరుగుల వేట కష్టసాధ్యం అవనుంది. టెస్టు మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ తెలిపింది.

అజేయంగా నిలవాలని!

మిజోరంతో హైదరాబాద్ ఢీ నేడు

హైదరాబాద్ : రంజీ ట్రోఫీ మాజీ చాంపియన్ హైదరాబాద్ అజేయ రికార్డుపై కన్నేసింది. ప్లేట్ గ్రూప్‌లో వరుసగా నాలుగు మ్యాచుల్లో ఎదురులేని విజయాలు సాధించిన హైదరాబాద్ 28 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుంది. సెమీఫైనల్స్ బెర్త్ ఖాయం చేసుకున్న హైదరాబాద్.. లీగ్ దశలో అజేయంగా నిలవాలని భావిస్తుంది. నాలుగు మ్యాచులను రెండు రోజుల్లోనే ముగించిన హైదరాబాద్ నేడు మిజోరంతో తలపడనుంది. ఉప్పల్ స్టేడియంలో జరుగనున్న ఈ మ్యాచ్‌లో హైదరాబాద్‌కు రాహుల్ సింగ్ నాయకత్వం వహించనున్నాడు. తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, చందన్ సహాని సహా చామ మిలింద్, రవితేజ, కార్తికేయలపై ఫోకస్ కనిపిస్తుంది. గత మ్యాచ్‌లో రికార్డు ట్రిపుల్ సెంచరీ బాదిన తన్మయ్ అగర్వాల్.. నేడు మరో భారీ ఇన్నింగ్స్‌పై కన్నేసి బరిలోకి దిగుతున్నాడు. హైదరాబాద్, మిజోరం రంజీ మ్యాచ్ ఉదయం 9.30 గంటలకు ఆరంభం.

హైదరాబాద్‌లో కబడ్డీ ఫైనల్

26 నుంచి ప్రొ కబడ్డీ ప్లే ఆఫ్స్



హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ ఫైనల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. తెలుగు రాష్ట్రాల జట్టు తెలుగు టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశమే లేకపోయినా ప్రొ కబడ్డీ లీగ్ నిర్వాహకులు గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియాన్ని కీలక మ్యాచులకు వేదికగా ఎంచుకున్నారు. లీగ్ దశలో టాప్-2లో నిలిచిన రెండు జట్లు నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించనున్నాయి.

టాప్-6లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయి. ఎలిమినేటర్ 1లో నం.3, నం.6 జట్లు పోటీపడనుండగా, ఎలిమినేటర్2లో నం.4, నం.5 జట్లు తలపడతాయి. తొలి సెమీస్‌లో టేబుల్ టాపర్‌తో ఎలిమినేటర్ 1 విజేత ఢీకొట్టనుంది. ఎలిమినేటర్ 2 విజేతతో నం.2 జట్టు సమరానికి సై అననుంది. మార్చి 26న ఎలిమినేటర్ 1తో ప్లే ఆఫ్స్ ఆరంభం కానుండగా.. మార్చి 1న టైటిల్ పోరు జరుగనుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నవతెలంగాణ
శుక్రవారం 02 ఫిబ్రవరి 2024



తెలంగాణ అభివృద్ధికి అండగా ఉంటాం

- న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు డీజీ పాండియన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధికి అండగా ఉంటామని న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు డైరెక్టర్ జనరల్ డిజె పాండియన్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో బాగంగా రివర్ ఫ్రంట్ ఏరియాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్టు పాండియన్‌కు సీఎం వివరించారు ఈ ప్రక్రియను పర్యావరణాన్ని కాపాడుతూ, కాలుష్య రహితంగా, సహజ వనరులకు విఘాతం కలగకుండా చేపట్టనున్నట్టు రేవంత్ తెలిపారు. మెట్రో రైల్ ప్రాజెక్ట్, శిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు అందించే సంస్థలు, విద్య, వైద్య రంగాలు, గహ నిర్మాణం, వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు మొదలగు పనులకు ఆర్థిక సహకారం అందించాలని సీఎం ఈ సందర్భంగా పాండియన్‌కు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

జీవైఏఎన్ నినాదంతో సమగ్రాభివృద్ధి

- ప్రజాకర్షణ పథకాల కంటే అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యం
- 2024 మధ్యంతర బడ్జెట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ ప్రభుత్వం పదేండ్ల కాలంలో జీవైఏఎన్(గరీబ్ కళ్యాణ్, యూత్ సాధికారత, వ్యవసాయ, నారీశక్తి సాధికారత) నినాదంతో ముందుకెళ్లడం వల్లనే అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి సాధ్యమైందనీ, దేశంలో పేదరికం తగ్గిందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. వికసిత భారత సంకల్ప లక్ష్యాలను బడ్జెట్ ప్రతిబింబించిందన్నారు. అమృత్ కాల్‌లో భారతదేశం సాధించాల్సిన ప్రగతిని నిర్దేశించుకునే బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. ప్రజాకర్షక పథకాల బడ్జెట్ కాకుండా.. దేశాభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటుచేసే ప్రక్రియకు ఈ బడ్జెట్‌లో శ్రీకారం చుట్టామన్నారు. కోటి ఇండ్లకు సోలార్ ప్యానెళ్లను అమర్చి ఒక్కో ఇంటి నుంచి 300 యూనిట్ల విద్యుదుత్పత్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజనలో ఇప్పటికే మూడు కోట్ల ఇండ్లను కట్టామనీ, వచ్చే ఐదేండ్లలో మరో రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని అన్నారు. కనీసం 2 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా చేయాలన్న టార్గెట్‌ను 3 కోట్లకు పెంచామనీ, తద్వారా మహిళాసాధికారత మరో మెట్టు ఎక్కినట్టు అయిందని తెలిపారు. లక్షద్వీప్ వంటి ద్వీపప్రాంతాల్లో పర్యాటక మౌలిక వసతుల కల్పన కు పెద్దపీట వేస్తున్నామనీ, ఆయా ప్రాంతాలకు అనుసంధానత పెరిగేలా చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. 40వేల సాధారణ రైలు బోగీలను వందేభారత్ ప్రమాణాలతో ఆధునీకరించనున్నామని తెలిపారు. 9 నుంచి 14 ఏండ్ల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ అందించనున్నట్టు తెలిపారు.

డ్రగ్స్ కేసును కొట్టేసిన నాంపల్లి కోర్టు

- ఆరు కేసుల్లో ఆధారాల్లేవని స్పష్టీకరణ

నవతెలంగాణ -ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన టాలీవుడ్‌తో లింకైన డ్రగ్స్ కేసులో ఆధారాల్లేవంటూ నాంపల్లి కోర్టు గురువారం కేసును కొట్టేసింది. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టాలీవుడ్‌కు చెందిన కొందరు సినీతారలకు సంబంధం ఉందంటూ అప్పటి ఎక్సైజ్ అధికారులు కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ నేతృత్వంలో సాగిన ఈ కేసు దర్యాప్తు సంచలనం రేపింది. ఈ కేసులో సంబంధం ఉందంటూ టాలీవుడ్ ప్రముఖ దర్శకులు పూరీ జగన్నాథ్, నటులు తరుణ్, రవితేజ, ప్రముఖ కెమెరామెన్ నాయుడు, మొదలైన హీరోలు, హీరోయిన్లను అప్పటి దర్యాప్తు అధికారులు ప్రశ్నించారు. చివరికి వారి నుంచి గోర్లు, వెంట్రుకలను సేకరించి ఎఫ్ఎస్ఎల్‌లో పరీక్షలు జరిపారు. కోర్టులో చార్జిషీట్ వేశారు. ఈ కేసును విచారించిన నాంపల్లి కోర్టు దాదాపు ఆరు కేసులకు సంబంధించి ఎలాంటి ఆధారాల్లేవంటూ కొట్టేసింది.

3,479 మంది అనాథ పిల్లలను రక్షించిన ఆపరేషన్ స్మైల్

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

జనవరి నెలలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 3,479 మంది అనాథ పిల్లలను రక్షించినట్టు సీఐడీ అదనపు డీజీ శిఖా గోయెల్ గురువారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం..జనవరి ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర మహిళా భద్రతా విభాగంతోపాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో కూడిన ఆపరేషన్ స్మైల్ బృందాలు అనాథ పిల్లలతో పాటు ఇంటి నుంచి తప్పిపోయిన పిల్లల గురించి గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం 120 సబ్ డివిజన్లకు చెందిన 674 మంది పోలీసులు కూడా ఈ ఆపరేషన్ స్మైల్‌లో పాల్గొన్నారు. హోటళ్లు, ఇటుకల బట్టీలు, కార్ఖానాలు, ఇతర ప్రయివేటు కంపెనీల్లో పనిచేస్తున్న 3479 మంది పిల్లలను ఈ టీమ్‌లు రక్షించాయి. వీరిలో 705 మంది ఆడపిల్లలున్నారు. 600 మంది వరకు ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలున్నారు. వీరిలో చాలా మందిని దర్పన్ యాప్ ద్వారా గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. ఆపరేషన్ స్మైల్‌కు సంబంధించి 654 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసి 656 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు తరలించారు.

నకిలీ పాస్‌పోర్టు కేసులో మరో ముగ్గురు అరెస్టు

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

నకిలీ పాస్‌పోర్టుల కేసుకు సంబంధించి తాజాగా మరో ముగ్గురిని సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. తాజాగా అరెస్టయిన వారిలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పోస్టల్ అసిస్టెంట్ ప్రణబ్, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఏఎస్ఐ లక్ష్మణ్‌తో పాటు ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన మరో ఏజెంట్ ఉన్నారు. గత నెల 19వ తేదీన నిజామాబాద్‌కు చెందిన సత్తార్ అనే వ్యక్తి నేతృత్వంలో సాగిన నకిలీ పాస్‌పోర్టుల గుట్టును సీఐడీ రట్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం 11 మందిని అరెస్టు చేశారు. తాజాగా ఈ ముగ్గురి అరెస్టు తో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 14కు చేరింది. ముఖ్యంగా శ్రీలంక నుంచి వచ్చిన వారి కోసం ఈ నకిలీ పాస్‌పోర్టులను తయారు చేసి ఇచ్చారని సీఐడీ తేల్చింది. ఇప్పటివరకూ 95 వరకు నకిలీ పాస్‌పోర్టులను తయారు చేసి చలామణీ చేశారని సీఐడీ గుర్తించింది. ఇంకా ఈ కేసు దర్యాప్తు సాగుతుందని త్వరలో పోలీసు శాఖకు చెందిన మరికొందర్ని అరెస్టు చేయనున్నట్టు సమాచారం.

పీఎంఎస్ ఉపకార వేతనాల గడువు పెంపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

షెడ్యూల్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్ తెగలు (ఎస్టీ), వెనకబడిన తరగతులు(బీసీ), ఆర్థికంగా వెనకబడిన తరగతులు(ఈబీసీ), మైనార్టీ, వికాలాంగుల పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల గడువును మార్చి 31 వరకు పెంచుతున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈమేరకు గురువారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఒక ప్రకటన విడుదల చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను గతేడాది ఆగస్టు 19 నుంచి ఈ ఏడాది జనవరి 31 సర్కార్ ఇచ్చిన గడువు బుదవారంతో ముగిసింది. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని గడువును మరో రెండు నెలలు పెంచుతున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

'ముంపు' తొలగినట్టేనా..!

ఖమ్మంలో మున్నేరుపై ఆర్‌సీసీ వాల్ నిర్మాణ ప్రక్రియ షురూ..

- రూ.690.52 కోట్ల పనులకు టెండర్లకు పిలుపు.. 7వరకు దాఖలు గడువు
- 8.5 కి.మీ మేర నదికి ఇరువైపులా నిర్మాణం
- 6 నుంచి 11 మీటర్ల ఎత్తుతో గోడ



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మున్నేరుపై రెయిన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్ (ఆర్‌సీసీ) వాల్ నిర్మాణం కలగానే మిగులుతుందేమో.. అనుకున్న ఖమ్మం శివారు పాలేరు, ఖమ్మం నియోజకవర్గ ప్రజల ఆందోళన తీరుస్తూ పనుల ప్రక్రియ మొదలైంది. రూ.690.52 కోట్లను దీని నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి.. టెండర్లు పిలిచింది. ఈ నెల 7వ తేదీ వరకు టెండర్లు దాఖలు చేయొచ్చని ప్రభుత్వం సూచించింది. ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల నీటిపారుదల శాఖ ఆధీనంలో పనులు చేపట్టనున్నారు. మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సీసీ వాల్ నిర్మాణం పూర్తయితే ఇటు ఖమ్మం, అటు పాలేరు నియోజకవర్గంలోని పరివాహక ప్రాంతాలకు వరద ముంపు తొలగుతుంది.

ఆర్‌సీసీ వాల్ నిర్మాణం ఇలా..

ఆర్‌సీసీ వాల్ నిర్మాణ విషయానికొస్తే.. నదికి రెండు వైపులా గోడల మధ్య దూరం 300 మీటర్లు ఉండేలా భూ సేకరణ చేశారు. నది మధ్య భాగం నుంచి 150 మీటర్లు ఉండేలా హద్దులు నిర్ణయించారు. ఇప్పటికే మార్కింగ్ చేయడం కూడా పూర్తయింది. నదికి కుడి, ఎడమ వైపులా మొత్తం 8.5 కి.మీ పొడవునా ఈ గోడలు నిర్మిస్తారు. దాదాపు గోళ్లపాడు చెక్‌డ్యామ్ నుంచి మొదలై సిటీ ఔట్ పాయింట్ ప్రకాశ్‌నగర్ వరకు ఈ గోడల నిర్మాణం కొనసాగుతుంది. ఈ గోడల ఎత్తు 6 నుంచి 11 మీటర్ల వరకు ఉంటుంది. రెండు కి.మీలకు ఓ ఫ్లడ్ బ్యాంక్ చొప్పున మట్టి, రాతి కట్టల నిర్మాణం చేపడతారు. గోడకు రెండు వైపులా వెలుపల భాగాన మురుగు నీటి కాల్వల నిర్మాణం చేపడతారు. ప్రకాశ్‌నగర్ దాటాక ఈ డ్రెయిన్‌లు మున్నేరులో కలుస్తాయి. ఈ డ్రెయిన్‌లతో కలిపే ఇరువైపులా 150 మీటర్ల చొప్పున భూ సేకరణ చేశారు. గోడల నిర్మాణంతో నిర్వాసితులుగా మారే వారి కోసం వేరొక చోట స్థలాన్ని కేటాయించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూపొందించిన డిజైన్‌లో నాటి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బోటింగ్ కోసం చెక్‌డ్యామ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కానీ చెక్‌డ్యామ్‌ల ఏర్పాటుతో వరద ఉధృతి అధికంగా ఉండి తిరిగి నష్టాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందని నీటిపారుదల శాఖ నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి చెక్ డ్యామ్‌లూ లేకుండానే నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రకాశ్‌నగర్ వద్ద గతంలో రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్ గతేడాది జూలైలో వచ్చిన వరదలకు దెబ్బతింది. ఈ చెక్‌డ్యామ్, బఫర్‌జోన్ నిబంధనలు దాటి విచ్చలవిడిగా వెంచర్లకు పరిమితులు ఇవ్వడం మూలంగానే గతేడాది మున్నేరు వరద ముంపు తీవ్రత అధికంగా ఉన్నట్టు గుర్తించారు.

మంత్రి పొంగులేటి హామీతో కదలిక..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్‌సీసీ వాల్ అంశాన్ని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రస్తావించారు. మున్నేరు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సందర్శించినప్పుడు ఆయన కరకట్ట బదులు ఆర్‌సీసీ వాల్ ప్రస్తావన తెచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్‌సీసీ వాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థలం, వ్యయం దృష్ట్యా ఆయన ఈ మేరకు అంచనా వేశారని నీటిపారుదల శాఖ అధికారులు అంటున్నారు. గతేడాది మున్నేరులో 30.50 అడుగుల నీటిమట్టం నమోదైంది. 2005లో ఇంతకు మించి నీటిమట్టం నమోదైనా ఇంతభారీ నష్టం చోటుచేసుకోలేదు. ఈ వాల్ నిర్మిస్తే నగరంలో బక్కలగడ్డ, మోతీనగర్, కాల్వొడ్డు, సుందరయ్యనగర్, ప్రకాశ్‌నగర్, త్రీటౌన్‌లోని వివిధ ప్రాంతాలు, రూరల్ మండలంలోని నాల్గో తరగతి ఉద్యోగుల కాలనీ, రాజీవ్ గృహకల్ప, జలగం నగర్, పెద్దతండా తదితర ప్రాంతాలకు ఎంతో మేలు జరగనుంది

రిటైల్ బంక్‌లుగా.. కన్స్యూమర్ పెట్రోలు బంక్‌లు

పార్లమెంటు ఎన్నికలకు ముందే ప్రారంభం కానున్న పీఏసీఎస్ పెట్రోల్ బంక్‌లు

ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బీజేపీ ఎత్తుగడ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఏడాదిన్నర కాలంగా మూతబడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కన్స్యూమర్ పెట్రోల్ బంక్‌లను రిటైల్ బంక్‌లుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో రైతుల ఓట్లను రాబట్టుకోవడానికి బీజేపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. కేంద్ర సహకార సంఘాల శాఖ మంత్రి అమిత్ షా 'సహకార సమృద్ధి యోజన' పథకం కింద కన్స్యూమర్ బంక్‌లను రిటైల్ బంక్‌లుగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నష్టాల్లో కూరుకుపోయిన వ్యవసాయ సహకార సంఘాలను లాభాల బాటలో నడిపించడం కోసమే ఆప్కాబ్ పెట్రోల్ బంక్‌ల స్థాపన వైపు వ్యవసాయ సహకార సంఘాలను ప్రోత్సహిస్తున్నట్టుగా కేంద్రం చెబుతోంది. ఈ నేపథ్యంలో ఆప్కాబ్ కృషి మేరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 300 పీఏసీఎస్‌లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో సంస్థాన్ నారాయణపురం, మోత్కూర్, చందుపట్ల, అమ్మనబోలు, పోచంపల్లి, రామన్నపేటతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 20 సహకార సంఘాలు పెట్రోల్ బంక్‌లను స్థాపించాయి. వ్యవసాయ అవసరాల కోసం రైతులు ఉపయోగించే ట్రాక్టర్, మోటార్ సైకిళ్లకు రిటైల్ బంకుల కంటే ఒక రూపాయి తక్కువ ధరకే డీజిల్, పెట్రోల్ సరఫరా చేయనున్నట్టు ఆయా సహకార సంఘ అధ్యక్షులు చెప్పారు. కానీ బంక్‌ల నిర్వహణ కొనసాగేటప్పటికీ రిటైల్ బంక్‌లకు వచ్చే ధర కంటే పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కన్స్యూమర్ బంక్ నిర్వాహకులు అదనపు ధరకు డీజిల్, పెట్రోల్ కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్థిక నష్టాలకు గురైన సహకార సంఘాలు నడవలేని స్థితిలో ఏడాదిన్నర కాలంగా మూతపడి ఉన్నాయి. తాజాగా పార్లమెంట్ ఎన్నికలకు ముందే వాటిని ప్రారంభించాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.

అతి త్వరలో తిరిగి ప్రారంభిస్తాం



వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కన్స్యూమర్ పెట్రోల్ బంక్‌లను రిటైల్ బంక్‌లుగా మార్చాలని ఏడాదిన్నర కాలంగా కేంద్ర ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్ర సహకార సమృద్ధి యోజన పథకం తీసుకువచ్చింది. ఆయాశాకాధికారులకు సైతం ఆదేశాలు పంపింది. మూతపడ్డ పీఏసీఎస్ బంకులు తొందరలోనే తెరుచుకుంటాయి.

జక్కిడి జంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్, నారాయణపురం

రామమందిర ప్రాణ ప్రతిష్టకు వ్యతిరేకంగా క్యాంపస్‌లో నిరసన

- విద్యార్థిని సస్పెండ్ చేసిన నిట్ కాలికట్

కాలికట్ : రామ మందిర ప్రాణ ప్రతిష్టకు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఒక విద్యార్థిని నిట్ కాలికట్ సస్పెండ్ చేసింది. గతనెల 22న యూపీలోని అయోధ్యలో ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగిన విషయం విదితమే. ఆ రోజు క్యాంపస్‌లో ఒక గ్రూపు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. ఒక విల్లు, బాణంతో కూడిన కాషాయ రంగు భారత మ్యాపును పెయింట్ వేశారు. అయితే, దీనిని మరొక వర్గం విద్యార్థులు వ్యతిరేకించారు. ఇందులో సస్పెండ్ అయిన విద్యార్థి ఉన్నాడు. భారత్ అంటే రామ రాజ్యం కాదని ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. సస్పెండ్ అయిన విద్యార్థి పాల్గొన్న చట్ట వ్యతిరేక కార్యక్రమం క్యాంపస్‌లో అశాంతిని రాజేసిందని క్రమశిక్షణ కమిటీ దర్యాప్తులో తేలిందని క్యాంపస్ డీన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక సర్క్యులర్‌ను జారీ చేశారు. కాగా, ఇన్‌స్టిట్యూట్.. సదరు విద్యార్థిని ఏడాది పాటు సస్పెండ్ చేసింది. అనుమతి లేకుండా క్యాంపస్‌లో, హాస్టల్ పరిసర ప్రాంతాల్లో అడుగు పెట్టకుండా నిషేధించింది.

ఆదాయపు పన్నుపై ఆశలు నెరవేరలేదు

- దీర్ఘకాల దృష్టితో బడ్జెట్ రూపకల్పన
- ఎఫ్‌టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్




హైదరాబాద్ : బడ్జెట్‌లో ఆదాయపు పన్ను చెల్లింపుదారులందరూ కొన్ని ప్రయోజనాలను ఆశించారని పారిశ్రామికవేత్తల అసోసియేషన్ ఎఫ్‌టిసిసిఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్ అన్నారు. ఐటిలో స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని పెంచడంతో పాటు పన్ను శ్లాబులను కూడా పెంచడం ద్వారా కొంత ఉపశమనం లభిస్తుందని ప్రజలు ఎదురు చూశారన్నారు. కానీ అది నెరవేరలేదన్నారు. ఏదేమైనా ఆదాయపు పన్ను, కొన్ని ఇతర పన్నుల పరంగా యథాతథ స్థితిని కొనసాగించారన్నారు. ఇది మధ్యంతర బడ్జెట్ స్వభావమన్నారు. సాధారణ ఎన్నికల తర్వాత జులైలో కొత్త ఆర్థిక మంత్రి పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పించినప్పుడు.. ఈ వెసులుబాటు కల్పిస్తారని.. పన్ను మినహాయింపుతో సహా మరిన్ని ఆశిస్తున్నామని మీలా జయదేవ్ అన్నారు. మంత్రి సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌ను మీలా జయదేవ్ సహా ఎఫ్‌టిసిసిఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్, కమిటీ సభ్యులు కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జయదేవ్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో ప్రతిపాదించబడిన గ్రామీణ గృహాలతో సహా వివిధ ప్రతిపాదనలు గ్రామీణ గృహ నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతమిచ్చేలా ఉందన్నారు. సోలార్ రూఫ్‌టాప్‌పై దృష్టి సారించడం, 300 యూనిట్ల వరకు ఉచిత సౌర విద్యుత్‌ను అందించాలనే ప్రణాళికలు స్వాగతించదగినదన్నారు. మధ్యంతర బడ్జెట్ దీర్ఘకాల దృష్టితో రూపొందించబడిందన్నారు.

పెట్టుబడిదారుల్లో విశ్వాసం : ఫిక్కీ ప్రెసిడెంట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచేలా ఉందని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ప్రెసిడెంట్ అనిష్ షా పేర్కొన్నారు. ప్రస్తుత పెట్టుబడులు, సామాజిక సాధికారతకు ఇది దోహదం చేస్తుందన్నారు. ఇవి ఈకోసిస్టమ్ విస్తరణకు, పర్యాటక రంగానికి మేలు చేయనుందన్నారు.

ఏడాది పొడవున మార్పులుంటాయి : ఆనంద్ మహీంద్రా

బడ్జెట్‌పై ఎప్పుడూ భారీ ఆశలు పెట్టుకుంటామని.. అయితే భారీ విధాన మార్పులకు బడ్జెట్ ఒక్కటే వేదిక కాదని కార్పొరేట్ దిగ్గజం ఆనంద్ మహీంద్రా అన్నారు. ఇలాంటి మార్పులు ఏడాది పొడవునా ఇతర సందర్భాల్లోనూ ఉంటాయన్నారు. కేంద్ర బడ్జెట్‌ను ఆనంద్ మహీంద్రా స్వాగతించారు. ఎన్నికలకు ముందు బడ్జెట్‌లో ఉండే జనాకర్షక పథకాలకు చోటు కల్పించకపోవడం ప్రశంసనీయమన్నారు.



ఈవీ రంగానికి నిరాశ

- సబ్సిడీల కొనసాగింపునపై అస్పష్టత
- ఛార్జింగ్ స్టేషన్లను పెంచుతాము : మంత్రి



న్యూఢిల్లీ : బడ్జెట్‌లో విద్యుత్ వాహన (ఈవీ) రంగానికి కేంద్ర బడ్జెట్ నిరాశను మిగిల్చింది. ఎలాంటి ప్రోత్సాహకాలు ప్రకటించకపోవడమే ఇందుకు నిదర్శనం. గురువారం నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2024 మధ్యంతర బడ్జెట్‌లో ఆటోమొబైల్ రంగానికి మొండి చెయ్యి చూపారు. ఈ రంగానికి పెద్ద పీట వేస్తారని ఆశించిన వర్గాలకు నిరాశనే మిగిలింది. విద్యుత్ వాహన రంగానికి ఫేమ్ సబ్సిడీ కొనసాగిస్తారని పరిశ్రమ వర్గాలు భావించాయి. కాగా.. బడ్జెట్ ప్రతిపాదనల్లో ఆటోమొబైల్ రంగానికి సంబంధించిన పెద్ద ప్రకటనలు వెలుపడలేకపోవడంతో ఉసూరు మన్నారు. ఇవి రంగానికి కల్పిస్తున్న ఫేమ్ 2 సబ్సిడీ పథకం ముగిసిన తరువాత ఫేమ్ 3 సబ్సిడీ పథకం కింద ఇవి ప్రోత్సాహకాలను అందిస్తామని మాత్రం కేంద్రం బడ్జెట్‌లో ప్రకటన చేయకపోవడంతో ఆ రంగం తీవ్ర విస్మయాన్ని వ్యక్తం చేస్తోంది.కాగా.. విద్యుత్ వాహనాలను విస్తరించడానికి.. కొత్త ఇవిల తయారీకి మాత్రమే కాకుండా ఛార్జింగ్ వంటి వాటికి మద్దతు కల్పిస్తామని మంత్రి సీతారామన్ బడ్జెట్‌లో వెల్లడించారు. విద్యుత్ వాహనాల వినియోగానికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రజా రవాణా కోసం విద్యుత్ బస్సుల సంఖ్యను పెంచుతామన్నారు. కాగా.. ఇందుకోసం ప్రత్యేక వ్యయాలు, స్పష్టమైన విధానాన్ని ప్రకటించకపోవడంతో అస్పష్టత నెలకొంది.

సర్వోటెక్ పవర్‌కు బిపిసిఎల్ భారీ ఆర్డర్

హైదరాబాద్ : విద్యుత్ వాహనాల ఛార్జర్ తయారీ సంస్థ సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) నుండి 1800 డిసి ఫాస్ట్ ఇవి ఛార్జర్‌ల ఆర్డర్ దక్కినట్లు ప్రకటించింది. ఈ ఆర్డర్ విలువ రూ.120 కోట్లుగా ఉందని తెలిపింది. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లోని బిపిసిఎల్ పెట్రోల్ పంపుల వద్ద బిపిసిఎల్ ఇ-డ్రైవ్ ప్రాజెక్టుల్లో భాగంగా ఇవి ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపింది. ఇందుకోసం 60కిలోవాట్, 120 కిలోవాట్ ఛార్జర్ వేరియంట్లను అందించనుంది. ఈ కాంట్రాక్టును 2024 చివరి నాటికి పూర్తి చేయనున్నట్లు సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ తెలిపింది.

రూ.50వేల కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం

- బడ్జెట్‌లో బిజెపి ప్రభుత్వ లక్ష్యం



న్యూఢిల్లీ : వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థల్లోని రూ.50వేల కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటు శక్తులకు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విషయమై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రకటన చేశారు. ప్రస్తుత 2023-24లో రూ.30,000 కోట్ల వాటాలను ఉపసంహరించుకోనున్నట్లు తెలిపారు. గతేడాది బడ్జెట్ సమయంలో రూ.51,000 కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్‌ను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత పెరగడంతో డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ వేగాన్ని తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 7 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో మైనారిటీ వాటాలను విక్రయించడం ద్వారా రూ.12,504 కోట్లు తన ఖజానాలో వేసుకుంది. వాటాలను విక్రయించిన వాటిల్లో కోల్ ఇండియా, ఎన్‌హెచ్‌పిసి, ఆర్‌విఎన్ఎల్, ఐరెడా ఉన్నాయి. కాగా మార్చి ముగింపు కల్లా మొత్తంగా రూ.30వేల కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాన్ని పూర్తి చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. మోడీ ప్రభుత్వం 2017-18లో రికార్డ్ స్థాయిలో రూ.1,00,056 కోట్ల విలువ చేసే పిఎస్‌యుల వాటాలను విక్రయించింది. అప్పటి బడ్జెట్‌లో పెట్టుకున్నదాని కంటే ఇది చాలా ఎక్కువ. 2018-19లో రూ.84,972 కోట్ల వాటాలను ఉపసంహరించుకుంది.

తెలంగాణకు మరోసారి మొండి చేయి : బీఆర్ఎస్ ఎంపీలు

బడ్జెట్ ప్రసంగం కాదు...సొంత డబ్బా కొట్టుకున్నారని విమర్శ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో మరోసారి తెలంగాణ రాష్ట్రానికి మోడీ సర్కార్ మొండి చేయి చూపిందని బీఆర్ఎస్ ఎంపీలు విమర్శించారు. విభజన హామీల అమలు, హక్కుగా రావాల్సిన నిధుల గురించి ప్రస్తావించకపోవడంపై దారుణమన్నారు. మొత్తంగా ఎన్నికల వేళ ప్రచారం చేసుకునేందుకు బడ్జెట్ ప్రసంగాన్ని వాడుకున్నారు తప్ప, దేశ ప్రజల భవిష్యత్తుకు ఎలాంటి భరోసా ఇవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేకే, లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా బడ్జెట్ ప్రసంగం సొంత డబ్బా లాగా ఉందన్నారు. రాజకీయ ప్రసంగంలా సాగిందే తప్ప, ఏ వర్గాన్నీ సంతృప్తిపరిచేలా లేదన్నారు. కేంద్ర బడ్జెట్ పూర్తిగా నిరాశ, నిస్పృహతో కూడుకుందన్నారు. 2022-23 నాటికి రైతుల ఆదాయం డబుల్ చేస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లలో రూ. 15 లక్షలు వేస్తామన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికి తక్కువ కేటాయింపులు అంటే రైతులకు మొండి చేయి చూపడమే అని ఫైర్ అయ్యారు. రైతు ఖర్చులు, పెట్టుబడి పెరిగాయనీ, దీంతో పీఎం కిసాన్ సాయం పెంచుతారని రైతులు ఆశించారని, కానీ కేంద్రం ఈ విషయంలో ఆలోచించలేదన్నారు.

15 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలి

కేంద్ర మంత్రులకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వినతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

15 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ కేంద్ర జాతీయ రహదారులు, రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశం అయ్యారు. కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం కేంద్ర క్రీడా, సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలిసి భువనగిరి నియోజకవర్గంలో అధునాతన సౌకర్యాలతో కూడిన మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.



నితిన్ గడ్కరీతో జరిగిన సమావేశంలో

రాష్ట్రంలో 2,525 కిలో మీటర్ల రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చినందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పెంపుతో రాష్ట్రంలో జాతీయ రహదారుల పొడవు 4,987 కిలో మీటర్ల పెరిగినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం ఇప్పటికే జిల్లా కేంద్రాలు, పారిశ్రామిక కారిడార్లు, పర్యాటక ప్రాంతాలు, తీర్థ స్థలాలు, సమీప రాష్ట్రాలను కలిపే ముఖ్యమైన 15 రాష్ట్ర రహదారులను గుర్తించి వాటిని జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని విన్నవించడం జరిగిందని తెలిపారు. అందులో మొదటి ప్రాధాన్యంగా ఈ క్రింద పేర్కొన్న 780 కిలో మీటర్ల పొడవైన ఆరు రహదారులను జాతీయ రహదారులుగా ఈ 2024-25 వార్షిక ప్రణాళికలో పెట్టి అప్ గ్రేడ్ చేయవలసిందిగా కోరారు.

గుజరాత్‌లో 4.1 తీవ్రతతో భూకంపం

కచ్ (గుజరాత్) : గుజరాత్‌లో కచ్ జిల్లాలో గురువారం ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.1గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. గురువారం ఉదయం 8.06 గంటల సమయంలో భూకంపం సంభవించింది. వెడల్పు : 24.27, పొడవు : 70.21, 15 కిలోమీటర్ల లోతులో కచ్ జిల్లాలో భూకంపం సంభవించినట్లు ఎన్‌సిఎస్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.